29-01Pg1exHMNWJQEVOCR.qxd:29-01Pg1exHMNWJQEVOCR.qxd 1/1/02 7:03 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

29-1-2026 గురువారం సంపుటి: 31 సంచిక: 358 పేజీలు: 16 వెల: 6.50



సంజయ్ నుంచి అజిత్ దాకా ఆకాశంలో రాజకీయ విషాదాలు

ట్రంప్‌కు అల్జీమర్స్! ఆ వ్యాధి పేరే మరిచారు.. 5లో






బుధవారం బారామతి విమాన ప్రమాదంలో మృతి చెందిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్.. విమానం దగ్ధమైన దృశ్యం

## మహారాష్ట్ర డిప్యూటీ సీఎం

# అజిత్ పవార్ దుర్మరణం

**బారామతిలో ల్యాండింగ్‌కు ముందు కుప్పకూలి భగ్గుమన్న విమానం**

**అజిత్‌తోపాటు పిఎస్, ఇద్దరు పైలట్లు, అటెండెంట్ అక్కడికక్కడే మృతి**

**పుణె, జనవరి 28:** మహారాష్ట్రలో జరిగిన విమాన ప్రమాదంలో ఉపముఖ్యమంత్రి, ఎన్సీపీ చీలికవర్గం అధ్యక్షుడు అజిత్ పవార్ మరణించారు. ఆయన ప్రయాణిస్తున్నవిమానం ల్యాండ్ అవుతుండగా ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం పుణెలోని బారామతిలో జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారంలో అజిత్ పవార్ పాల్గొనాల్సి ఉంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగు కీలక ప్రజాసభలకు అజిత్ పవార్ హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ఆయన ముంబై నుంచి బారామతికి విమానంలో బయలుదేరారు. బుధ వారం ఉదయం ముంబయి నుంచి బారామతికి వీఎస్ఆర్ సంస్థకు చెందిన లీర్‌జెట్45 >>2

# 'పిపిపి'కి గ్రీన్ సిగ్నల్

**రాజధానిలో భూములు లేని పేదలు, అనాథలకు పింఛన్లు**

**అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చ. గ స్థలం కానుక.. టిడ్కోకు హడ్కో నుంచి 4,451 కోట్లు ప్రభుత్వ రుణ గ్యారెంటీ**

**ద్వారకా తిరుమలలో సాయిబాబా ఆలయానికి రెండెకరాలు**

**సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీలో నిర్ణయాలు**



బుధవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎస్ విజయానంద్

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైద్య,విద్యారంగంలో పీపీపీ విధానం అమలు చేస్తామని, తద్వారా అన్ని వర్గాలకు ప్రయోజనం లభిస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పీపీపీ విధానంపై ప్రజల్లో అవగాహ కలిగించేందుకు పూర్తి స్థాయిలో మంత్రులు కృషిచేయాలన్నారు.సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా రూపొందించిన మొత్తం 35 అజెండా అంశాలకు కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదం తెలి పింది.దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధి, భూ కేటాయింపులు, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. గత ప్రభుత్వ హయాం లో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించడంతో పాటు, కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆదాయ వనరుల పెంపుతో పాటు సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన నిర్ణయాలను మంత్రివర్గం తీసు కుంది. ముఖ్యంగా అమరావతి రైతుల సమస్యల పరిష్కారం, రాజధాని పనుల వేగవంతంపై కేబినెట్ ప్రత్యేక దృష్టి సారించింది పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి పలమనేరులో లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం తెలి పింది. అర్జున్ అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం, డిగ్రీ తర్వాత గ్రూప్ 1ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదించింది. ఈ సందర్భంగా ఒలింపి యన్, అర్జున అవార్డు గ్రహీత యర్రాజీ >>2



ఒక్క రోజే రూ.8వేలు పెరిగిన పసిడి

# పరుగులు పెడుతున్న వెండి, బంగారాలు

**ముంబయి,జనవరి 28:** బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల వేళ పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు చూస్తున్నారు. ఇండోయూరోప్ ట్రేడ్‌డీల్ ఖరారుకావడం, యూరోపియన్ దేశాలకు 11 బిలియన్ డాలర్లకుపైగా వజ్రాభరణాలు ఎగుమతులు పెరగవచ్చని పారిశ్రామికరంగం అంచనాలు వేయడం వంటివి బులియన్ మార్కెట్‌కు కలిసొచ్చాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,70,447కు చేరుకుంది. నిన్న రూ.1,62,380గా ఉన్న బంగారం ధర బుధవారం ఒక్కరోజే రూ.8,000కు పైగా పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,000 పలికింది. వెండి ధర రూ.4,00,000 దిశగా పరుగెడుతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.75 లక్షలుగా ఉంది. ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ.26,821 పెరిగి రూ.3.83 లక్షలకు పలికి రికార్డు స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల బంగారం రూ.1.62 లక్షలకు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం ధర ఔన్సు 5,296.79 డాలర్లకు, వెండి ఔన్సు 114 డాలర్లకు చేరుకుంది. మరోవైపు, డాలర్ విలువ నాలుగేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. చెన్నై నగరంలో 24 క్యారెట్లు గ్రాముకు 16,734 పలుకుతుంటే 22 క్యారెట్లుధర రూ.15,330గా ఉంది.

ముంబయి, కోల్‌కత్తాల్లో 24 క్యారెట్లు 16,517, 22 క్యారెట్లు 15,140 రూపాయలుగా ఉంది. ఢిల్లీలో 24క్యారెట్లు రూ.16,530, 22 క్యారెట్లు 15,155గా ఉంది. బెంగళూరు కేరళల్లో కూడా 24 క్యారెట్ల ధరలు ఇంచుమించుముంబయి నగర మార్కెట్లతో సమానంగానే ఉంది. ఇక వెండిపరంగా చూస్తే ఆరుశాతంపెరిగి మొదటిసారిగా కిలో ఒక్కొంటికి రూ.3.80 లక్షలు దాటింది. కొన్ని నగరాల్లో అయితే రూ.4 లక్షలకు చేరువగా ఉంది.



వెండి కిలో రూ.3.80 లక్షలు



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందచేస్తున్న డిసిఎం పవన్

# గ్రామీణాభివృద్ధికి భారీగా నిధులివ్వండి

**కేంద్రహోంమంత్రి అమిత్‌షాను కోరిన డిసిఎం పవన్**

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పంచాయతీరాజ్.గ్రామీణాభివృద్ధికి భారీగా నిధులు ఇవ్వాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కోరారు. ఆయన బుధవారం ఢిల్లీ పర్యటనల్లో భాగంగా కేంద్ర మంత్రి అమిత్‌షాను కలుసు కున్నారు.ఆయనతో మర్యాదపూర్వకంగా మాట్లా డుతూ రాష్ట్రంలో తమ మంత్రిత్వశాఖలకు కేం ద్రం నుంచి భారీగా నిధులు విడుదల చేయాలని కోరారు. జలజీవన్ మిషన్‌కు నిధులు కేటా యింపు వేగవంతంగా జరగాలని అభ్యర్థించారు. మంత్రివర్గ భేటీ వేళ డిప్యూటీ సీఎం పవన్ ఢిల్లీ పర్యటన ఆసక్తి కరంగా మారుతోంది. అమిత్‌షా తో ఇప్పటికే బేటీ అయిన పవన్ మరికొంత మంది కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంది.ఈ రోజు నుంచి పార్లమెంట్ సమావేశాల ప్రారంభంవేళ పవన్ ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి తో భేటీ కీలకంగా కనిపిస్తోంది. ఈ బడ్జెట్ సమా వేశాల్లోనే కేంద్రం జమిలితో పాటుగా నియోజక వర్గాల పునర్విభజన బిల్లును ప్రతిపాదించే అవకాశం ఉంది. అదే విధంగా కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఖాయంగా కనిపిస్తున్న వేళ అమిత్ షా పవన్ భేటీ వేళ కీలక నిర్ణయం తీసుకునే అవ కాశం ఉంటుందనే అంశంచర్చ జరుగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సమావేశాల్లో కేంద్రం కీలక నిర్ణయాల కు సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో ఈ సారి బడ్జెట్ లో ఈ రాష్ట్రాల ఎన్నికలే టార్గెట్ గా ప్రతిపాదనలు ఉండే అవకాశం >>2 ఉంది. అదేవిధంగా జమిలి ఎన్నికలు,

పిఠాపురాన్ని మోడల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయండి 2లో




# ఫిబ్రవరి 11 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

**తొలిరోజు గవర్నర్ ప్రసంగం**

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరార య్యాయి. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 12 వరకు శాసనసభ బడ్జెట్ సమావేశాలు సుదీ ర్ఘంగా జరగనున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జె ట్‌ను ఫిబ్రవరి 14న ఆర్థిక మంత్రి పయ్యా వుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ మంత్రి అచ్చె న్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిం చనున్నారు. సమావేశాల తొలి రోజైన ఫిబ్రవరి 11న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించ నున్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ప్రారంభమవుతుంది. అదే రోజు స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో బీఏసీ సమావేశం జరుగుతుంది. ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ తీర్మానంపై ప్రసంగించనున్నారు. >>2

# ఆర్థిక సమృద్ధితో వికసిత భారతం

**నిజాయితీతోకూడిన పారదర్శక పాలన**

**ఉనికి కోల్పోయిన ఉగ్రవాదం**

**దేశాభివృద్ధిలో నారీశక్తి భాగస్వామ్యం**

**పార్లమెంటు ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము**



**న్యూఢిల్లీ, జనవరి 28:** దేశం వేగంగా అభివృద్ధి చెందుతూ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భారత దేశం ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందుతోందన్నారు. గత 11 సంవత్సరాలుగా దేశ ఆర్థిక పరిస్థితి గణనీయంగా బలపడిందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. తమ ప్రభుత్వం నిజాయితీతో కూడిన పారదర్శక పాలన అందిస్తుస్తోందని, వెనకబడిన వర్గాల అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అన్నారు. ఆపరేషన్ సింధూర్ గురించి రాష్ట్రపతి ప్రస్తావిస్తూ, 'భారత సైన్యం ధైర్యం, పరాక్రమాన్ని మనం చూ శాము. ఉగ్రవాద స్థావరం నాశనం చేశాము. భవిష్యత్తులో ఉగ్రవాద దాడులకు ప్రతిస్పందన దృఢంగా, నిర్ణయాత్మకంగా ఉంటుంది. సింధు జల ఒప్పందం కూడా ఇందులో భాగమే' అని అన్నారు. మావోయిస్టుల గురించి మాట్లాడుతూ, మావోయిస్టు ఉగ్రవాదులపై నిర్ణయాత్మక చర్య తీసు కున్నామని రాష్ట్రపతి వివరించారు. నేడు, మావోయిస్టు ఉగ్రవాదుల సంఖ్య 126 నుండి 8 జిల్లాలకు తగ్గింది. కేవలం 3 జిల్లాలు మాత్రమే తీవ్రంగా ప్రభావితమయ్యాయి.2,000 మందికి పైగా మావోయిస్టులు లొంగి పోయారు. దేశం నుండి ఉగ్రవాదం పూర్తిగా నిర్మూలించే రోజు ఎంతో దూ రంలో లేదన్నారు. 'భారతదేశం సౌర విద్యుత్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. రెండు మిలియన్ల సౌర వ్యవస్థలను ఏర్పాటు చేశారు, లక్షలాది కుటుంబాల ఇళ్లలో విద్యుత్ ఉత్పత్తిని పెంచారు. గత 11 సంవత్సరాలలో ఈశాన్యంలో 7,200కు పైగా రహదారులు నిర్మించారు. రైల్వే అభివృద్ధిలో రూ.80,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టారు. ఈ దశాబ్దం ఈశాన్య భద్ర తకు కీలకమైనది. గిరిజన ప్రాంతాల్లోని 20,000కు పైగా గ్రామా లు అభివృద్ధికి అనుసంధానించాము. ప్రభుత్వం సంపన్న రైతును >>2

**కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై**

# లైంగిక ఆరోపణలు

**విచారణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసిన జనసేన**

**కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



అరవ శ్రీధర్

**విజయవాడ/రాజంపేట, జనవరి28, ప్రభాత వార్త ప్రతి నిధి:** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గ జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను జనసేన పార్టీ పక్కన పెట్టింది.ఈ ఘటనపై విచారణకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఒక కమిటీని ఏర్పాటు చేసారు. అంతే కాకుండా తదుపరి ఆదేశాల వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించారు.విచారణ కమిటీ ముందుకు అరవ శ్రీధర్ హాజరయి వివరణ ఇవ్వాలని స్పష్టం చేసారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం రాష్ట్రంలో కీలక చర్చనీయాంశంగా మారింది. ఒక >>2

## 73 అమృత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి

# 2027కల్లా పూర్తి

**రాజమండ్రి, విజయవాడ స్టేషన్ల ఆధునీకరణ పుష్కరాలలోగా పూర్తి: సిఎం చంద్రబాబు**

**విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో లాజిస్టిక్స్ వ్యవస్థను ప్రపంచ స్థాయికి చేర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఎపి బెంచ్ మార్క్‌గా నిలిపేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైల్వే శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న 225 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులను దేశంలోని వివిధ మార్కెట్లకు రవాణా చేసేలా ఎపిలో రైల్వే కనెక్టివిటీ పెరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పొరుగు రాష్ట్రాల్లోని హింటర్ ల్యాండ్‌ను ఎపి పోర్టులు అన్నింటితో అనుసంధానించేలా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. తెలంగాణా, ఛత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ఎపి పోర్టులకు రైల్ రవాణాకు నెలకొన్న అవకాశాలనూ చర్చించారు. రాష్ట్రం లో ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్టు, ఫిషింగ్ హార్బర్లు వస్తున్నాయని, మూలపేట, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులతో ప్రధాన లైన్లను త్వరితగతిన కనెక్టు చేయాలని సిఎం అన్నారు. తిరుపతి-రేణిగుంట ప్రాంతం కూడా పారిశ్రామిక హబ్‌గా తయారవుతోందని, దీనిని కూడా ప్రధాన రైల్వే మార్గాలతో అనుసంధానిస్తే పారిశ్రామిక ఉత్ప త్తులను వేగంగా, తక్కువ వ్యయానికే రవాణా చేసేందుకు వీలుంటుందని చెప్పారు. ఇచ్ఛాపురంతడ మధ్య 4 వరుసల రైల్వే లైన్లు నిర్మించేందుకు కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వచ్చే 3 ఏళ్లలో ఇది కార్యరూపం దాల్చేలా డిపిఆర్ తయారు చేయాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో ఎక్కడ 2 లైన్లు, ఎక్కడ 3 లైన్లు ఉన్నాయనే దానిపై అధ్యయనం చేసి 4 వరుసల లైన్ నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఇందుకు అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైల్వే ప్రాజెక్టుల పర్యవేక్షణ, భూసే కరణ,తదితర ప్రక్రియలకు రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియో జకవర్గాల వారీగా డిప్యూటీ తహసిల్దార్లను నియమించాలని రాష్ట్ర >>2



బుధవారం పాదయాత్రలో మాజీ మంత్రి రఘువీరారెడ్డికి హారతులు ఇస్తున్న మహిళలు

# దేశాన్ని, గాంధీజీని వేరు చేయలేరు: రఘువీరా

**గాంధీజీ సందేశ యాత్ర ప్రారంభం**

**మడకశిర టౌన్ జనవరి 28 ప్రభాతవార్త:** గాంధీజీ యొక్క ఔనత్యాన్ని చాటి చెప్పడానికి కోసం కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ రఘువీరారెడ్డి బుధవారం నీలకంఠాపురం గ్రామంలో గాంధీజీ సందేశ పాదయాత్రను ప్రారంభించారు. యాత్రకు స్వచ్ఛందంగా వచ్చారు. పాఠశాలలో జెండా వందనంచేసి దేవాలయంలో పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు.నీలకంఠాపురం >>2

29-01Pg2exHNWMJQE.qxd:29-01Pg2exHNWMJQE.qxd 1/1/02 5:56 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమైన డి.సిఎం పవన్

## పిఠాపురాన్ని మోడల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయండి

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్‌తో సమావేశం అయ్యారు. పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి, రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు పలు అంశాలపై చర్చించారు. సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పీఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది 2030 జాతీయ రైల్ ప్రణాళికకు అనుగుణంగా లెవల్ క్రాసింగులు తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు సహకరిస్తుందని తెలిపారు. పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణం అయినందున రైల్వే స్టేషన్ ను అమృత్ స్కీం కింద మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. అష్టాదశశక్తిపీఠం, శ్రీపాద శ్రీవల్లభ స్వామి కొలువైన క్షేత్రం పిఠాపురంలో ఉన్నందున దర్శనం నిమిత్తం సుదూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని విన్నవించారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి పవన్ చర్చించారు. అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినందుకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణాభివృద్ధికి భారీగా నిధులివ్వండి

>> నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రతిపాదించేందుకు రంగం సిద్ధమైంది. కేంద్ర మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే చర్చ జరుగుతోంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాలతో పాటుగా మిత్రపక్షాలకు ఈ విస్తరణలో ప్రాధాన్యత పెరగనుంది. సరిగ్గా ఇదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ భేటీలో కీలక అంశాల పైన చర్చ జరగనుంది. అమిత్ షాతో జరిగే భేటీలో ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై పవన్ కళ్యాణ్ చర్చించే అవకాశాలున్నాయి. త్వరలో ఏపీ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఆ నాలుగు స్థానాలు కూటమికే దక్కనున్నాయి. బీజేపీకి రెండు, టీడీపీ జనసేనకు చెరో ఒక స్థానం దక్కే అవకాశం ఉంది. కాగా కేంద్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఏపీకి మరో బెర్తు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఏపీ నుంచి బీజేపీ, టీడీపీకి కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిథ్యం ఉంది. జనసేన మంత్రివర్గంలో చేరలేదు. ఇక.. ఇప్పుడు విస్తరణలో జనసేనకు మంత్రి పదవి ఇస్తారని ప్రచారం సాగుతోంది. రాష్ట్ర మంత్రివర్గంలో నాగబాబుకు అవకాశం ఇవ్వాలని గత ఏడాది నిర్ణయం తీసుకున్నా.. ఇప్పటికీ అమలు కాలేదు. ఇదే సమయంలో నాగబాబును కేంద్రానికి పంపుతారనే మరో వాదన జనసేనలో వినిపిస్తోంది. దీంతో.. జనసేనకు రాజ్యసభ పదవి పైన అమిత్ షా భేటీలో పవన్ చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ఆర్థిక సమృద్ధితో వికసిత భారతం

>> అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా భావిస్తున్నది" అని రాష్ట్రపతి పేర్కొన్నారు. "ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ప్రారంభించి, ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్లు అందించాం. దేశంలో నూనె గింజల పంటల ఉత్పత్తి కూడా పెరిగింది. పశుసంవర్ధకం, మత్స్య సంపద, తేనెటీగల పెంపకం కూడా సమగ్రంగా వృద్ధి చెందుతోంది. మత్స్యకారులకు ప్రయోజనం చేకూర్చేలా కొత్త విధానాన్ని రూపొందించారు. 2014తో పోలిస్తే, మత్స్య సంపద 105 శాతం పెరిగింది. దేశంలో ఆహార ప్రాసెసింగ్ సామర్థం 20 శాతం పెరిగింది" అని రాష్ట్రపతి అన్నారు. "దేశంలోని పౌరులందరీ సమాన హక్కులు కల్పించడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక పథకాలను రూపొందించింది. 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయక సంఘాలతో అనుసంధానించడం జరిగింది. 3 కోట్ల మంది మహిళలను అనుసంధానించడమే లక్ష్యం, అందులో 6 మిలియన్లకు పైగా మహిళలు లఖ్‌పతి దీదీలుగా మారారు. డ్రోన్ దీదీ కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ దార్శనికతను గుర్తుచేసుకుంటూ, సామాజిక న్యాయ స్ఫూర్తితో రాజ్యాంగం దేశానికి స్ఫూర్తినిస్తూనే ఉందని ఆమె అన్నారు. నిజమైన న్యాయం అంటే ప్రతి పౌరుడికి ఎలాంటి వివక్ష లేకుండా వారికి దక్కాల్సిన వాటా లభించడమే అని ఆమె నొక్కి చెప్పారు.

**దేశాభివృద్ధిలో నారీ శక్తి భాగస్వామ్యం:** భారతదేశ ప్రగతిలో "నారీ శక్తి (మహిళా సాధికారత)" మొదటి స్థానంలో ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. వివిధ రంగాలలో మహిళలు సాధించిన మైలురాళ్లను ఆమె ప్రస్తావించారు. భారత సైనిక చరిత్రలో ఒక ముందడుగుగా, నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుండి మొదటి బ్యాచ్ మహిళా క్యాడెట్లు ఉత్తీర్ణులైన చారిత్రాత్మక క్షణాన్ని రాష్ట్రపతి గర్వంగా గుర్తు చేసుకున్నారు. ఐసిసి వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకున్న భారత మహిళల క్రికెట్ జట్టుకు టీ20 ప్రపంచ కప్‌ను కైవసం చేసుకున్న అంధ మహిళల క్రికెట్ జట్టుకు కూడా ముర్ము అభినందనలు తెలిపారు. ఈ విజయాలను క్రీడారంగంలో మహిళల పెరుగుతున్న బలం, గుర్తింపునకు చిహ్నాలుగా ఆమె అభివర్ణించారు. కేవలం మహిళల విజయాలను వేడుకగా జరుపుకోవడం గురించే కాకుండా, సమానత్వం, న్యాయం పట్ల భారతదేశ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

**నేడు ఆర్థిక సర్వే విడుదల:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనందున గురువారం లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వే విడుదల చేయనున్నారు. అనంతరం రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టి చర్చను ప్రారంభించనున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం విత్త మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

## ఒక రోజు ముందే ఫిబ్రవరి పింఛన్లు

విజయవాడ.జనవరి26, ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలోని పింఛనుదారులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతినెలా అందించే పింఛన్లను ఈసారి ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన పింఛను డబ్బులను ఈ నెల 31వ తేదీనే లబ్ధిదారులకు అందజేయనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అవ సరమైన నగదును ఈ నెల 30 నాటికే సచివాలయాలకు పంపించేందుకు చర్యలు చేపట్టారు. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తారు. అయితే, ఈసారి ఫిబ్రవరి 1న రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు ఆదివారం కూడా వచ్చింది.



బుధవారం కేబినెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రులు లోకేష్, కొల్లు రవీంద్ర, నారాయణ తదితరులు

## 'పిపిపి'కి గ్రీన్ సిగ్నల్

>> జ్యోతికి ప్రోత్సాహకాలు కేబినెట్ ఆమోదంపై క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పేరు తెచ్చిన క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో క్రీడాకారుల భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉంటుందని అన్నారు. యర్రాజీ జ్యోతికి ప్రోత్సాహకాలు అందించడంలో మంత్రి నారా లోకేశ్ చూపిన ప్రత్యేక చొరవకు ధన్యవాదాలు తెలిపారు. యువ క్రీడాకారులకు భవిష్యత్‌కు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి 4,451 కోట్లు ప్రభుత్వ రుణ గ్యారెంటీని కేబినెట్ ఆమోదించింది. రాజధాని అమరావతి పరిధిలో వీధిపోటు భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరును ఆమోదించింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు కేబినెట్ ఆమోదించింది. పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం తెలిపింది. ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమో దించింది. తిరుపతి, విశాఖపట్నంలో శిల్పారామం ప్రాజెక్టుల కోసం ఎం ఎస్ గార్డెన్‌సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌కు జారీ చేసిన ఎల్వోఐలను రద్దు చేసి, కొత్తగా ఈవోఐలను ఆహ్వానించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం తెలిపింది. పీఎంవై(యూ) మౌలిక సదుపాయాల పనులను రద్దు చేసి, తిరిగి టెండర్లు పిలవడం, రూ.226.36 కోట్ల సవరించిన అనుమతిని ఆమోదించింది. శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ చట్టం, 2006 లోని లెప్రసీ అనే పదాన్ని తొలగిస్తూ సవరణకు ఆమోదం తెలిపింది. ఏపీఎస్పీసీఎల్ రుణాల ద్వారా వనరుల సమీకరణకు సంబంధించి ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ జారీ చేసిన మెమోలను ఆమోదించింది. ద్వారకాతిరుమలలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణానికి 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) బిల్లు, 2026ను రాష్ట్ర శాసనసభ ముందు ప్రవేశపెట్టేందుకు మంత్రివర్గం అనుమతి తెలిపింది. ద్వారకా తిరుమలలో సాయిబాబా ఆలయ నిర్మాణానికి 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు.. కృష్ణపట్నం పోర్ట్ కు అటవీ భూమి మళ్లింపునకు బదులుగా 216 ఎకరాల ప్రభుత్వ భూమి అటవీ శాఖకు బదిలీ,పలమనేరు వద్ద ఉన్న ఎస్ వీవీయూ భూమి 33 ఎకరాలు వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ.పీపీపీ విధానంలో పిడుగురాళ్ల ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధి. తిరుపతి, విశాఖ శిల్పారామం ప్రాజెక్టులకు కొత్తగా నివీఁల ఆహ్వానం. ఒలంపియన్ కుమారి జ్యోతికి ప్రోత్సాహకాలు,అర్జున్ అవార్డ్ గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం, గ్రూప్1 ఉద్యోగం. పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం. అభ్యంత రకరమైన రోడ్‌హిట్ ప్లాట్లను రద్దు చేసి ప్రత్యామ్నాయ కేటాయింపులకు ఏపీసీఆర్డీఏకి అధికారం ఇవ్వడం.ఎస్వీయూ పరిధిలోని 33 ఎకరాల భూమి వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ, టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్ గ్రేడ్ కు మంత్రివర్గం ఆమోదం పలు సంస్థలకు భూ కేటాయింపులకు క్యాబినెట్ ఆమోదం ఇంధన శాఖలో పలు పాలనా అనుమతులకు మంత్రి మండలి ఆమోదించింది.

**కల్తీపై నెయ్యిపై సిట్ ఇచ్చిన నివేదికపై చర్చ**

టీటీడీ లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కేబినెట్ లో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారంపై చర్చించారు. దీనిపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ చార్జిషీట్ వేసిన విషయాన్ని అధికారులు చెప్పారు. సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన దానిపై స్పందించాలని సీఎం చంద్రబాబు మంత్రులకు సూచించారు.

## 2027కల్లా పూర్తి

>> ఉన్నతాధికారులను సిఎం ఆదేశించారు. దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం ఎంత వేగంగా సాగుతుందో, అంతే వేగం రైల్వే లైన్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. ఎపిని యూనిట్‌గా తీసుకుని రైల్వే ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అమృత్ పథకం కింద ఎంపికైన రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్లను 2027 కల్లా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాయలసీమ కోస్తాంధ్ర మధ్య కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. విశాఖ, విజయవాడ, గుంతకల్, గుంటూరు, రేణిగుంట తదితర రైల్వే జంక్షన్లలో రద్దీ తగ్గించే అంశంపైనా పరిష్కారాన్ని చూపాలని అధికారులకు సిఎం నిర్దేశించారు. రాజధాని అమరావతిని కలుపుతూ ఎర్రుపాలెం- నంబూర్ కొత్త రైల్వే లైన్ నిర్మాణ ప్రతిపాదనను త్వరగా పట్టాలెక్కించాలని రైల్వే అధికారులకు సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించాలని అధికారులకు సిఎం సూచించారు. విజయవాడ రైల్వే స్టేషన్‌ను పిపిపి విధానంలో చేపడుతున్నామని రైల్వేశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను పూర్తి చేయాలని సిఎం స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఎపిలో 2,318 కిలోమీటర్ల పొడవున రూ.34,310 కోట్ల విలువైన మొత్తం 39 కొత్త రైల్వే లైన్ల ప్రాజెక్టులు చేపట్టామని ముఖ్యమంత్రికి రైల్వే అధికారులు వివరించారు. ఈ ఏడాది 201 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రైల్వే రూట్ డెన్సిటీ పరంగా రాష్ట్రంలో ప్రతీ వెయ్యి చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి ఎపిలో 24.82 కిలోమీటర్ల మేర మాత్రమే రైల్వే లైన్లు ఉన్నాయని, తమిళనాడుతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉందని సిఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. రాయలసీమను కోస్తా జిల్లాలతో అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. ఈ సమీక్షకు దక్షి ణ మధ్య రైల్వే, తూర్పు కోస్తా రైల్వే, దక్షి ణ కోస్తా రైల్వే డివిజన్ల జనరల్ మేనేజర్లు, రాష్ట్ర రవాణా, ఆర్థిక, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



మేజర్ మల్లా రామ్‌గోపాల్‌నాయుడికి కీర్తిచక్ర పురస్కారం అందజేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### 'కీర్తిచక్ర' పురస్కార గ్రహీత రామ్‌గోపాల్‌కు
## రూ.1.25 కోట్ల ప్రభుత్వ నజరానా

**విజయవాడ,.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:**కీర్తి చక్ర పురస్కార గ్రహీత, మేజర్ మల్లా రామ్‌గోపాల్ నాయుడికి ఏపీ ప్రభుత్వం భారీ నగదు బహుమతి ప్రకటించింది. ఆయనకు రూ.1.25 కోట్లు అందిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు ఉత్తర్వులిచ్చారు. మేజర్ రామ్‌గోపాల్‌నాయుడు స్వస్థలం శ్రీకాకుళం జిల్లాలోని సంతబొమ్మాళి మండలం నగిరిపెంట గ్రామం. 2023 అక్టోబర్ 26న జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో జరిగిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో మేజర్ రామ్‌గోపాల్ నాయుడు అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రాణాలకు తెగించి ఉగ్రవాదులతో పోరాడి, తన సహచర సైనికుల ప్రాణాలను కాపాడారు. ఆయన వీరత్వానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2024 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కీర్తి చక్ర పురస్కారాన్ని ప్రకటించింది. కుప్వారా జిల్లాలో ఉగ్రవాదులు చొరబడ్డారన్న సమాచారంతో రామ్‌గోపాల్ నాయుడు బృందం గాలింపు చర్యలు చేపట్టింది. స్థానిక ఇళ్లలో దాక్కున్న ఐదుగురు ఉగ్రవాదులు సైన్యంపై కాల్పులు జరపగా, మేజర్ రామ్‌గోపాల్ ఏమాత్రం వెనకాడకుండా ఎదురుదాడికి దిగారు. అత్యంత సమీపం నుంచి ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. మరో ఉగ్రవాది గ్రెనేడ్ విసరగా, చాకచక్యంగా తప్పించుకుని అతడిని కూడా హతమార్చారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. సాయుధ బలగాల్లో ఖిచక్రఖి అవార్డులు పొందిన వారికి నగదు బహుమతులు అందించాలన్న ప్రభుత్వ విధానంలో భాగంగా ఏపీ సర్కార్ ఈ ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. శౌర్య పురస్కారం అందుకున్న ఏకైక తెలుగు మేజర్‌గా ఆయన ప్రశంసలు అందుకుంటున్నారు.

## కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక ఆరోపణలు

>> ప్రభుత్వ మహిళా ఉద్యోగిని చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు, సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోల నేపథ్యంలో జనసేన అధిష్ఠానం కఠిన నిర్ణయం తీసుకుంది. పార్టీ విలువలకు కటుబడి ఉండాలనే ఉద్దేశంతో, ఈ వ్యవహారంపై నిజానిజాలను నిగ్గుతేల్చడానికి పార్టీ రంగంలోకి దిగింది. తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లైంగిక వేధింపులు ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్నాయిజ. శ్రీధర్ ఏడాదిన్నరగా తనను బెదిరిస్తూ, అఘాయిత్యాలకు పాల్పడ్డారని ఓ మహిళా ఉద్యోగి ఆరోపిస్తున్నారు. ఈ ఏడాదిన్నరలో తనను ఐదుసార్లు గర్భవతిని చేశారని అబార్షన్ కూడా చేయించారని బయటపెట్టింది. ఈ స్టోరీలో అసలు ట్విస్ట్ ఏంటంటే ఆ మహిళా ఉద్యోగికి ఇదివరకే పెళ్లయింది. మూడేళ్ల కొడుకు కూడా ఉన్నాడు. ఉద్యోగ రీత్యా భర్త హైదరాబాద్‌లో ఉంటున్నాడు.అయినప్పటికి ఆమెతో ఈ ఎమ్మెల్యే రాసలీలలు కొనసాగిస్తున్నారనే అభియోగం హాట్ టాపిక్ గా మారింది.తనను పెళ్లి చేసుకుంటానని బలవంతం చేయడమే కాకుండా అందుకు ఒప్పుకోకపోవడంతో తనఫోన్ చేసి బెదిరించాడని బాధితురాలు వాపోయింది. ఐటీ ఉద్యోగం చేస్తున్న తన భర్తకు విడాకులు ఇవ్వాలని హుకుం జారీ చేశారని దాంతో వారి మధ్య విభేదాలు తలెత్తాయని చెబుతుంది. ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని చెప్పింది చేయాల్సిందేనని పట్టుబట్టాడని.. లేదంటే తన మూడేళ్ల బిడ్డ ప్రాణం తీస్తానని హెచ్చరించారని కన్నీటి పర్యంతం అయ్యింది. ఇలా ఏడాదిన్నర కాలంగా సదరు జనసేన ఎమ్మెల్యే ఆగడాలు బరాయిస్తూ రాగా ఇప్పుడు తట్టుకోలేక వీడియోలు, వాట్సాప్ చాట్‌లతో సహా బయట పెట్టడం సంచలనంగా మారింది. ఈ పరిణామాలపై స్పందించిన జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పార్టీ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ వ్యవహారాన్ని తేల్చడానికి పార్టీ ముగ్గురు సభ్యులతో కూడిన ఒక అంతర్గత విచారణ కమిటీని నియమించింది. టి. శివశంకర్, తంబళ్ళపల్లి రమాదేవి, టీసీ వరుణ్ తో ఏర్పాటు చేసిన కమిటీ ముందుకు అరవ శ్రీధర్ 7 రోజుల్లోగా హాజరై తన వివరణను సమర్పించాల్సి ఉంటుంది. విచారణ నివేదిక వచ్చే వరకు, తుది నిర్ణయం వెలువడే వరకు అరవ శ్రీధర్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పార్టీ స్పష్టంగా ఆదేశించింది. మరోవైపు, ఈ ఘటనపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ కూడా బాధితురాలితో మాట్లాడి వివరాలు సేకరించింది. అయితే, ఎమ్మెల్యే తల్లి ప్రమీల ఈ ఆరోపణలను ఖండించారు. తన కుమారుడిని అభాసుపాలు చేసేందుకు రాజకీయ కుట్ర జరుగుతోందని, ఆ మహిళే తన కుమారుడిని బ్లాక్ మెయిల్ చేస్తోందని ఆమె ప్రత్యారోపణలు చేశారు.

## బడ్జెట్ అసెంబ్లీ

>> ఈసారి సమావేశాల్లో కేవలం బడ్జెట్‌కే పరిమితం కాకుండా పలు కీలక బిల్లులను కూడా ఆమోదించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు అనుగుణంగా అన్ని శాఖల ఉన్నతాధికారులను ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తం చేసినట్లు సమాచారం. ఈ సారి జలవనరులపై ప్రత్యేకంగా బడ్జెట్ పెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## దేశాన్ని, గాంధీజీని వేరు చేయలేరు: రఘువీరా

>> గోవిందపురం యు, రంగాపురం మీదుగా ఎంపీడీవో కార్యాలయం చేరుకోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి పూల మాలవేసి సిద్ధార్థ పాఠశాలల బహిరంగ సభలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ: గాంధీజీని దేశాన్ని వేరు చేసే ప్రయత్నం దేశానికి హానికరమని పేర్కొన్నారు. ఆనాడు రాజు శ్రీరామచంద్రుని దేవుడుగా కొలిచే కలియుగంలో మహాత్మా గాంధీని దేవుడిగా భావించాలన్నారు. నేడు కొద్దిమంది సోషల్ మీడియాలో గాంధీజీని వక్రీకరిస్తుంటే చూసి తట్టుకోలేక భావితరాలకు గాంధీజీ యొక్క సందేశాన్ని తెలియజేయాలని ఉద్దేశంతోనే గాంధీజీ చేసిన త్యాగాన్ని ప్రజలకు చెప్పాలని ఈ పాదయాత్రకు సంకల్పించమన్నారు. దేశంలో 12 కోట్ల మంది నిరుపేదలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లబ్ధి పొందుతుంటే అలాంటి పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించి పథకాన్ని నిర్వీర్యం చేసి ప్రజలను నిరుద్యోగలను చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు స్వాతంత్ర సమరయోధుల కుటుంబంలో జన్మించిన నేను మహాత్మా తన లక్ష్యంగా భావించి నేడు ఈ చిన్న ప్రయత్నాన్ని ప్రారంభించాను అన్నారు. ఈ పాదయాత్రలో మాజీ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ఏఐసీసీ మెంబర్ కెటి శ్రీధర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కోట సత్యం కాంగ్రెస్ నాయకులు శంకర్.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. మండల కన్వీనర్ మంజునాథ్. డాక్టర్ రవి శంకర్. మహిళలు.కార్యకర్తలు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

29-01-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శ్రావణ కార్తె
ఏకాదశి మ.1.55,
రోహిణి ఉ.7.30, మృగశిర తె.5.17
వర్జ్యం : రా.10.54-1.50
దు.మ.3.01-3.47
శుభసమయం : ఉ.5.00-5.45
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం:**శత్రువర్గం ఎంతగానో ఇబ్బంది పెడతారని మీరు భావిస్తారు. సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభం:**దైవానుగ్రహం వలన మీ ఊహ వాస్తవికతకు దూరంగా అవుతుంది. వ్యాపారాలలో లాభాలు.

**మిథునం:** ముఖ్యమైన వస్త్రాలను జతచేయవలసిన వాటిని మర్చిపోయే అవకాశం ఉంది. జాగ్రత్తలు పాటించండి.

**కర్కాటకం:**హితులు, శ్రేయోభిలాషులు, పెద్దలను కలుసుకొని చర్చలు సాగిస్తారు. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**సింహం:** ఉద్యోగయత్నాలు ముమ్మరం చేసి సానుకూల ఫలితాలు సాధిస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**కన్య :**గృహ సంబంధమైన విషయలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన మీ వారిలో రానివ్వకుండా జాగ్రత్తలు వహించండి.

**తుల:** ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సహనాన్ని, ఓర్పును వహించడం చెప్పదగిన సూచన. కొన్ని అవ కాశాలు అప్రయత్నంగా కలిసివస్తాయి.

**వృశ్చికం:** సన్నిహిత వర్గం నుండి ఆర్థిక సహాయసహకారాలు నామమాత్రంగా అందుకుంటారు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** ఇంటి యందు శుభకార్యాల గురించి సన్నిహితులతో చర్చిస్తారు. ఆర్థికాభివృద్ధి కొరకు కృషిచేస్తారు.

**మకరం:** విదేశాలలోని మీ సన్నిహితుల క్షేమ సమాచారం ప్రశాంతతకు కారణం అవుతుంది. ధన లాభం.బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**కుంభం:** పురాతన వస్తు సేకరణ చేస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగ ప్రయత్నాలు లాభిస్తాయి.

**మీనం:** స్త్రీ మూలంగా ధనలాభం పొందుతారు. ఆస్తి వివాదాలు తీరతాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## అజిత్ పవార్ దుర్మరణం

>> విమానంలో బయలుదేరారు. బారామతిలో ల్యాండ్ అవుతుండగా 8:45 గంటల సమయంలో ఆయన విమానం అకస్మాత్తుగా కుప్పకూలింది. దీంతో భారీగా మంటలు చెలరేగాయి. విమానం పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత వర్గాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన జరిగినట్లుగా తెలుస్తోంది. విమానంలో అజిత్‌పవార్‌తో పాటు మరో ఇద్దరు భద్రతా సిబ్బంది, ఇద్దరు క్రూ సభ్యులు ఉన్నారు. మరోవైపు బారామతి విమాన ప్రమాదాన్ని పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ధ్రువీకరించింది. విమానం ప్రమాదంలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని పేర్కొంది. బుధవారం ఉదయం 8:45గంటలకు బారామతిలోని రన్‌వే థ్రెషోల్డ్ వద్ద క్రాష్ ల్యాండింగ్ జరిగిందని తెలిపింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు మృతి చెందినట్లు తెలిపింది. ఘటనాస్థలి నుంచి ఇప్పటికే మూడు మృతదేహాలను వెలికితీసినట్లు పుణె ఎస్పీ సందీప్ సింగ్ గిల్ తెలిపారు. వాటిని గుర్తించేందుకు ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. పైలట్ శాంభవి పాథక్‌తోపాటు ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలీకూడా ఉంది. చివరిసారిగా నాన్నా అజిత్ పవర్‌తోపాటుగా పూణెకు వెళుతున్నా అంటూ మెసేజ్‌కూడా చేసింది. తన తండ్రి శివకుమార్‌తో ఫోన్‌లో మాట్లాడింది. మళ్లీ ఫోన్‌చేస్తానాన్నా అని కూడా చెప్పిందన్నారు. మృతుల్లో అజిత్‌పవార్ పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ విదీప్ జాదవ్, ఫైలట్ ఇన్ కమాండ్‌షుమిత్‌కపూర్, ఫస్ట్ ఆఫీసర్ శాంభవి పాథక్‌లు ప్రాణాలుకోల్పోయారు. పూణె లాండింగ్‌సమయంలో వెలుతురు కనిపించడంలేదని, ఎటిసి కంట్రోల్ సిబ్బందికి ఫైలట్ చెప్పారని, రెండోసారి మళ్లీ కాల్‌చేస్తే వెలుతురు కనిపిస్తోందని రావడంతోనే గ్రౌండింగ్‌కు క్లియరెన్స్ ఇచ్చామని ఎటిసి వ్యవస్థ చెపుతోంది. వెలుతురు స్పష్టంగా వచ్చేంతవరకూ గాల్లోనే కొంతసేపు చక్కర్లు కొట్టిందన్నారు. అలాగే ల్యాండింగ్‌కోసం విమానంనుంచి రీడ్‌బ్యాక్‌రాలేదని, రన్‌వేకనిపిస్తుందా అన్న ప్రశ్నలకు రిప్లై రాలేదని ఎయిర్‌పోర్టు అధికారులు చెపుతున్నారు. రెండోసారి లాండింగ్‌కు ప్రయ త్నించే సమయంలోనే రన్‌వే కనిపిస్తుందా అంటే సానుకూలంగా ఫైలట్లు స్పందించారని, ల్యాండింగ్‌కు క్లియరెన్స్ ఇచ్చిందని,రన్‌వే ప్రారంభంలోనే విమానంకూలిపోయిందని చెపుతున్నారు విమానప్రమాదంపై డైరెక్టరేట్ ఆఫ్ సివిలేవియేషన్, విమాన ప్రమాదాల దర్యాప్తుసంస్థ ఎఐబి అదికారులు పుణె విమానాశ్రయానికి చేరుకని ప్రమాద స్థలిని సందర్శించారు. కాగా ఈప్రమాదంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించామని సత్వర నివేదికతోనే కారణం వెలుగుచూస్తుందని,సాంకేతిక లోపంతోపాటు వెలుతురు సమస్యతోనే విమాన ప్రమాదంజరిగినట్లుగా ప్రాథ మికంగా తేలిందని కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

**అంచలంచెలుగా రాజకీయ ప్రస్తానం**

అజిత్ పవార్ 1959 జులై 22న అహ్మదాబాద్ జిల్లా డియోలాలీ ప్రవరాలో జన్మించారు. ఆయన మాజీ సీఎం శరద్ పవార్ సోదరుడి కుమారుడు. డియోలాలీ ప్రవరాలోనే పాఠశాల విద్యాభ్యాసం జరిగింది. తండ్రి మరణంతో కాలేజీ విద్యను మధ్యలోనే వదిలేశారు. 1982లో అజిత్ పవార్ రాజకీయ ప్రస్థానం మొదలైంది. చక్కెర ఫ్యాక్టరీ సహకార బోర్డు ఎన్నికల్లో తొలిసారి గెలుపొందారు. ఆ తర్వాత పుణె జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా విజయం సాధించారు. ఆ పదవిలో ఆయన సుదీర్ఘకాలంపాటు కొనసాగారు. మొదటిసారి బారామతి ఎంపీగా గెలుపొందిన అజిత్ పవార్ 1991లో తన చిన్నాన్న శరద్ పవార్ కోసం ఎంపీ పదవికి రాజీనామా చేశారు. అప్పుడు జరిగిన ఉపఎన్నికలో శరద్ పవార్ బారామతి ఎంపీగా గెలుపొంది పీవీ నర్సింహారావు కేబినెట్‌లో రక్షణ మంత్రిగా సేవలందించారు. అజిత్ పవార్ బారామతి నుంచి ఒకసారి ఎంపీగా, ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆరుసార్లు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సేవలందించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఎక్కువకాలం సేవలందించిన వ్యక్తిగా ఆయన ఘనత సాధించారు. 2022-23 మధ్యకాలంలో మహారాష్ట్ర ప్రతిపక్ష నేతగా అజిత్ పవార్ కొనసాగారు. అజిత్ పవార్ 2019 నవంబర్ 23న తిరుగుబాటు చేశారు. శరద్ పవార్ సారథ్యంలోని నేష్నలిస్ట్ కాంగ్రెస్ పార్టీని చీల్చి కొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీ,శివసేన సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వంలో చేరారు. దేవేంద్ర ఫడణవీస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. అజిత్ పవార్, ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ సోదరుడి కుమారుడు. 2023లో ఎన్సీపీ రెండుగా చీలింది. అందులో ఒక వర్గానికి అజిత్ పవార్ ఆధ్వర్యంలో, మరో వర్గం శరద్ పవార్ నాయకత్వంలో కొనసాగుతోంది. ఆ తర్వాత అజిత్ పవార్ ఎన్డీఏ ప్రభుత్వంలో చేరి మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల పింప్రిచించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ రెండు వర్గాలు కలిసి పోటీ చేసి అందరినీ ఆశ్చర్యపర్చాయి. అజిత్ పవార్ శరద్ పవార్ మళ్లీ కలిసిపోవడంపై ఎన్సీపీ వర్గాలు ఆనందం వ్యక్తం చేశారు. ఆనందం ఎంతో కాలం నిలవకుండానే అజిత్ పవార్ చనిపోవడంతో పార్టీ వర్గాలను కలిచివేస్తోంది.

**విద్యాప్రతిష్టాన్‌లో నేడు అజిత్‌పవార్ అంత్యక్రియలు**

ప్రభుత్వలాంచనాలతో నిర్వహణ, మూడురోజుల సంతాపదినాలు అజిత్ పవార్ అంత్యక్రియలు గురువారం నిర్వహించనున్నారు. పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు చేపట్టనున్నారు. ముంబైలోని విద్యా ప్రతిష్టాన్‌లో 29వ తేదీన ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు జరగనున్నట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆ అంత్యక్రియల్లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు కూడా కడసారి వీడ్కోలు పలికేందుకు వస్తున్నారని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. మహారాష్ట్ర సర్కారు బుధవారం పబ్లిక్ హాలీడే ప్రకటించింది. మూడు రోజుల పాటు సంతాప దినాలు పాటిస్తున్నట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు.

# అజిత్‌పవార్ మృతికి పలువురు ప్రముఖుల నివాళి

## ప్రగాఢ సంతాపం వెలిబుచ్చిన కేబినెట్



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతికి ఏపి మంత్రి మండలి సంతాపం తెలుపుతున్న దృశ్యం

విజయవాడ, జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్(66) విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడం దేశ రాజకీయాల్లో తీవ్ర విషాదాన్ని నింపిందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బుధవారం ఉదయం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో అజిత్ పవార్ సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈరోజు ఉదయం విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ హఠాత్తుగా మరణించడం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. తీవ్ర బాధకు గురిచేసింది. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అనుచరులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను అని సీఎం చంద్రబాబు అందులో పేర్కొన్నారు.

విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతిపై ఏపీ కేబినెట్ సంతాపం వ్యక్తం చేసింది. మంత్రి మండలి సమావేశం ప్రారంభ సమయంలో అజిత్ పవార్ విమాన ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహ ఐదుగురు చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. అజిత్ పవార్‌తో తనకు ఉన్న పరిచయాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ముంబై నుంచి బారామతి వెళ్తుండగా జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణంతో దిగ్భ్రాంతికి లోనయ్యానని తెలిపారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ మృతి తీరని లోటని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో కీలక నేత పవార్.. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ అత్యంత ప్రభావవంతమైన నేత. అనేక పర్యాయాలు ఉప ముఖ్యమంత్రిగా, మంత్రిగా పనిచేశారు. మహారాష్ట్ర రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. ఈ విషాద వార్త నేపథ్యంలో మహారాష్ట్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ముంబై నుంచి బారామతి వెళ్తుండగా జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణంతో దిగ్భ్రాంతికి లోనయ్యాను సీఎం చంద్రబాబు తన కేబినెట్ సహచరులతో వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ మృతి తీరని లోటని వెల్లడించారు. అనంతరం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి మృతికి సంతాపం తెలుపుతూ ఏపీ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీనికి సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మహారాష్ట్రలోనూ ఏపీ తరహాలోనే ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం కొనసాగుతుండగా.. అందులో పవన్ కళ్యాణ్ తరహాలోనే అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ఉన్నారు.

**అజిత్ పవార్ మృతిపై పవన్ కల్యాణ్ సంతాపం..**

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధ్యక్షుడు, ఎన్డీఏ కూటమి నాయకులైన అజిత్ దాదా పవార్ ఈరోజు జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారనే విషాద వార్త విని తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన చేసిన అంకితభావంతో కూడిన ప్రజాసేవ, మహారాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అందించిన అపారమైన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రజల పట్ల అజిత్ పవార్‌కున్న నిరంతర నిబద్ధతను గౌరవంతో స్మరించుకుంటారని తెలిపారు. ఆయన మరణం పట్ల నేను ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ తీవ్ర దుఃఖ సమయంలో అజిత్ పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

**అజిత్ పవార్ మృతిపై ఏపి బిజెపి నేత పీవీఎన్ మాధవ్ విచారం..**

అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతి చెందడంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## కల్తీ నెయ్యిని సృష్టించి దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరం : మంత్రి నారా లోకేష్

**విజయవాడ.జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు లడ్డూ ప్రసాదం విషయంలో మహాపాపం చేసి కూడా బుకాయించుకోవటం జగన్ కే చెల్లిందంటూ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రులతో లోకేశ్ అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి అంశాన్ని ప్రస్తావించారు. పవిత్రమైన తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా నివేదికను వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని జగన్‌పై మండిపడ్డారు. పాలే లేని కల్తీ నెయ్యిని సృష్టించి దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరమన్నారు. రూ. వందలకోట్ల కుంభకోణానికి పాల్పడటమే కాకుండా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వైసీపీ కుట్రలను ధీటుగా తిప్పికొట్టడంతో పాటు వారి భాగోతాన్ని ప్రజల్లోనే ఎండగడదామని మంత్రులతో జరిగిన సమావేశంలో నారా లోకేశ్ సూచించారు. అబద్దాలు చెబితే నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు.లెవన్ టీమ్ ఇప్పటికైనా తమ పద్దతి మార్చుకోవాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి మంత్రులు బలీయంగా తీసుకుని వెళ్ళాలని నారా లోకేష్ కోరారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అద్భుత విజయాలను సాధిస్తోందన్నారు. ఖచ్చితంగా విద్యా,వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలుస్తోందన్నారు.

## కారుణ్య నియామక దరఖాస్తు చేసుకోవడానికి వ్యవధి పరిమితం ఉండకూడదు : హైకోర్టు

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** కారుణ్య నియామకం చేయాలన్నది హక్కు కాకపోయినప్పటికీ సదరు నియామకం కోసం చేసుకునే దరఖాస్తును చట్ట ప్రకారం పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని హైకోర్టు తేల్చింది. విజయనగరం జిల్లా, కొత్తవలస గ్రామానికి చెందిన బి రాములు రైల్వేశాఖలో గ్యాంగ్‌మెన్‌గా చేస్తూ అనారోగ్య కారణాలతో స్వచ్ఛంధ ఉద్యోగ విరమణ తీసుకున్నారు. ఆ తర్వాత రాములు కుమార్తె నారాయణమ్మ కారుణ్య నియామం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఐదేళ్లలోపు దరఖాస్తు చేయలేదంటూ ఆమె దరఖాస్తును ఆఫీసర్లు తిరస్కరించడాన్ని క్యాట్ సమర్ధించింది. దీనిపై అప్పీల్ చేయడంతో హైకోర్టు ఆమె దరఖాస్తును ఖచ్చితంగా పరిశీలించి.నిర్ణయం తీసుకోవాలని తీర్పు వెలువరించింది. వాస్తవ ఆర్థిక ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని కారుణ్య నియామకం ఉండాలంది. యాంత్రికంగా, ఏకపక్షంగా, సాంకేతికంగా నిర్ణయం తీసుకోరాదని, ఈ కారణాలతో తిరస్కరించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. దరఖాస్తు చేయడంలో జాప్యం ఉందని చెప్పి కారుణ్య నియామకాన్ని తిరస్కరించడానికి వీల్లేదంది. తనకు, తన తండ్రికి రైల్వే శాఖలో కారుణ్య నియామక నిబంధన గురించి తెలియదని, ఈ కారణంగా ఐదేళ్ల ఆలస్యమైందని, ఇదేమీ తీవ్ర జాప్యం కాదని పిటిషనరు వాదనను సమర్ధించింది. పిటిషనరు నారాయణమ్మ చేసుకున్న దరఖాస్తును 3 మాసాల్లో పరిగణనలోకి తీసుకోవాలని రైల్వే అధికారులను జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్‌రారు,

జస్టిస్ గేదెల తుహిన్ కుమార్‌తో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. చావుకు ఎలాంటి వ్యత్యాసాలు ఉండవని, పుట్టినవాడు గిట్టక తప్పదని హైకోర్టు వ్యాఖ్యానించింది. అలాంటి వ్యక్తి ఉద్యోగం చేస్తూ కన్నుమూస్తే ఆ కుటుంబం ఆర్థికంగా అష్టకష్టాలు పడే దుస్థితి ఏర్పడకూడదని అభిప్రాయపడింది. ఈ క్రమంలోనే కారుణ్య నియామకం వెసులుబాటు వచ్చిందని గుర్తు చేసింది. కారుణ్య నియామకం హక్కు కానప్పటికీ ఆ కుటుంబ ఆర్థిక ఇబ్బందులను మాత్రం కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలని తీర్పు చెప్పింది.

# నియోజకవర్గానికో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

## - వైద్యారోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు..

### - ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ.. - మేల్ ఎంపిహెచ్‌ఎల నియామకానికి సిఎం గ్రీన్ సిగ్నల్..



:వైద్యారోగ్యశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

**చీఫ్‌బ్యూరోవిజయవాడ జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ఆరోగ్య వివరాలను నమోదు చేసి పర్యవేక్షి ంచేలా చేపట్టిన సంజీవని ప్రాజెక్టును త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని మెరుగుపర్చేలా క్షేత్ర స్థాయిలో వివిధ ప్రణాళికల్ని చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్ర బాబు సమీక్షి ంచారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాకు విస్తరించిన సంజీవని ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేపడుతున్న క్రమంలో పైలెట్ ప్రాజెక్టు అమలు తీరును అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. వచ్చే ఏప్రిల్ నుంచి రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి రానున్న క్రమంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..." సంజీవని ప్రాజెక్టు త్వరలో రాష్ట్రస్థాయిలో అమలు చేయబోతున్నాం. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమల్లో ఉంది. ఈ క్రమంలో దీనిపై పూర్తిస్థాయిలో శ్రద్ధ తీసుకోవాలి. టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చి... నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించే లక్ష ్యంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. శిశువుల నుంచి వృద్ధుల వరకూ సంజీవని ప్రాజెక్టు ద్వారా వైద్య సేవలు అందాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసేలా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నాం. ప్రజలకు వైద్య సేవలు అందించడంతోపాటు... ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నాం. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి... పోషకాహారాల వల్ల ఉపయోగాలేంటి అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. మొబైల్ యాప్ ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా చూస్తున్నాం. న్యూట్రిషన్ యాప్ కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి" అని సీఎం అన్నారు.

## బంగ్లాదేశ్‌లో అరెస్టైన విజయనగరం జిల్లా మత్స్యకారుల విడుదలకు తక్షణ చర్యలు..

### మంత్రి అచ్చెన్నాయుడు వినతితో స్పందించిన సిఎం చంద్రబాబు

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సిఎం లేఖ

**విజయవాడ జనవరి 27.ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరం జిల్లాకు చెందిన 9 మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ నౌకాదళం అరెస్టు చేసిన ఘటనను రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా లేఖ రాసి మత్స్యకారుల విడుదలకు అవసరమైన దౌత్య చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుంచి మాట్లాడుతూ, విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌కు చెందిన మెకానైజ్డ్ ఫిషింగ్ బోట్ అక్టోబర్ 13, 2025న ఉదయం 4 గంటలకు లోతు సముద్ర చేపల వేటకు బయలుదేరిన సమయంలో, అందులో ఉన్న 9 మంది మత్స్యకారులు వాతావరణ పరిస్థితులు, సముద్ర ప్రవాహాల కారణంగా అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దులు దాటారని తెలిపారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ నౌకాదళం వారిని అరెస్టు చేసినట్లు వివరించారు. అక్టోబర్ 22, 2025న సమీప ప్రాంతంలో వేట చేస్తున్న మరో పడవ సిబ్బంది ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చిందని, అప్పట్లో పడవ డ్రైవర్ బంగ్లాదేశ్ నౌకాదళం తమను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపినట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లగానే, మత్స్యకారుల కుటుంబాల పరిస్థితిని పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి వెంటనే స్పందించారని, కేంద్ర విదేశాంగ, హోంశాఖల ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వంతో దౌత్య పరమైన చర్చలు జరిపి మత్స్యకారులు మరియు వారి పడవను సురక్షి తంగా విడుదల చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారిని కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 13 మంది, పశ్చిమ బెంగాల్‌లో 122 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులు నిర్బంధంలో ఉన్నారని, పరస్పర విడుదల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఈ అంశాన్ని మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు గారు కోరినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## న్యాయస్థానం ప్రాంగణంలో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయస్థానంలో లొంగిపోవడానికి వచ్చిన నిందితుడిని అక్కడి హాల్లోనే అరెస్టు చేసిన పోలీసులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్నూలు జిల్లా, పత్తికొండ న్యాయవాదుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ యడ్లవల్లి లక్ష ్మణరావు విచారించారు. కర్నూలు జిల్లాలోని చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్, పత్తికొండ ఎస్ఐ ఆర్ విజరు కుమార్ నాయక్, చిప్పగిరి కానిస్టేబుళ్ల షబ్బీర్, రామోజీలకు వ్యక్తిగత నోటీసులు జారీ చేశారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని డిజీపి, కర్నూలు రేంజ్ డిఐజి, డిఎస్‌పిలకు కూడా నోటీసులు జారీ చేశారు. విచారణను రెండు వారాలకు వాయిదా వేశారు.

జడ్జి అనుమతి లేకుండా కోర్టు హాల్లోకి పోలీసులు చొరబడి నిందితుడిని బలవంతంగా అరెస్టు చేసిన ఘటనకు బాధ్యులైన వాళ్లపై చర్యలకు ఆదేశాలివ్వాలంటూ పత్తికొండ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి జి భాస్కర్ వేసిన వ్యాజ్యం తరపున న్యాయవాది కెవి రఘువీర్ వాదించారు.

## సిఐ కనకారావుకు ప్రశంసాపత్రం.. తెలుగు తమ్ముళ్ల ఆగ్రహావేశాలు

**గన్నవరం(కృష్ణా), జనవరి 28 ప్రభాతవార్త:** వైసిపి పాలనలో కృష్ణాజిల్లా గన్నవరంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేసిన అప్పటి సిఐ కనకారావుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందచేయటంపై తెలుగుతమ్ముళ్ళు మండి పడుతున్నారు. అక్రమ కేసులతో తమను మానసికంగా వేధించినందుకు ఈబహుమతి ఇచ్చారాఅని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే వైసిపి పాలనలో గన్నవరంలో టిడిపి కార్యాలయంపై వైసిపి మూకలు దాడిచేసి కార్యాలయాన్ని ధ్వంసం చేసారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కార్యాలయం వద్దకు చేరుకుని వైసిపి దుండగులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈసందర్భంగా రెండుపార్టీల శ్రేణుల మధ్య తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఈక్రమంలో వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం కార్యకర్తలపై రాళ్ళదాడికి దిగటంతో టిడిపి కార్యకర్తలు, నాయకులతోపాటు అప్పటి సిఐ కనకారావుకు రాళ్ళదాడిలో గాయాలు అయ్యాయి. ఈఘటనలో దాడి చేసిన వారిని వదలివేసి బాధితులపైనే కనకారావు కేసులు పెట్టి అరెస్ట్ చేసారు. కనకరావుని వైసిపి నాయకులు రాయితో కొట్టినట్లు వీడియో సాక్ష్యం ఉన్నప్పటికీ తనపై టిడిపి శ్రేణులు దాడిచేసి గాయపరచినట్లు కనకరావు పోలీసులకు ఫిర్యాదు చేసారు. అంతేకాకుండా రెండడుగులు ముందుకు వేసి ఏకంగా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి టిడిపి శ్రేణులను తీవ్ర వేధింపులకు గురిచేసారు. అప్పట్లో ధ్వంసం అయిన కార్యాలయాన్ని పరిశీలించేందుకు గన్నవరం వచ్చిన చంద్రబాబునాయుడునూ కనకారావు అడ్డుకున్నారు. ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కనకారావును విఆర్‌కు పంపించారు. తాజాగా విజయవాడ పోలీస్ కంట్రోల్ రూంలో సిఐగా నియమించారు. ఇదిలా ఉండగా విజయవాడలో తొలిసారి జరిగిన జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ లక్ష్మీశా, సిపి రాజశేఖర్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందించారు.



## 'కల్తీ'నెయ్యి సరఫరాలో మళ్లీ కీలక మలుపు!

**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి స్వచ్ఛమైన ఆవునెయ్యికి బదులు కల్తీజరిగిన నెయ్యి సరఫరా కేసులో మళ్ళీ కీలక మలుపుతిరుగనుందా అనేఅనుబమానాలు వ్యక్తమవుతూన్నాయి. ఇప్పటికే తిరుమలకు కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించి పక్కా ఆధారాలు,రికార్డులు సేకరించిన సిబిఐ సిట్ బృందంలోని సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంబా నేతృత్వంలోని టీమ్ నిందితులను అరెస్ట్ చేసినెల్లూరు ఏసిబి కోర్టు జైలుకు తరలించింది. వారందరినీ పలు దఫాలుగా కస్టడీకి తీసుకుని విచారణ చేయడం, చివరకు మాజీ ఛైర్మన్ పిఎ చిన్నఅప్పన్న వ్యవహారంపై హైకోర్టులో సిబిఐ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. పాత్రధారులైన ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒ అపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలతో బాటు టిటిడి మార్కెటింగ్,కొనుగోళ్ళ కమిటీ అధికారులను నిందితులుగా చేర్చారు.

## వేసవిలో విద్యుత్ కోతలను నియంత్రించే దిశలో ప్రభుత్వం ముందస్తు చర్యలు

**విజయవాడ.జనవరి 28,ప్రభాత వార్తప్రతినిధి:** వేసవిలో విద్యుత్ కోతలను నియంత్రించే దిశలో ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.తదనుగుణంగా ఇంధన శాఖా అధికారులు సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేశారు. దీనికోసం ఏపీలో అందుబాటులో ఉన్నటువంటి వనరుల నుంచి గరిష్ఠ విద్యుత్ ఉత్పత్తి దిశగా కార్యాచరణను ప్రారంభించారు. రాష్ట్రంలో 21,153 మెగావాట్ల స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. అందులో పునరుత్పాదక విద్యుత్ 37 శాతంగా ఉంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారం నుంచే కరెంటు వాడకం క్రమంగా పెరిగి, వేసవిలో గ్రిడ్ గరిష్ఠ డిమాండ్ సుమారు 14,500 మెగావాట్లకు చేరవచ్చని ఓ అంచనా. గతేడాది 13,712 మెగావాట్లుగా నమోదు అయింది. ఈ క్రమంలో స్వాపింగ్ ద్వారా హారియాణా, జమ్మూ నుంచి విద్యుత్ తీసుకోనున్నారు. ఈ లెక్కన చూస్తే కొన్ని టైం బ్లాక్ (ప్రతి 15 నిమిషాలు ఒక టైం బ్లాక్)లలో మాత్రమే స్వల్పంగా కొనాల్సి రావొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఉదయం, సాయంత్రం పీక్ డిమాండ్ వేళల్లో జెన్‌కో థర్మల్ కేంద్రాల నుంచి గరిష్ఠ విద్యుత్ ఉత్పత్తి చేయాలని యోచిస్తున్నారు.

## అనామకులు కొండదిగాల్సిందే : పోలీసులు

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను ,ప్రశాంతతను కాపాడటానికి అనధికార వ్యక్తులు,అనామకులు కొండ దిగాల్సిందేనని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు హెచ్చరించారు. పలు రకాలుగా తిరుమలలో కూలీలుగా, కార్మికులుగా, దుకాణాల్లో పనిమనుషులుగా ఉంటున్న వారందరూ తిరుమలలో ఉంటూ ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారు. ఇలాంటి వారిని కొండదించేలా ఎస్పీ ఆదేశాల మేరకు తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. బుధవారం వేకువజామున అనధికారికంగా కల్యాణకట్ట, డిఎంబి రోడ్డు మార్గాల్లో దీర్ఘకాలంగా ఉన్న వారిని 32మందిని తిరుమల నుండి ప్రత్యేక వాహనాల్లో తిరుపతికి తరలించారు. అనుమానాస్పదంగా కనిపించిన 15మందిపై వారి నేరచరిత్రను తెలుసుకున్నారు.

# తిరుమల సమాచారం

## పటిష్ట ఏర్పాట్లతో రామకృష్ణతీర్థ ముక్కోటి విజయవంతం చేద్దాం: టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని తీర్థాలలో జరిగే ముక్కోటి ఏకాదశులలో ఫిబ్రవరి 1న రామకృష్ణతీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తులకు చక్కటి ఏర్పాట్లుచేయాలని టిటిడిఅదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. భక్తులకోసం సకల సౌకర్యాలు కల్పించాలని, అదనపు ఏర్పాట్లుచేసి అటవీ,విజిలెన్స్ విభాగాలు పాపవినాశనం వద్ద నుండి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రామకృష్ణతీర్థముక్కోటి ఉత్సవాల భక్తుల సౌకర్యాలపై తీసుకోవాల్సిన చర్యలు,ఏర్పాట్లపై బుధవారం సాయంత్రం తిరుమలలోని పద్మావతి అతిథిగృహంలో అధికారులతో సమీక్షించారు. అధిక బరువు, ఆస్తమా, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న యాత్రికులను, చిన్నపిల్లలను, అనుమతించవద్దని తెలిపారు. భక్తులకు అత్యవసర పరిస్థితుల్లో వైద్యసేవలకు రెండు అంబులెన్స్‌లు, నాలుగు మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని సూచించారు.

ప్రైవేట్ వాహనాలు, ద్విచక్రవాహనాలను ఫిబ్రవరి 1న పాపవినాశనానికి అనుమతించడంలేదని, ఏపిఎస్‌ఆర్టీసి ద్వారా భక్తులు చేరుకోవాలని తెలిపారు.1వతేదీ ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 12గంటలవరకు మాత్రమే ఈ తీర్థానికి అనుమతిఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమన్నారాయణ, ఆలయ పేష్కార్ రామకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, రవాణ జిఎం శేషారెడ్డి, విఎస్ఒ అల్లంసురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవరప్రసాదినికి రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పథకాల్లో బాలాజీ ఆరోగ్య వరప్రసాదినికి దాత 10లక్షలు రూపాయలు డిడి విరాళం అందించారు. గుంటూరుకు చెందిన ఏఎస్ఆర్ కన్వెన్షన్ సంస్థ ప్రతినిధులు ఈ విరాళాల డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## సరళమైన పద్ధతుల్లో విద్యార్థులకు శిక్షణ

### - తరగతి గదుల్లో ఆధునిక వసతులు - టిటిడి జెఇఒ శ్రవణంలో విస్తృత పరిశీలన



**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న శ్రవణం శిక్షణ సంస్థలో విద్యార్థులకు సరళమైన పద్ధతుల్లో శిక్షణ ఇవ్వాలని, తరగతి గదుల్లో ఆధునిక వసతులు కల్పించాలని టిటిడి నూతన జెఇఒ డాక్టర్ ఎ.శరత్ సూచించారు. వినికిడి లోపం గల పిల్లలు శ్రవణంలో చేరగానే వీడియో రికార్డుచేసి తదుపరి శిక్షణ, అనంతరం వెలుపలకు వెళ్ళే అంశాలను వీడియో తీసి పిల్లల సంరక్షకులకు ఇస్తే వారిలో మరింత ఆనందం కలుగుతుందన్నారు. 0-5వయస్సు పిల్లలకు శిక్షణలో వివిధ దశల పురోగతి కనిపించేలా శ్రవణం ప్రాంగణంలో బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు. శ్రవణంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ ఆదేశాలతో చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జెఇఒగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శరత్ తొలిపర్యటనగా శ్రవణం శిక్షణ సంస్థను పరిశీలించారు. ఇక్కడ పిల్లలను పలకరించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఇక్కడే విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై సౌకర్యాలు, సదుపాయాలు, బోధన అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పిల్లలకు శిక్షణ చాలా బావుందని తల్లిదండ్రులు సంతృప్తి చెందారు. మెరుగైన బోధనాంశాలు, బోధనా పద్ధతులు, మెటీరియల్, పాఠ్యాంశాలు అంశాలపై డిఇఒ వెంకటసునీలును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇలు వెంకటేశ్వర్లు, మనోహరం, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్, శ్రవణం ప్రాజెక్టు ఎఇఒ అమ్ములు, డిఇ సరస్వతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 8నుండి కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8వతేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 3న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 7వతేదీ శనివారం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగుతుంది. ఫిబ్రవరి 8వతేదీ ఉదయం ద్వజారోహణంతో శ్రీకారం చుట్టే బ్రహ్మోత్సవాలు తొలిరోజు రాత్రి హంసవాహనం, 9న సూర్యప్రభవాహనం,చంద్రప్రభవాహనం, 10న భూతవాహనం, సింహవాహనం, 11న మకరవాహనం, శేషవాహనం, 12న తిరుచ్చిఉత్సవం, అధికార నందివాహనం, 13న వ్యాఘ్రవాహనం, గజవాహనం, 14న కల్పవృక్షవాహనం, అశ్వవాహనం, 15న మహాశివరాత్రి వేడుకలతోబాటు రథోత్సవం(భోగితేరు),అధికార నందివాహనం, 16న పురుషామృగవాహనం, శివపార్వతుల కల్యాణోత్సవం, తిరుచ్చివాహనం, 17న చివరగా త్రిశూల స్నానం, ధ్వజావరోహణం,రవాణాసురవాహనంతో ముగుస్తాయి. బ్రహ్మోత్సవాల్లో ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణలు, శంఖనాదాలు, శివనామస్మరణ తో మారుమోగుతాయి. ప్రతిరోజూ ఉదయం,రాత్రి 7గంటలనుండి 9గంటల వరకు వాహనసేవలు ఊరేగుతాయి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం. 124/2025-26, తేది: 22.01.2026
అనకాపల్లి (R&B) డివిజన్‌లో 01 పని కొరకు రూ.4.48 లక్షల మొత్తానికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 30.01.2026 మ.3.00 గం. నుండి 16.02.2026 మ.3.30 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అనకాపల్లి
DIPR.No.18900/CL/Advt/1/1/2022-23, తేది: 28.01.2026

VMRDA
విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
రహదారి అభివృద్ధి ప్రణాళికా పై పౌరుల అభ్యంతరాలు సూచనలు
□□.No.11025□37□/130/2024 □e-2612855□□ □□.24-01-2026
సూచిక : 1. ఆమోదించిన రహదారి అభివృద్ధి ప్రణాళికా □□ No. 11025□37□/130/2024 □e-2612855□ □□de □□P No. 2/2024□ o□ 10.03.2025.
2. □.□.M□.No. 4 MA □ □□ □ep□.□ □□. 09.01.2025.
□□□
మెట్రోపాలిటన్ కమిషనర్, విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారు 24 మీటర్ల వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రోడ్డు □□.No.161 వద్ద జాతీయ రహదారి నుండి తాళ్లవలస గ్రామం, భీమునిపట్నం మండలం మరియు దొరతోట రోడ్డు □□.No.161 వద్ద NH-16 నుండి నేరేళ్ళవలస గ్రామంలోని □□.No.8/P కి అనుసంధానం చేస్తూ రహదారి అభివృద్ధి ప్రణాళికను ఆమోదించియున్నారు. మంజూరు చేయబడిన మాస్టర్ ప్లాన్ -2041 ప్రకారం, □□□.M□. No. 136 MA □ □□ □ep□.□ d□.08.11.2021□ది 24 M□□.వెడల్పు గల రహదారిగా ప్రతిపాదించబడింది. ఈ కార్యాలయం 24 M□□.(80 అడుగులు) రోడ్డు విస్తరణ కోసం చేపట్టింది మరియు అదే రోడ్డు అభివృద్ధి ప్రణాళికను ఎగ్జిక్యూటివ్ అథారిటీ 1వ సూచికలో ఆమోదించింది.
పై 2వ సూచిక ప్రకారం, □□□ జారీ చేసే ముందు పేపర్ ప్రచురణ ఇవ్వాలి మరియు స్క్రూటినీ కమిటీ ఆమోదం పొందాలి. క్రింద పేర్కొన్న ఆస్తులు 24 M□□మాస్టర్ ప్లాన్ రోడ్ యొక్క అలైన్‌మెంట్‌లో కూడా ఉన్నాయి, దీనికి రోడ్ డెవలప్‌మెంట్ ప్రయోజనం కోసం సేకరించాల్సిన అవసరం ఉంది.

| ఆర్. డి.పి. నందు గల స్థలము సంఖ్య | యజమాని పేరు | సర్వే నెం.& గ్రామం పేరు | కోల్పోయిన స్థల విస్తీర్ణత |
|---|---|---|---|
| 1. | శ్రీ కోనేరు అభిషేక్ | 161-1, తాళ్లవలస | య 0.098 సెం |
| 2. | శ్రీ కోనేరు అభిషేక్ | 161-2, తాళ్లవలస | య 0.0872 సెం |
| 3. | శ్రీ కోనేరు అభిషేక్ | 161-3, తాళ్లవలస | య 0.0589 సెం |
| 4. | శ్రీ కె. నాగ వీర వెంకట సత్యనారాయణ | 164-8, తాళ్లవలస | య 0.008 సెం |
| 5. | శ్రీ వేగి రమణ | 161-5, తాళ్లవలస | 107.67 చ.మీ |
| 6. | శ్రీ పంచదార్ల అశోక్ కుమార్ | 164-10, తాళ్లవలస | 25.12 చ.మీ |
| 7. | శ్రీ బంగారి సూర్య ప్రకాశ రావు | 161-8, తాళ్లవలస | 233.57 చ.మీ |
| 8. | శ్రీ మొహమ్మద్ యాసిన్ | 161-7, తాళ్లవలస | 33.56 చ.మీ |

కావున ప్రభుత్వము వారు నూతనముగా సడలించిన నిబంధన ప్రకారము □□. No. 161 వద్ద జాతీయ రహదారి తాళ్లవలస గ్రామం, భీమునిపట్నం మండలం నుండి □□.No.8 నేరేళ్లవలస గ్రామం, భీమునిపట్నం మండలం వరకు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వసితులకు టి.డి.ఆర్. ఇచ్చు విషయమై పైన పేర్కొన్న సర్వే నంబర్లు లేదా విస్తీర్ణాలలో పైన పేర్కొన్న వ్యక్తుల యాజమాన్యానికి సంబంధించి ఏమైనా అభ్యంతరములు /సూచనలు ఉన్నయెడల వి.యం.ఆర్.డి.ఏ. ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుండి 07 రోజులోపు వి.యం.ఆర్.డి.ఏ. వారికి తెలియజేయవలెను అభ్యంతరములు / సూచనలు మొదలగునవి లేనియెడల పై అభ్యర్థి టి.డి.ఆర్. ఇచ్చు విషయమై నిబంధనల ప్రకారము ఆమోదము తెలుపబడునని తెలియజేయడమైనది.
సం/- మెట్రోపాలిటిన్ కమీషనర్, □M□□A

29-1P□g7exHMNWJQE.qxdo/p:29-1P□g7exHMNWJQE.qxd 1/1/02 6:00 AM Page 1



### థాయిలాండ్ బీచ్ కుస్తీ పోటీలకు

# అంబేద్కర్ గురుకులం విద్యార్థి ఎంపిక



విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: థాయ్‌ల్యాండ్‌లో జరగనున్న బీచ్ కుస్తీ పోటీలకు దేశం తరపున ఎంపికైన డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థిని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అభినందించారు. పల్నాడు జిల్లా యడ్లపాడు డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం 9వ తరగతి విద్యార్థి ఆర్. శివ మల్లిఖార్జున 2026 జనవరి 23 నుంచి 26 వరకు విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి బీచ్ కుస్తీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్, జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించి ఈ ఏడాది మార్చిలో థాయ్‌లాండ్‌లో జరగున్న కుస్తీ పోటీలకు దేశం తరపున ఆంధ్రప్రదేశ్ నుంచి శివ మల్లికార్జున ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం వెలగపూడి సచివాలయంలో విద్యార్థిని మంత్రి డిఎస్ బీవీ స్వామి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సంక్షేమం అందించటంతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. పేద విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నాని మంత్రి వీరాంజనేయ స్వామి అన్నారు.

## ఇవిఎంలకు పటిష్ట భద్రత

విజయవాడ (గన్నవరం), జనవరి 28 ప్రభాత వార్త: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు, వివిప్యాట్‌లు నిలువ ఉంచిన గోదాముకు పటిష్ట భద్రత కల్పించినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా నెలవారీ తనిఖీల్లో బాగంగా బుధవారం కలెక్టర్ గొల్లపూడి మార్కెట్ యార్డులోని ఇవిఎంల గోదామును వివిధ రాజకీయపార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా గోదాములో అగ్ని మాపక పరికరాలు, విద్యుత్ సరఫరా, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు.

అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్‌లో సంతకం చేసారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ఇవిఎంలను భద్రపరుస్తున్న గోదామును ఎప్పటికప్పుడు తనిఖీ చేయటంతోపాటు, ప్రతిమూడు నెలలకు ఒకసారి వివిధ రాజకీయపార్టీల నాయకులతో కలిసి తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు.

ఈకార్యక్రమంలో డిఆర్ఓ యం.లక్ష్మీనంసింహం, వై.రామయ్య (తెలుగుదేశం), కందుల పరమేశ్వర్ (ఆప్), కె.వెంకటరత్నం (బిఎస్పీ), జే.శ్రీనివాస్ (జనసేన), బొంతు కృష్ణారెడ్డి (బిజెపి), ఆర్.రమణయ్య (వైసిపి), ఎన్.ధనుంజయరావు (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తికి విశేష ఆదరణ



ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమలరావు

● ఆర్‌టిసి సమస్యలను పరిష్కరిస్తాం: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకాన్ని విశేషంగా ఆదరణ లభిస్తుందని రోడ్డు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. విజయవాడ ఆర్టీసీ సమావేశ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకాన్ని విశేషంగా ఆదరణ లభిస్తుందని, 18 నెలలుగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నా స్త్రీ శక్తి పథకం మహిళలకు సంపూర్ణ సంతృప్తిని ఇస్తోందనీ, స్త్రీ శక్తి పథకాన్ని పూర్తి బాధ్యతతో, పారదర్శకంగా అమలు చేస్తున్నామని, గత ఐదేళ్లుగా పరిష్కారం కాని ఆర్టీసీ సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు, ట్రాన్స్‌జెండర్స్‌కు పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. ఇప్పటివరకు 40 కోట్ల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఆర్టీసీకి రూ.1,388 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు.

పథకం అమలుతో బస్సుల్లో మహిళా ప్రయాణికుల శాతం 40 శాతం నుంచి 63.4 శాతానికి, రోజువారీ మహిళా ప్రయాణికుల సంఖ్య 16.11 లక్షల నుంచి 24.14 లక్షలకు పెరిగిందని తెలిపారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా 1,413 అదనపు ట్రిప్పులు, 64,647 అదనపు కిలోమీటర్లు ఆపరేట్ చేస్తున్నామని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం 63 బస్ స్టేషన్లలో ఆర్.ఓ. వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్ల పునరుద్ధరణకు 152 బస్ స్టేషన్లకు రూ.24 కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు.

సమావేశం అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులకు మంత్రి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడలో ఏపీఎస్‌ఆర్టీసీ నూతన కార్గో కౌంటర్‌ను మంత్రి ప్రారంభించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక భారం తగ్గడంతో పాటు వారి స్వావలంబన, భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిస్పష్టం చేశారు. ఎండీ ద్వారక తిరుమలరావు, ఈడీలు, డిపిటిఓలు. సమావేశంలో పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

- మంత్రులు సవిత, డోల బాలవీరాంజనేయ స్వామి, ఫరూక్ భేటీ
- హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చ



విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెనూ అమలు, హాస్టళ్లలో పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య భద్రతతో పాటు సాంకేతిక విద్య పకడ్బందీగా అందించేలా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు, కాస్మొటిక్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల కడుపు నింపేలా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు, వార్డెన్లకు, ఇతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ పెట్టామన్నారు. హాస్టళ్లలో రుచికరమై భోజనం తయారీకి కుక్, కమాటీ పోస్టులు భర్తీ చేశామన్నారు. త్వరలో బీసీ హాస్టళ్లలో పారిశుద్ధ్యం అమలు కోసం సిబ్బందిని నియమించనున్నామన్నారు. సాంకేతి విద్య కోసం గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హాస్టళ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు కూడా అందజేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీకి ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ బృందాలు తరుచూ హాస్టళ్లను సందర్శించి, పనితీరు మెరుగుకు కృషి చేస్తాయని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయా సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

# యువ క్రీడాకారులకు ఎలైట్ క్రికెట్ లీగ్ చక్కని వేదిక

ఎలైట్ క్రికెట్ లీగ్ ప్రారంభ వేడుకల్లో మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, నటుడు ప్రభాకర్




విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్ (ఇసిఎల్) ప్రారంభ వేడుక విజయవాడలోని హోటల్ వివంతలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. విశాఖపట్నంలోని ఏసిఎ-విడిసిఎ క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ లీగ్‌ను ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, యువతకు క్రికెట్‌తో పాటు అన్ని క్రీడా రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎలైట్ క్రికెట్ లీగ్ రాష్ట్ర యువ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునే మంచి వేదికగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస, నటుడు ప్రభాకర్, ఇసిఎల్ చైర్మన్ ఫౌండర్ చామల ఉదయ్ చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ చామల భానుచంద్ర రెడ్డి, కోఫౌండర్ డైరెక్టర్ ఎం. రవీంద్ర రెడ్డి, ఎం.సుధీర్, ఈ. విజయ్‌రెడ్డి, శివారెడ్డి, నరేష్ రెడ్డి, సాయి పాల్గొన్నారు.



# పల్లిపాడు డైట్ కళాశాలకు మహర్దశ

రూ.13.50 కోట్లతో నూతన భవనాలకు శంకుస్థాపన: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

ఇందుకూరుపేట (నెల్లూరు) జనవరి 28 ప్రభాత వార్త: ఇందుకూరుపేట మండలం పల్లిపాడులోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ కళాశాలకు మహర్దశ పట్టిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రూ.13.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన భవన సముదాయానికి ఆమె ఘనంగా శంకుస్థాపన చేశారు. విద్యా సంస్కరణల్లో భాగంగా పునర్నిర్మాణం ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ 1990లో నిర్మించిన ఈ డైట్ కళాశాల భవనాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన విద్యా సంస్కరణల్లో భాగంగా ఈ చారిత్రక సంస్థకు కొత్త జవజీవాలు పోసేందుకు నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ఎందరో గొప్ప ఉపాధ్యాయులను అందించిన ఈ సంస్థ తన నియోజకవర్గంలో ఉండటం గర్వకారణమని తెలిపారు. అత్యాధునిక వసతులతో నిర్మాణాలు నూతనంగా నిర్మించబోయే భవనాల్లో కాలానికి అనుగుణంగా అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ అత్యాధునిక లైబ్రరీ. శిక్షణార్థులకు డార్మిటరీలు, సిబ్బందికి స్టాఫ్ క్వార్టర్స్. విశాలమైన సెమినార్ హాళ్లు. సాంకేతికత ఎంత పెరిగినా, విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. నేటి టీచర్లు కేవలం బోధనకే పరిమితం కాకుండా విద్యార్థులకు సరైన మార్గం చూపే మెంటార్స్‌గా మారాలి అని ఆమె పిలుపు నిచ్చారు. పనులను నాణ్యతతో గడువు లోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

### ప్రజా సమస్యలపై స్పందన

ఇదే క్రమంలో పల్లిపాడు వద్ద పెన్నా నది పొర్లుకట్టలను బలోపేతం చేయాలని స్థానికులు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.బాలాజీ రావు, టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, డైరక్టర్ వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, గుండాల కృష్ణారెడ్డి, చింతంపంటి వెంకట రమణయ్య, హరీష్, అవ్వారు ఏడుకొండలు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలి

## దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపు




అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో: మనదేశంలో యువత ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి యువతలో మార్పు రావాలని, ప్రతి ఒక్కరిలో సేవా గుణం ఉండాలని మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపు నిచ్చారు. అనంతపురం నగరంలోని శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమం దత్త మందిరంలో నూతనంగా నిర్మించిన అనంత వేదిక కమ్యూనిటీ హాల్‌ను బుధవారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రారంభించారు. ఆయనతోపాటు శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మీ మీ అనుకూలంగా ఉన్న దేవాలయాల్లో అన్నదానము ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, అది మీ కుటుంబానికి మంచి చేస్తుందని ప్రతి ఒక్కరూ ఏదో విధంగా తోటి మనిషికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకున్న నాడే మన దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని స్వామీజీ ఆకాంక్షించారు. అంతకుముందు శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దత్తపీఠం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి మనిషికి సేవ చేయాలన్న స్వామీజీ ఆశయాన్ని నెరవేర్చడానికి దత్త పీఠం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. అనంత వేదిక నిర్మాణంలో సహకరించిన వారికి స్వామీజీ చేతుల మీదుగా అభినందనలు ప్రసాదాలు అందజేశారు. అనంతపురం ట్రస్టు ట్రస్ట్ సభ్యులు తిరుపాల్ రెడ్డి, శర్మ, శ్రీనివాసరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, తదితరులను స్వామీజీ ఆశీర్వదించారు.

# రీసర్వేపై వైకాపాదంతా దుష్ప్రచారం

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి



గుంటూరు, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: సర్వే రాళ్లపై జగన్ బొమ్మ వేయించేందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, సుమారు రూ.700 కోట్లను వైకాపా ప్రభుత్వం దోచుకుందని ఎమ్మెల్యే మాధవీరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె ఘాటుగా స్పందించారు. వైసిపి నాయకులు 'క్రెడిట్ చోరీ' అంటూ పెద్ద ఎత్తున గగ్గోలు పెడుతున్నారని, డబ్బులు పెట్టుకుని మాట్లాడించే పేటీఎం బ్యాచ్‌ను ముందు పెట్టుకుని ప్రజలను తప్పుదారి పట్టించాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కానీ అసలు నిజం ఏంటంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తుండటమే వీళ్ల భయానికి కారణం అని అన్నారు. ఒక ఆయుధం పిచ్చోడు చేతిలో ఉంటే ఎలా నాశనం చేస్తుందో, అదే ఆయుధం మంచి వ్యక్తి చేతిలో ఉంటే ఎలా ప్రజలకు ఉపయోగపడుతుందో.. ఈరోజు పట్టాదారు పాస్ పుస్తకాలు దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. భూ రీసర్వే పేరుతో జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో చేసిన దోపిడీలు, ఆక్రమణలు ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. అందుకే పట్టాదారు పాస్ పుస్తకాలు చేతికి వస్తే తమ దుర్మార్గాలు మళ్లీ గుర్తొస్తాయేమో అన్న భయంతో, వీళ్లంతా బయటకు వచ్చి 'క్రెడిట్ చోరీ' అంటూ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందంజలో నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, ఆ ప్రయాణంలో కార్యకర్తలంతా సైనికుల్లా నిలబడతామని మాధవి స్పష్టం చేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు విస్తృత ప్రచారం

● ఆ సంస్థ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ● సిబి, ఐఇసి శిక్షణా కార్యక్రమాలకు రూ.103.05 కోట్లు




విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవగాహనా కార్యక్రమాలలో డైరెక్టర్లు చురుకుగా పాల్గొనాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పిలుపు ఇచ్చారు. అమరావతిలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డైరెక్టర్లు, అధికారులు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించే సంస్థల ప్రతినిధులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను సమీక్షి ంచారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో సిబి (కెపాసిటీ బిల్డింగ్), ఐఇసి(ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్) కార్యక్రమాల నిర్వహణకు మొత్తం రూ.103.05 కోట్లు కేటాయించినట్లు వివరించారు. అర్బన్ ప్రాంతాలలోని మునిసిపాలిటీలను రెండు ఏజన్సీలకు అప్పగించినట్లు చైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. స్వచ్ఛతపై అవగాహన కల్పించవలసిన పారిశుద్ధ్య కార్మికులు, మునిసిపల్, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు... వంటి వారిని 12 కేటగిరీలుగా విభజించి శిక్షణ ఇస్తారని వివరించారు. ఏఐఐఎల్ఎస్‌జీ (ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్), వాష్ సాహస్ అనే సంస్థలకు పట్టణ ప్రాంతాలలో ఈ కార్యక్రమాల నిర్వహణను అప్పగించినట్లు తెలిపారు. ఇందుకోసం ఈ రెండు సంస్థలకు సిబికి రూ.23.83 కోట్లు, ఐఇసికి రూ.7.54 కోట్లు, మొత్తం రూ.31.37 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు.

### అన్ని వర్గాలను భాగస్వాములను చేయాలి

డైరెక్టర్లు అందరూ కూడా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జరిగే కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని, శిక్షణ పొందడంతోపాటు మీ మీ ప్రాంతాలలో అన్ని కార్యక్రమాలను పర్యవేక్షి ంచాలని చెప్పారు. వివిధ వ్యాపార సంస్థల అసోసియేషన్ల వారు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, కళాకారులు, గాయకులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, విశ్వవిద్యాలయాల వారిని, రిటైర్డ్ ఉద్యోగులను, వివిధ సేవాదళ్ సేవకులు, వాకర్స్ అసోసియేషన్ల వారు, గృహిణులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజల్లోకి వెళ్లి, పారిశుద్ధంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేషన్ చేపట్టిన, చేపట్టబోయే కార్యక్రమాలను పట్టాభిరామ్ వివరించారు. ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు వారికి దిశానిర్దేశం చేశారు.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, ఏజన్సీలు నిర్వహించే కార్యక్రమాలు ఇంకా చురుకుగా ఉండాలని, ఫలితాలు కనిపించాలని చెప్పారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పొమ్మాల సంపత్ కుమార్ కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్లింగ్(ఎస్ఎల్ఎఫ్) ఆవశ్యకతను వివరించారు. స్వచ్ఛంద సంస్థలు రెండూ ఇప్పటి వరకు 11 వేల మందికి శిక్షణ ఇచ్చినట్లు కార్పొరేషన్ ఎండి బొమ్మినేని అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జేడీ (అర్బన్) భాగ్యలక్ష్మి ్మ, ఈడీలు ఊర్మిళాదేవి, అర్జునరావు, కార్పొరేషన్ డైరెక్టర్లు ఆరుద్ర భూలక్ష్మి ్మ, బొమ్మినాయుని లక్ష్మణరావు, ఎం.నాగలక్ష్మి ్మ, మువ్వల వెంకటరమణ, ఎన్.పర్వీన్ బాను, బోలెం నాగమణి, పరుచూరి భవానీ రవికుమార్, సలాది పట్టాభిరామయ్య, బుచా రాము, రెడ్డివారి మంజునాథ్, సన్నరెడ్డి కల్పనారెడ్డి, చిన్ని శ్రీనివాసరావు, కూచిపూడి ఉదయభాస్కర్, వాష్ ప్రతినిధులు కిషోర్ కుమార్, అర్జున్ ప్రసాద్, శివ కురెళ్ల, ఏఐఐఎల్ఎస్‌జీ ఏజన్సీ నోడల్ ఆఫీసర్ ఏ.శివన్నారాయణ, కేపీఎంజీ ప్రతినిధులు వంశీ, శైలి, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఆటవిక రాజ్యం లా రెండేళ్ల చంద్రబాబు పాలన

● మద్యం, ఇసుక మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు ● టిడిపి ఎమ్మెల్యేలు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నా చర్యలు శూన్యం ● వైకాపా అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ ధ్వజం




విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: రెండేళ్ల చంద్రబాబు పాలన అటవీక రాజ్యంలా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ ఆరోపించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో భీమవరం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో అటవీక రాజ్యం (జంగల్‌రాజ్) నడుస్తోందని, దోచుకో, పంచుకో, తినుకో అనే రీతిలో పాలన సాగుతోందని ఘాటుగా విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలన్నీ అబద్ధాలేనని తేలిపోయిందని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "చంద్రబాబు ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రైతులు, మహిళలు, యువత సహా ఏ ఒక్క వర్గానికైనా మంచి జరిగిందా? మా ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి ప్రతి హామీని నెరవేర్చిన పాలన మాది. కానీ ఇప్పుడు హామీలను మోసపూరితంగా గాలికొదిలేశారు. ఎన్నికలప్పుడు బాండ్లు పంచిపెట్టి ప్రజలను దగా చేశారు. ఇలాంటి మోసాలు చేసే వారిపై 420 కేసులు పెడతారు. కానీ చంద్రబాబు, ఆయన కూటమి నేతలు మాత్రం బయట తిరుగుతున్నారు," అని జగన్ విమర్శించారు."మద్యం వ్యాపారం మొత్తం మాఫియా చేతుల్లోకి వెళ్లింది. ప్రైవేట్ షాపులన్నీ వాళ్ల మనుషులకే ఇచ్చారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను వేలం పెట్టి మరీ అమ్ముకుంటున్నారు. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతూ, పర్మిట్ రూమ్‌లు నడుపుతూ, కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల రక్తం తాగుతున్నారు. ఇసుక మా హయాంలో ప్రభుత్వానికి ఏటా రూ.750 కోట్లు ఆదాయం తెచ్చిపెడితే, ఇప్పుడు ఫ్రీ అని చెప్పి అక్రమంగా తవ్వేస్తూ రెట్టింపు ధరకు అమ్ముతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు" అని జగన్ ఆరోపించారు. సంక్రాంతి పండుగను జూదం, అశ్లీల నృత్యాలతో భ్రష్టు పట్టించారని, ఇది జంగల్ రాజ్ కాకపోతే మరేమిటని ఆయన ప్రశ్నించారు. "రోడ్లపై రికార్డింగ్ డ్యాన్సులు, మొబైల్ వ్యాన్లలో మద్యం అమ్మకాలు జరిపారు. ఈ అరాచకాల కోసం నియోజకవర్గాల్లో వేలం పాటలు నిర్వహించారు. ఖిఊపేయ్, కుదిపేయ్‌ఖి అంటూ యూనిఫామ్‌లో ఉన్న డీఎస్పీనే ప్రోత్సహించడం సిగ్గుచేటు," అని మండిపడ్డారు. టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రులు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. "కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక ప్రభుత్వ ఉద్యోగినిని రేప్ చేస్తే, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వేధింపులతో ఒక ప్రిన్సిపాల్ ఆత్మహత్యాయత్నం చేస్తే చర్యలు లేవు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మంత్రి సంధ్యారాణి పీఏ, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్‌లపై తీవ్ర ఆరోపణలు వచ్చినా పట్టించుకోలేదు. స్వయంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ అశ్లీల నృత్యాలు చేస్తూ చిందులేస్తున్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడే వీరందరినీ ప్రోత్సహిస్తున్నారు," అని జగన్ ఆరోపించారు.

### అవినీతి పనులు చేయడం ఇతరులపై ఆ నేరం ఆపాదించడం

# జగన్‌కు అలవాటు

కేబినెట్ భేటీ తరువాత మంత్రులతో ఇష్టాగోష్టిలో సిఎం చంద్రబాబు



విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: అడ్డగోలుగా అవినీతి పనులు చేయడం ఇతరులపై ఆ నేరం ఆపాదించడం మాజీ సీఎం జగన్‌కు అలవాటయిపోయిందని సిఎం చంద్రబాబు ఆరోపించారు. తప్పు చేసి దొరికితే ఎవరైనా సిగ్గుపడతారు కానీ జగన్‌కు అదేమీ లేదన్నట్లుగా కల్తీ నెయ్యి వ్యవహారంలో ఎందుకు బాయిస్తున్నాడని ధ్వజమెత్తారు. తాను చేసిన తప్పుల్ని ఎదుటివారి పైకి రుద్దటం వైఎస్సార్సీపీ సహజ నైజమని విమర్శించారు. వ్యక్తిగత విమర్శల కంటే సబ్జెక్ట్‌లోని వాస్తవాలు ప్రజల్లోకి తీసుకెళ్తేనే ఉపయోగం ఉంటుందన్న సిఎం, ఆ దిశగా నేతలు ప్రిపేర్ అయ్యేలా బాధ్యత తీసుకోవాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. మంత్రివర్గ సమావేశం అజెండా అంశాలు ముగిశాక తాజా రాజకీయ పరిణామాలపై సీఎం సహచర మంత్రులతో చర్చించారు. తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదిక గురించి చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారంపై చర్చించారు. దీనిపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన దానిపై స్పందించాలని చంద్రబాబు మంత్రులకు సూచించారు. ప్రతీ రాజకీయ సబ్జెక్టుపై మంత్రులు సిద్ధంగా ఉండాలని, అలాగే పార్టీ నేతలు కూడా సబ్జెక్ట్‌పై మాట్లాడాలని స్పష్టం చేశారు. 1985 నాటి నుంచి తాను ప్రతీ సబ్జెక్ట్ ఎలా ప్రిపేర్ అయి మాట్లాడింది మంత్రులతో సిఎం పంచుకున్నారు. టిటిడి కల్తీ నెయ్యి వ్యవహారంలో వైఎస్సార్సీపీ నేతలు అడ్డంగా దొరికారని, ఇక కెమికల్స్‌తో తయారైన పదార్థాన్ని నెయ్యిగా చెప్తూ తిరుమల లడ్డూలో వాడటాన్ని మంత్రులు తప్పుపట్టారు. తప్పు చేసిన వైవీ సుబ్బారెడ్డి తన పేరు తొలగించాలంటూ కోర్టును ఆశ్రయించిన అంశం ప్రస్తావించారు. వైవీ సుబ్బారెడ్డి పీఏకు డబ్బు చేరిన విషయం కూడా బట్టబయలైందని అన్నారు. చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకుంటూ ఎదురుదాడి చేయటం వైఎస్సార్సీపీకి అలవాటుగా మారిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. గొడ్డలి పోటు, కోడికత్తి, పరకామణి ఇలా ప్రతీ అంశమూ ఇలానే తప్పును వెనకేసుకొస్తూ ఎదురుదాడి చేశారని సీఎం అన్నారు. వైఎస్సార్సీపీ నేతలకు అవకాశం దొరికితే తల్లిపాలు కూడా కల్తీ చేయగల ఘనులని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ధ్వజమెత్తారు. పాలు లేకుండా కల్తీ నెయ్యి సృష్టించి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని మండిపడ్డారు. జంతు కొవ్వు అవశేషాలు కూడా రసాయనాలతో తయారు చేసిన కల్తీ నెయ్యిలో ఉన్నాయని తెలుస్తోందన్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సి వస్తుందనే జగన్ తిరుపతికే వెళ్లటం మానేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం చేసిన కల్తీ నెయ్యి వాస్తవాలు అన్నీ త్వరలోనే బయటకు వస్తాయని చెప్పారు. వైఎస్సార్సీపీ నేరప్రవృత్తి పట్ల మంత్రులు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్సీపీ కుట్రల్ని తిప్పికొట్టాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.



# ట్రంప్‌కు అల్జీమర్స్?

## మతిమరుపు లేదంటూనే ఆ వ్యాధి పేరు మర్చిపోయారు!

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యం గురించి కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఆయన మతిమరుపు (అల్జీమర్స్)తో బాధపడుతున్నట్టు మీడియాలో కథనాలు వస్తున్న విషయం విదితమే. పలు సందర్భాల్లో అధికారులను పేర్లను ఆయన మరిచిపోయారు. ఈ క్రమంలో న్యూయార్క్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకు మతిమరుపు ఉందని సాగుతోన్న ప్రచారంపై అగ్రరాజ్యం అధినేత డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తాను 40 యేళ్ల కిందట ఎలా ఉన్నానో ఇప్పుడూ అంతే పూర్తి ఆరోగ్యంగా ఉన్నానని, ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని ఆయన స్పష్టం చేశారు. కానీ, తన తండ్రి అల్జీమర్స్‌తో బాధపడిన విషయం నిజమేనని అన్నారు. అయితే, తన తండ్రి ఆరోగ్యం గురించి మాట్లాడుతున్నప్పుడు 'అల్జీమర్స్' అనే పదాన్ని ఆయన గుర్తు చేసుకోవడానికి ఇబ్బంది పడ్డారు. దీంతో ట్రంప్ ఆరోగ్యం, మానసిక పరిస్థితిపై మరోసారి చర్చను రేకెత్తించింది. ట్రంప్ తన తండ్రికి 'గుండె దడ' ఉందని, పెద్దగా ఆరోగ్య సమస్యలు లేవని, కానీ ఒక వ్యాధి మాత్రం ఉందని చెప్పారు. ఆయనకు సుమారు 86, 87 యేళ్ల వయసులో 'ఏమంటారు దాన్ని?' అని అడిగి, తన నుదుటిపై వేలుపెట్టి వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కారోలిన్ లీవిట్‌ను చూశారు. లీవిట్ 'అల్జీమర్స్' అని చెప్పగా.. 'మతిమరుపు లాంటిది. సరే, నాకు అది లేదు' అని ట్రంప్ అన్నారు. వంశపారంపర్యంగా వచ్చే వ్యాధుల గురించి ఆందోళన చెందుతున్నారా? అని ప్రశ్నించగా.. ట్రంప్ అలాంటిదేమీ లేదని కొట్టిపారేశారు. తన తండ్రి ఫ్లయిడ్ ట్రంప్ 1990లో అల్జీమర్స్ వ్యాధికి గురయ్యారని, 1999లో 93 యేళ్ల వయసులో మరణించే వరకు ఆ వ్యాధితో బాధపడ్డారని ఆయన గతంలోనే చెప్పారు. గతంలో అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెనెన్‌కు ఇలాంటి సమస్యే ఎదురయ్యింది. కాగా, ఈ ఇంటర్వ్యూ విడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన మాటల తడబాటునా లేక మానసిక సమస్యలకు సంకేతమా అని అనుమానిస్తున్నారు. కొందరు మాత్రం దీనిని కొట్టిపారేశారు అమెరికాలో సీనియర్ రాజకీయ నేతల మానసిక స్థితిపై చర్చ జరుగుతున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. 78 యేళ్ల ట్రంప్.. తన ఫిట్‌నెస్ గురించి ఆందోళనలను పదేపదే కొట్టిపారేస్తూనే.. అద్భుతమైన శారీరక, మానసిక ఆరోగ్యంతో ఉన్నానని, తాను 'ఎసిఇడి' చేసిన కాగ్నిటివ్ పరీక్షల గురించి తరచుగా చెప్పుకుంటారు.

## యుజిసి నిబంధనను సవాల్ చేస్తూ సుప్రీంలో పిటిషన్ - అత్యవసర విచారణకు ఓకే

**న్యూఢిల్లీ, జనవరి 28:** యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) ఇటీవల నోటిఫై చేసిన నిబంధనను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. యుజిసి తీసుకొచ్చిన తాజా నిబంధన కుల ఆధారిత వివక్షతో కూడుకున్నదని, సంస్థాగత రక్షణ నుండి కొన్ని వర్గాలను మినహాయించిందని పిటిషనర్ పేర్కొన్నారు. పిటిషన్‌ను విచారించాలని కోరుతూ న్యాయవాది వాదనలను చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. "ఏమి జరుగుతుందో మాకు తెలుసు. లోపాలు నయం అయ్యేలా చూసుకోండి. తాము దానిని జాబితా చేస్తాము" అని సిజెఐ అన్నారు. వివక్ష ఫిర్యాదులను పరిశీలించడానికి, సమానత్వాన్ని ప్రోత్సహిం చడానికి అన్ని ఉన్నత విద్యా సంస్థలు "ఈక్విటీ కమిటీలు" ఏర్పాటు చేయాలని తప్పనిసరి చేస్తూ జనవరి 13న కొత్త నిబంధనలు నోటిఫై చేయబడ్డాయి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఉన్నత విద్యా సంస్థలలో ఈక్విటీ ప్రమోషన్) నిబంధనలు, 2026, కమిటీలలో ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసి), షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సి), షెడ్యూల్డ్ తెగలు (ఎస్‌టి), వికలాంగులు, మహిళలు సభ్యులుగా ఉండాలని ఆదేశించింది.

## సంక్షిప్తంగా..

### లష్కరే హమాస్‌ల మధ్య బలపడుతున్న బంధం



**దోహా,జనవరి 28:** ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఉగ్రవాద సంస్థలు లష్కరే తోయిబా, హమాస్ మధ్య కొత్త బంధం బలపడుతున్నట్టు తెలుస్తోంది. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే కమాండర్ ఫైసల్ నదీమ్, హమాస్ అగ్ర నాయకుడు ఖలీద్ మషల్‌తో సమావేశమైనట్టు స్వయంగా అంగీకరించడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ పరిణామం అంతర్జాతీయ భద్రతా వర్గాల్లో కొత్త ఆందోళనలకు దారితీసింది. ఈ సమావేశానికి సంబంధించిన విషయాలను ఫైసల్ నదీమ్ స్వయంగా ఓ వీడియోలో అంగీకరించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఖతార్ రాజధాని దోహాలో 2024లో ఈ భేటీ జరిగినట్టు అతడు వెల్లడించాడు. ఈ సమావేశంలో ఫైసల్ నదీమ్‌తో పాటు పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సైఫుల్లా కసూరి కూడా పాల్గొన్నాడు.

### యుఎస్ చట్టసభ ప్రతినిధి ఇల్హాన్ ఒమర్‌పై దాడి!



**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికాలో రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి వేడెక్కాయి. సోమాలియా మూలాలున్న యూఎస్ చట్టసభ సభ్యురాలు ఇల్హాన్ ఒమర్‌పై దాడి జరిగింది. మినియాపోలిస్‌లో ఆమె నిర్వహిస్తున్న టౌన్ హాల్ సమావేశంలో ఓ వ్యక్తి ఆమె ముఖంపై గుర్తుతెలియని ద్రవాన్ని సిరంజితో స్ప్రే చేశాడు. భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో సమావేశంలో ఒక్కసారిగా కలకలం రేగింది. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఇల్హాన్ ఒమర్ వేదికపై ప్రసంగిస్తుండగా, ఓ వ్యక్తి ఆమె వద్దకు వచ్చి సిరంజితో ద్రవాన్ని స్ప్రే చేశాడు. అక్కడే ఉన్న మినియాపోలిస్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, థర్డ్‌డిగ్రీ అసాల్ట్ కింద కేసు నమోదు చేశారు. ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలానికి చేరుకుని ద్రవాన్ని పరీక్ష కోసం సేకరించారు.

## కుట్రకోణం లేదు.. ముమ్మాటికీ ప్రమాదమే.. శరద్‌పవార్!

### ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిందే.. విపక్ష నేతలు



**న్యూఢిల్లీ,జనవరి 28:** మహారాష్ట్ర డిప్యూటి ముఖ్యమంత్రి అజిత్‌పవార్‌తోపాటు మరో నలుగురు దుర్మరణం పాలయిన విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేస్తుంటే అజిత్ బాబాయి ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌మాత్రం ఇది ఎంతమాత్రం కుట్రకాదని, కుట్రకోణంగా భావించలేమని, ప్రమాదవశాత్తూ జరిగిందేనని స్పష్టంచేసారు. అజిత్ అకాల మరణంతోమహారాష్ట్రకు ఎంతో నష్టంజరిగిందని ఒక సమర్థుడైన నాయకుడు మమ్మల్ని వీడి వెళ్లిపోయాడని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఒక గొప్ప వ్యక్తిని మహారాష్ట్ర కోల్పోయిందని, ఆయన మృతి ద్వారా ఏర్పడిన నష్టం ఎప్పటికీ భర్తీకాలేనిదని శరద్‌పవార్ అన్నారు. మనచేతుల్లో ఏమీ ఉండదని, ఏమీచేయలేమని, కేవలం విచారం మాత్రమే మిగిలిందన్నారు. అయితే రాజకీయాలకు అతీతంగా మాట్లాడాలని ఎంతమాత్రం కుట్రలేదని, ఖచ్చితంగా విమానప్రమాదమేనని అన్నారు. అయితే ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాత్రం సమగ్ర దర్యాప్తు జరిపించాలనిడిమాండ్‌చేసారు.

## పిన్నవయసులోనే వాణిజ్యవిమానాలు నడిపిన పైలట్ శాంభవిపాథక్



**ముంబయి,జనవరి 28:** మహారాష్ట్రలోని బారామతిలో కూలిపోయిన విమానంలో మృతి చెందిన పైలట్‌లలో కెప్టెన్ శాంభవీ పాఠక్ ఒకరు. కెప్టెన్ శాంభవి పాఠక్ ఆ విమానంలో ఫస్ట్ ఆఫీసర్ (కొన్ని సందర్భాల్లో కోపైలట్ అంటారు)గా పని చేస్తున్నారు. చిన్న వయస్సులోనే కమర్షియల్ విమానాలు నడిపే లైసెన్స్ పొందారు. ఢిల్లీలోని ఎయిర్ ఫోర్స్ బాలభారతి పాఠశాలలో విద్యార్థినిగా శాంభవి పాఠక్ తన ప్రయాణాన్ని ప్రారంభించారు. 2016-18లో సెకండరీ స్కూల్ పూర్తయ్యాక ముంబై యూనివర్సిటీ నుంచి ఏరోనాటిక్స్, ఏవియేషన్, ఏరోస్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందారు. వాణిజ్య విమానాల శిక్షణ కోసం ఆమె న్యూజిలాండ్ ఇంటర్నేషనల్ కమర్షియల్ పైలట్ అకాడమీలో చేరారు.

# సంజయ్ నుంచి అజిత్ దాకా..

## ఆకాశంలో ప్రమాదాలు - రాజకీయ విషాదాలు

## వైఎస్సార్, విజయ్‌రూపాని, బాలయోగి ప్రభృతుల దుర్మరణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి28:** భారతదేశ చరిత్రలో చోటుచేసుకున్న పలు విమాన, హెలికాప్టర్ ప్రమాదాలు దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టాయి. ఈ దుర్ఘటనల్లో రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు, సినీ ప్రముఖులు సహా అనేకమంది ప్రముఖులు తమ ప్రాణాలను కోల్పోయారు. తాజాగా, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఆయన ప్రయాణిస్తున్న విమానం బారామతిలో ల్యాండింగ్ అవుతుండగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తోపాటు మరో ఐదుగురు మృతి చెందారు. ఈ నేపథ్యంలో, ఇప్పటివరకు విమాన ప్రమాదాల్లో మరణించిన ప్రముఖులపై ఒకసారి చూద్దాం. వారిని మరోసారి తలుచుకుందాం.



**విజయ్ రూపానీ-2025:** గతేడాది అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానం కూలిపోయిన ఘటనలో మరణించిన వారిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. 68 ఏళ్ల రూపానీ లండన్‌లో నివసిస్తున్న ఆయన కుమార్తె రాధికను కలిసేందుకు జూన్ 12న అహ్మదాబాద్ నుంచి బయలుదేరారు. దోర్జీ ఖండు -2011:-

అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండు ఏప్రిల్ 30, 2011న హెలికాప్టర్ కూలిపోవడంతో మరణించారు. చైనా సరిహద్దుకు సమీపంలో తవాంగ్ నుంచి ఇటానగర్‌కు ప్రయాణిస్తున్న సమయంలో వెస్ట్ కామెంగ్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఐదు రోజుల తర్వాత శిథిలాలను గుర్తించారు.



**వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 2009:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి సెప్టెంబర్ 2, 2009న నల్లమల కొండలలో బెల్-430 హెలికాప్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ అదుపుతప్పి కూలిపోయింది. విస్తృతంగా గాలించడంతో ఒకరోజు తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది.



**ఓం ప్రకాశ్ జిందాల్, సురేందర్‌సింగ్-2005:** పారిశ్రామికవేత్త ఓం ప్రకాశ్ జిందాల్ మరణం ప్రముఖ పారిశ్రామికవేత్త, హరియాణా మంత్రి ఓం ప్రకాశ్ జిందాల్ 2005 మార్చి 31న హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. దిల్లీ నుంచి చండీగఢ్‌కు వెళ్తుండగా, ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్ సమీపంలో హెలికాప్టర్ కూలిపోయింది. మాజీ కేంద్ర మంత్రి సురేందర్ సింగ్ మార్చి 31, 2005న ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.

**సైప్రియన్ సంగ్మా-2004:** మేఘాలయ గ్రామీణాభివృద్ధి మంత్రి సిప్రియన్ సంగ్మా 2004లో జరిగిన పవన్ హాన్స్ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. 2004, సెప్టెంబర్ 22న గౌహతి నుంచి షిల్లాంగ్ వెళ్తున్న హెలికాప్టర్ బారపాణి సరస్సు సమీపంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో సంగ్మాతో పాటు మరో తొమ్మిది మంది మరణించారు.



**జిఎంసి బాలయోగి -2002:** లోక్‌సభ స్పీకర్, టీడీపీ నాయకుడు జీఎంసీ బాలయోగి మార్చి 3,2002న ఆంధ్ర ప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలో హెలికాప్టర్ కూలిపోవడంతో మరణించారు. యాంత్రిక లోపం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు తేల్చారు. భీమవరం నుంచి బయలుదేరిన ప్రైవేట్ హెలికాప్టర్ కృష్ణా జిల్లా కైకలూరు సమీపంలోని చెరువులో కూలిపోయింది.

**మాధవరావు సింధియా -2001:** గ్వాలియర్ రాజ కుటుంబ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి మాధవరావు సింధియా విమాన ప్రమాదంలో 2001 సెప్టెంబర్ 30న కన్నుమూశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌కు ఎన్నికల సభకు వెళ్తుండగా, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆయన ప్రయాణిస్తున్న 10 సీట్ల ప్రైవేట్ విమానం మైన్‌పురి సమీపంలో కూలిపోయింది.



**సంజయ్ గాంధీ-1980:** సంజయ్ గాంధీ ఏరోబాటిక్స్ చేస్తుండగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ 1980 జూన్ 23న విమాన ప్రమాదంలో మరణించారు. అనుభవజ్ఞుడైన పైలట్ అయిన ఆయన, దిల్లీ ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన చిన్న విమానంలో సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఏరోబాటిక్స్ చేస్తుండగా అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోయి కూలిపోయారు. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ విమానాశ్రయం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. 1977లో ఎన్నికల ప్రచార సమయంలో ఆయనపై జరిగిన హత్యాయత్నం నుంచి తప్పించుకున్నప్పటికీ, ఈ ప్రమాదం నుంచి మాత్రం బయటపడలేకపోయారు.

**గుర్నామ్ సింగ్-1973** పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి గుర్నామ్ సింగ్ మే 31, 1973న ఢిల్లీలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు.

**బల్వంత్ రాయ్ మెహతా-1965:** గుజరాత్ రెండో ముఖ్యమంత్రి అయిన బల్వంత్ రాయ్ మెహతా 1965 ఇండోపాకిస్థాన్ యుద్ధ సమయంలో మరణించారు. సరిహద్దు సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న పౌర విమానాన్ని పాక్ వైమానిక దళం పొరపాటున యుద్ధ విమానంగా భావించి పేల్చేసింది. పైలట్ల తప్పిదం హోమీ బాబా విమానం క్రాష్ భారత అణు కార్యక్రమానికి పునాది వేసిన



మహానుభావుడు డాక్టర్ హోమీ భాభా. 1966 జనవరి 24న ఆయన ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా ఫ్లైట్-101 స్విట్జర్లాండ్‌లోని మోంట్ బ్లాంక్ పర్వత శ్రేణుల్లో కూలిపోయింది. పైలట్లు, జెనీవా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ మధ్య సమన్వయ లోపమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని దర్యాప్తులో తేలింది. సినీ లోకాన్ని శోకసంద్రంలో ముంచిన ప్రమాదం



**సినీ నటి సౌందర్య** 2004 ఏప్రిల్ 17న విమాన ప్రమాదంలో మృతి చెందారు. బెంగళూరు జక్కూర్ ఎయిర్‌ఫీల్డ్ నుంచి కరీంనగర్‌కు బయలుదేరిన సెస్నా సింగిల్ ఇంజిన్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. అప్పటికి ఏడు నెలల గర్భిణిగా ఉన్న ఆమెతో పాటు నలుగురు ఈ ప్రమాదంలో మరణించారు. **బిపిన్ రావత్:** భారత తొలి సీడీఎస్‌కు దేశం నివాళి భారతదేశ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ 2021 డిసెంబర్ 8న హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు.

సూలూర్ నుంచి వెల్లింగ్టన్‌కు వెళ్తుండగా, తమిళనాడులోని కూనూర్ సమీపంలో హెలికాప్టర్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆయన భార్యతో పాటు మరో 11 మంది మరణించారు.

# మహారాష్ట్రలో ముగిసిన అజిత్‌పవార్ శకం!

## రాజకీయ వ్యూహాలకు పెట్టిందిపేరుగా అజిత్..

**ముంబయి, జనవరి 29:** మహారాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన అజిత్‌పవార్ అంచలంచెలుగా ఎదిగి డిప్యూటీ సీఎం పదవి అధిష్ఠించారు. సహకార చక్కెర కర్మాగారం పాలక మండలిలో సభ్యుడిగా రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన అజిత్ సవాళ్లు ఎదురైనా ఎదుర్కొని నిలిచారు. 2023 జులై 1 వరకు శరద్ పవార్ అడుగు జాడల్లోనే అజిత్ నడిచారు. కానీ 2023 జులై 2న బాబాయికి చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) ఎమ్మెల్యేలను, పార్టీ గుర్తును హస్తగతం చేసుకున్నారు. 1982 నుంచి 2023 జులై 2 మధ్యకాలంలో మహారాష్ట్ర పాలిటిక్స్‌లో అజిత్ పవార్ మంచి పేరును సాధించారు. రాజకీయ విధేయతకు, రాజకీయ చతురతకు మారుపేరుగా నిలిచారు. అజిత్ పవార్ మహారాష్ట్రలోని అతిపెద్ద జిల్లా అహ్మద్‌నగర్‌లోని దేవ్‌లాలి ప్రవర గ్రామంలో 1959 జులై 22న జన్మించారు. అజిత్ పవార్ తండ్రి పేరు అనంతరావు పవార్. శరద్ పవార్ సొంత అన్నయ్యే ఈ అనంతరావు పవార్. అజిత్ పవార్ రాజకీయ గురువు శరద్ పవారే. శరద్ పవార్ రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీతో మొదలైంది. పవార్ కుటుంబానికి నేటికీ మహారాష్ట్రలోని పుణె, సతారా, సంగ్లి, కొల్హాపూర్, సోలాపూర్, అహ్మద్ నగర్ జిల్లాలపై మంచి పట్టు ఉంది. పుణె జిల్లాలోని బారామతిపై తొలుత అజిత్ పవార్ ఫోకస్ చేశారు. అక్కడి చక్కెర ఫ్యాక్టరీలు, పాల యూనియన్లు, స్థానిక సహకార బ్యాంకులలో పరిచయాలను పెంచుకున్నారు. వాటన్నింటిని వినియోగించుకొని 1982లో ఒక సహకార చక్కెర కర్మాగారం పాలక మండలి ఎన్నికల్లో పోటీ 1991లో పుణె జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ పాలకమండలి ఛైర్మన్‌గా అజిత్ ఎన్నికయ్యారు. ఆ పదవిలో ఏకంగా 16 ఏళ్లపాటు కొనసాగారు. 1991లో అజిత్ పవార్‌కు బాబాయి శరద్ పవార్ బంపర్ అవకాశాన్ని కల్పించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బారామతి లోక్‌సభ టికెట్ దొరికేలా ఏర్పాట్లు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆ ఎన్నికల్లో గెలిచి అజిత్ ఎంపీ అయ్యారు. ఆ ఎన్నికల్లో కేంద్రంలో పీవీ నర్సింహారావు సారథ్యంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడింది. శరద్ పవార్‌కు కేంద్ర మంత్రి పదవిని ఆఫర్ చేశారు. ఈ కారణంగా బాబాయి కోసం తన ఎంపీ సభ్యత్వానికి అజిత్ పవార్ వెంటనే రాజీనామా చేశారు. బారామతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో శరద్ పవార్ పోటీ చేసి ఎంపీ అయ్యారు. ఆ వెంటనే పీవీ నర్సింహారావు సర్కారులో రక్షణ మంత్రి పదవిని శరద్ పవార్ దక్కించుకున్నారు. బారామతి



లోక్‌సభ స్థానానికి పోటీ చేసేందుకు బారామతి అసెంబ్లీ స్థానానికి శరద్ పవార్ రాజీనామా చేశారు. శరద్ పవార్ తనకెంతో ప్రియమైన ఈ అసెంబ్లీ సీటును అజిత్ చేతిలో పెట్టారు. ఎందుకంటే శరద్ పవార్ రాజకీయ ఎదుగుదలకు ఆ సీటే ప్రధాన కారణమైంది. బారామతి నుంచి అజిత్ వరుసగా 7 సార్లు ఎమ్మెల్యే అయ్యారు. తొలిసారి 1991 బారామతి అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆయన గెలిచాక, నాటి మహారాష్ట్ర ప్రభుత్వంలో వ్యవసాయ, ఇంధన శాఖ సహాయ మంత్రి పదవి దక్కింది. 1992లో శరద్ పవార్ మహారాష్ట్ర సీఎం అయ్యారు. ఈ టర్మ్‌లో రాష్ట్ర ప్రణాళిక, ఇంధన, నేల సంరక్షణ శాఖ సహాయ మంత్రి పదవిని అజిత్ పొందారు. శరద్ పవార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికొచ్చి 1999 జూన్ 10న నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ)ని ఏర్పాటు చేసుకున్నారు. 1999లో మహారాష్ట్రలో ఏర్పడిన కాంగ్రెస్ ఎన్‌సీపీ సంకీర్ణ సర్కారులో సాగునీటి పారుదల శాఖ మంత్రిగా ఆయనకు ఛాన్స్ లభించింది. 2004లోనూ కాంగ్రెస్ ఎన్‌సీపీ సంకీర్ణ సర్కారే ఏర్పడింది. అందులోనూ అజిత్‌కు మంత్రి పదవి వచ్చింది. ప్రభుత్వ విధానాల రూపకల్పన, ఆర్థిక ప్రణాళికల రచన, సాగునీటి పారుదల వ్యవహారాల కసరత్తు, గ్రామీణ వికాసంపై కార్యాచరణ వంటి వాటిపై అజిత్‌కు మంచి పట్టు ఉంది. ఓ వైపుగా మంత్రి పదవులను పొందుతూనే, మరోవైపు పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతంలో ఎన్‌సీపీ బలోపేతానికి ఆయన పాటుపడ్డారు. ఆరుసార్లు డిప్యూటీ సీఎం మహారాష్ట్రలో అత్యధిక కాలం పాటు డిప్యూటీ సీఎంగా సేవలు అందించిన రికార్డు అజిత్ పవార్ పేరిటే ఉంది. ఇప్పటివరకు ఆయన 6సార్లు డిప్యూటీ సీఎంగా పనిచేశారు. ఏకంగా ఆరుసార్లు లభించింది అంటే అజిత్ పవార్ రాజకీయ వ్యూహాలు ఇట్టే అర్థం అవుతాయి. రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై ఆయనకు ఉన్న లోతైన అవగాహనకు ఈ ఇదే ప్రతీక. దురదృష్టవశాత్తు ఇప్పుడు ఆరోసారి డిప్యూటీ సీఎంగా ఉండగా విమాన ప్రమాదంలో బుధవారం ఉదయం అజిత్ చనిపోయారు. డిప్యూటీ సీఎంగా అజిత్ పవార్ 2010 నవంబరు - 2012 సెప్టెంబరు, 2012 అక్టోబరు - 2014 సెప్టెంబరు, 2019 నవంబరు 23 - 2019 నవంబరు 26, 2019 డిసెంబరు - 2022 జూన్2023 జులై - 2024 డిసెంబరు, 2024 డిసెంబరు 5 - 2026 జనవరి 28 మొత్తం ఆరుసార్లు నిర్వహించిన ఘనత ఆయనదే అయితే ఆయనకు సీఎం కావాలన్న లక్ష్యం కలగానే మిగిలిపోయింది. అజిత్ పవార్‌కు భార్య సునేత్రా పవార్, ఇద్దరు కుమారులు పార్థ పవార్, జై పవార్ ఉన్నారు. ప్రస్తుతం సునేత్రా పవార్ రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పెద్ద కుమారుడు పార్థ పవార్ 2019 లోక్‌సభ ఎన్నికల్లోనే రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. మావల్ లోక్‌సభ సీటు నుంచి పోటీచేసి ఆయన ఓడిపోయారు. చిన్న కుమారుడు జై పవార్ కుటుంబ వ్యాపారాలు చూసుకుంటున్నారు. 2024 నుంచి ఈయన కూడా రాజకీయాలపై ఫోకస్ పెడుతున్నారు.

## 'మీ విశ్వసనీయ ప్రభుత్వం' అజిత్ పవార్ చివరి ఎక్స్ పోస్ట్

**ముంబయి, జనవరి 28:** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రాణాలు కోల్పోయిన వేళ చివరిసారిగా ఆయన చేసిన సోషల్ మీడియా పోస్ట్ వైరల్‌గా మారింది. ఇటీవల రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రమాదం జరగడానికి కొన్ని గంటల ముందు అజిత్ పవార్ మహారాష్ట్ర ప్రజలకు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో భాగంగా ' మీ విశ్వసనీయ ప్రభుత్వం' తీసుకున్న పలు ముఖ్యమైన నిర్ణయాలు అని పేర్కొంటూ రాష్ట్రంలో వృత్తి శిక్షణా సంస్థలను ఏర్పాటు చేయడం, కాంట్రాక్టర్ల చెల్లింపు వ్యవస్థల్లో మార్పులు చేయడం, ప్రైవేట్ కంపెనీలకు కేటాయించిన ప్రభుత్వ భూమి లీజు కాలాల పొడిగింపు వంటి విషయాలను వెల్లడించారు. త్వరలో ముంబయి, పుణె సహా పలు నగరాల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను అజిత్ పవార్ వెల్లడించారు. తన సోదరుడు, మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ అకాల మరణంతో తాను తీవ్ర షాక్‌కు గురయ్యానని ఎన్సీపి ఎంపి సుప్రియా సూలే పేర్కొన్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే అజిత్ సతీమణి సునేత్ర, కుమారుడు పార్థ్‌తో కలిసి మృతదేహాన్ని తరలించిన ఆసుపత్రికి వెళ్లారు.

## పెద్ద సాంకేతిక లోపం తలెత్తితేనే విమానం క్రాష్ ల్యాండింగ్: నిపుణులు

**న్యూఢిల్లీ, జనవరి 28:** మహారాష్ట్రలోని బారామతిలో జరిగిన ఘోర విమాన ప్రమాదం విషాదాన్నినింపింది. ఈ ప్రమాదంలో ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్, మరో నలుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విమానయాన రంగ నిపుణులు మాట్లాడుతూ అన్ని రకాల విమానాలకు ఫ్లైట్ సేఫ్టీ నిబంధనలు ఒకేలా ఉంటాయని చెప్పారు. ఇలాంటి ఘటనలకు ఎక్కువగా వాతావరణ, సాంకేతిక అంశాలే కారణమై ఉంటాయని తెలిపారు. బారామతిలో ప్రమాదానికి గురైన లియర్ జెట్ 45 చిన్న చార్టర్డ్ విమానం. దీనిలో గరిష్టంగా 9 మంది ప్రయాణించే వీలుంటుంది. దీనిలో భద్రతా ప్రమాణాలు ఉన్నతంగా ఉంటాయి. వాతావరణ సమస్యలతో పాటు పెద్ద సాంకేతిక లోపం తలెత్తితేనే క్రాష్ ల్యాండింగ్ చేస్తారు. అలా చేయడంతోనే విమానం రన్‌వే పక్కకు వెళ్లి కూలినట్లు తెలుస్తోంది. పైలట్లు, విమానాన్ని తప్పనిసరిగా చెక్ చేసిన తర్వాతే బయల్దేరేందుకు క్లియరెన్స్ ఇస్తారు. బ్లాక్ బాక్స్‌లోని కాక్‌పిట్ వాయిస్ రికార్డును విశ్లేషిస్తారు. మరికొద్దిరోజుల్లో కారణాలు వెల్లడయ్యే అవకాశముందంటూ విశ్రాంత ఐఎఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. విఐపిలు, వివిఐపిలు ప్రయాణించే విమానాలు బయల్దేరే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. విమానం గాల్లో ఉన్నప్పుడే రెడ్ రాడార్ వార్నింగ్ వస్తే వెనక్కి రావాలి. కొంతమంది విఐపిలు వాళ్ల షెడ్యూల్ కారణంగా ముందుకు వెళ్లేందుకు మొగ్గు చూపడంతో పైలట్లపై పొగమంచు, ఇతర వాతావరణ సమస్యలు తలెత్తినపుడు పైలట్ల దృష్టి, వినికిడి అంశాల్లో ఫోకస్ మారుతూ ఉంటుంది. అలాంటి సమయంలో నిర్ణయాన్ని వాళ్ల విచక్షణకే వదిలేయాలి అంటూ మరో అధికారి వివరించారు.

## రన్‌వేపై వెలుతురు సరిగా లేకపోవడమే కారణం..

### అజిత్ పవార్ విమాన ప్రమాదంపై స్పందించిన మంత్రి రామ్మోహన్‌నాయుడు



**న్యూఢిల్లీ, జనవరి 28:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురైన ఘటనపై పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు స్పందించారు. ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాద సమయంలో బారామతి ఎయిర్‌పోర్టులో విజిబులిటీ చాలా తక్కువగా ఉన్నట్లు తేలిందన్నారు. రన్‌వే కనిపిస్తుందా? లేదా అని పైలట్లను బారామతి ఎటిసి అధికారులు అడిగారని, కనిపించడంలేదనే సమాధానం వచ్చిందన్నారు. దాంతో విమానం గాల్లో కొంతసేపు చక్కర్లు కొట్టినట్లు కేంద్ర మంత్రి వివరించారు. రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే సమయంలో రన్‌వే కనిపిస్తుందా? అని ఎటిసి అడిగినప్పుడు పైలట్లు సానుకూలంగా స్పందించారని తెలిసిందన్నారు. దీంతో ల్యాండింగ్ కోసం ఎటిసి క్లియరెన్స్ ఇచ్చిందని ఆ వెంటనే విమానం కూలిపోయిందన్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం కోసం చూస్తున్నామని, దీనిపై పారదర్శకంగా దర్యాప్తు చేపడతామన్నారు. ఇందుకోసం ఇప్పటికే డిజిసిఎ, ఎఎఐబి బృందాలు పుణె చేరుకున్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. డిజిసిఎ వర్గాలు స్పందిస్తూ ల్యాండింగ్ సమయంలో రన్‌వేను గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొన్నాయి.

29-1Pg6exHMNWJQE.qxdo/p:29-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:00 AM Page 1



# పన్నుల రాబడి భేష్




- తొలి మూడు త్రైమాసికాల్లోనే రూ.1,05,331.07 కోట్లు
- పన్నుల రాబడి విధానంలో సంస్కరణలతో సత్ఫలితాలు
- ఎపి చరిత్రలో ఇదే ప్రప్రథమం... కాగ్ నివేదికలో వెల్లడి

విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి తొమ్మిది నెలల్లోనే పన్నుల ద్వారా రూ.1,05,331.07 కోట్లకు ఆదాయాన్ని సాధించింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ 9 నెలల కాలానికే ఈ స్థాయిలో పన్నుల రాబడి సాధించిండం ఇదే ప్రథమమని కాగ్ నివేదిక వెల్లడించింది. పన్నుల రాబడి విధానంలో తీసుకున్న సరళతర పద్ధతులు, ఇతరంశాలతో ఇది సాధ్యమైందని నివేదికలో పన్నుల రాబడి కీలకంగా జీఎస్టీ, స్టాంపుల రిజిస్ట్రేషన్ల ఫీజు రూపంలో వచ్చిన మొత్తం, భూమి శిస్తు, అమ్మకపు పన్ను, ఎక్సైజ్ సుంకం, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా, ఇతర పన్నుల తదితరాలను కలుపుకుని రాష్ట్ర పన్నుల రాబడిగా గణిస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం పన్నుల రాబడి రూ.1,66,573.09 కోట్లుగా రెవెన్యూ అధికారులు అంచనా వేశారు. ఇందులో డిసెంబరు నాటికి 63.23 శాతం సమకూరింది. జనవరి సహా రానున్న మూడు నెలల్లో మరో 36 శాతం పన్నులు వసూలైతే నిర్దేశించుకున్న లక్ష్యం చేరుకున్నట్లే అవుతుంది. 2025-26 సంవత్సరంలో తొలి మూడు త్రైమాసికాల లెక్కలను కాగ్ విడుదల చేసింది.

ప్రభుత్వ ప్రాజెక్టులు, రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం వెచ్చించే మొత్తాన్ని మూలధన వ్యయంగా పిలుస్తారు. ఇది ఎంత ఎక్కువగా ఉంటే అభివృద్ధి అంతగా సాధ్యపడుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి 9 నెలల్లో రాష్ట్రంలో రూ.19,224 కోట్లు మూలధన వ్యయాన్ని చేశారు. గత ఐదేళ్లలో ఇదే ఎక్కువ అని కూడా కాగ్ లెక్కల ఆధారంగా స్పష్టమవుతోంది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో రూ.40,000 కోట్లకుపైనే ఖర్చు పెట్టాలని అంచనా వేసినప్పటికీ ప్రస్తుతం సగం మాత్రమే ఖర్చు చేయగలిగారు. ఏపీలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన పన్ను ఆదాయంలో రాబడి సగం వరకు ఖజానాకు చేరింది. ఆర్థిక సంవత్సరం మొత్తం రాష్ట్ర పన్నుల రాబడి రూ.1,66,573.09 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. అక్టోబరు నెలాఖరుకు రూ.82,983.17 కోట్లుగా ఉంది. గత ఏడు నెలల్లో సగం రాబడిని సాధించింది. బడ్జెట్ అంచనాలతో పోల్చినట్లయితే జీఎస్టీ వసూళ్లలో 52.49శాతం, అదే విధంగా అమ్మకపు పన్నులో 49.10శాతం, కేంద్ర పన్నుల్లో వాటా 56శాతం సాధించింది. దాంతో మొత్తం రాష్ట్ర రెవెన్యూ రాబడి రూ.91,638 కోట్లకు చేరుకుంది. ఇది ఏడాది మొత్తం అంచనాల్లో 42.04గా నెలకొంది. అంతేకాకుండా ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం మీద రూ.79,926.89 కోట్ల నికర అప్పును తీసుకుంటామని బడ్జెట్ అంచనాల్లో పేర్కొన్నారు. ఏడు నెలల్లో రూ.67,283.53 కోట్ల నికర రుణంగా కాగ్ లెక్కల్లో చూపించారు. ఇందులో రూ.37,178.69 కోట్ల నికర ప్రజారుణం, మరో రూ.30,104.83 కోట్ల నికర ప్రజాఖాతా మొత్తాలను వినియోగించుకున్నట్లు వివరించారు. పన్నుల రాబడికి తోడు పన్నేతర రాబడి, కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు కలిపి మొత్తం రూ.91,638.98 కోట్ల రెవెన్యూ రాబడి ఈ ఏడు నెలల్లో సాధించడం విశేషం. అప్పుల తదితర మూలధన వసూళ్లు కూడా కలిపి మీద ఏడు నెలల్లో రూ.1,58,960 కోట్లు ఖజానాకు చేరుకున్నాయి. ఏడు నెలల్లో రాష్ట్రం ఆస్తుల సృష్టికి ఉపయోగపడే ఖర్చు రూ.13,942.50 కోట్లను వ్యయంగా చేసింది. ఇది బడ్జెట్ అంచనాల్లో దాదాపు 35శాతం. రెవెన్యూ ఖర్చులను రూ.1,39,444.97 కోట్లుగా పేర్కొంది. రెవెన్యూ రాబడితో పోలిస్తే ఖర్చు ఎక్కువగా ఉంది. దీనికితోడు రెవెన్యూ లోటు బడ్జెట్ అంచనాల్లో ఏడు నెలలకు గాను 144.05శాతం ఉంది. ఏడాది అంచనాలతో పోలిస్తే రెవెన్యూ లోటు ఇప్పటికే 44శాతం అధికంగా నెలకొంది.

**రూ.60,480 కోట్ల రెవెన్యూ లోటు:** ఈ ఆర్థిక సంవత్సరానికి గాను (డిసెంబరు నెలాఖరుకు) ఎపి ప్రభుత్వం రూ.85,312 కోట్ల రుణాలను సమీకరించింది. అదే విధంగా ఎపీ రెవెన్యూ లోటు 60,480 కోట్లకు చేరింది. ఇలా మొత్తం మీద రూ.33,185.97 కోట్ల రెవెన్యూ లోటు ఉంటుందని అంచనా వేస్తే అది అంచనాలకు మించి అధికంగా ఉంది. తాజా అంచనాలతో పోలిస్తే 182 శాతంగా నమోదు కావడం గమనార్హం. రెవెన్యూ రాబడి రూ.1,18,244.98 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం మాత్రం రూ.2,03,557.29 కోట్లుగా కాగ్ లెక్కలను తేల్చింది.

## బిసి బాలుర వసతి గృహంలో ఎసిబి సోదాలు

### రూ.1,84,070లు పట్టివేత



కంచిలి (శ్రీకాకుళం జిల్లా), జనవరి 28 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా కంచిలిలో ఉన్న బిసి బాలుర వసతి గృహంపై శ్రీకాకుళం ఎసిబి డిఎస్పీ, సిబ్బంది కలిసి ఆకస్మిక సోదాలు చేసి రూ.1,84,070లు అక్రమంగా ఉన్న డబ్బు పట్టుకున్నట్లు శ్రీకాకుళం ఏసీబీ డీఎస్పీ డివిఎస్ఎస్ రమణమూర్తి తెలిపారు. శ్రీకాకుళం ఎసిబి కార్యాలయంనకు అందిన ముందస్తు సమాచారం మేరకు బుధవారం మధ్యాహ్నం సోదాలు చేసిన సమయంలో కంచిలి బిసి బాలుర వసతిగృహంలో ఉన్న ఒక గదిలో ఏబిసిడబ్ల్యూ అధికారి బాల ముకుందరావు, ఆయన ఇద్దరు సబార్డినేటర్లు, మరో ఐదుగురు హాస్టల్ వార్డును ఉన్నట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. అధికారులు తనిఖీ చేసిన సమయంలో ఐదుగురు వార్డెన్లు (ఇన్‌చార్జ్)తో కలిపి సోంపేట, ఎర్రముక్కాం, బొడ్డపాడు, ఇచ్ఛాపురం, కొలిగాం, ఎమ్మెస్ పల్లి, జిఆర్ రాజపురం, మామిడిపల్లి, పద్మనాభపురం, మందస, పలాస హాస్టల్‌కు చెందిన విద్యార్థుల నుంచి ఈ ఐదుగురు వార్డన్‌లు ప్రతినెలా ఒక్కో విద్యార్థి నుండి 5 రూపాయలు చొప్పున నగదు వసూలు చేసి ఏబిసిడబ్ల్యు అధికారికి లంచంగా ఇస్తున్నట్లు తెలిపారు.

సోదాలు చేసిన సమయంలో వార్డెన్లు అలాగే ఏబిసిడబ్ల్యు అధికారి తరఫున వసూళ్ల కోసం సబార్డినేటర్లు రామకృష్ణ, మదన్‌లతో పాటు ఐదుగురు వార్డెన్‌లో వద్ద రూ.1,84,070లు పట్టుబడినట్లు తెలిపారు. ఈ నగదు వసూలు కోసం ఎబిసిడబ్ల్యూ అధికారి హాస్టల్లో వార్డులపై ఒత్తిడి చేస్తున్నట్లు ఎసిబి అధికారులు తెలిపారు. దొరికిన నగదును సీజ్ చేసి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. అలాగే వార్డెన్లతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించి ఏ హాస్టల్ నుండి ఎంతెంత వచ్చిందో వివరాలు తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏబిసిడబ్ల్యూ అధికారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిబి సిఐ కె.భాస్కరరావు శ్రీకాకుళం ఎసిబి సిబ్బంది పాల్గొన్నారు.




"కృష్ణాతీరం కవితాహారం" కవి సమ్మేళనం పోస్టరు ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ ‌ ‌ ‌ ‌ శ

## ఫిబ్రవరి 8న 'కృష్ణాతీరం కవితాహారం' కవి సమ్మేళనం

విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, ముఖ్యంగా సరికొత్తగా రూపాంతరం చెందిన, చెందుతున్న నేటి నైరూప్య కవిత్వాన్ని (యాబ్ స్ట్రాక్ పొయిట్రీని) భద్రపరిచి, ముందుతరాలకు అందించేందుకు రికార్డు చేయాల్సిన అవసరం వుందని, లేకుంటే అది కాలగర్భంలో కలిసే ప్రమాదముందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ అన్నారు. మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ఫిబ్రవరి 8న ఆదివారం కృష్ణానదిలో బోధిసిరి పడవపై నిర్వహిస్తున్న "కృష్ణాతీరంకవితాహారం" కవి సమ్మేళనం వినూత్న కార్యక్రమ గోడపత్రికను బుధవారం కలెక్టర్ డా.జి.లక్ష్మీ శ ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం డా. లక్ష్మీ శ మాట్లాడుతూ ప్రవహించే కృష్ణానదీ తరంగాలపై ఉరకలెత్తే కవితా ప్రవాహంగా, అమరావతి ఒడిలో ప్రవహించే కృష్ణమ్మకు ఈతరం కవులు సమర్పించే కవితాహారతిగా నిర్వాహకులు ఈ కవి సమ్మేళనాన్ని రూపొందిస్తున్నారని ఆయన అన్నారు. మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ కవిత్వాన్ని శ్వాసగా పీలుస్తూ, సమాజం కోసం కవిత్వమై జీవిస్తున్న లబ్ద ప్రతిష్టులైన నాటితరం కవులతోపాటు నేటితరం కవుల నుండి ఎంపిక చేసుకున్న 50 మంది కవులతో ఈ వినూత్న కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ గౌరవ సలహాదారులు యేమినేని వెంకట రమణ, సభ్యులు వై.డి. ఆనంద్, విద్యావేత్త డా. వి.శ్యామ్, టెన్నిస్ కోచ్ డాక్టర్ సింగంశెట్టి కుమార్ తదితరులు

## ప్రజలపై రెవెన్యూ భారం తగ్గించండి



### రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి

విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంత ప్రజలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రి సత్యప్రసాద్‌ని కలిసి మాట్లాడిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి, గతంలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్ విలువ లను 200 నుంచి 300 శాతం వరకు పెంచడం జరిగిందని, జిల్లా కేంద్రం మారినప్పటికీ అదే విలువలు కొనసాగడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. వాస్తవ భూమి విలువలకు మించి మార్కెట్ విలువలు నిర్ణయించడంతో రిజిస్ట్రే షన్ల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. భూముల మార్కెట్ విలువను మరింత పెంచే ప్రతిపాదన అమలులోకి వస్తే పరిస్థితి మరింత దిగజారుతుందని, దీని ప్రభావం ప్రజల ఆర్థికస్థితిపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, రాయచోటి పరిధిలో రిజిస్ట్రేషన్ ఛార్జీలను తగ్గించడంతో పాటు, ఫిబ్రవరి నుంచి ప్రతిపాదిత మార్కెట్ విలువ పెంపును నిలిపివేయాలని ప్రజల, రియల్ ఎస్టేట్ రంగ ప్రయోజనాల దృష్ట్యా పరిశీలించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఫిబ్రవరి 3 నుంచి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ

### తెనాలిలో మంత్రులు సత్యకుమార్, మనోహర్‌చే ప్రారంభం

విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 94,689 మంది విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభం కానుంది. గుంటూరు జిల్లా తెనాలిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించనున్నారు. దీనికి అనుగుణంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సదరు ప్రాంతాల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ జరగనుంది. ఎంపికచేసిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆరేళ్ల నుంచి 18 ఏళ్లలోపు చదివే విద్యార్థులకు కిందటేడాది జులై నుంచి నవంబరు వరకు పారా మెడికల్ అప్తా అసిస్టెంట్సు ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న వారిలో 94,689 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. ఇందుకు అనుగుణంగా కంటి అద్దాలు సిద్ధమయ్యాయి. ఇందుకు సుమారు రూ.2.52 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తోంది.

## సంగంలో క్షుద్రపూజల కలకలం



సంగం(నెల్లూరు) జనవరి 28 ప్రభాతవార్త: సంగం- కొరిమెర్ల రహదారి సమీపంలో కొండపైన భారీ గుంత కలకలం రేపింది. సుమారు 150 అడుగుల మేర లోతుగా గుంతను గుర్తు తెలియని వ్యక్తులు తవ్వేరు. అటవీ ప్రాంతానికి సమీపంలో గుంత తవ్వడం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురౌతున్నారు. గుంత వద్ద పూజా సామాగ్రి, కొబ్బరికాయాలు, నిమ్మకాయాలు, అరబత్తీలు లభ్యం కావడం, గుంత తవ్వేందుకు ఉపయోగించిన పనిముట్లు అక్కడే వదిలి వెళ్ళడర, మేకలు కాస్తున్న కాపరికి ఆనుమానాస్పందంగా కంటబడ్డాయి అలాగే మేకలు కాస్తున్న వారికి అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు కంట బడడంతో వివరాలు అడగగానే అక్కడి నుండి హడావుడిగా వ్యక్తులు పరారయ్యారు. గుప్త నిధుల కోసమే తవ్వకాలు చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానికులు, విషయం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాత కక్షలతో దాడి... నిందితుల అరెస్ట్

నెల్లూరు క్రైమ్, జనవరి 28 ప్రభాతవార్త: పాత కక్షలు మనసులో పెట్టుకుని అన్నదమ్ములపై దానికి పాల్పడిన ఏడుగురు నిందితులను నెల్లూరు రూరల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు మైనర్లు ఉండడం గమనార్హం. డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు బుధవారం వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడూరుపాడు గ్రామానికి చెందిన ఈదురు సుశాంత్ పదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 26న అన్న హర్షవర్ధన్‌తో కలిసి సుశాంత్ ఇంటికి వెళుతుండగా కల్తీ కాలనీకి చెందిన కాసు మోహన్, కాసు కళ్యాణ్, బుచ్చిరెడ్డిపాలెం మండలం కొత్త మినగల్లు కు చెందిన కాకాని రాకేష్ అలియాస్ రాఖీ, కోడూరుపాడు గ్రామానికి చెందిన బోడెద్దుల శ్రీనివాసులు, కొలగట్ల ఉమ్మయ్య అలియాస్ ఉమ మరో ఇద్దరు మైనర్లు కలిసి అన్నదమ్ముల ఇద్దరిపై పాత కక్షలు మనసులో పెట్టుకుని మారణాయుధాలతో దాడి చేశారు. చుట్టుపక్కల వారు సమీపానికి చేరుకునే లాగా అక్కడ నుండి పరారీ అయ్యారు. బాధితుడు సుశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్న నెల్లూరు రూరల్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అశోక్ నగర్ సమీపంలో నిందితులను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి దానికి ఉపయోగించిన ఆయుధాలు, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

## గంజాయి విక్రయ ముఠా అరెస్ట్

నెల్లూరు క్రైమ్, జనవరి 28, ప్రభాతవార్త: గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల తీసుకుంటున్న పటిష్టమైన చర్యల్లో భాగంగా బుధవారం వేదాయపాలెం పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి విక్రయానికి సిద్ధంగా ఉంచిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సబంధించిన వివరాలను నగర ఏఎస్పి దీక్ష బుధవారం వేదాయపాలెం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నగరంలో గంజాయి విక్రయాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో భాగంగా స్థానిక వైయస్సార్ నగర్ లోని ఓ ఇంటిపై వేదయపాలెం సిఐ కె. శ్రీనివాసరావు నేతృత్వంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. ఆ ఇంట్లో అప్పటికే విక్రయాలకు గంజాయిని ప్యాకెట్ల రూపంలో సిద్ధం చేసి ఉన్న ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. వైయస్సార్ నగర్‌కు చెందిన ఆరవ ఓంరేష్, సయ్యద్ లియాకత్ అలీ, కపాడిపాలెంకు చెందిన ఊట్ల జాన్ వెస్లీలు ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వారి వద్ద విక్రయానికి సిద్ధంగా ఉంచిన 6.600 కిలోల గంజాయిని గుర్తించి, తహసిల్దార్ సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టుల హాజరు పరుస్తున్నట్లు ఏఎస్పి తెలిపారు. ఈ కేసులో ప్రతిభ ఘనపరిచిన స్థానిక సీఐ కే శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ జిలాని, కానిస్టేబుల్ రాజు కిషోర్, వెంకట్ రామ్, శ్రీనివాసులు, గురు మహేష్, నాగరాజులను ఏఎస్పి అభినందించారు.

# 'మల్టీలెవెల్' పార్కింగ్ దిశగా అడుగులు!

- ఎంబిసి, పద్మావతి, రాంభగీచా విశ్రాంతి గృహాల ప్రాంతంలో పార్కింగ్ సమస్య
- పదేళ్ళక్రిందటి ప్రతిపాదనలకు కార్యరూపం



తిరుమల, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వస్తున్న యాత్రికులకు కొండపై వాహనాల పార్కింగ్ తలనొప్పి పరిష్కరించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం అవసరమైన కార్యాచరణ రూపొందించి అమలుచేయాలని భావిస్తున్నారు. ప్రధానంగా కొండపై యాత్రికులతో వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే పద్మావతి విశ్రాంతి గృహాల విచారణ కార్యాలయం, ఎంబిసి ప్రాంతం, వైకుంఠమ్ 1,2 ప్రాంతాలతోబాటు విఐపిలు దేవుని దర్శనానికి వచ్చివెళ్ళే రాంభగీచా అతిథిగృహాల ప్రాంతాల్లో పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్యను ఇప్పటి పరిస్థితుల్లో పరిష్కరించేందుకు 'మల్టీలెవల్ పార్కింగ్' సౌకర్యం కల్పించడంతోనే సాధ్యమవుతుందని టిటిడి పాలక మండలి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి గుర్తించారు. నిత్యం సామాన్యభక్తుల వాహనాలతో బాటు ప్రముఖుల వాహనాలతో కూడా పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలో రోడ్లపైనే ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. ఆ సమయంలో టిటిడి ఛైర్మన్, ఇఒ, అదనపు ఇఒ అధికారులు రాకపోకలు సాగించాలన్నా ట్రాఫిక్ పోలీసులు నియంత్రణ ఉండాల్సిందే. లేకుంటే ట్రాఫిక్ సమస్య తలనొప్పిగా మారుతుంది. మరీ మూడు నెలలకోసారి అన్నమయ్య భవనంలో జరిగే టిటిడి బోర్డు సమావేశం రోజు ఆ ప్రాంతంలో వాహనాలను నియంత్రించడం, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం అటు తిరుమల ట్రాఫిక్ పోలీసులకు ఇటు టిటిడి సెక్యూరిటీ సిబ్బందికి తలనొప్పి వ్యవహారమే. తిరుమలలో ఉన్న అరకొర పార్కింగ్ సమస్యలతో భక్తులకు ఇబ్బందులు తప్పడంలేదు. మరీ సుదూర ప్రాంతాల నుండి సొంత వాహనాల్లో వచ్చే యాత్రికులు వసతి కోసం సిఫార్సు లేఖలతో పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలో రోడ్లపైనే వాహనాలు ఆపి వెళ్ళిపోతుండటం మరీ ట్రాఫిక్ వ్యవహారం పద్మవ్యూహమే. ఏ కారును ప్రక్కకు తీయమన్నా... ఏ వాహనాన్ని పార్కు చేయవద్దన్నా పోలీసులపై చిందులు వేస్తుండటం సాధారణంగా మారింది. దీనిపై ఇటీవల "వార్త"ప్రత్యేక కథనం ప్రచురించింది. తిరుమలలో ప్రస్తుతం ఉన్న పార్కింగ్ ప్రాంతాలు సుమారు నాలుగువేల వరకు వాహనాలు మాత్రమే పార్కింగ్ చేసుకోవచ్చు. మరీ ఏదేని ప్రత్యేక ఉత్సవాల రోజుల్లో, బ్రహ్మోత్సవాల సమయాల్లో అక్కడక్కడ ఖాళీ స్థలాలను తీర్చిదిద్ది తాత్కాలిక అదనపు పార్కింగ్ ప్రాంతాలుగా సూచిస్తారు. ఆ తరువాత షరామామూలేగా పార్కింగ్ తలనొప్పులు తప్పడంలేదు. ప్రతిరోజూ 80వేలమంది వరకు యాత్రికులు తిరుమలకు వస్తున్నా ఇందులో రెండువేల వరకు యాత్రికుల సొంత వాహనాలు వస్తున్నాయి. మరో రెండువేల వరకు తిరుపతి-తిరుమల మధ్య నడిచే ట్యాక్సీలు ఉంటాయి. ఇవేగాక స్థానికులుగా తిరుమల, తిరుపతి మధ్య మరో రెండువేల వరకు ద్విచక్ర వాహనాలు వస్తుంటాయి. ఇప్పుడు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పార్కింగ్ స్థలాలు ఇబ్బందులు లేకుండా చూడటానికి టిటిడి అధికారులు 'మల్టీలెవల్ పార్కింగ్' ప్రత్యామ్నాయ ఏర్పాట్లుపై దృష్టి సారిస్తున్నారు.

### 'వార్త' ఎఫెక్ట్!

**పద్మావతి, ఎంబిసి, రాంభగీచా ప్రాంతాల్లోనే ప్రతిపాదనలు:**

తిరుమలకొండకు నాలుగువేల వాహనాలు దాటితే ఎక్కడ పార్కింగ్ చేయాలనేది భక్తులకు తెలియని అయోమయం కలుగుతోంది. వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేస్తే ఏమవుతుందోనని ఆందోళన కూడా ఉంటుంది. తిరుమలకు వస్తున్న యాత్రికులు తమ వాహనాలను వరాహస్వామి విశ్రాంతి గృహాలు, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి, వైకుంఠమ్ 2 ప్రాంతాల్లో రోడ్లపైనే పార్కింగ్ చేయడం జరుగుతుంది. అధికశాతం మంది భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్ర, ఒరిస్సా, కేరళ రాష్ట్రాల నుండి తమ సొంతవాహనాల్లోనే తిరుమలకు చేరుకుంటున్నారు. తిరుమలలో ఏటిసి కార్ పార్కింగ్, ముళ్ళగుంట, పాపవినాశనమ్ మార్గంలో, పాత డిటైవ్ ప్రాంతం, కౌస్తుభం, బాలాజీనగర్ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఉన్నాయి. భక్తులు వసతి సౌకర్యం లోగదులు పొందడానికి సిఆర్ఓ, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి ప్రాంతాల్లో రోడ్లపైనే వాహనాలను ఆపి వెళుతుంటారు. భక్తుల వాహనాలను ఎక్కడబడితే అక్కడ ఇబ్బది ముబ్బడిగా ఆపి దర్శనానికి వెళుతుండటంతో నియంత్రణ చాలా కష్టంగా మారింది. ఇప్పుడు తిరుమలలో ట్రాఫిక్ కష్టాలు తొలగడానికి మల్టీలెవల్ కార్ పార్కింగ్ శరణ్యమని తాజాగా టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి వెల్లడించారు. ఈ ప్రతిపాదనలు త్వరలోనే కార్యరూపం దాల్చనుందనేది తెలుస్తోంది.

## ఆటోడ్రైవర్‌పై పోక్సో కేసు

కోట,(నెల్లూరు) జనవరి 28 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా చిట్టమూరు మండలానికి చెందిన ఓ బాలిక తల్లి దండ్రులతో గొడవపడి ఈ నెల 27వ తేదీన తన అమ్మమ్మ ఊరికి బయలు దేరి వెళ్లింది. కోట మండలం తిన్నెల పూడికి చెందిన పాలక్యాన్లు సరఫరా చేసే ఆటోడ్రైవర్ వెంకటయ్య ఆ బాలికను ఊరికి తీసుకెళతానని నమ్మించాడు. ఈ నేపథ్యంలో కోట మండలం కొండుగుంట అటవీ ప్రాంతంలో ఆ బాలికపై అత్యాచార యత్నం చేశాడు.

కొండుగుంట గ్రామస్తులు గమనించి ఆటోడ్రైవర్‌కు దేహశుద్ధి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం గూడూరు రూరల్ సిఐ కిషోర్‌బాబు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆ మేరకు సిఐ కిషోర్‌బాబు 'ప్రభాతవార్త' తో మాట్లాడుతూ నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎవరూ ఇలాంటి నేరాలకు పాల్పడకూడదు!



తిరుపతి, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి నగర ప్రశాంతతకు భంగం వాటిల్లేలా వ్యవహరించి, పరస్పరం దాడులు చేసుకుని హత్యాయత్నానికి పాల్పడిన నలుగురు నిందితులను తిరుపతి పోలీసులు రోడ్లపై నడిపించుకుంటూ తీసుకెళ్ళారు. ఈ కేసులో నిందితుల్ని అరెస్ట్ చేసిన తిరుపతి అలిపిరి పోలీసులు నగరంలోని రోడ్లపై నడిపించుకుంటూ కోర్టుకు తీసుకెళ్ళడం సంచలనంగా మారింది. ఇలాంటి వారిని చూసి నగరజనం ఒకింత పెదవివిరచి పోలీసులు మంచి గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. అంతేగాక యువకులు, మద్యంమత్తులో కొందరు ఇలాంటి పొరబాట్లు చేయడానికి భయం ఉండాలని జనం బాహాటంగా చెప్పడం విశేషం. గత ఆదివారం రాత్రి తిరుపతి మంగళంరోడ్డులో ఓ బార్ సమీపంలో నలుగురు యువకులు కత్తులతో దాడిచేసుకున్నారు. ఒకరిపైనొకరు తీవ్రస్థాయిలో గొడవకుదిగి ఆ ప్రాంతం భయానకంగా మార్చారు. స్థానికుల ఫిర్యాదుతో అక్కడకు చేరుకున్న అలిపిరి పోలీసులు తీవ్రంగా గాయపడిన నిందితులు లక్ష్మీనారాయణ, కుహాల్, వంశీకృష్ణ, వేణులను ఆస్పత్రిలో చికిత్స అనంతరం బుధవారం అరెస్ట్ చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరచడానికి అలిపిరి పోలీసులు అత్యంత భద్రత నడుమ అలిపిరి స్టేషన్ వద్ద నుండి లీలామహల్ మీదుగా తిలక్‌రోడ్డు, గాంధీరోడ్డు నుండి కోర్టుప్రాంగణానికి రోడ్లపై నడిపించుకుంటూ తీసుకెళ్ళారు. కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్‌కు ఆదేశించారు.

## తిరుమల తరహాలో దుర్గమ్మ ప్రసాదాల తయారీ



తిరుమల అన్నదానం పోటులో తయారీ విధానం పరిశీలిస్తున్న దృశ్యం

ఇంద్రకీలాద్రి, జనవరి 28, ప్రభాతవార్త: విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో భక్తులకు అందించే ప్రసాదాలు, అన్నప్రసాదం నాణ్యతను మరింత పెంచేందుకు అధికారులు ముందడుగు వేశారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కమిషనర్ కె.రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు, ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ నేతృత్వంలోని అధికారుల బృందం బుధవారం తిరుమల క్షేత్రాన్ని సందర్శించారు. ఇంద్రకీలాద్రి ఈఓ శీనానాయక్, తిరుమల అదనపు ఈఓ వెంకయ్య చౌదరిని కలిసి దుర్గమ్మ వారి ప్రసాదాన్ని అందజేశారు. తిరుమల ప్రధాన పోటు (లడ్డూ తయారీ కేంద్రం)ను సందర్శించి, అక్కడ ప్రసాదం తయారీకి ఉపయోగిస్తున్న అత్యాధునిక యంత్రాలు, ముడిపదార్థాల నాణ్యత, తయారీ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్నప్రసాద వితరణ భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నప్రసాదం తయారీ, భోజనశాల విస్తీర్ణం, ఒక్కో బంతికి ఎంతమంది కూర్చుంటున్నారు, వడ్డన, భక్తులు భోజనం ముగించే సమయం వంటి సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల ఇంజనీరింగ్ అధికారులు అన్న ప్రసాద భవన నిర్మాణం, యంత్రాల పనితీరుపై సమగ్ర సమాచా రాన్ని విజయవాడ బృందానికి వివరించారు. త్వరలో తిరుమల తరహాలో అధునాతన సాంకేతికతతో ఇంద్రకీలాద్రిపై భక్తులకు రుచికరమైన, నాణ్యమైన ప్రసాదాలు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు శీనా నాయక్ వెల్లడించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.వి.ఎస్.ఆర్. కోటేశ్వరరావు, బి. రాంబాబు, ఏఈఓలు పి. చంద్రశేఖర్, ఎన్. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# అప్పన్న సన్నిధిలో టీమిండియా క్రికెటర్స్

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ప్రత్యేక దర్శనం

సింహాచలం, జనవరి 28, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని టీమిండియా క్రికెట్ దిగ్గజాలు, ప్రముఖులు దర్శించుకున్నారు. భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, స్పిన్నర్ రవి బిష్ణోయ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక పర్యటనలో క్రికెటర్లతో పాటు గంటా శ్రీనివాసరావు, 8వ పేజీలో

# భారత్ పరాజయం




## టీ20 నాల్గో మ్యాచ్‌లో పరువు దక్కించుకున్న న్యూజిలాండ్ -50 పరుగుల తేడాతో విజయం -టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న భారత్ -న్యూజిలాండ్ టార్గెట్ 216 -దూబే దూకుడుగా ఆడినా.. ఫలితం నిల్

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అంతర్జాతీయ టీ20 నాల్గో మ్యాచ్‌లో న్యూజిలాండ్ పరువు దక్కించుకొంది. విశాఖ వేదికగా బుధవారం రాత్రి న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘోర పరాజయం పాలైంది. 50 పరుగుల తేడాతో న్యూజిలాండ్ విజయం సాధించింది. ఇప్పటికే భారత్ 3 మ్యాచ్‌ల్లో విజయం సాధించి.. ఆధిక్యత ప్రదర్శిస్తూ వస్తోంది. విశాఖలో జరిగిన మ్యాచ్‌లో మాత్రం భారత్ చతికిల పడింది. భారత్ కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. టాస్ ఓడిన న్యూజిలాండ్ బ్యాటింగ్‌కు దిగింది. హర్షదీప్ సింగ్ తొలి ఓవర్ వేశాడు. తొలి ఓవర్ లోనే న్యూజిలాండ్ టీం 14 పరుగులు తీశారు. న్యూజిలాండ్ ఓపెనర్లో దూకుడుగానే 8వ పేజీలో

# ఉక్కును ఖాళీ చేసే కుట్ర...?

## వీఆర్ఎస్ బాటలో 850 మంది ఉద్యోగులు..! -ఆందోళనలో కార్మిక సంఘాలు




గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో మూడవ విడత స్వచ్ఛంద పదవీ విరమణ (విఆర్ఎస్-3) ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. పొడిగించిన గడువు జనవరి 27 నాటికి సుమారు 850 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు 40 మంది దరఖాస్తులను ఉపసంహరించుకోగా, వెనక్కి తీసుకునేందుకు ఈ నెల 30 వరకు అవకాశం ఉంది.

### కార్మిక సంఘాల తీవ్ర విమర్శలు...

వరుస వీఆర్ఎస్ నోటిఫికేషన్లపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. వరుసగా జరుగుతున్న వీఆర్ఎస్ ప్రక్రియల వల్ల ప్లాంట్‌లో శాశ్వత ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. గత రెండు విడతల్లో సుమారు 1,600 మందికి పైగా ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. ఇప్పుడు మూడవ విడతలోనూ మరికొంత మంది వెళ్తుండటంతో, కీలక విభాగాల నిర్వహణలో మానవ వనరుల కొరత ఏర్పడే అవకాశం ఉందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆర్థికంగా బలోపేతం చేయాల్సింది పోయి, ఉద్యోగుల సంఖ్యను తగ్గించడం ద్వారా ప్రైవేటీకరణను సులభతరం చేసే కుట్ర జరుగుతోందని నేతలు విమర్శిస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉద్యోగులు వెళ్లిపోవడం వల్ల ప్లాంట్ భద్రత, ఉత్పత్తి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్నవారిపై పనిభారం పెంచడం సరికాదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### భవిష్యత్తుపై నీలినీడలు..

ప్లాంట్ మనుగడ ప్రశ్నార్థకంగా మారడం వల్లే ఉద్యోగులు భయంతో వీఆర్ఎస్ బాట పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఏడాది కాలంలోనే మూడు దఫాలుగా వీఆర్ఎస్ అమలు చేయడం విశాఖ ఉక్కు చరిత్రలో ఇదే తొలిసారి.

# విశాఖ ఉత్సవాలతో.. పరువు పాయే..!

## ఈవెంట్ సంస్థ తీరుతో వెలవెలబోతున్న 'ఉత్సవాలు' ఉత్సవాలను లాభార్జనతో మార్చుకున్న సంస్థ స్టాల్స్ పేరిట దోపిడీ.. పట్టించుకోని యంత్రాంగం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అంతా ప్రతిష్టాత్మకం అంటారు.. 'ఉత్సవం'తో విశాఖ ప్రతిష్ఠను విస్తరింప చేయాలనుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ప్రతి ఏటా 'విశాఖ ఉత్సవాలు' నిర్వహిస్తూ వస్తోంది ప్రభుత్వం. అయితే.. గత ప్రభుత్వం మాత్రం ఈ ఉత్సవాలపై ఆసక్తి చూపించలేదనే చెప్పాలి. విశాఖ ప్రతిష్ఠను ప్రపంచ వ్యాప్తంగా 8వ పేజీలో



# దేశ సమగ్ర అభివృద్ధికి స్థానిక ప్రజాస్వామ్యం కీలకం

## గీతంలో డా.జయప్రకాశ్ నారాయణ్



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

దేశం అన్ని రంగాల్లో బలపడేందుకు స్థానిక స్వపరిపాలనా స్థాయిలో ప్రజాస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖ సంస్కరణవాది, సామాజిక కార్యకర్త లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో సంవాద్ ఉపన్యాస శ్రేణిలో భాగంగా బుధవారం "ప్రజాస్వామ్యం, అభివృద్ధి" అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక స్థాయిలో ప్రజలకు తమ వ్యవహారాలను స్వయంగా నిర్వహించే అధికారం ఇవ్వడం వల్ల సమగ్ర అభివృద్ధి, మెరుగైన సేవల అందింపు, బాధ్యతాయుత పాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కేంద్రీకృత పాలనతో పోలిస్తే ప్రాంతీయ అవసరాలను స్థానిక ప్రజాస్వామ్యం మరింత సమర్థవంతంగా పరిష్కరిస్తుందని ఆయన పేర్కొన్నారు. భారత ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ, ప్రజాస్వామ్య దేశం కాని చైనాతో పోల్చితే స్థానిక సంస్థలకు కార్యనిర్వాహక, ఆర్థిక అధికారాల వికేంద్రీకరణ విషయంలో భారత్ కంటే ముందుందని డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ వ్యాఖ్యానించారు. భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధి సాధించినప్పటికి పాఠశాల విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాలకు సరైన నిధులు కేటాయించకపోవడం వల్ల మానవ వనరులు అభివృద్ధిలో భారత్ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. ప్రజాస్వామ్యం పౌరులకు రాజకీయంగా శక్తినిచ్చినప్పటికీ, నిర్మాణాత్మక లోపాలు, తక్కువ ప్రభుత్వ వ్యయం, గ్రామీణ మౌలిక సదుపాయాల కొరత దేశ పురోగతిని అడ్డుకుంటున్నాయని ఆయన అన్నారు. నాణ్యమైన విద్య, గ్రామీణాభివృద్ధి, మానవ వనరులపై పెట్టుబడులతో కలిపినప్పుడే ఆర్థిక వృద్ధి పేదరికాన్ని తగ్గించి ఉత్పాదకతను పెంచుతుందని స్పష్టం చేశారు. అంతర్గత, బాహ్య సవాళ్లు ఉన్నప్పటికీ విభిన్న భాషా సాంస్కృతిక రాష్ట్రాల సమ్మేళనంగా ఉన్న భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని, సమాఖ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగుతోందని ఆయన 8వ పేజీలో

# కయాకింగ్ పోటీలను ప్రారంభించిన గంటా

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

విశాఖ ఉత్సవ్‌లో భాగంగా రుషికొండ బీచ్‌లో కయాకింగ్ పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. మొత్తం 50 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. సింగిల్ కయాకింగ్ లో 25 మంది.. డబుల్ కయాకింగ్ లో మరో 25 మంది పోటీ పడుతున్నారు. విజేతలకు రూ.10 వేలు, రూ.5 వేల చొప్పున ప్రైజ్ మనీ అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొన్న వారిని అధికారులు గంటాకు పరిచయం చేశారు. దేశంలో జరుగుతున్న అతిపెద్ద బీచ్ ఫెస్టివల్ విశాఖ ఉత్సవ్ ను విజయవంతం చేయాలని పిలునిచ్చారు. 9 రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవ్ లో భాగం కావడానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి మాధవి, జిల్లా క్రీడల అధికారి జూన్ గాలియట్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.




# మండలానికి మంచి గుర్తింపు తెచ్చారు..

## మిమ్మల్ని మర్చిపోలేం : తహశీల్దార్‌కు రాష్ట్ర వైకాపా నేత 'వీసం' ఘనసత్కారం



8లో

# వైభవంగా గవరపాలెం గౌరమ్మ సారె ఊరేగింపు

## విభిన్నపిండి వంటలతో కనులవిందుగా పురవీధులు -భక్తిని చాటుకున్న మహిళలు -వైభవంగా గవరపాలెం గౌరమ్మ సారె ఊరేగింపు



8లో

### రోడ్లపై ఇంకెన్నాళ్లు..

# కాలం చెల్లిన వాహనాలు..?



## అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన ప్రధాన రహదారి -ఎప్పుడైనా పెను ప్రమాదానికి దారి తీసే పరిస్థితి -తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవంటున్న ప్రజలు

గాజువాక, జనవరి 28 ప్రభాతవార్త

ప్రధాన రహదారులపై కాలం చెల్లిన వాహనాలను తొలగించడంలో సంబంధిత శాఖల ఘోర నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. సిందియా నుంచి జింక్ పరిశ్రమ ప్రధాన ద్వారం వరకు రహదారికి ఇరువైపులా ఏళ్ల తరబడి కాలం చెల్లిన లైట్ వెహికల్స్, భారీ వాహనాలు తిష్ట వేసి ఉన్నప్పటికీ అధికారులు కళ్లుమూసుకుని ఉండడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన ఈ మార్గంలో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతోంది. పరిశ్రమలకు, నగరానికి వెళ్లి వచ్చే వేలాది ఉద్యోగులు, విద్యార్థులు వ్యాపారాస్తులు, ప్రజలు నిత్యం ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకుని తీవ్ర మానసిక, శారీరక ఇబ్బందులు పడుతున్నారు. అయినా 8వ పేజీలో

## వారానికి ఐదు రోజులు పని దినం అమలు చేయాలి

### విశాఖలో బ్యాంకు ఉద్యోగులు--అధికారుల ధర్నా



విశాఖ, జనవరి 27, ప్రభాతవార్త

యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో భాగంగా సోమవారం విశాఖపట్నంలో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు భారీగా పాల్గొన్నారు. వారానికి ఐదు రోజులు పని దినాన్ని అమలు చేయాలన్న న్యాయసమ్మతమైన డిమాండ్‌తో దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెకు దిగినట్లు యూనియన్ నేతలు తెలిపారు. విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బ్యాంకు ఉద్యోగులు, అధికారులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో యూఎఫ్‌బీయూ కన్వీనర్ ఆర్. వసంతరావు, ఏఐబీయూసీ జిల్లా నాయకులు పదాల గోవింద, నెయ్యల నాగభూషణరావు, సత్యనారాయణలతో పాటు పెద్ద సంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు. డిమాండ్ నోటీసు అధికారులకు సమర్పించినట్లు నాయకులు తెలిపారు.

## లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రాలు అందజేత

ఆరిలోవ, జనవరి 28, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 13వ వార్డు సచివాలయం 5 పరిధిలో వార్డు కార్పొరేటర్ కిల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సత్యనారాయణ ఆధ్వర్యంలో పద్మనాభం మండలం నరసాపురం గ్రామంలో సెంటు స్థలంలో గత ప్రభుత్వంలో ఇల్లు నిర్మాణం కొరకు లబ్ధిదారులను ఎంపిక చేసి హోమ్ పత్రాలు ఇవ్వగా, జెపి ఆర్ కన్స్ట్రక్షన్ సంస్థతో గృహ నిర్మాణం కొరకు ఒప్పందం కుదుర్చుకొని నిర్మాణం పూర్తి చేశారు. లబ్ధిదారులకు గృహస్వాధీన పత్రాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ కక్షపూరితంగా పాలన సాగించేదని, ఇప్పుడు ఇటువంటి కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి, పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ పాలన అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని, వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వచ్చే ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వానికి ఓట్లేసి గెలిపిస్తామని పేర్కొన్నారు. వార్డు ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాలస్వామి, తెలుగు యువత అధ్యక్షులు వడిసెల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జి కరణం సంజీవరావు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కనకల శ్రీనివాస రావు, కుర్రి లక్ష్మి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కొవ్వాడ గ్రామంలో ప్రశాంతంగా ల్యాండ్ పూలింగ్ గ్రామ సభ

పద్మనాభం, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలో కొత్తకొవ్వాడ గ్రామంలో తహశీల్దారు కె.ఆనంద రావు ఆధ్వర్యంలో బుధవారం రెవెన్యూ అధికారులు నిర్వహించిన ల్యాండ్ పూలింగ్ గ్రామ సభ ప్రశాంతంగా సాగింది. ఈ సందర్భంగా తహశీల్దారు ఆనందరావు మాట్లా డుతూ ప్రస్తుతం భూమిపై ఉన్న సాగులోనున్న రైతుల పేర్లను సభలో వివరించారు. అలాగే ఈ ల్యాండ్ పూలింగ్ పై రైతులు నుండి ఏటువంటి అభ్యంతరాలు తమకు రాలేదని ఆనందరావు తెలిపారు.అనంతరం ఈ ల్యాండ్ పూలింగ్ పై కాలికాపట్టలో కూడా రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్యామలాదేవి, వి ఆర్ ఒ పాల్గొన్నారు.

## ఫ్యాబ్ ఎక్సలెన్స్ అవార్డులకు నామినేషన్లు ఆహ్వానం

విశాఖపట్నం, జనవరి 29 ప్రభాతవార్త



ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య ఆధ్వర్యంలో 2025--26 ఏడాదికి గాను రాష్ట్ర స్థాయి ఎక్సలెన్స్ అవార్డుల రెండో విడత నామి నేషన్లు ఆహ్వానిస్తున్నట్లు అవార్డుల కమిటీ చైర్మన్ కంకటాల మల్లికార్జునరావు తెలిపారు. రాష్ట్రంలోని పరిశ్రమలు, వ్యాపార వేత్తల ప్రతిభ, ఆవిష్కరణలు, వ్యాపార స్ఫూర్తి, స్థిర అభివృద్ధికి గుర్తింపు ఇచ్చి ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమన్నారు. పరిశ్రమలు తమ పనితీరును మెరుగు పరుచుకుని రాష్ట్రం, దేశ ఆర్థికాభివృద్ధికి మరింత తోడ్పాటుపడేలా ఈ కార్యక్రమం ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. మైక్రో, చిన్న, మధ్యతరహా, పెద్ద పరిశ్రమలు, స్టార్టప్స్, మహిళా వ్యాపారవేత్తలు, ఎగుమతి దారులు, విద్యాసంస్థలు, రాష్ట్రవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలు నామినేషన్లకు అర్హులని తెలిపారు. వ్యవసాయ, ఆక్వా ఆధారిత పరిశ్రమలు, మైక్రో, చిన్న పరిశ్రమల ఎగుమతి పనితీరు, ఉత్పత్తి ఆవిష్కరణ, ఉత్తమ మహిళా వ్యాపారవేత్త, స్టార్టప్, కార్పొరేట్ సామాజిక బాధ్యత, ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, సమగ్ర పనితీరు, గ్రీన్ ఎనర్జీ, గ్రామీణ వ్యాపార వేత్తలు, మధ్యతరహా, పెద్ద పరిశ్రమల ఎగుమతి పనితీరు వంటి విభాగాల్లో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

## వైభవంగా రాజశ్యామల అమ్మవారి మహోత్సవాలు

గాజువాక,జనవరి 28,ప్రభాతవార్త



శ్రీనగర్?లోని పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రీ రాజశ్యామల మాతాంగీశ్వరి అమ్మవారి మహోత్సవాలు బుధవారం పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. గత తొమ్మిది రోజులుగా ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సుబ్రహ్మణ్య ఫణి శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నిత్యం మూల మంత్ర హోమములు, శాంతి కళ్యాణం, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల్లో బీజేపీ నేత పి.వి.ఎన్ మాధవ్, స్థానిక కార్పొరేటర్లు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. రాజశ్యామల అమ్మవారి కృపతో అందరికీ ఆయురారోగ్యాలు, రాజయోగం లభిస్తుందని అర్చకులు తెలిపారు. యోగ సంకల్ప దాతలు బ్రహ్మానందం, సతీష్ దంపతుల సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## అంతర్రాష్ట్ర ఇళ్ల చోరీల నేరస్తులు అరెస్ట్

### - బంగారం, నగదు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఇళ్ళ చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర నిందితులను దువ్వాడ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత ఏడాది ఆగస్టు మూడో తేదీన గాజువాక కు చెందిన సిలపరశెట్టి శ్రీనివాస రావు తన ఇంట్లో ఉంచిన బంగారం నల్లపూసలు, చైన్?లు, చెవి దిద్దులు, ఉంగరాలు ,రూ.25 వేలు చోరీ అయ్యాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో దువ్వాడ క్రైమ్ పోలీసులు తక్షణం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తదుపరి, ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్ఫర్ హాస్పిటల్ దగ్గర మరొక ఇల్లు చోరీకు గురైంది. సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డీసీపీ (క్రైమ్) కే. లతామధురి ఆదేశాల మేరకు ఏసీపీ ద్వారకా ఎ. నరసింహ మూర్తి పర్యవేక్షణలో సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయబడింది. సాంకేతిక పరిశోధన ద్వారా నిందితుల వివరాలను సేకరించి ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం సాయి బాబా గుడి, రాజీవ్ నగర్ ప్రాంతంలో నేరస్తుల పంజాకర సంగయ్య స్వామి, అంగద్ వాల్మీకి బంగార్, ప్రవీణ్ రాధా కిషన్ నిమజే లను సౌత్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాస రావు నేతృత్వంలో అరెస్ట్ చేసి చోరీను తన స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులను రిమాండ్?కు తరలించారు..కాగా ప్రధాన నిందితుడు పంజాకర సంగయ్య స్వామి గుజరాత్, బెంగుళూరు, కర్నాటక, పుణే, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సుమారు 60 దొంగతనాలు చేసినట్లు విచారణలో తేలాయి.. మరో నిందితుడు అంగద్ వాల్మీకి బంగార్ పై సుమారు 15 దొంగతనాల కేసులు ఉన్నట్లు గుర్తించారు.

## టౌన్ ప్లానింగ్ డైరీ, టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ మంత్రి నారాయణ, డైరెక్టర్ విద్యుల్లత..


(విశాఖపట్నం-ప్రభాతవార్త)



రాష్ట్ర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అధికారుల అసోసియేషన్ (ఏపీఎంటీ పి టీఓఏ) 2026 డైరీ, టేబుల్ క్యాలెండర్‌ను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి నారాయణ బుధవారం ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె వెంకటేశ్వరరావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ జీవీ విద్యుల్లత, డైరెక్టర్ (జి ఈ ఓ)బి శ్రీనివాసు , అడిషనల్ డైరెక్టర్ జీవీ జీ ఎస్ వి ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ మహేలక్ష్మీ దొర , అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్ , డైరీ కమిటీ చైర్మన్ పి నాయుడు ,ట్రెజరర్ కృష్ణ , జోన్ 1 అధ్యక్షులు బి వి రమణమూర్తి, టి పి ఓ తేజ , హెచ్ సత్యనారాయణ తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 'స్థాయి'లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం లో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్, స్థాయి సంఘం చైర్మన్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థాయి సంఘం సభ్యులు సేనాపతి వసంత, మొల్లి హేమలత, మొల్లి ముత్యాలు, గంకల కవిత, రాపర్తి త్రివేణి వరప్రసాదరావు, దాడి వెంకటేశ్వరరావు, గేదెల లావణ్య, మాదంశెట్టి చిన్న తల్లి, కొణతాల నీలిమ, సాడి పద్మా రెడ్డితో కలిసి స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ముందుగా నగర మేయర్ అధ్యక్షతన జరిగిన ఆకాల అంశాలు చెందిన జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు జి.గోవిందరావు కు, భీమిలి జోన్ రెండవ వార్డ్ కార్పొరేటర్ గాదు చిన్ని కుమారి లక్ష్మి భర్త గాదు అప్పలనాయుడుకు స్థాయి సంఘం మౌనం పాటించి సంతాపం అర్పించారు.

## అప్పన్న సన్నిధిలో టీమిండియా క్రికెటర్స్





7వ పేజీ తరువాయి ..

టీమిండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్, పులపర్తి వెంకటరామ్ ప్రశాంత్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు పర్యవేక్షణాధికారి వెంకటేశ్వరరావు అధికారులు క్రికెట్ జట్టుకు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ఆలయ సంప్రదాయం ప్రకారం కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేద పండితులు నాదస్వర వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు అతిథులకు వేద ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి శేష వస్త్రంతో వారిని గౌరవపూర్వకంగా సత్కరించి, ఆలయ ప్రసాదాలను అందజేశారు. టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ మరియు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్వామివారి సన్నిధిలో గడపడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనతో సింహాచల క్షేత్రం సందడిగా మారింది. దేశం కోసం ఆడే క్రీడాకారులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అర్చకులు ఆకాంక్షించారు.

## దేశ సమగ్ర అభివృద్ధికి ..

7వ పేజీ తరువాయి ..

అన్నారు. కార్యక్రమంలో ముందుగా గీతం విశ్వవిద్యాలయం ప్రో-వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు ముఖ్యఅతిధిని సన్మానించారు. కొత్త విద్యా విదానాన్ని విజయవంతంగా అమలు చేస్తూ సాంకేతిక విద్యను, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్‌తో సమన్వయం చేస్తున్నామని ఆయన తెలిపారు. గీతం హ్యూమానిటీస్, సోసల్ సైన్సెస్ విభాగం డైరక్టర్ డాక్టర్ ఎస్.సుస్మారాజ్, సీనియర్ ప్రొఫెసర్ డా.బి.నళిని, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ఇంకెన్నాళ్లు..

7వ పేజీ తరువాయి ..

ట్రాఫిక్ పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడం ప్రజల ప్రాణాలపై చులకన భావనకు నిదర్శనంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలం చెల్లిన వాహనాలతో పాటు నడక మార్గాలు ఆక్రమణలకు గురవడం, ద్విచక్ర వాహనాల అడ్డగోల పార్కింగ్ కారణంగా పాదచారులు రోడ్లపై నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ఎప్పుడైనా ఘోర ప్రమాదం సంభవించినా ఆశ్చర్యం లేదని వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మల్కాపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సింధియా నుంచి కోరోమండల్ సంస్థ ప్రధాన ద్వారం వరకు, అలాగే గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జింక్ నుంచి కోరోమండల్ సంస్థ వరకు నెలకొన్న ఈ సమస్యపై పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికార యంత్రాంగం స్పందించకపోవడం తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది. తక్షణమే కాలం చెల్లిన వాహనాలను రహదారుల నుంచి తొలగించాలి. నడక మార్గాల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ప్రజా సంఘాలతో కలిసి రోడ్డెక్కి ఆందోళనలు చేపడతామని వాహనదారులు, స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## వైభవంగా గవరపాలెం గౌరమ్మ సారె ఊరేగింపు

అనకాపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

తమఇలవేల్పు గవరపాలెం గౌరమ్మకు తాము స్వయంగా తయారు చేసిన వందలాది పిండివంటలతో అనూహ్యసంఖ్యలో మహిళలు విచ్చేసి తమ భక్తిని చాటుకున్నారు. సందర్శకులు కనులవిందుగా పరవశించారు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ అరుదైన ఘట్టాన్ని వివాదం ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు ఆశక్తిగా తిలకించారు. స్థానిక గవరపాలెం లో వేంచేసియున్న 140 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయం వద్ద జరిగిన భారీ సారె ఊరేగింపును జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్‌కి ప్రారంభించగా తీన్మార్,బ్యాండ్, సన్నాయిమేళం, తాడుపెద్దు సేవ వంటి మేళతాళాల నేపథ్యంలో..డిజే దరువుల సందడిలో వేలాది మంది యువతి యువకులు కేరింతలతో, వివిధ వీధుల నుంచి విచ్చేసిన రెండువేలమంది ముత్తయిదువులు స్వామి వారికి, అమ్మవారికి కళ్యాణకానుకలుగా సమర్పించడానికి తీసుకొచ్చిన బూరెలు, అరిసెలు, గవ్వలు, సున్నిపాకులు, పూతరేకులు, జంతికలు, మురుకులు, పాలముంజలు వంటి నోరూరించే పిండి తినుబండరాలుతో గవరపాలెం ప్రాంతం కనువిందు అనడం అతిశయోక్తి కాదు.వీటి తోపాటు పసుపు కుంకుమ విబూదిలింగం, చీరలు,కాయగూరలు, వాహనములు,ఇంటి ఫర్నిచర్‌లతో సతకంపట్టు నుండి సంతబయల,చింతావారి వీధి,మెయినురోడ్డు, పార్కు జంక్షన్ మీదుగా పురవీధుల గుండా జరిగిన ఊరేగింపు లో పాల్గొన్నారు. అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, భక్తులకు ఆ ప్రసాదాన్ని పంచారు. అంగరంగ వైభోగంగా జరిగిన ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్య దర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల నూక మహాలక్ష్మి నాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ, పి.వి.రమణ,కొణతాల ప్రసాద్,దాడి కృష్ణ, కాంద్రేగుల నాయుడు, పెంటకోట వెంకట సత్యనారాయణ సూరిశెట్టి నర్సింగరావు, కొణతాల కృష్ణంరాజు, కాంద్రేగుల శ్రీను, పెంటకోట సన్యాశినాయ్డు,పిళ్లా సత్యనారాయణ,బుద్ధ సంతోష్,గండేపల్లి మురళీ, పొలమరశెట్టి సూర్య, కొణతాల రవి, మల్ల రాజు,పెంటకోట లక్ష్మీనారాయణ, దాడి అప్పలనాయుడు,దొడ్డి భోగేష్, చదరం శేషు, కొణతాల బాబు, బుద్ధ ఎత్రిజ ప్రసాద్,భీశెట్టి సంతోష్, యల్లపు నాయుడు, కొణతాల లోకేష్,దొడ్డి జీవన్, దొడ్డి జగన్నాధరావు, మద్దాల ఓమ్ శివ, పెంటకోట మంగరాజు, దాడి కిరణ్, విల్లూరి రెడ్డి నాయుడు, కొణతాల జయబాబు, దాడి భీమేష్ పాల్గొన్నారు.

## మండలానికి మంచి గుర్తింపు తెచ్చారు..

నక్కపల్లి, ప్రభాతవార్త

రాజకీయాలకు అతీతంగా మండలాన్ని ఒక మంచి మార్గంలో నడిపించడంలో మండలానికి మంచి పేరు తెచ్చారని మిమ్మల్ని ఎన్నటికీ మర్చిపోలేమని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ కొనియాడారు. రెండు రోజుల్లో పదవీ విరమణ చేయనున్న నక్కపల్లి తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తిని మర్యాదపూర్వం కలిసిన వైకాపా నాయకులు ఆయన చేసిన సేవలు పట్ల ఆయన అభినందిస్తూ సత్కరించారు. తాసిల్దార్ నరసింహమూర్తి కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేసిన వ్యక్తిని, అటువంటి వ్యక్తిని మండలం మర్చిపోదని అన్నారు. ఆయన్ని సత్కరించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పొడగట్ల పాపారావు, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపిటిసిలు ఘంటా తిరుపతిరావు, బచ్చలరాజు, పి.రమణ, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వర రావు, జిల్లా పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు, మాజీ ఎంపిటిసి పిక్కి తాతీయులు, తదితరులు ఉన్నారు.

## భారత్ పరాజయం

7వ పేజీ తరువాయి ..

ఆట కొనసాగించారు. రవి బిస్నోయ్ వేసిన ఎనిమిదోవ ఓవర్ లలో 12 పరుగులు రాబట్టాడు. న్యూజిలాండ్ 100 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. 10 ఓవర్లకు స్కోరు 108 పరుగులు చేయగా 2 వికెట్లు కోల్పోయారు. 15 వా ఓవర్లలో బిస్నోయ్ వేసిన బంతికి చాప్మాన్ 9 పరుగులు చేసి హర్షిత్ రానా కి క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. 18 ఓవర్లకు స్కోరు 182 పరుగులు చెయ్యగా 7 వికెట్లు కోల్పోయారు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్ పూర్తయిన సమయానికి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. డారిల్ మిచల్ చివర్లో దూకుడుగా ఆడుతూ 18 బంతుల్లో రెండు ఫోర్లు మూడు సిక్సు కొట్టాడు. భారత్ బౌలర్లో కుల్దీప్ యాదవ్ 2 , హర్షదీప్ సింగ్ 2, బూమ్రా, రవి బిస్నోయ్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు.

### టీం ఇండియా కు ఆరంభంలోనే షాక్ తగిలింది...

మ్యాట్ హెన్రీ వేసిన బంతికి అభిషేక్ శర్మ అవుట్ అయ్యాడు. 1వ ఓవర్ ముగిసే సమయానికి 4 పరుగులు చేయగా 1 భారత్ వికెట్ కోల్పోయింది. వెనువెంటనే భారత్ కు మరో షాక్ తగిలింది. సూర్య కుమార్ యాదవ్ (8) పరుగులు చేసి అవుట్ అయ్యాడు. దీంతో భారత్ విజయానికి 102 బంతుల్లో 198 పరుగులు అవసరమయ్యాయి. భారత్ 55 పరుగులు వద్ద 3వ వికెట్ కోల్పోయింది. ఎంతో హార్దిక్, రింకు ఇద్దరు ఆచి తూచి ఆట మొదలుపెట్టారు. భారత్ 63 పరుగుల వద్ద నాలుగో వికెట్ కోల్పోయింది. భారత్ విజయానికి 66 బంతుల్లో 146 పరుగులు అవసరమైంది. 216 పరుగుల లక్ష్యంతో దిగిన భారత్ 10 ఓవర్ల ముగిసేసరికి 4 వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసింది. వేణు వెంటనే భారత్ ఐదో వికెట్ కూడా కోల్పోయింది దీంతో భారత్ కష్టాల్లో పడింది. దీంతో శివం దుబే దూకుడుగా ఆడాడు. భారత్ స్కోరు 12 ఓవర్లకు 116 పరుగులు తీశారు. 12 ఓవర్లలో 3 సిక్స్ లు, 2 ఫోర్స్ తో 29 పరుగులు చేశాడు. దూబే 15 బంతులు లలో హాఫ్ సెంచరీ చేసాడు. ఇందులో ఆరు సిక్సులు , రెండు ఫోర్లు ఉన్నాయి . దీంతో 42 బంతుల్లో 87 పరుగులు అవసరమయ్యాయి. 14 ఓవర్లకు 134 పరుగులు చేయగా 5 వికెట్లు కోల్పోయారు. శివం దూబే 65 పరుగులు చేసి రన్ అవుట్ అయ్యాడు. వెంటనే హర్షిత్ క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. తిరిగి భారత్ టీం కష్టాల్లో పడింది. బూమ్రా బరిలోకి దిగాడు ఆచితూచి ఆడాలనుకుని నెమ్మదిగా ఆట ప్రారంభించాడు. అయినప్పటికీ బూమ్రా నాలుగు పరుగులు తీసి క్యాచ్ ఇచ్చి వెనుతిరిగాడు. దీంతో తొమ్మిది వికెట్లు భారత్ టీం కోల్పోయింది కులదీప్ ఆట ప్రారంభించాడు. ఇప్పటికే 12 బంతులకు 54 పరుగులు అవసరం ఉంది. అయినప్పటికీ 216 పరుగుల లక్ష్యంతో లో దిగిన భారత్ 165 పరుగులకు 18.4 ఓవర్ లో ఆల్ అవుట్ అయిపోయారు.

## విశాఖ ఉత్సవాలతో..

7వ పేజీ తరువాయి ..

తెలియజేయాలనే యోచనతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచిదే అయినప్పటికీ.. మొత్తం ఉత్సవాలను ఓ ఈవెంట్ సంస్థకు అప్పగించడం పట్ల 'కూటమి' ప్రభుత్వం నవ్వులపాలైందన్నది చెప్పక తప్పదు. విశాఖతో పాటు అనకాపల్లి, అరకు ఉత్సవాల నిర్వహణకు ఓ ఈవెంట్ సంస్థకు దాదాపు రూ.8 కోట్లకు అప్పగించింది. రూ.8 కోట్లతో సరిపెట్టుకుందా? అంటే ఆ రూ.8కోట్లు మాకు సరిపోవు అన్నట్లు.. ఉత్సవాల్లో స్టాల్స్ ఏర్పాటుకు దుకాణదారుల నుంచి పెద్ద ఎత్తున వసూళ్ళకు దిగింది. మూడు చోట్ల ఈ వసూళ్ళ పర్వం దాదాపుగా రూ.3 కోట్ల పై మాటేనట. ప్రతి ఏడాది కూడా విశాఖ ఉత్సవాలను మూడు రోజులు మాత్రం నిర్వహిస్తూ వస్తోంది. పర్యాటకలు, స్థానికుల తాకిడిని బట్టి ఒకటీ.. రెండు రోజులు ఉత్సవాల కాల పరిమితిని గతంలో పెంచుతూ వచ్చేది. ప్రస్తుతం మాత్రం 8 రోజుల మేర నిర్వహిస్తూ వస్తోంది. ఈ కారణంగా ఉత్సవాల పట్ల పర్యాటకులతో పాటు స్థానికులు కూడా పెద్దగా ఆసక్తిని కనబరచడం లేదనే వాదన బలంగా వినిపిస్తోంది. భీమిలిలో మరింత విచిత్రమైన పరిస్థితి నెలకొంది. నిర్వహణ చేస్తున్న ఈవెంట్ సంస్థ.. అక్కడ కూడా స్టాల్స్‌ను అమ్ముకుంది. అయితే.. స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకున్న దుకాణదారులు దాదాపుగా 30 వేల నుంచి లక్ష రూపాయల మేర సమర్పించుకుంది. ఇంత పెద్ద మొత్తంలో సమర్పించుకున్నా.. అక్కడ జరుగుతున్న ఉత్సవాల పట్ల పర్యాటకులతో పాటు స్థానికుల నుంచి స్పందన లేకుండా పోయింది. దీంతో అక్కడ పేలవంగా జరుగుతున్నాయి. విశాఖ పర్యాటక రంగాన్ని ప్రపంచపటంలో నిలుపుతామని గొప్పలు చెప్పిన 'విశాఖ ఉత్సవ్-2026 ఆశించిన లక్ష్యాలను నేరుకోవడంలో ఘోరంగా విఫలమైంది. నిర్వహణా లోపంతో పర్యాటకులు లేకుండా పోతున్నారు. దీంతో ఉత్సవాలు వెలవెలపోతున్నాయి. ఈ వైఫల్యం వెనుక ముందస్తు ప్రణాళిక లేని రాజకీయ అర్భాటం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తరాంధ్ర సంస్కృతిని ప్రపంచానికి చాటుతామని, విశాఖను గ్లోబల్ హబ్ గా మారుస్తామని ప్రభుత్వం చేసిన ప్రగల్బాలు 'విశాఖ 'ఉత్సవ' ముగింపుతో వీటి మూటలని తేలిపోయాయి. విశాఖ ఉత్సవ మొత్తం సినిమా ఈవెంట్లు నిర్వహించే ఈ ఈవెంట్ మీడియాకు అప్పగించింది. ఈ అప్పగించడమే.. ఉత్సవాలు వెలవెలబోవడానికి కారణంగా చెబుతున్నారు. విశాఖ ఉత్సవాల్లో స్థానికులకు ప్రాధాన్యత లేకుండా పోయింది. దీనికి కారణంగా ఈవెంట్ నిర్వహిస్తున్న సంస్థే. ఉత్సవాల ఘనంగా నిర్వహించి.. ఉత్తరాంధ్ర ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయాలనే యోచన కాకుండా.. ఈ ఉత్సవాల పేరిట దొరికింది.. దొరికినట్లు దోచేసికోవాలనే యోచనలో ఆ ఈవెంట్ నిర్వాహకుల్లో కనిపిస్తోందనే వాదన ఇక్కడ బలంగా వినిపిస్తోంది. కాగా.. ఏ పర్యాటక ఉత్సవానికైనా "స్థానికత" అనేది గుండెలాంటిది. దాన్ని మరిచి ఓ ఈవెంట్ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకే ఈ ఉత్సవాలు ఏర్పాటు చేశారని సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈవెంట్ కు ఇక ప్రజాప్రతినిధులు కూడా అంతగా ఆసక్తి చూపడం లేదు. అధికారులు చేతులెత్తేశారు. భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలు ఇటువంటి సంస్థకు ఇవ్వకూడదనే వాదన బలంగా వినిపిస్తోంది.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే మా ధ్యేయం ..



అగనంపూడి-ప్రభాతవార్త

అగనంపూడి ఆర్టీవో కార్యాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా అగనంపూడి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ఆర్టీవో చేత చేపించి అనంతరం ఆర్టీవో కి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ కి ఆఫీస్ స్టాఫ్ కి ఘనంగా సన్మానం చేసితిరి. అనంతరం ఆర్టీవో వి జయ ప్రకాష్ మాట్లాడుతూ అగనంపూడి ఆర్టీవో కార్యాలయం ప్రారంభం నాటి నుండి నేటి వరకు 1 లక్ష 23 వేల 150 వెహికల్స్‌కి వివిధ రకాల సేవలు అందించడం జరిగిందని వాహనదారులకు మెరుగైన సేవలు అందించడమే మా దేయమని వారు రవాణాశాఖ నిబంధనలో అనుసరించాలని కోరారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్య నారాయణ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్, బీహెచ్ఈఎల్, గంగవరం పోర్ట్, వి ఈపిజెడ్, ఆటోనగర్ ప్రాంతంలో వాహనాలు ఎక్కువగా ఉండటం వల్ల వాహనదారులకు సౌలభ్యంగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని అగనంపూడిలో ఆర్టీవో కార్యాలయం 38 లక్షల ప్రభుత్వ నిధులతో కట్టించడం జరిగినది. ఇటీవల గాజువాక గంభీరం ఆర్టీవో కార్యాలయంలో ఆటోలు దగ్గర నుండి భారీ వాహనాల వరకు వాహనలకు ఫిట్నెస్ సర్టిఫికెట్స్ 2025 డిసెంబరు 2 నుండి నిలుపుదల చేసి సబ్బవరం వెళ్ళమనడంతో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యుద్ధ ప్రాతిక మీద జిల్లా కలెక్టర్, ఆర్టీవో అధికారులపై ఒత్తిడి తీసుకుని వచ్చి అగనంపూడి గంభీరంలో పాత పద్ధతిలోనే ఎఫ్సీలు అయ్యే విధంగా కృషి చేయడం జరిగిందని వాహనదారుల తరఫున ఆయనకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. పీకే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పల్లా కార్తీక్ మాట్లాడుతూ ఆర్టీవో అధికారులు క్రమశిక్షణ అంకితభావంతో పని చేయడంతో స్కూల్ బస్సులు ట్రావెల్స్ ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారని అదే విధంగా విశాఖపట్నం జిల్లాలో వాహనాలు రద్దీకి అనుకూలంగా రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. అగనంపూడి లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు లక్కరాజు గోవిందరాజు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాజువాక స్టీల్ సిటీ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు కొర్రాయి జగదీష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ డిపి రంగారావు, ఎన్ శ్రీనివాస్, జి సత్యం నాయుడు, వై లలిత, జి.సృజన ఆఫీస్ స్టాఫ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విందుల నర్సింగరావు (అందరివాడు) ముమ్మని అప్పారావు, ఎం.శ్రీను, గొన్న తాతారావు, బొబ్బరి ప్రవీణ్ కుమార్, గోపిశెట్టి సత్య రావు, గొన్న గోపి, సలాది శ్రీనివాస, పినబాల మహేష్

## పాఠశాల అభివృద్ధికి దాతలు తోడ్పాటు

అనంపూడి-ప్రభాతవార్త



పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం విద్యార్థుల సద్విని చేసు కోవాలని పద్మ మార్కండేయ గౌరవ అధ్యక్షులు కొలి అప్పా రావు, వాసవి అధ్యక్షులు బలిరెడ్డి వరహాలు అన్నారు. ఇస్లాం పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాండ్, ఫోల్సు అందజేశారు. హెచ్ఎం ప్రమీల మాట్లాడుతూ దాతలకు చదువు విలువలు తెలుసు కాబట్టి సహాయం చేయడం శుభప్రణం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గజేంద్రరావు, మయూరి బుజ్జి, పట్టా శ్రీను, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఆనందరావు, అరుణ, అన్నజీరావు తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

**ఇ-వేలం ద్వారా బంగారు ఆభరణములు అమ్మకం**
https://bankeauctions.com

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరిననూ, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరిననూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను https://www.bankeauctions.com ద్వారా 10.02.2026 వ తేదీన ఆన్‌లైన్ ఇ-వేలం వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

అక్కయ్యపాలెం బ్రాంచ్ (13587), విశాఖపట్నం జిల్లా, ఫోన్: 94409 05180
ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలిసిన అకౌంట్ నెం. 209272434, IFSC: CNRB0013587

| | | |
|---|---|---|
| 164098453380 | గంటెడ శంకరరావు, 31-28-16/4, మిరపకాయల వీధి, అల్లిపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530004. | 13.8 గ్రా॥ |

వేలం నియమనిబంధనలు: (1) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (2) ఖాతాదారులు సదరు గడువులోగా రుణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల తేది.10.02.2026 మంగళవారం రోజున మ॥ 12.00 గం.ల నుండి మ॥ 4.00 గం.ల వరకు https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం వేయబడును. (3) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును తేది 09.02.2026 సా॥ 4 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (4) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (5) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (6) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (7) మరిన్ని వివరములకు ఫోన్: 94409 05180 సంప్రదించండి మరియు సవివరమైన నియమనిబంధనల కొరకు https://www.bankeauctions.com చూడండి.

తేది: 29.01.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ | **విశాఖపట్నం శాఖ** 30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు/హామీదారులు: 1. శ్రీ తాళ్ళూరి వెంకట సురేష్,** తండ్రి : వెంకట సుబ్బయ్య **(ఋణగ్రహీత & తనఖాదారు). 2. శ్రీమతి తాళ్ళూరి నాగమణి,** భర్త : తాళ్ళూరి వెంకట సురేష్, **(ఋణగ్రహీత & తనఖాదారు),** ఇరువురి నివాసం: 48-12-7/25ఎ, ఎఫ్ఎఫ్-2ఎ, మానస అపార్ట్‌మెంట్స్, శ్రీ నగర్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురు లేన్, విశాఖపట్నం - 530016. **3. శ్రీ తాళ్ళూరి వెంకట శేఖర్,** తండ్రి : వెంకట సుబ్బయ్య **(ఋణగ్రహీత & తనఖాదారు). 4. శ్రీమతి తాళ్ళూరి శ్రీరంగవల్లి,** భర్త : తాళ్ళూరి వెంకట శేఖర్ **(ఋణగ్రహీత & తనఖాదారు), ఇరువురి నివాసం:** 48-13-1, ఫ్లాట్ నెం.301, వనిత రెసిడెన్సీ, జానకి రామ వీధి, సాయి శ్రీనివాస రెసిడెన్సీ ఎదురుగా, శ్రీ నగర్, విశాఖపట్నం - 530016 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,34,35,116/-** (అక్షరాల ఒక కోటి ముప్పై నాలుగు లక్షల ముప్పై ఐదు వేల నూట పదహారు రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.10-11-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.23-01-2026న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.21.01.2026** నాటికి **రూ.1,36,79,754/-** (అక్షరాల ఒక కోటి ముప్పై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఏడు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా ఆస్తులు**

**ఐటమ్ నెం.1:** విశాఖపట్నం, ద్వారకా నగర్, జాయింట్ రిజిస్ట్రార్ యొక్క రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, శ్రీనగర్ ఏరియా, అల్లిపురం వార్డు, టి.ఎస్.నెం. 688ఎ/1 లోని 173.38 చ॥గ॥లు లేదా 144.96 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో వాటర్ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.47463, అసెస్మెంట్ నెం.1086119724, డి.నెం.48-12-10/2తో గల ఆర్‌సిసి ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** మంత్రిప్రగడ పాపారావు గారికి చెందిన ఆస్తి మరియు ఇతరుల ఫ్లాట్ నెం.91, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** మంత్రిప్రగడ కామరాజు & మంత్రిప్రగడ పాపారావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** కె.ఎస్. మూర్తి గారికి చెందిన ఇల్లు.

తేది : 23-01-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ

## నేడు లీలా మాధవస్వామి కళ్యాణం



మాధవధార, జనవరి 28, ప్రభాతవార్త

స్థానిక మాధవధారలో గల శ్రీ లీలా మాధవ స్వామి దేవాలయంలో మాఘమాసం పూజలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ అర్చకులు సనపల వరహానరసింహం,సనపల శ్రీనివాసం, సనపల గోవింద,సనపల రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహి స్తున్నారు.మాఘ మాసంలో ప్రతి రోజు భక్తులు ఆలయానికి విచ్చేసి పూజలు నిర్వహిస్తున్నారు.ప్రకృతి సహజ సిద్ధంగా ఎత్తయిన కొండపై ఉన్న ఈ దేవాల యం ఎంతో పవిత్రమైనదని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.అదే విధంగా జనవరి 29 గురువారం నాడు శ్రీ లీలా మాధవస్వామి దేవాలయం ప్రాంగణంలో బీష్మా ఏకాదశి సందర్భంగా సాయంత్రం వేద పండితుల చేత శ్రీదేవి భూదేవి సహిత మాధవ స్వామి కళ్యాణం సింహాచల దేవస్థానం అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా మేళ తాళాల మధ్య,వేదమంత్రాల నడుమ నిర్వహించనున్నారు. అనంతరం మాధవధార పురవీధుల గుండా తిరువీధి నిర్వహించన్నున్నారు.భక్తులు వారి వారి ఇండ్ల ముందు తీరు వీధి ఉత్సవంలో స్వామివారిని ఆహ్వానించేందుకు ముగ్గులతో అలంకరణ చేసి స్వామి వారిని ఆహ్వానించాలని అర్చకులు కోరారు.అలాగే మాధవధారలో గల వేణుగోపాల స్వామి ఆలయంలో కూడా వేణుగోపాల స్వామి కళ్యాణం అత్యంత కమనీయంగా నిర్వహించనున్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏఈకి వినతి

గాజువాక,జనవరి 28,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైఎస్సార్సీపీ వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో వడ్లపూడి ఏఈకి బుధవారం వినతి పత్రం అందజేశారు. గవర వీధి సెంటర్లో ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని, ప్రమాదాలు జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు గోవింద్ తెలిపారు. సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని ఎఇ హామీ ఇచ్చారని గోవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



గాజువాక,జనవరి 28,ప్రభాతవార్త

శ్రీ మణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. చిట్టిబోయిన జగదీష్, సూర్యమణి దంప తుల కుమారుడు మహదేవ్ పుట్టినరోజు సందర్భంగా సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. అనంతరం శబరి విద్యానికేతన్‌లోని 58 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘ గౌరవ అధ్యక్షులు చరపాక నాగార్జున రాజు, ఎం. శ్రీనివాసరావు, టి.భద్రాచలం, పి.అప్పలరాజు, జె.కొండలరావు పాల్గొన్నారు.

## గాయపడిన వైసీపీ నేత రామును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక,జనవరి 28,ప్రభాతవార్త



ఇటీవల కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 75వ వార్డు వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గోందేశి రామును గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్లిన నాగిరెడ్డి, రాము ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి, త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సీపీ నాయకులు మర్దపూడి పరదేశి, జి. వెంకటరమణారెడ్డి, డి. చక్రి, బస ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమం కోసమే రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు పోటీ


విశాఖపట్నం, జనవరి 28,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్లోని న్యాయవాదుల సంక్షే మం కోసమే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌కు పోటీ చేస్తున్నట్లు విశాఖపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మరియు సీనియర్ న్యాయవాది బెవర సత్యనారాయణ తెలియజేశారు. ఈనెల 8వ తేదీన నామినేషన్ వేశానని పదవ తేదీ నుండి కోర్టుల్లో ప్రచారం ప్రారంభించానని ఇప్పటికే ఉత్తరాంధ్రలో ప్రచారం దాదాపుగా పూర్తయిందని తెలిపారు. త్వరలో దక్షిణ కోస్తా మరియు రాయలసీమ జిల్లాల్లో ప్రచారం ప్రారంభిస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తాను గెలిచాక విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు, లాయర్ల సంక్షేమం, పదవీ విరమణ చేసే న్యాయవాదులకు పింఛను సదుపాయం, బార్ అసోసియేషన్ల జమా ఖర్చులు ప్రతీ ఏటా వెల్లడించడం,జూనియర్ అడ్వకేట్లకు స్టైఫెండ్ సదుపాయం వంటి వాటికి గట్టిగా కృషి చేస్తానన్నారు. 23 స్థానాలకు గాను ఫిబ్రవరి 13న విజయవాడలో ఎన్నికలు జరుగుతాయని మొత్తం 39వేల మందికి పైగా న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. లాయర్ల సహకారంతో తాను సునాయాశంగా గెలుపొందగలనన్న ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రతి న్యాయవాదికి సాయమందివ్వడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నట్లు వివరించారు. విజయనగరం,శ్రీకాకుళం, గాజువాక కొత్తవలస, బొబ్బిలి, రాజాం,విజయవాడ, ఏలూరు, రాజమండ్రిలలో ఎన్నికల ప్రచారం పూర్తయిందని బుధవారం విశాఖపట్నం కోర్టులో ప్రచారం చేశానని పేర్కొన్నారు,మెయిల్ వాట్సాప్,ఫోను బల్క్ మెసేజెస్, కరపత్రాలు,ఫేస్ టు ఫేస్ గా ప్రచారం నిర్వహిస్తున్నామని చెప్పారు. 43ఏళ్లపాటు అడ్వకేట్ గా పనిచేయడం ముఖ్యంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ కు వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించామని ఆస్ఫూర్తితోనే ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బార్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్నట్లు బెవర సత్యనారాయణ తెలియజేశారు.

## భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి...తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి

విశాఖపట్నం, జనవరి 28,ప్రభాతవార్త



అమ్మవారి దర్శనార్థం దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని విశాఖ పట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పెద వాల్తేరు శ్రీ పోలమాంబ దేవాల యం ధర్మ కర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమించబడిన ధర్మ కర్తల మండలి సభ్యులంతా ఎండోమెంట్ చట్టాల ప్రకారం నడుచుకొని ఎటువంటి అవినీతికి గానీ బంధు ప్రీతికి కానీ లోనవకుండా కేవలం భక్తులకు సౌకర్యాల కల్పన మీద దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ధర్మ కర్తల మండలి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయడంతో పాటుగా సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. తమకు వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ధర్మ కర్తల మండలి అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన మద్ది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్షునిగా నియమించిన టీడీపీకి, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పని చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి సభ్యులుగా ఎ.మంగరాజు, పి. అనిల్ కుమార్, పి.వాసు, సిహెచ్.ఆనంద రెడ్డి, వి.శ్రీనివాస్, వి.పూర్ణ, కె.సత్య కౌసల్యా రాణి, ఎస్.ఎస్.శ్రీనివాసా చార్యులు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ఛైర్మన్ మరడ శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ నాయకుడు బొట్టా వెంకట రమణ, పీతల అమరేంద్ర, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, పెద వాల్తేరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ బైరెడ్డి గోవింద రెడ్డి, 20వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కంభాపు శివారెడ్డి, టిడిపి నాయకుడు గొరుసు అప్పల రెడ్డి, 17వ వార్డు టీడీపీ నాయకుడు కాళ్ల శంకర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి గాయత్రి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 30 నుంచి శ్రీనివాస సంగీత కళ్యాణోత్సవాలు

విశాఖపట్నం జనవరి 28 ప్రభాతవార్త



సాంస్కృతిక భక్తి సంగీత సేవా సంస్థ శృతిలయ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ , శ్రీనివాస కళ్యాణోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఈనెల 30 31వ తేదీల్లో పెద్దవాల్తేరు శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో గల కళ్యాణ మండ పంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీనివాస సంగీత కళ్యాణోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సులర్ ఆచార్య జివిఎన్ రాజు ఇసుకతోట జేఆర్ నగర్ వద్ద గల వారి స్వగృహంలో ఆవిష్కరించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దయతో శ్రీనివాస కళ్యాణోత్సవం జయప్రదంగా జరగాలని అన్నారు. సంస్థ అధినేత వి ప్రభాకర్ మాట్లాడుతూ 30వ తేదీ శుక్రవారం రోజున శృతిలయ వారిచే అన్నమాచార్య సంకీర్తన, గాత్ర సంగీత కచేరీలు, కోలాటములు అలాగే 31వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు స్వామివారి తిరువీధి మహోత్సవం సాయంత్రం 6 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## దేశ సమగ్ర అభివృద్ధికి స్థానిక ప్రజాస్వామ్యం కీలకం

### గీతంలో డాక్టర్.జయప్రకాశ్ నారాయణ్

విశాఖపట్నం జనవరి 28 ప్రభాతవార్త



దేశం అన్ని రంగాల్లో బలపడేందుకు స్థానిక స్వపరిపాలనా స్థాయిలో ప్రజాస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖ సంస్కరణ వాది, సామాజిక కార్యకర్త లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో సంవాద్ ఉపన్యాస శ్రేణిలో భాగంగా బుధవారం "ప్రజాస్వామ్యం మరియు అభివృద్ధి" అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక స్థాయిలో ప్రజలకు తమ వ్యవహారాలను స్వయంగా నిర్వహించే అధికారం ఇవ్వడం వల్ల సమగ్ర అభివృద్ధి, మెరుగైన సేవల అందింపు, బాధ్యతాయుత పాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కేంద్రీకృత పాలనతో పోలిస్తే ప్రాంతీయ అవసరాలను స్థానిక ప్రజాస్వామ్యం మరింత సమర్థవంతంగా పరిష్కరిస్తుందని ఆయన పేర్కొన్నారు. భారత ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ, ప్రజాస్వామ్య దేశం కాని చైనాతో పోల్చితే స్థానిక సంస్థలకు కార్యనిర్వాహక, ఆర్థిక అధికారాల వికేంద్రీకరణ విషయంలో భారత్ కంటే ముందుందని డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ వ్యాఖ్యానించారు. భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధి సాధించినప్పటికి పాఠశాల విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాలకు సరైన నిధులు కేటాయించకపోవడం వల్ల మానవ వనరులు అభివృద్ధిలో భారత్ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. ప్రజాస్వామ్యం పౌరులకు రాజకీయంగా శక్తినిచ్చినప్పటికీ, నిర్మాణాత్మక లోపాలు, తక్కువ ప్రభుత్వ వ్యయం, గ్రామీణ మౌలిక సదుపాయాల కొరత దేశ పురోగతిని అడ్డుకుంటున్నాయని ఆయన అన్నారు. నాణ్యమైన విద్య, గ్రామీణాభివృద్ధి, మానవ వనరులపై పెట్టుబడులతో కలిపినప్పుడే ఆర్థిక వృద్ధి పేదరికాన్ని తగ్గించి ఉత్పాదకతను పెంచుతుందని స్పష్టం చేశారు. అంతర్గత, బాహ్య సవాళ్లు ఉన్నప్పటికీ విభిన్న భాషా సాంస్కృ?కతిక రాష్ట్రాల సమ్మేళనంగా ఉన్న భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని, సమాఖ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ముందుగా గీతం విశ్వవిద్యాలయం ప్రో-వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ముఖ్యఅతిథిని సన్మానించారు. కొత్త విద్యా విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తూ సాంకేతిక విద్యను,హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్?తో సమన్వయం చేస్తున్నామని ఆయన తెలిపారు. గీతం హ్యూమానిటీస్ మరియు సోసల్ సైన్సెస్ విభాగం డైరక్టర్ డాక్టర్ ఎస్.సుస్మారాజ్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బి.నళిని, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోని గ్రామంలో లేగ దూడల ప్రదర్శన

ఆనందపురం, జనవరి 28, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం బోని గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సౌజన్యంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం లేగ దూడల ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు పశుపోషణ, లింగ నిర్ధారణ సాంకేతికతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సమతా క్రయ నిర్వహణ అధికారి మాట్లాడుతూ, లింగ నిర్ధారణ వీర్యాన్ని 60 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా 99.9 శాతం ఆడ దూడలే పుట్టే అవకాశం ఉంటుందని వివరించారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశుసంవర్ధక శాఖ సంచాలకులు శంకర రావు మాట్లాడుతూ, పుట్టిన ఒకటిన్నర నెలల నుంచే ప్రతి నెల తప్పనిసరిగా నత్తల నివారణ మందులు వేయాలని సూచించారు. ప్రదర్శనలో వివిధ జాతులకు చెందిన 48 లేగ దూడలను ఉంచగా, లింగ నిర్ధారణ ద్వారా పుట్టిన మూడు ఆడ దూడలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని దూడలకు నత్తల నివారణ మందులు, విటమిన్ ఇంజెక్షన్లు, మినరల్ మిశ్రణలను అందజేశారు. మెరుగైన జాతి దూడలను ఎంపిక చేసి మొదటి, రెండో, మూడో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షులు సత్య వర ప్రసాద్, బోని గ్రామ సర్పంచ్ సన్యాసినాయుడు, ఎంపీటీసీ అప్పలనాయుడు హాజరయ్యారు. జిల్లా పశువైద్య ఉప సంచాలకులు ఎం. చంద్రశేఖర్ రావు, సహాయ సంచాలకులు ఏ. అప్పారావు, జిల్లా పశుగణాభివృద్ధి కార్యనిర్వహణ అధికారి సగ్గ స్రీనివాసరావు, సొంట్యాం పశువైద్యాధికారి డి. అశ్విని , సిబ్బంది, ఏహెచ్ఏలు పాల్గొన్నారు.

## అప్పన్న హుండీ ఆదాయం 1 కోటి 85 లక్షలు



గోపాలపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్.సుజాత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, దేవాదాయ శాఖకు చెందిన అధికారులు పర్యవేక్షణలో నేడు హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడింది. గత 21 రోజులకు జనవరి 07 నుండి జనవరి 28 వరకుగాను భక్తులు సమర్పించుకున్న కానుకలను అధికారులు లెక్కించారు. 1కోటి 74 లక్షల 13 వేల 815 రూపాయలు సమకూరగా, నాణేల రూపంలో 11,01,996.00 రూపాయలు, ?మొత్తం 1,85,15,811 (కోటి ఎనభై ఐదు లక్షల పదిహేను వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు). సమాకూరింది. రోజువారీ సగటు హుండీ ఆదాయం సుమారు ?8,81,705.00గా నమోదైంది అని కార్యనిర్వహణ అధికారి తెలిపారు. బంగారం 55 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, వెండి 6 కిలోల 140 గ్రాములు, విదేశీ కరెన్సఅమెరికా: 174 డాలర్లు యూఏఈ 295 దిర్హామ్స్ సౌదీ అరేబియా, 110 రియాల్స్ కువైట్ 6.75 దినార్లు వీటితో పాటు సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, నేపాల్, ఓమన్, ఖతార్, నైజీరియా మరియు వియత్నాం దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు కూడా లభించాయి.

## విశాఖలో గుజరాత్ 'సంకల్‌చంద్ పటేల్ యూనివర్శిటీ' సమాచార కేంద్రం ప్రారంభం

### విద్యార్థులకు ఉచితంగా క్యాంపస్ సందర్శన ఏర్పాటు

?విశాఖపట్నం,జనవరి 28: ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను చేరువ చేసే లక్ష్యంతో గుజరాత్‌లోని సుప్రసిద్ధ 'సంకల్ చంద్ పటేల్ యూనివర్శిటీ' తన నూతన సమాచార కేంద్రాన్ని విశాఖపట్నంలోని ద్వారకానగర్ లో బుధవారం ప్రారంభించింది. యూనివర్శిటీ ప్రెసిడెంట్ ప్రకాష్ భాయ్ పటేల్, తెలుగు రాష్ట్రాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఈ కార్యాలయాన్ని ప్రారంభించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా డిమాండ్ ఉన్నఎఐ, ఎంఎల్ డేటా సైన్స్, ఐటీ వంటి బి.టెక్ కోర్సులతో పాటు ఫోరెన్సిక్ సైన్సెస్, క్రిమినాలజీ, డిజిటల్ ఫోరెన్సిక్, అలైడ్ హెల్త్ సైన్సెస్ (కార్డియాక్ కేర్, రేడియాలజీ తదితర) కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ లో 50 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.అడ్మిషన్ బుక్ చేసుకున్న విద్యార్థితో పాటు ఒకరికి గుజరాత్‌లోని క్యాంపస్?ను సందర్శించేందుకు ఉచిత ట్రైన్ టిక్కెట్లు, అక్కడ ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించారు. విద్యార్థులు సరైన అవగాహనతో కెరీర్‌ను ఎంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో విశాఖ బ్రాంచ్ ఇంచార్జ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు. వివరాలకు ద్వారకానగర్ బ్రాంచ్‌ను సంప్రదించాలని కోరారు.



## క్రికెట్ టికెట్ల బ్లాక్ దందాకు టాస్క్‌ఫోర్స్ కొరడా!

### ఏసీఏ-విడిసిఏ స్టేడియం వద్ద మెరుపుదాడులు - 19 మంది అరెస్ట్.. 42 క్రికెట్ టికెట్లు స్వాధీనం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో క్రికెట్ అభిమా నులను నిలువునా దోచుకునే టికెట్ల బ్లాక్ దందాకు టాస్క్?ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. పీఎంపాలెం ప్రాంతంలోని ఏసీఏ-విడిసిఏ క్రికెట్ స్టేడియం వద్ద బుధవారం నిర్వహించిన మెరుపు దాడుల్లో అక్రమంగా టికెట్లు విక్రయిస్తున్న 19 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మొత్తం 42 క్రికెట్ టికెట్లు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఇండియా- న్యూజిలాండ్ మధ్య జరిగిన టి20 క్రికెట్ మ్యాచ్ నేపథ్యంలో టికెట్లకు విపరీత మైన డిమాండ్ ఉండటాన్ని అవకాశంగా మార్చుకుని కొందరు దళారులు వ్యవస్థబద్ధంగా బ్లాక్ దందాకు పాల్పడుతున్నట్లు ముందుగా సమాచారం అందడంతో టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగింది. సిఐ భాస్కరరావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం స్టేడియం చుట్టుపక్కల ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసి దాడులు చేపట్టింది. అధికారిక ధరల కంటే రెట్టింపు నుంచి మూడింతల ధరలకు టికెట్లు విక్రయిస్తున్న సమయంలోనే నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులను కేంద్రంగా చేసుకుని ఈ దందా సాగుతున్నట్లు గుర్తించారు. పట్టుబడిన వారిని తదుపరి విచారణ నిమిత్తం పీఎంపాలెం పోలీసులకు అప్పగించారు.

## పద్మనాభం మండలంలో చోడి, వరి పంటలపై మక్కువ చూపిన రైతులు

పద్మనాభం, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో ప్రస్తుత రబీసీజనులో వరి,చోడి పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపారు.గత సంవత్సరం విస్తారంగా కురిసిన వర్షాలు వల్ల గ్రామాలలో ఉన్న చెరువులు నీటితో నిండు కుండల్లా నిండి ఉన్నాయి. దీంతో కృష్ణాపురం, మద్ది, పాండ్రంగి, విలాసఖానపాలెం, బాందేవుపురం, విజయరామపురం, అనంతవరం, గంద వరం, పద్మనాభం, పొట్నూరు తదితర గ్రామాలలో రైతులు రబీసీజనులో అధిక విస్తీర్ణంలో వరి,చోడి పంటలను సాగుచేస్తున్నారు. గత ఎనిమిదేళ్ల క్రితం ఈ పంటలు పదుల సంఖ్యలో కూడా కనిపించేవికావు. అయితే ప్రభుత్వాలు చోడి, వరి పంటలకు సరైన మద్దతు ధర ప్రకటించడమే కాకుండా నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయడంతో రైతులు ఈ పంటలపై ఆసక్తి చూపారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్య స్పృహ కలిగి ఉండాలి

### గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి



గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఆరోగ్య స్పృహ కలిగి ఉండాలని, నిత్యం వ్యాయామం చేస్తూ నిర్ణీత కాలవ్యవధిలో బాడీ చెకప్ చేయించుకోవాలని గాజువాక నియోజకవర్గ వైకాపా ఇన్ఛార్జ్ తిప్పల శ్రీనివాస్ దేవన్ పిలుపునిచ్చారు. బుధవారం పెద్ద గంట్యాడ వైఎస్సార్సీపీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య పరీక్షా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మార్దుపూడి పరదేశి, గొందేశీ వెంకటరమణ రెడ్డి, జీలకర్ర నాగేంద్ర, గొందేశి శ్రీనివాసరెడ్డి, ధర్మపురి చక్రి, రాము తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహానికి పోలీసుల మానవీయ పరిష్కారం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెందుర్తి పోలీసులు మహిళల భద్రతకు మరోసారి అండగా నిలిచారు. కృష్ణారాయపురం ప్రాంతానికి చెందిన భారతి అనే మహిళ, భర్త జగదీష్ మద్యం సేవించి వేధిస్తున్నాడని పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును తీసుకున్న పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ వెంటనే స్పందించి, సంబంధిత వ్యక్తిని చిన్న ముషిడివాడలోని న్యూ లైఫ్ డ్రగ్ రిహాబిలిటేషన్ (డి-అడిక్షన్) సెంటర్‌కు తరలించారు. ఈ చర్యతో బాధిత మహిళకు తక్షణ ఉపశమనం లభించిందని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించే పోలీసింగ్?కు ఇది మరో ఉదాహరణని స్థానికులు ప్రశంసించారు.

## సుంకర వెంకట ఆదినారాయణ పెదకర్మకి హాజరైన మాజీ మంత్రి అవంతి



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

మహారాణి పేట ఏమ్ కోసా ఫంక్షన్ హాల్‌లో జరిగిన కీ.శే.పద్మశ్రీ సుంకర వెంకట ఆదినారా యణ పెద్ద కర్మకి హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కాసేపు వెంకట ఆదినారాయణ కుటుంబ సభ్యులతో సంభాషించి ఆదినారాయణ అందించిన సేవా కార్యక్రమాలు జ్ఞాపకం చేసుకున్నారు.

## జీతం దోపిడీకి పోలీసుల బ్రేక్!

### సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో న్యాయం - మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ జోక్యంతో పూర్తి జీతం చెల్లింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




గతంలో పనిచేసిన కార్యాలయం నుంచి రావా ల్సిన జీతం చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఓ మహిళకు విశాఖపట్నం సిటీ పోలీ సులు అండగా నిలిచారు. ఈ విషయమై బాధితు రాలు సౌమ్య పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చిని సంప్రదించగా, ఆయన సూచనల మేరకు మహారాణి పేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ కేసును పరిశీలించారు. సీఐ దివాకర్ యాదవ్ ఎదుటి వారితో మాట్లాడి సమస్యను సాను కూలంగా పరిష్కరించడంతో, బాధితురాలికి రావాల్సిన పూర్తి జీతం చెల్లింపును సాధ్యం చేశారు. పోలీసుల సత్వర జోక్యంతో తనకు న్యాయం జరిగిందని బాధితురాలు తెలిపారు. ఈ కష్ట సమయంలో న్యాయం చేకూర్చిన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చికి, మహారాణిపేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్‌కు ఆమె హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి జీతం సంబంధిత సమస్యలు ఎదుర్కొనే వారు భయపడకుండా పోలీస్ కమిషనర్‌ను సంప్రదిస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## జైళ్లశాఖ జాతీయ సదస్సులతో జైళ్ల శాఖలో ఉత్తమ సంస్కరణలకు సాధ్యం

### యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ హోం ఎఫైర్స్ ఆఫ్ ఇండియా బండి సంజయ్ కుమార్

ఆరిలోవ, జనవరి 28, ప్రభాతవార్త



దేశంలోని అన్నిరాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల జైళ్ల శాఖ అధిపతులు హాజరైన జైలుశాఖ 9వ జాతీయ సదస్సులతో కేంద్ర కారాగారాలలో మంచి సంస్కరణలు జరిగి, పనితీరు మరింత మెరుగు పడగలదని యూని యన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ హోం ఎఫైర్స్ ఆఫ్ ఇండియా బండి సంజయ్ కుమార్ అన్నారు. విశాఖ రిషికొండ సాయి ప్రియా రిసార్ట్స్‌లో బుధవారం బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, ఆంధ్రప్రదేశ్ జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన జాతీయ సదస్సును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ సదస్సులో పాల్గొన్న అన్ని రాష్ట్రాలకు చెందిన జైళ్లశాఖ అధికారుల అనుభవాలు, సూచనలు, వారి వారి కారాగారాల్లో చేపడుతున్న సంస్కరణలపై చర్చలు ఖైదీలలో మంచి మార్పుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. దేశ వ్యాప్తంగా జైళ్లశాఖలో జైళ్ల పరిపాలన అంశములు, దిద్దుబాటు సంస్కరణలు ఉత్తమ పద్ధతులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ ప్రొఫెసర్ విజయరాగవన్ విలువైన సూచనలు అందించారు. మహారాష్ట్ర జైల్లో చేపడుతున్న విలువైన సంస్కరణలు గురించి వివరించారు. మహారాష్ట్ర రాష్ట్రంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు వారి పిల్లలతో కలిసి మూడు నెలలకు ఒకసారి కారాగారంలో సహపంక్తి భోజనం చేసి ఉదయం నుండి సాయంత్రం వరకు గడపడానికి అవకాశం కల్పించడం గొప్ప విషయం అన్నారు. ఖైదీతో పాటు వారి పిల్లలకు అందించే భోజన ఖర్చు జైలు శాఖ భరిస్తుందన్నారు. బిపిఆర్డిడి డి డైరెక్టర్ జనరల్ అలోక్ రాజన్, ఆంధ్రప్రదేశ్ జైలు శాఖ డైరెక్టర్ జనరల్ అంజనీ కుమార్, ఉత్తరప్రదేశ్ డైరెక్టర్ జనరల్ పిసి మీనా, డీఐజీ పివన్ పంద తదితరులు సదస్సులో ప్రసంగించారు. ఈ జాతీయ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ జైలుశాఖ ఐజీ ఇండ్ల శ్రీనివాసరావుతో పాటు వివిధ రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్స్, ఇన్స్పెక్టర్ జనరల్స్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

vsp - 11_vsp - 11.qxd 1/28/2026 11:58 PM Page 1






# అనకాపల్లి ఉత్సవ్ ఏర్పాట్లు పరిశీలించిన కొణతాల

**అనకాపల్లి జనవరి 28 :(ప్రభాతవార్త)**
అనకాపల్లిలో తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా ఈనెల 30,31 తేదీన జరుగు అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా జరుగు కార్యక్రమ ఏర్పాట్లను మాజీ మంత్రి అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ బుధవారం పరిశీలించారు. అనకాపల్లి ఉత్సవం జరుగు ప్రదేశాలు ఎన్టీఆర్ గ్రౌండ్, ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ లో ఫ్లవర్ షో, జరుగు కార్యక్రమాలకు సంబంధించి వి వి ఐ పి, వి ఐ పి, సాధారణ ప్రజలు గ్యాలరీలు, రోడ్డు మ్యాప్, ఫుడ్ స్టాల్స్, ఇతర వసతులు గురించి పరిశీలించి, ప్రదర్శనలు యొక్క వివరాలు అడిగి తెలుసుకుని అధికారులకు తగు సూచనలు చేశారు. పార్కింగ్ విషయంలో పలు అనువైన ప్రాంతాల పర్యటించి అక్కడ ఏర్పాట్లు చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమం తొలిసారిగా అనకాపల్లిలో జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులు పడకుండా తగు సదుపాయాలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా ట్రాఫిక్ విషయంలో పార్కింగ్ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, భద్రత విషయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఆఫీసర్, ఆర్డిఓ ఆయేషా, జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, డి.ఎస్.పి శ్రావణి, ట్రాఫిక్ అండ్ లా అండ్ ఆర్డర్ సిఐలు, ఈవెంట్ మేనేజ్మెంట్ వారు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం...

**ఎలమంచిలి జనవరి 28 ప్రభాతవార్త:**
పురపాలక సంఘం మనకు ప్రధాన మంచినీటి వనరులైన సోమదేవపల్లి నుండి ఎర్రవరం సంపుకు వచ్చు ఆర్డబ్ల్యూఎస్ 350 ఎం ఎం పంపింగ్ లైన్ లీకేజీ పనులు చేపట్టడం వలన నేడు అనగా లక్ష్మీవారం ఉదయం మున్సిపాలిటీ పరిధిలోని పట్టణములోని గాంధీనగర్, భవనం వీధి, మిలటరీ కాలనీ, నెహ్రూ నగర్, ద్వారకా నగర్, ఫైర్ ఆఫీస్ కాలనీ, ఎర్రవరం, రామచంద్రమ్మ కొండ ప్రాంతంలో వాసులకు నీటి సరఫరా జరగదని, మిగిలిన ప్రాంతాలలో యధావిధిగా జరుగుతుందని, అవసరమైన చోట ట్యాంకర్ ద్వారా వాటర్ సప్లై చేయబడునని అన్నారు. పురపాలక సంఘ ప్రజలు సహకరించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కోరారు.

## లాభాల బాటలో నడుస్తున్న రైతు సంఘం బ్యాంక్

**అనకాపల్లి రూరల్ జనవరి 28: (ప్రభాతవార్త)**
శ్రీగౌరీ పిఏసిఎస్ (రైతు సంఘం బ్యాంక్) బుధవారం మహాజనసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కర్రీ మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ. జిల్లాలోని మన సంఘం మొదటి స్థానంలో ఉందని ఆయన తెలియజేశారు. సంఘ సభ్యులందరికీ త్వరలో డివిడెంట్24 శాతం అందిస్తామని ఆయన తెలియజేశారు. ప్రతి సంవత్సరం సంఘం లాభాలు బాటలో నడుస్తుందని దీని దీటుగా రైతులందరికీ మెరుగైన సేవలు అందిస్తామని ఆయన తెలియజేశారు. మన సంఘం తరపున రైతులకు యూరియా ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, బంగారంపై తక్కువ వడ్డీ పై రుణం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ముందుగా సంఘ వ్యవస్థాపకులు స్వర్గీయ వివి రమణ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, కాండ్రేగుల నూకేశ్వరరావు, యల్లపు శ్రీనివాసరావు సంఘం సెక్రటరీ పి ఈవి ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల నిఘానేత్రం మండలంలోని గ్రామాలు..

**ఎలమంచిలి, జనవరి 28, ప్రభాతవార్త:**
రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం, గంజాయి త్రాగడం, అసాంఘిక చర్యలకు పాల్పడడం వంటి పలు కార్యకలాపాలను నియంత్రించడం కోసం రూరల్ పోలీస్ డ్రోన్ తో నిఘా పెడుతున్నారు. చట్ట వ్యతిరేక చర్యలను చేస్తూ ఎవరైనా పట్టుబడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలోని వెంకటాపురం, చిన్న గొల్లల పాలెం, పెద్ద గొల్లల పాలెం గ్రామాలలో ఉన్న ప్రాంతాలను తో పరిశీలించారు.



## ఆంజనేయస్వామి తీర్థంలో అన్న సమారాధన

**కసింకోట, జనవరి 28, ప్రభాతవార్త**
మండలంలోని పల్లపు సోమవరం గ్రామంలో బుధవారం ఆంజనేయస్వామి తీర్థం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమాధానం నిర్వహించారు కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గొంతిన నాగరత్నం ఆలయ కమిటీ ప్రతినిధులు నారిపల్లి రామకృష్ణ పోతన అర్జును గ్రామస్తులు పాల్గొన్నారు.



## సొంతభవనం నిరుపయోగం పరాయి పంచన పశువైద్య సేవలు

**(రాంబిల్లి జనవరి 28 ప్రభాతవార్త)**
రాంబిల్లి మండల కేంద్రంలో ప్రజాధనం రూ 20 లక్షల వ్యయంతో నిర్మించిన స్థానిక పశువైద్యశాల భవనం ప్రారంభానికి నోచుకోలేదు, సొంత భవనం ఉన్నా పరాయి పంచనే పశువైద్యశాల కొనసాగుతోంది, స్థానిక ఉన్నత పాఠశాలకు సమీపంగా ప్రధాన రహదారికి అనుకొని పదేళ్ల క్రితం పశువైద్యశాల భవనాన్ని నిర్మించారు, దీనికి రూ 20 లక్షల వరకు వ్యయం చేశారు, భవనం పూర్తయిన ప్రారంభించలేదు, ఇప్పటికీ సామాజిక భవనంలోనే పశువైద్యశాల కొనసాగుతుంది, పూర్తయిన భవనం శిథిలావస్థకు చేరుతున్న పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా ఆ భవనాన్ని అందుబాటులోకి తేవాలని రైతులు పశువైద్య సిబ్బంది కోరుతున్నారు.



## పగలే వెలిగిన వీధి దీపాలు నిర్లక్ష్యానికి నిదర్శనం

**రాంబిల్లి జనవరి 28 ప్రభాతవార్త**
రాంబిల్లి మండలంలో ఏ గ్రామంలో చూసిన రాత్రి పగలు తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతూనే కనిపిస్తున్నాయి, వీధి దీపాల నిర్వహణకు రూ వంద ఖర్చుతో ప్రత్యేక స్విచ్లు ఏర్పాటు చేసి వృధా అవుతున్న విద్యుత్తు ఆదా చేసేందుకు అవకాశం ఉన్నా పంచాయితీలు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు, దీంతో పట్ట పగలే వీధి దీపాలు వెలుగుతూ కనిపిస్తున్నాయి, అధికారులు గ్రామాల పర్యటనకు వెళ్ళినప్పుడు పగటిపూట వెలుగుతూ కనిపించే వీధి దీపాలు చూసి కూడా నిర్లక్ష్యంగా ప్రేక్షకు పాత్ర వహిస్తున్నారు, జిల్లా ఉన్నతాధికారులు పగటిపూట వెలిగే వీధి దీపాలను పర్యవేక్షించి వృధా అవుతున్న విద్యుత్తును ఆదాచేసేందుకు చర్యలు తీసుకోవాలని పలుగ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## ఉత్తమ పురస్కారం అందుకున్న "దడాల మురళీకృష్ణ"

**నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త**
గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అనకాపల్లి మైనింగ్ శాఖ సర్వేయర్ గా దడాల మురళీకృష్ణ అంబేద్కర్ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. పాయకరావుపేటకు చెందిన దడాల మురళీకృష్ణ అంబేద్కర్ కు ఈ ఉత్తమ పురస్కారం దక్కడం పట్ల పలు ఉద్యోగులు అభినందించారు.



## అంగరంగ వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం.

**ఎస్ రాయవరం జనవరి 28 ప్రభాతవార్త**
పెద్ద ఉప్పలం గ్రామంలో పురాతనమైన శివాలయములో శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ బ్రహ్మీలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణం లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగ పార్వతీశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో నిర్వహించారు.



## పేకాట శిబిరంపై పోలీసులు దాడులు

**(ఎస్ రాయవరం జనవరి 28 ప్రభాతవార్త )**
ఎస్ రాయవరం మండలం తిమ్మాపురం గ్రామ శివారు బుధవారం పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై విభేషణరావు తెలిపారు. పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడులు నిర్వహించామని. విరి వద్ద నుండి 800 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేశామని ఆయన తెలియజేశారు.

## సిఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఎలమంచిలి, జనవరి 28, ప్రభాతవార్త:**
పట్టణములోని జెడ్పి ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది బాధితులకు రెండు లక్షల ఇరవై వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద కుటుంబాల వారు అనారోగ్యంతో బాధపడే వారికి సత్వరమే ఆదుకునే విధంగా ముఖ్యమంత్రి సహాయన్నది నుండి చెక్కులను వెన్నువెంటనే పంపిణీ చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు నెలల తరబడి వేచి చూసే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని దరఖాస్తు చేసుకున్న కొద్ది రోజులకే చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మీరే కీలకం.. విద్యార్థులకు "కృష్ణ" పిలుపు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**
ప్రాణం చాలా విలువైనదని ఆ ప్రాణాన్ని రక్షించుకునేటట్లు తీసుకోవాల్సిన భద్రత చర్యలు పెద్ద ఎత్తున గ్రామాల్లో ప్రచారం చేయాలంటే నేటి విద్యార్థి లోకమే కీలకమని టోల్ ప్లాజా మేనేజర్ డిఏ కృష్ణ విద్యార్థుల పిలుపునిచ్చారు. 37 వ జాతీయ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు గ్రామంలో వేంపాడు కాగిత టోల్ ప్లాజా యాజమాన్యం బుధవారం ప్రత్యేకమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. ముందుగా రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు అనే అంశంపై విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. అనంతరం రోడ్డు భద్రతపై ఏ విధంగా వ్యవహరించాలని అంశంపై స్లైడ్స్ ద్వారా తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో మేనేజర్ కృష్ణ మాట్లాడుతూ ప్రాణం చాలా విలువైనదని ఆ ప్రాణం రక్షించుకోవాలంటే చుట్టూ ఉన్న పరిస్థితులను ప్రయాణించేటప్పుడు భద్రత ప్రమాణాలను పాటించినప్పుడే సురక్షితంగా ఏ గమ్యస్థానాన్ని బయలుదేరుతాము ఏ గమ్యానికి చేరుకోవాలో అక్కడ చేరుకోగలుగుతామని చెప్పారు. గ్రామాల్లో విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు మీ చుట్టూ ఉన్న నలుగురు రోడ్డు భద్రతపై ఏ విధమైన చర్యలు తీసుకోవాలని విషయంపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోలు యాజమాన్య సిబ్బంది కిరణ్, అజిత్, ఐ ఎమ్ టి మేనేజర్ నాగిరెడ్డి సత్యనారాయణ, ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## రెండో రోజు రాష్ట్ర జనసేన కార్యాలయంలో జనవాణి..

### - ఫిర్యాదులు స్వీకరిస్తున్న "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**
రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ సమస్యలతో సతమతమవుతున్న పలువురు మంగళగిరిలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. జనసేన పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన జనవాణి లో పేర్లు నమోదు చేయించుకుని వారి సమస్యను అక్కడున్న నిర్వాహకులకు వివరిస్తూ ఫిర్యాదులు స్వీకరించే విభాగానికి చేరుకుంటున్నారు. బుధవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పోలవరం శాసనసభ్యులు బాలరాజు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు, జనసేన పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కలిసి వినత పత్రాలను స్వీకరించారు. ఆ సందర్భంలో సమస్యలతో వచ్చిన వారిని గౌరవంగా ఆహ్వానిస్తూ వారి సమస్యలను క్షుణ్ణంగా విని సంబంధిత అధికారులకు ఆ సమస్యను క్షణాల్లోనే చేరవేసేటట్లు ఈ జనవాణి లో ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా శివ దత్తు మాట్లాడుతూ కొన్ని సమస్యలు రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని మిగతా సమస్యలు సమంత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే బాలరాజు, శివ దత్తు చెప్పారు.



## సమర్ధుడైన సర్పంచ్ "రెడ్డి వరహాల"కు ఘన సత్కారం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**
రెండుసార్లు మండలంలోని న్యాయం పూడి పంచాయతీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేటట్లు తన సమర్థతను బట్టి సాధించిన పట్ల గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలను పాయకరావుపేట నియోజక వర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శి, శానిటేషన్ సిబ్బంది, వార్డు సభ్యులకు మండల స్థాయి అధికారులకు వెంకటేష్ అభినందనలు తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని నక్కపల్లి తిరిగి వచ్చిన సందర్భంగా సర్పంచ్ రెడ్డి వరహాల, భార్య లక్ష్మి లను అభినందించారు. ఆ గ్రామానికి దక్కిన గొప్ప అవకాశం జిల్లాలోని నక్కపల్లి మండలానికి ఒక చరిత్రని వెంకటేష్ అన్నారు. వరహాలను అభినందించిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు అయినంపూడి అప్పలరాజు, మండల మహిళా అధ్యక్షురాలు, సర్పంచ్ మున్నిషా బేగం, ప్రముఖ వ్యాపారవేత్త సత్యనారాయణ, దార్ల కృష్ణ, రమాకుమారి తో పాటు పలువురున్నారు.




## నేడు చోడవరం వాసవి ఆలయ 49వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**చోడవరం, జనవరి 28, ప్రభాతవార్త**
:చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ 49వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 29వ తేదీన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ కల గర్ల శేషగిరిరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి 49 కేజీల లాడు, సారి ఊరేగింపు జరుగుతుందన్నారు. కాబట్టి భక్తులు చీర పసుపు కుంకుమలు సమర్పించాలన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు సరే ఊరేగింపు జరుగుతుందని చెప్పారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు వింధ్య వాసవి సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారి కి ఉప్పల శంకర్రావు దంపతులచే కళ్యాణ మహోత్సవం, శ్రీ కోనకమల జనార్ధన స్వామి వారికి కలగర్ల శేషగిరిరావు దంపతులు, వజ్రపు బలరాం దంపతులచే కళ్యాణ మహోత్సవం జరుగునన్నారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆఫీసులను అనకాపల్లి పట్టణంలో నెలకొల్పాలి

### - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ విజ్ఞప్తి

**అనకాపల్లి జనవరి 28: (ప్రభాతవార్త)**
గత నాలుగేళ్ల క్రిందట ఏర్పడిన జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు సామాన్య ప్రజలకుగాని, వుద్యోగులకుగాని అందుబాటులో లేవు. రవాణా సౌకర్యములు గాని, భోజన పలహార శాలలు గాని, పిటీషనుదారులకు ముఖ్యంగా మహిళలకు సదుపాయాలుగాని లేవు. అనకాపల్లి మున్సిపల్ ఆఫీసు కార్యాలయం యొక్క రెండున్నర యకరముల స్థలంలో జీవియంసి వారు రెండు అంతస్తుల పార్కింగుకాక ఏడు అంతస్తుల పరిపాలన భవనమును నిర్మించి, కలెక్టర్ కార్యాలయం, జీవీయంసి ప్రధాన కమిషనర్ కేంప్ కార్యాలయం ఇతర ప్రాంతీయ కార్యాలయాలు నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతూ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ లేఖ రాశారు. రెండు అంతస్తుల పార్కింగ్ స్థలం కాక, ఏడు అంతస్థులకు సుమారు లక్షన్నర చదరపు అడుగుల నిర్మిత స్థలం లభిస్తుందని బుధవారం డి. వి. ఆర్. కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరించారు. జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంసీ) వారు న్యూ కోలానీలోని రమారమి 1 యకర 60 సెంట్ల స్థలము అనగా 7,940 చదరపు గజాల స్థలాన్ని వియంఆర్డీఏకి అభివృద్ధి చేసే ప్రాతిపదికన యిచ్చి, అక్కడ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వారి కేంప్ ఆఫీసు, వివిధ ప్రభుత్వ, కార్పొరేట్ కార్యాలయాలకు అద్దె ప్రాతిపదికన కేటాయించే విధముగా రెండు పార్కింగ్ అంతస్థులుకాక అయిదు అంతస్తుల పరిపాలన భవనమును నిర్మించుటకు చర్యలు తీసుకోవలసిందిగా కూడా రత్నాకర్ తన లేఖలో విజ్ఞప్తి చేశారు. దీనివలన పార్కింగ్ అంతస్తులు కాక మరో లక్షన్నర చదరపు అడుగుల నిర్మిత స్థలం లభిస్తుంది. దీని ద్వారా డి. సి. యం. ఎస్ కు రూపాయి పెట్టుబడి లేకుండా కోట్లాది రూపాయల ఆస్థి , అధిక మొత్తంలో ఆధాయం సమకూరుతుంది. రిజిస్ట్రేషన్ రేట్లు ప్రకారం కాళీ స్థలం చదరపు గజం రూ.55,000 చొప్పున సుమారు 43 కోట్ల రూపాయలు వుంది. లోకల్ మార్కెట్ రేటు ప్రకారం చదరపు గజం రూ. 1.50 లక్ష ప్రకారం రూ.120 కోట్లు వుంది. ఇంత విలువయిన స్థలం ముందుభాగాన్ని గత ప్రభుత్వం పెట్రోల్ బంక్ నిమిత్తం కేటాయించగా ఎంపీ సియం రమేష్ ప్రమేయంతో ఆ పనిని ఆపుచేయించి స్థలాన్ని కాపాడుట జరిగినది. కానీ యిప్పుడు మరలా పనిని ప్రారంభించి స్థలం విలువను నష్టపరిచి, క్రమేపీ మొత్తం స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం కొందరు చేస్తున్నారు. అందువలన కూటమి ప్రభుత్వానికి చాలా చెడ్డపేరు వస్తుంది అని లేఖలో వివరించారు. వివిధ ప్రయివేటు స్థలముల్లో అద్దెలు చెల్లిస్తున్న కార్యాలయాలను ఈ రెండు పరిపాలన భవనాలకు తరలించడంతో ప్రజలకు అధికారులు సమీపంలో ఉండటమే కాకుండా జీవీయంసి, వియ్యంఆర్డీఏ, డిసియంసి సంస్థలకు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. విలువైన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా, సద్వినియోగం అవుతాయని, జిల్లా ప్రజల ప్రయోజనాలు కాపాడబడతాయని దాడి రత్నాకర్ తన లేఖలో రాశారు. దీనిపై స్పీకర్, కలెక్టర్, జిల్లా మంత్రులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజాప్రతినిధులందరు కృషిచేసి జిల్లా యంత్రాంగాన్ని వొకచోట త్వరలో చేర్చాలని దాడి రత్నాకర్ విజ్ఞప్తి చేశారు.



## మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు చెల్లించాలి

### - మీటర్ రీడర్ల యూనియన్ (ఎఐటియుసి)

**అనకాపల్లి జనవరి 28 (ప్రభాత వార్త):**
మీటర్ రీడర్స్కు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు చెల్లించాలని మీటర్ రీడర్స్ యూనియన్ (ఏఐటియుసి ) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించి డిఆర్ఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శంకరరావు పాత్ర బి శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి సంస్థల పని చేస్తున్నా ఉద్యోగ భద్రత కనీస వేతనాలు లేకపోవడం వల్ల జిల్లాలో వందలాదిమంది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల రైడర్స్ కి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. అందువలన సంస్థలు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు కనీస వేతనాలు లేక కుటుంబాల పోషణ కష్టతరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వియ్యపు రాజు, పి తులసి రావు, అప్పలకొండ చిరంజీవి, బి శ్రీనివాసరావు, వి రమేష్, బ్రహ్మాజీ, పవన్ కుమార్, శివరామకృష్ణ, ఓంకార్, జయ సుధాకర్ పాల్గొన్నారు.




## గూడుపమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

### - ఘనంగా ఆలయ ప్రధమ వార్షికోత్సవం -అలరించిన కోలాట ప్రదర్శనలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని రేబాకలో బుధవారం ఆ గ్రామదేవత గూడుపమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. 226 ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయాన్ని విస్తరిస్తూ నూతనంగా నిర్మించారు. గత ఏడాది ఆలయాన్ని పునఃప్రారంభించారు. మాఘమాసం శుక్లపక్షం దశమి సందర్భంగా బుధవారం ఆలయ ప్రధమ వార్షికోత్సవం జరిగింది. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేప ట్టారు. పలువురు మహిళలు అమ్మవారికి భక్తి శ్రద్దలతో సారె సమర్పించారు. అనేక ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వెండికిరీటం, పుష్పాలంకరణలో ఆలయంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రకృతి వనాల మధ్య వున్న గూడుపమ్మ ఆలయం పుష్పమాలల అలంకరణతో మరింత కళకళలాడింది. మధ్యాహ్నం శ్రీప్రకాష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల తా కిడితో ఆలయం రద్దీగా కన్పించింది. బాలికలు, మహిళల కోలాట ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. కోలాట గ రువులను ఆలయ ధర్మకర్త శ్రీహరిరాజు ఘనంగా సత్కరించారు.సీఐ మురళి పర్యవేక్షణలో ఎస్ఐలు సన్నిబాబు, అంజుమ్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.






## నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కార వేదిక జనవాణి

### - ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

**ఎలమంచిలి,జనవరి 28 ,ప్రభాతవార్త**
పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా జనవాని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రజల వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించి పరిష్కరించే వాటిని సత్వరమే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. పరిష్కారం లేని వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ నాలుగు మండలాల నుంచి ప్రజలు జనవాని కార్యక్రమానికి తమ సమస్యలను పరిష్కారిస్తారని ఉద్దేశంతోటే వస్తున్నారని వారి సమస్యలను పరిష్కరించడానికి తాను ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





ong-6_ong-6.qxd 1/28/2026 11:59 PM Page 1






## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ

**రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త**

అమీనాబాద్ ఫీల్డ్ అసిస్టెంట్ పై అదే పంచాయితీకి చెందిన పెయ్యల చిన్ని. అనే మహిళ తప్పుడు మస్తర్లు, ప్రభుత్వ నిధులు ఫీల్డ్ అసిస్టెంట్ స్వాహా చేస్తున్నట్లు ప్రభుత్వానికి పిర్యాదు చేయగా, తనను విచారణ అధికారిగా నియమించినట్లు రంపచోడవరం డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాద్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమావేశ మందిరంలో విచారణను నిర్వహించారు. ఫిర్యాదు మహిళా చిన్న నుంచి వివరాలు సేకరించి సంబంధిత దస్త్రాలను ఏపీడీ పరిశీలించారు. అనంతరం ఏపీడీ శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ సాంకేతిక అంశాలు ముడిపడి ఉండడం వలన విచారణ కొనసాగుతుందన్నారు. విచారణ పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని అన్నారు. తప్పు జరిగినట్టు నిర్ధారణ అయితే శాఖపరమైన చర్యలుంటాయని అన్నారు. విచారణ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంటుకు అనుకూలంగా, వ్యతిరేకంగా శ్రామికులు, నాయకులు హాజరు కావడం విశేషం. ఈ విచారణలో అధికారులు ఏపీడీ రాంబాబు, ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు, ఏపీఓలు శ్రీనివాస్, సురేష్, రాంబాబు, టీడీపీ నాయకులు గణజాల తాతారావు, పుట్టా బుజ్జి, ఏఎంసి ఛైర్మన్ లోతా లక్ష్మణరావు పాల్గొన్నారు







## మోటార్ బైక్‌కు కుక్క అడ్డు రావడంతో ప్రమాదం

**రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలం దూసరపాము జంక్షన్ వద్ద బుధవారం ఉదయం మోటార్ బైక్ కు గేదె అడ్డురావడం ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చిన్నయ్యపాలెం నుండి అమ్మిరేకుల పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయుడు మేడా సింహాచలం కన్ను, కాలుకు గాయాలు కావడంతో రాజవొమ్మంగి పి. హెచ్. సి కి తరలించారు. పిహెచ్ సి లోవైద్య సేవలను పొందటం జరిగింది. హెల్మెట్ ఉండటం వల్ల ప్రమాదం తప్పింది. అనంతరం ఉపాధ్యాయులు సింహాచలం చిన్నయ్యపాలెం ఇంటికి చేరుకొన్నారు. ప్రమాదానికి గురైన ఉపాధ్యాయులు సింహాచలంను సి ఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, ఉపాధ్యాయులు అవూరి లచ్చన్న, కోటం సత్యనారాయణ, ఆదివాసీ నేత ఈకా శ్రీనివాస్ ను పరామర్శించారు.



## 31 న పింఛన్లు పంపిణీ : ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త**

ఈనెల 31 తేదీ శనివారం మండలంలో గల 6, 291 మంది పింఛను లబ్ధిదారులకు రూ. 2 కోట్ల 58 లక్షల 72 వేలు సొమ్ములను లబ్ధిదారులకు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ద్వారా పంపిణీ జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఒకటో ఆదివారం కావడం వల్ల ముందు రోజు జరిగే ఈ పంపిణీకి లబ్ధిదారులు అందుబాటులో ఉండి పింఛను సొమ్ములను తీసుకోవాలని ఎంపిడిఓ కోరుతున్నారు.



## చెరుకుంపాలెంలో ప్రభుత్వ పశు వైద్య శిబిరం

**రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త**

చెరుకుంపాలెం రైతు సేవా కేంద్రం వద్ద బుధవారం పశు వైద్య లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పశు వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో తెల్ల జాతి పశువులు 32, గేదెలు 63, మేకలు 147, గొర్రెలు 78, కోళ్ల 1, 122 కు వైద్య సేవలను సచివాలయ సహాయకులు అందించారు. మందులను ఏ. యం. సి డైరెక్టర్ గట్టు మాణిక్యం పంపిణీ చేసారు. రైతులు వద్దకే వచ్చి పశువై ద్య సేవలను అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాణిక్యం అన్నారు. పశువులు భీమాలో ప్రతీ ఒక్కరూ లబ్ధిదారుల వాటా చెల్లించి నమోదు చేయించుకోవాలని లక్ష్మమణరావు అన్నారు. ఈకార్యక్రమంలో గట్టు మాణిక్యం, సచివాలయాల పశు వైద్య సహాయకులు రమణమ్మ, అమ్మిరాజు, రవి, కృష్ణ, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.





## గిరి సమస్యలు అధికారులకు పట్టదు

**- గిరిజన సంఘం చొరవతో చందాలతో మరమ్మతులు చేసుకున్న అడ పవలస గ్రామ గిరిజనులు**

**డుంబ్రిగూడ: జనవరి:28:( ప్రభాతవార్త)**


గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పంచాయతీ అధికారులకు పట్టదు. చందాలు వేసుకుని తన సమస్యలను పరిష్కరించే దుస్థితి గిరిజన ప్రాంతంలో నెలకొందని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు. సూర్యనారాయణ. చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సాగర పంచాయతీ .అడపవలస గ్రామంలో గత మూడు వారాలు నుంచి నీటి ట్యాంక్ లో అమర్చిన పరికరాలు గేట్ వాల్.నిపల్. యూనియన్ పాడైపోవడంతో ముడు వారాలు పైబడి గ్రామంలో తాగు నీరు అందక గ్రామ స్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం సంబంది తపంచాయతీ సెక్రటరీ కి పలుమార్లు పిర్యాదు చేసిన స్పందించకపోవడం చాలా దారుణమని ఆయన చెప్పారు. సమస్యలను పాలకులు అధికారులు పట్టించుకోకపోతే దిక్కు లేక ఇంటీం టికి రూ.50.నుంచి రూ.100 పాయలు వరకు చందా వసూళ్ల చేసి గ్రా మస్తులు సహకరించడం తో పాడైన మంచినీటి ట్యాంక్ గెట్ వాల్.నిపల్ యూనియన్. మరమ్మతులు చేపట్టి గ్రామంలో మంచినీరు సరఫరా చేసినందకు గ్రామస్తులు గిరిజన సంఘానికి హర్షం వ్యక్తం చేశారు. ఈసేవా కార్యక్రమంలో టి. నూకరాజు. రామూర్తి. రమేష్. జి. రామన్న.వి.గోపాలచం ద్ర. రాజేశ్. బి. నూకరాజు. తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ బకాయిలకు స్పెషల్ డ్రైవ్ : ఇన్‌ఛార్జ్ ఏ. ఇ. కె.అబ్బాయిదొర

**రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలంలో విద్యుత్ బకాయిలు వసూళ్లకు ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం నుండి ప్రారంభించినట్లు రాజవొమ్మంగి విద్యుత్ శాఖ ఇన్ ఛార్జ్ ఏ. ఇ కె. అబ్బాయిదొర తెలిపారు. మండలంలో 2,280 విద్యుత్ వినియోగదారులు నుండి రూ.42 లక్షలు వసూలు చేయాల్సి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## అరకు పిలుస్తోంది....
# మంచు తెరల్లో చలి ఉత్సవం మెరిసిపోతోంది

ఘుమఘుమలాడే కాఫీ..
అదిరే సాహస క్రీడలు..
నేటి నుంచే అరకు సంబరం..








**అరకులోయ, జనవరి 28, ప్రభాతవార్త :**

ఆంధ్రా ఊటీ అరకులోయలో చలి పలకరింపులు మొదలయ్యాయి. మంచు దుప్పటి కప్పుకున్న కొండ కోనల మధ్య, గిరిజన సంస్క ృతిని ప్రపంచానికి చాటిచెప్పే ఖిఅరకు చలి ఉత్సవంఖి నేటి నుంచి అట్టహాసంగా ప్రారంభం కానుంది. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక పండగగా నిర్వహిస్తోంది. ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ.8 కోట్లను కేటాయించి, గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత ఘనంగా ఏర్పాట్లు చేసింది.

**ముఖ్యమంత్రి పర్యటనతో ఉత్సవ శోభ**

నేటి మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వేడుకలను అధికారికంగా ప్రారంభిస్తారు. గిరిజన ప్రాంతాల్లోని 1/70 చట్టం పరిధిలో పర్యాటకాన్ని బలోపేతం చేసేందుకు ప్రవేశపెట్టిన సరికొత్త ఖిహోమ్ స్టేఖి పాలసీని ఆయన పరిశీలిస్తారు. అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని ఉత్సవాల సందడిని ప్రారంభిస్తారు.ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణలు ఇవే:గాలిలో తేలిపోదాం (సాహస క్రీడలు): సాహస ప్రియుల కోసం పర్యాటక శాఖ వినూత్న కార్యక్రమాలను రూపొందించింది. హెలికాప్టర్ రైడ్ చాపరాయి నుంచి అరకు అందాలను ఆకాశం నుంచి వీక్షించవచ్చు. హాట్ ఎయిర్ బెలూన్ పద్మాపురం గార్డెన్స్ వద్ద గాలిలో విహరించే అవకాశం. పారా గ్లైడింగ్ మాడగడ సన్‌రైజ్ పాయింట్ వద్ద పారా మోటరింగ్ సందడి. అరకు కాఫీ మరియు గిరిజన రుచులు చలికాలంలో అరకు వెళ్తే అరకు కాఫీ తాగకుండా తిరిగి రాలేం. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తాజా ఆర్గానిక్ కాఫీ ఘుమఘుమలతో పాటు, గిరిజన వంటకాలు, చిరుధాన్యాల (మిల్లెట్స్) ఆహార ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. క్రీడలు, ప్రకృతి పర్యటన జనవరి 30: గాలికొండ వ్యూ పాయింట్ వద్ద పర్యాటకులు, స్థానికులతో కలిసి భారీ ట్రెక్కింగ్. అలాగే జనవరి 31 వ తేదీన అరకు మారథాన్ సైక్లింగ్ పోటీలు. ఫ్లవర్ షో పద్మాపురం ఉద్యానవనంలో కనువిందు చేసే పుష్ప ప్రదర్శన.

**సంగీత, సాంస్క ృతిక జాతర**

వివిధ రాష్ట్రాల గిరిజన కళాకారుల సంప్రదాయ నృత్యాల కార్నివాల్ ఉండనున్నాయి. అదేవిధంగా జనవరి 31న ప్రముఖ మెలోడీ క్వీన్ సునీత లైవ్ మ్యూజిక్ షో ఉండగా, చివరి రోజు ఫిబ్రవరి 1 న గిరిజన ఫ్యాషన్ షో, అద్భుతమైన డ్రోన్ షో మరియు సంగీత దర్శకుడు థమన్ బృందంతో ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అరకు ఫెస్ట్ ను జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ నిరంతరం పర్యవేక్షిస్తూ, పర్యాటకుల భద్రత కోసం ఎస్పీ అమిత్ బర్ధర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకున్నారు. మంచు కురిసే కొండలు, ఘుమఘుమలాడే కాఫీ, అదిరే సాహస క్రీడలు వెరసి అరకు ఉత్సవం ఒక మధుర జ్ఞాపకం. ఇంకెందుకు ఆలస్యం ఈ వారాంతంలో అరకులోయ ఇచ్చే ఈ మరుపురాని అనుభూతిని సొంతం చేసుకోండి.








## ఘనంగా ముగిసిన అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

**- విజేతలకు ట్రోఫీ అందజేసిన ప్రముఖులు**

**అడ్డతీగల, జనవరి 28, ప్రభాతవార్త**

అడ్డతీగల మండలంలో గత మూడు దశాబ్దాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీ అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ఖి అత్యంత వైభవంగా ముగిసింది. మన్యం వీరుడు, విప్లవ జ్యోతి శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారకార్థం, సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఈ పోటీలను నిర్వహించారు. ఈ నెల 9వ తేదీన ప్రారంభమైన ఈ టోర్నమెంట్, స్థానిక శాసనసభ్యురాలు మిరియాల శిరీషా విజయభాస్కర్ ప్రత్యేక ప్రోత్సాహంతో, కూటమి నాయకుల పర్యవేక్షణలో దిగ్విజయంగా జరిగింది. నియోజకవర్గ పరిధిలోని 11 మండలాల నుండి సుమారు 64 జట్లు ఈ పోటీల్లో తలపడ్డాయి. గత 30 ఏళ్లుగా ఈ ప్రాంత క్రీడాకారులకు ఇదొక గొప్ప వేదికగా నిలుస్తోంది. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో కంభాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, విజేతగా నిలిచిన జట్టుకు మెమోరియల్ ట్రోఫీని అందజేశారు. క్రీడలను ప్రోత్సహించే క్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషా విజయభాస్కర్ రూ. 1,00,000/ మరియు కంభాల శ్రీనివాసరావు రూ. 50,000/ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ పోటీలను మరింత ఘనంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీరా బాలయోగి, వెంకట్, విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన పోలవరం ఇంచార్జ్ కడబాల సుధ, పలువురు కూటమి నాయకులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## నోట్ పుస్తకాలను అందజేస్తున్న రమేష్, కృష్ణ

**డుంబ్రిగూడ, జనవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని అడపావలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం గిరిజన విద్యార్థిని విద్యార్థులకు పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ విద్యా సామగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం వాస్తవ్యులు, అంతర్జాతీయ గాయకులు, ఆర్కెస్ట్రా అధినేత శేఖర్ ఆర్థిక సహకారంతో ఈ పాఠశాలలో సుమారు 20 విద్యార్థినివిద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల పడుతూ విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మార్గమని పేర్కొంటూ, అవసరమైన చోట సహాయం చేసే భావన కలగడం అందరికీ సాధ్యం కానిది సహాయం చేసే గుణం మనసున్న వ్యక్తులకే వరిస్తుందని, ఆయన కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనసాగించాలని ఆయన కోరారు. విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విద్యాసామాగ్రి ఉచితంగా పంపిణీ చేసిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా నాయకులు కృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం రాంప్రసాద్,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థినివిద్యార్థలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాల సిబ్బందికి ఒకరోజు శిక్షణ

**కొయ్యూరు జనవరి 28 ప్రభాతవార్త**




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఐటిడిఎ పాడేరు (గిరిజన సంక్షేమ శాఖ) లోని ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా చివరి స్థాయి సేవల అందజేతను బలోపేతం చేసే కార్యక్రమం క్రింద గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది యైన డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంక్షేమ పథకాల తిరస్కరణలు, వాటి పరిష్కార విధానాలు, ఆధార్‌కు సంబంధించిన సమస్యలు మరియు చివరి స్థాయిలో సేవల అందజేతలో ఎదురయ్యే కార్యనిర్వహణ సమస్యలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం అమలు అధికారి ఆర్. రామగోపాల్, అసిస్టెంట్ ప్రోగ్రాం అమలు అధికారులు రాజేష్, లోహిత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తో పాటు కొయ్యూరు మండలం ఎంపిడిఓ కార్యాలయ అధికారులు హాజరయ్యారు.

## ఆర్ అండ్ ఆర్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలి

**- చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్**

**చింతూరు జనవరి 28 ప్రభాతవార్త**

చింతూరు ఐటీడీఏలో బుధవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ లో వచ్చిన ఆర్ అండ్ ఆర్ దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దర్బార్ లో మొత్తం 68 దరఖాస్తులు రాగా 10 ఆర్ అండ్ ఆర్ సమస్యలు,26 భూతగాదాలు, 32 ఇతర సమస్యలకు కూడిన దరఖాస్తులు వచ్చాయి.వాటిని సంబంధిత అధికారులకు ఆన్లైన్ ద్వారా పంపించి పరిష్కారం చేయవలసిందిగా యూనిట్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఐటిడిఏ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, 4 మండలాల తాసిల్దార్లు, నాలుగు మండలాల ఎంపీడీవోలు హాజరయ్యారు.



## కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ అనంతబాబు

**అడ్డతీగల, జనవరి 28, ప్రభాతవార్త**



అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామంలో ఎమ్మెల్సీ అనంతబాబు స్వగృహం నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపేందుకు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేసే లక్ష్యంతో భారీ సంస్థాగత సమావేశం నిర్వహించబడింది. ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ మరియు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గంలోని 12 మండలాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ విభాగాల ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ కేడర్‌ను సమాయత్తం చేయడం మరియు ప్రతి గ్రామంలో పార్టీ జెండాను రెపరెపలాడించేలా కమిటీలను పునర్వ్యవస్థీకరించడంపై చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం మరియు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ మాట్లాడుతూ “వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కార్యకర్తల అండతోనే ముందుకు సాగుతుంది. నియోజకవర్గంలోని 12 మండలాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం.“ అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ “రంపచోడవరం నియోజకవర్గం ఎప్పుడూ వైఎస్సార్ కుటుంబానికి కంచుకోట. నియోజకవర్గ అభివృద్ధి కోసం మనం చేసిన కృషిని ప్రజలు మరువలేదు. కార్యకర్తలు అధైర్యపడకుండా, ఐక్యమత్యంతో పనిచేసి పార్టీని మళ్ళీ అగ్రస్థానంలో నిలబెట్టాలి.“ అని తెలిపారు. ఈ సమావేశంలో రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని రంపచోడవరం, దేవీపట్నం, వై.రామవరం, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి సహా మొత్తం 12 మండలాల మండల కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు పార్టీ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, అందరూ సమన్వయంతో పనిచేయాలని నేతలు స్పష్టం చేశారు.



## గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**అడ్డతీగల, జనవరి 28, ప్రభాతవార్త**

అడ్డతీగలలోని బాలుర గిరిజన గురుకుల పాఠశాల (పీఎం శ్రీ స్కూల్) నందు 202627 విద్యాసంవత్సరానికి గానూ 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం పొందుటకు ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం మరియు క్రీడా సౌకర్యాలు గల ఈ పాఠశాలలో ప్రవేశానికి ఎస్ టి/ఎస్ సి అభ్యర్థులు 01.09.2013 - 31.08.2017 మధ్య, బి సి/ఓ సి అభ్యర్థులు 01.09.2015 - 31.08.2017 మధ్య జన్మించి ఉండాలి. వార్షిక ఆదాయం రూ. 1,00,000 లోపు ఉండి, కుల ధృవీకరణ పత్రం కలిగిన వారు అర్హులు. మొత్తం 80 సీట్లలో రిజర్వేషన్ల వారీగా ఎస్టి(60), ఎస్సీ(10), బిసి(4), ఓసి(2), ఏ ఈ క్యు(2), పి హెచ్ సి ఎస్ టి(2) కేటాయించబడ్డాయి. ఆసక్తి గలవారు రూ. 50 ఫీజు చెల్లించి ఫిబ్రవరి 5 నుండి 28 వరకు వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుకు ఫోటో, ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ తప్పనిసరి. ఏప్రిల్ 4, 2026న ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది. ఇతర వివరాలకు 9490957237 నంబరును సంప్రదించగలరు.



## అవంతిలో"సినర్జీ-2026"జాతీయ సాంకేతిక సదస్సు

మాకవరపాలెం జనవరి 28 (ప్రభాతవార్త):



అనకాపల్లి జిల్లా అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (ఆటోనమస్) కళాశాలలో"సినర్జీ–2026" అనే రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సును జనవరి 30,31,తేదీలలో ఉదయం 9.నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి.మోహనరావు తెలిపారు. ఈమేరకు బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి సుమారు 3వేల మంది విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం జనవరి 30, (శుక్రవారం) ఎన్ఐటీ రాయ్‌పూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి.రమణ ముఖ్య అతిథిగా హాజరవు తారన్నారు. ఈసదస్సులో వివిధ సాంకేతిక అంశాలపై నిపుణులు ఉపన్యాసాలు ఇస్తారని ముఖ్యంగా డా.బి.నరసింహారావు(ఎన్ ఐ టి ఏపీ)డా.చ.శ్రీలత (ఎన్ ఐ టి ఏపీ), ప్రొఫెసర్ వి.వి.ఎస్.భాస్కర రెడ్డి (ఆంధ్ర విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ కె.ఎన్.ఎస్.సుమన్(ఆంధ్రవిశ్వవిద్యాలయం), డా.ఆర్.రామనాయుడు (ఐఎఫిజ, విశాఖపట్నం)కొండాడ కిషోర్ కుమార్ (గ్రూప్ మేనేజర్, ఇన్ఫోసిస్, విశాఖపట్నం), శ్రీనివాసరెడ్డి(సెంటర్ హెడ్, టెక్ మహీంద్రా,విజయవాడ) పి.నారాయణరావు (సైంటిఫిక్ ఆఫీసర్, (విశాఖపట్నం) హరీష్ దేవరకొండ (జెడ్ ఇ.ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్) మేక దీపక్ (హెడ్‌అనలిటిక్స్ (ప్రాక్టీస్, మెరిటెక్, విశాఖపట్నం),పాల్గొంటారు.సినర్జీ 2026 కార్యక్రమంలో భాగంగా టెక్నికల్ ఎక్స్‌పో,పేపర్ ప్రెజెంటేషన్స్, అతిథి ఉపన్యాసాలు, హెచ్‌ఆర్ ఇంటరాక్షన్స్, క్విజ్ పోటీలు నిర్వహించనున్నారు. టెక్నికల్ ఎక్స్‌పోలో వినూత్న నమూనాల ప్రదర్శనకు మొదటి బహుమతి రూ.10,000,రెండవ బహుమతి రూ.5,000గా నిర్ణయించారు.పేపర్ ప్రెజెంటేషన్స్ విభాగాల వారీగా నిర్వహించనుండగా, ప్రతి విభాగంలో మొదటి బహుమతి రూ.2,వేలు,రెండవ బహుమతి రూ,10వేలు అందజేయనున్నారు. ఈ సదస్సులో జెనరేటివ్ ఏఐ, 5జి/6జి కమ్యూనికేషన్, హైబ్రిడ్ వాహనాలు, ఎనర్జీ ఇంటర్నెట్, బ్లాక్‌చెయిన్, పవర్ సిస్టమ్స్‌లో ఏఐ, వెబ్3 టెక్నాలజీస్,ప్రాసెసర్ డిజైన్, గ్రీన్ హైడ్రోజన్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై చర్చలు జరుగు తాయన్నారు. ఈకార్యక్రమం అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ వ్యవస్థాపక ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు పాల్గొనగా, కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనున్నట్లు ప్రిన్సిపాల్ మోహనరావు తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురు నిందితులకు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిన చోడవరం కోర్టు

చోడవరం, జనవరి 28, (ప్రభాతవార్త



గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితులకు అనకాపల్లి జిల్లా చోడవరం తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. ఈ కేసులో నలుగురు నిందితులకు పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం.హరినారాయణ తీర్పు వెలువరించారు. ఈ మేరకు అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా అందించిన నోట్ ను వివరాలు పరిశీలిస్తే 2017 జనవరి 8వ తేదీ ఉదయం కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 80 కేజీల గంజాయిని రెండు మోటార్ సైకిల్ పై అక్రమంగా తరలిస్తున్న నిందితులను దొండపూడి చెక్ గేట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. దర్యాప్తు అధికారి ఎస్సై డి.శేఖరం కేసును లోతుగా దర్యాప్తు చేసి, పక్కా ఆధారాలతో కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. నిందితులపై మోపబడిన నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. నిందితులు బలి ఘటనకి చెందిన పెంట శ్రీనివాసరావు, బుచ్చింపేటకు చెందిన నవలబుల నూకరాజు, (చిన్నబ్బాయి), సుద్ద రమణ, మున్సిపల్లికి చెందిన కర్రి రామారావు లుగా పేర్కొన్నారు. ప్రతి నిందితునికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.1,00,000లు జరిమానా విధించినట్లు తెలిపారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఏడాది సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీపురపల్లి సూర్యనారాయణ కేసును పకడ్బందీగా దర్యాప్తు చేసిన అధికారులను, కొత్తకోట పోలీస్ సిబ్బందిని, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జనవాసాల మధ్యలో తారు ప్లాంట్..అనారోగ్యాలతో ప్రజలు

చోడవరం, జనవరి 28, (ప్రభాతవార్త)



చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రావికమతం మండలం కొత్తకోట గ్రామంలో జనవాసాల మధ్య తారు ప్లాంట్ ని నిర్మించి 24 గంటలు రహదారి మెటీరియల్స్ తయారు చేస్తుండడం వలన విపరీతమైన కాలుష్యం వెలువడి గ్రామంలో ప్రజలు అనారోగ్యాలకి గురవుతున్నారు. దీంతో ఊపిరితిత్తుల సమస్యల బారిన పడుతున్నామని కావున ఈ ప్లాంట్ ని ఆపివేయాలని కోరుతూ గ్రామస్తులు చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు దృష్టికి బుధవారం తీసుకు వచ్చారు. దీంతో ప్లాంట్ ని ప్రత్యక్షంగా పరిశీలించిన రాజు అక్కడున్న పరిస్థితిని చూసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. ఎలాంటి అనుమతులు లేకుండా కనీస కాలుష్య ప్రమాణాలు పాటించకుండా నిరంతరం ఈ ప్లాంట్ ద్వారా మెటీరియల్ తయారు చేయడం వల్ల వందల మంది ప్రజలు అనారోగ్యం బారిన పడటంతో పాటు ఆ ధూళి దుమ్ము సమీపంలో ఉన్న వాటర్ ట్యాంకులో చేరి ఆ కలుషిత నీరు తాగడం అలాగే వారి ఇళ్లు అన్నీ కూడా మసిబారిపోవడం జరిగిందన్నారు. కొంతమంది తీవ్ర జ్వరాలు దగ్గుతో బాధపడడం కూడా తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ పరిస్థితిని చూసిన తర్వాత అక్కడ నుండే రాజు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ పంచకర్ల సందీప్ తో మాట్లాడి పూర్తి వివరాలను తెలియజేసి ఆయన సూచన మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్ కి పరిస్థితిని లిఖితపూర్వకంగా తెలియజేశామన్నారు. పొల్యూషన్ అధికారులు వచ్చి ఇక్కడ ఉన్న వాయు ధ్వని కాలుష్యాలకి సంబంధించిన తుది నిర్ణయం తీసుకునే వరకు ఈ ప్లాంట్ ను ఆపేయమని ప్లాంట్ యాజమాన్యానికి సూచించడం తో తాత్కాలికంగా ప్లాంట్ నిలుపు చేశారు. ఈ ప్లాంట్ వలన తారు రోడ్డు నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ తయారవ్వడం అవసరమే గాని జనవాసాల మధ్య ఈ ప్లాంట్ నిర్మించడం సరైనది కాదని అవసరమైతే దూరంగా ప్లాంట్ నిర్మించాల్సి ఉంటుందని సదరు మేనేజ్మెంట్ కి తెలియజేశామని రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ నాయకులు, చింతల కిషోర్, లొట్ల శివ , పాసపు నగేష్ , గట్టెడ్డి దివాకర్ , సోమిరెడ్డి రాజు , గ్రామస్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొనాలి: ఎంపీడీవో

(ఎస్ రాయవరం జనవరి 28 (ప్రభాత వార్త )



బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మొట్టమొదటి అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా 30.31 తేదీలలో ప్రముఖ పర్యాటక కేంద్రాలైన కొండకర్ల ఆవలో విజ్ఞాన వినోద్. బోట్ షికారు కార్యక్రమాలు ముఖ్యాంశమ్మ పాలెంలో బీచ్ లో బోట్ రైడింగ్. స్పోర్ట్స్ ఏర్పాటు చేశామన్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం లో సంగీత కచేరి సంతది పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రభుత్వ అధికారులు సమక్షంలో ఏర్పాటు చేశారని.ఈ యొక్క కార్యక్రమాలను కుటుంబ సమేతంగా పిల్లలు పెద్దలు అందరూ పాల్గొనాలని తెలియజేశారు.

## దరఖాస్తు ఆహ్వానం.!

(నక్కపల్లి (అడ్డు రోడ్డు, (ప్రభాతవార్త)



మండలంలోని నక్కపల్లి కేంద్రంగా ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం నందు 2026 2027 సంవత్సరానికి గాను అన్ని సౌకర్యాలతో కూడిన వసతి గృహం అత్యుత్తమ క్వాలిఫైడ్ అధ్యాపకులతో మంచి విద్యా బోధనతో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, బ్యాక్ లాగ్ ప్రవేశాలు (6వ తరగతి నుండి 9వ తరగతి వరకు) కొరకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఊహారాణి స్థానిక విలేకరులకు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తేది 20.01.2026 నుండి తేది 19.02.2026 వరకు ఆన్లైన్ లో స్వీకరించడం జరుగుతుందని. 5వ తరగతి , ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, బ్యాక్ లాగ్ ప్రవేశాలు (6వ తరగతి నుండి 9వ తరగతి వరకు) కొరకు విద్యార్థులు దగ్గరలో ఏదైనా నెట్ సెంటర్/మీసేవ కేంద్రాలలో లేదా నేరుగా దగ్గరలో వున్నా స్కూలికి వెళ్లి విద్యార్థి యొక్క ఆధార్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్ 100/ రుసుముతో ఆన్లైన్ లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం నక్కపల్లి లో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉన్న ఖాళీలు సంఖ్య తెలుసుకోవాలంటే: 9704550025,9290847222లకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని చెప్పారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల తాటాకు ఇల్లు దగ్ధం.. ఐదు లక్షల నగదు దగ్ధం!

(నక్కపల్లి, (ప్రభాతవార్త)

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మండలంలోని దోసలపాడు గ్రామంలో ఒక తాటాకు ఇల్లు దగ్ధమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నంబారు అప్పలనరస తన ఇంట్లో పూజ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో మంటలు అలుముకున్నాయి. ఎటు తోచని పరిస్థితుల్లో బయటకు పోవడంతో పూరిల్లు మొత్తం దగ్ధమైంది. నూతనంగా ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు తెచ్చి ఉంచమని చాంతోపాటు ఇంట్లో తులం బంగారం కూడా ఉందని ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఏ వస్తువులు తీయలేకపోవడం వలన 5 లక్షల రూపాయలు నగదు దూరం బంగారం పూర్తిగా దగ్ధమైందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరు పెట్టుకుంది. విషయం తెలిసిన వెంటనే పంచాయతీ కార్యదర్శి నరసింహ రాజు విషయాన్ని తాసిల్దార్ సమాచారం అందజేశారు



## ఏజెన్సీ ఆదివాసీ లకు నూరు శాతం రిజర్వేషన్ హామీ అమలుపై సీఎం స్పష్టత ఇవ్వాలి

- సీఎం స్పందించకుంటే ఉద్యమం తీవ్రతరం

: ఐటీడీఏ వద్ద ఆదివాసీ డీఎస్సీ అభ్యర్థుల 24 గంటల నిరసన దీక్ష ప్రారంభం:

పాడేరు, జనవరి 28, (ప్రభాతవార్త):



జీఓ.3 రిజర్వేషన్ అమలు, స్పెషల్ డీఎస్సీ పై సీఎం చంద్రబాబు నాయుడు హామీని అమలుపై స్పష్టత ఇవ్వాలని, గిరిజన నిరుద్యోగుల కోసం ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ఆదివాసి నిరుద్యోగులు, ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ ముఖ్య సలహా దారులు పి. అప్పల నరస రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు చెందిన షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ పాడేరు జిల్లా కేంద్రం లో ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ఐటిడిఏ గేటు ఎదుట బుధవారం 24 గంటల నిరసన దీక్ష ను పి. అప్పల నరస ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ తక్షణమే అమలు పై ఆర్డినెన్స్ జారీ చేయాలని, 2026 మెగా డీఎస్సీ లో ఆదివాసీ నిరుద్యోగులకు టీచర్ పోస్టులు కేటాయించాలని కోరారు. ఐదవ షెడ్యూల్డ్ పేరా 2 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసే వరకు రాష్ట్రంలో ఆర్డినెన్స్ జారీ చేయాలని, ప్రభుత్వం స్పందించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. జీఓ.3 రిజర్వేషన్ సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 22 ఏప్రిల్ 2020లో ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్ జీఓ.3 రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. అప్పటినుంచి ఆదివాసీలు జీఓ. 3 రిజర్వేషన్ సాధనకు, గిరిజన నిరుద్యోగులు కోసం ప్రత్యేక డీఎస్సీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో వినతులు, విజ్ఞప్తులు, నిరసనలు, ఆందోళనలు చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం జీఓ.3 రిజర్వేషన్ సమస్యను నాలుగేళ్లు అటకెక్కించిందని, ఆదివాసీల ఆందోళనలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చూపడంతో స్థానిక ఆదివాసీలకే దక్కాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తోందని తెలిపారు. ఈ క్రమంలో తాము అధికారంలోకి వస్తే జీఓ.3 రిజర్వేషన్ ను పునరుద్ధరిస్తామని 2024 జనవరి 20న అరకు ఎన్నికల సభలో ప్రతిపక్షనేతగా సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. కోల్పోయిన ఉద్యోగ రిజర్వేషన్ కోసం ఆందోళనలు చేస్తున్నా సీఎం చంద్రబాబు హామీ నేటికీ అమలు చేయకపోవడం ఆదివాసీల హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లపై నిర్లక్ష్యంగా నిదర్శనమన్నారు. జీఓ.3 రిజర్వేషన్ కు ప్రత్యామ్నాయం చూపకుండానే ప్రభుత్వం మెగా డీఎస్ సి2025 నిర్వహించడంతో ఆదివాసీ యువతకు దక్కాల్సిన ఉద్యోగాలు కోల్పోయి తీవ్ర ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్ పై నిర్లక్ష్యం చేస్తోందని, పోరాటాలతోనే తమ హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లను సాధించడం సాధ్యమవుతుందని, అన్ని సంఘాలు పార్టీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జోన్ 01 విశాఖపట్నం లో పాడేరు అల్లూరి జిల్లాను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. రంపచోడవరం పాడేరు కలిసి ఉండని జోన్ 2 లో ప్రభుత్వం కలిపింది. డీఎస్సీ సాధన కమిటీ కో కన్వీనర్ కూడా రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్సి సాధన కమిటీ కన్వీనర్ సాగిన ధర్మానపడాల్ ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సత్యనారాయణ భాను డిపి శంకర్, భాను సిహెచ్ రావు, రాజు నాయుడు, దిలీప్ ఎంఎస్ఎఫ్ నాయకులు చిన్నారావు , కృష్ణం పవార్, సురేష్, రాజేంద్రప్రసాద్, స్వాతి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.ఉద్యోగ సంఘ నాయకులు మద్దతు ఇచ్చారు: సలీం టిటిఏ జిల్లా ప్రెసిడెంట్, కిరణ్ టిటిఏ జిల్లా జనరల్ సెక్రెటరీ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరావు, కోటేశ్వరరావు, విజయ ప్రకాష్, ఎంఎంఎన్ పాత్రుడు, భీమరాజు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఉత్సవం నిర్వాహణపై ఎమ్మెల్యే కొణతాల సమీక్ష

అనకాపల్లి,28:( ప్రభాతవార్త)



నూతన జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో మొట్ట మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 30,31 తేదీలలో నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవ్ దిగ్విజయంగా నిర్వహించేందుకు సనికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తీవ్రంగా కృషి చేస్తున్నారు. తొలుత ఈ కార్యక్రమాన్ని 29,30 తేదీలలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆయితే ఈ నెల 31 న ఉత్తరకోస్తా జిల్లాలకే ప్రసిద్ధి గాంచిన గవరపాలెం జరుగుతున్నందున ఎమ్మెల్యే కొణతాల స్పార్క్ మేరకు 30,31 తేదీలకు మార్పు చేశారు. ఈ విధంగా మార్పులు చేయడం వలన గౌరమ్మ జాతరకు వచ్చే యాత్రికులు అనకాపల్లి ఉత్సవ్ ను సైతం తిలకించేందుకు దోహద పడేలా ఎమ్మెల్యే కొణతాల ఈ మార్పులు చేశారు.ఉత్సవం లో భాగంగా జరుగు కార్యక్రమాల్లో మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఉత్సవం ఏర్పాట్లు కోసం ఆర్ఆండ్ ఆఫీస్‌లో బుధవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఆఫీసర్, ఆర్డీఒ ఆయేషా, జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, ట్రాఫిక్ ఆండ్ లా ఆండ్ ఆర్డర్ సిఐలు, శ్రేయాస్ మీడియా ఈవెంట్ మేనేజ్మెంట్ టీమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇది ఒక చరిత్ర కొప్పిశెట్టి


(నక్కపల్లి రూరల్, (ప్రభాతవార్త)



నక్కపల్లి మండలం అన్ని రంగాల్లో వెనుకబడి పోతుందేమో అనే భయాందోళనలో ప్రతికే వాళ్ళు మని కాని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విశిష్టమైన కృషితో రాష్ట్రంలోనే ఊహించని పరిణామాలు మధ్య మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ముందడుగు వేయిస్తున్నారని, మండలం రూపురేఖలే మారిపోతున్నాయని, ఇది ఒక చరిత్ర, ఆ చరిత్ర అనితమ్మకే దక్కుతుందని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. మండలంలోని పెద్ద బోదిగల్లం వద్ద నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న ఆర్ అండ్ ఆర్ గృహ నిర్మాణాలకు సంబంధించిన కొన్ని గృహాల యజమానుల ఆహ్వానం మేరకు స్లాబ్ పనులను బుధవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత విలాసవంతమైన భవనాలు ఈ ఆంధ్రప్రదేశ్ లో ఎవుట్ చూస్తుంటే ఇది కల నిజమా అనే విధంగా కనిపిస్తుందని ఇటువంటి మండలంలో మాదగలుగుతున్నామంటే రాష్ట్ర హోం మంత్రి అనిత తో పాటు జిల్లా అధికారులు కృషి అందుకు ముందుకు వచ్చిన లబ్దిదారుల సహకారం ఈ విధంగా ముందుకు నడిపిస్తుందని అన్నారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, గింజల లక్ష్మణరావు ,మండల మహిళా అధ్యక్షురాలు మునిపా తేగం తోపాటు పలువురు ఉన్నారు.

## రైతుల భూముల్లో సర్వే ఆందోళనకు గురవుతున్న రైతులు

(నక్కపల్లి ,(ప్రభాతవార్త )



వేంపాడు రెవెన్యూ నుండి కాగిత మీదుగా ఎన్. నరసాపురం ఉప్పా క వరకు సర్వే రైతులకు సంబంధం లేకుండా జరుగుతున్న సర్వే తెలుసుకున్న ఆ ప్రాంత రైతులు బుధవారం అడ్డుకున్నారు సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ బాబ్జి వీరబాబు గుమ్మళ్ల జమీల్ కొంతమంది రైతులు దీనిపై సర్వే చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముత్త చప్పుడు కాకుండా ఎందుకు ఈ సర్వే చేస్తున్నా రని నిలదీసి అడ్డుకున్నారు అసలు ఏం చేస్తున్నారో ఎవరికి తెలియడం లేదని, మీరు చేస్తున్న సర్వే వల్ల రైతుల ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇదే కాకుండా రైతులకు తెలియకుండా రైతులకు చెప్పకుండా ఒక లైన్ గా సర్వే చేస్తూ ఎరుపు ,నీలం ,కలర్ గుర్తులు కడుతూ ముగ్గులు వేస్తున్నారు ఎందుకని ప్రశ్నించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అదే లైన్ లో రిగ్గులు ఐంజాన్ని సాయంతో 100 మీటర్లకు ఒకటొ 50 నుండి 100 అడుగుల లోతు వరకు సాయిల్ టెస్టులు చేస్తున్నారు. రైతుల అడిగితే సమాధానం చెప్పట్లేదు గట్టిగా అడిగితే సెంట్రల్ గవర్న మెంట్ ఓఎన్జిసి అని చెబుతున్నారు అని అన్నారు. ఆగ్రహం చెందిన రైతులు కాగిత అడ్డుకున్నారు. ఈ విషయాన్ని గమనించి వాహనాలన్నిటిని స్టీల్ ప్లాంట్ రోడ్లో తీసుకొచ్చి చేసారంటూ సర్పంచ్ రాజేష్ అన్నారు.

## ఉత్తమ పరిపాలనాధికారిగా బాలమురళీకృష్ణ



కొయ్యూరు జనవరి 28 (ప్రభాతవార్త

ఉత్తమ పరిపాలనాధికారిగా మండల పరిషత్ ఏవో డి. బాలమురళీకృష్ణ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లాలో ఉత్తమ ఏవోగా ప్రశంసా పత్రం అందుకోవడం బాలమురళీకృష్ణ కు ఇది మూడోసారి. కాగా ఉత్తమ ఏవోగా ప్రశంసా పత్రం అందుకున్న బాలమురళీకృష్ణ ను ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, ఎంపీడీవో జీడీవి ప్రసాదరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పలువురు మండల స్థాయి అధికారులు అభినందిస్తున్నారు.

## ఊర్లకులపాడు బయో రిసోర్స్ సెంటర్ పరిశీలన

రాజవొమ్మంగి, జనవరి 28, (ప్రభాతవార్త



పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడు బాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామంలో గల బయో రిసోర్స్ సెంటర్ ( ప్రకృతి వ్యవసాయ వనరుల విక్రయ కేంద్రం) ను బుధవారం డి. యెల్. యం. పి. శ్రీనివాస్ పరిశీలించారు. కోసూరి అప్పలరాజు షాపు రికార్డులు, కషాయాలను చూసారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన పంటలను పరిశీలించారు. ఏటీ మోడల్ వ్యవసాయ పద్ధతులను ఘన జీవామృతం చూసారు.

## శనివారపుపాడు రైతులకు శుభవార్త..!

- రాజేంద్రపాలెం కాలువపై వంతెన నిర్మాణానికి రూ.కోటితో ప్రతిపాద

కొయ్యూరు జనవరి 28 (ప్రభాతవార్త



మండలంలోని శనివారపుపాడు రైతులకు శుభవార్త వచ్చింది. మండలం లోని రాజేంద్రపాలెం, కొయ్యూరు, సురేంద్ర పాలెం, నిమ్మలపాలెం తదితర గ్రామాలకు చెందిన రైతులకు చెందిన వందల ఎకరాల సాగుభూమి శనివారపు పాడు సమీప్య గ్రామంలో ఉంది. ఆయితే ఈ సాగు భూములకు వెళ్లడానికి రాజేంద్రపాలెం రామాలయం వెనక కాలువ దాటాల్సిందే. ఆయితే వర్షాకాలంలో కాలువ ఉధృతి ఉండటంతో రైతులు సాగు భూములకు చేరుకోవడానికి ఎన్నో ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకోవలసి వస్తుంది. దీనితో రాజేంద్రపాలెం కాలువపై వంతెన నిర్మించాలని సర్పంచ్ పీఠ సింహాచలం పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు అందించడం జరిగింది. ఈ మేరకు బుధవారం ఇంజనీరింగ్ శాఖ ప్రతినిధులు శివ, గణేష్, విశ్వేస్, కాలువను పరిశీలించి, అక్కడ వంతెన నిర్మాణానికి రూ. కోటి అంచనాతో ప్రతిపాదన తయారు చేశారు. దీనితో ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోందని తెలి అడుగు పడినట్లు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పిఎం ఉషాపథకంలో టైలరింగ్, బోటిక్ కోర్సులపై శిక్ష

కొయ్యూరు జనవరి 28 (ప్రభాతవార్త



పీఎం ఉషా పథకం లో భాగంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. వి. చిట్టబ్బాయి ఆధ్వర్యంలో విద్యార్థినుల కోసం 15 రోజుల టైలరింగ్ మరియు బోటిక్ కోర్సు ను బుధవారం ప్రారంభించారు. ఈ కోర్సు మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సీఎంఎ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. కె. సుధ మాట్లాడుతూ విద్యార్థినులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని టైలరింగ్ మరియు బోటిక్ రంగాలలో తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సుకు రిసోర్స్ పర్సన్‌గా సూర్య కుమారి మాస్టర్ (శిక్షకురాలు) పాల్గొని, టైలరింగ్ మరియు బోటిక్ రంగాలకు సంబంధించిన ప్రాయోగిక శిక్షణను విద్యార్థులకు అందిస్తున్నారు.

## బర్లీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

రాజవొమ్మంగి, జనవరి 28, (ప్రభాతవార్త



రాజవొమ్మంగిలో బర్లీ పొగాకు కొనుగోళ్లు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. ఐ.టి. సి పొగాకు వాణిజ్య సంస్థ పొగాకును కిలో రూ. 165 లు ధర మొదటి రకం ను కొనుగోలు చేస్తోంది. రాజవొమ్మంగి, కొయ్యూరు మండలాల్లో 3 వేల ఎకరాల్లో వేసవి బర్లీ పొగాకు సాగు అయ్యిందని సంస్థ వారు వెల్లడించారు. 1. 3 మిలియన్ల పొగాకు కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపారు. గత ఏడాది కంటే కిలో రూ 10 ధర పెరిగింది.

## అరకు ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు

- హెలిప్యాడ్, సభాస్థలి, క్యాడర్ మీటింగ్, హోమ్‌స్టేలను పరిశీలించిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, (ప్రభాతవార్త)



29న అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకులో ప్రారంభం కానున్న అరకు ఉత్సవాలకు హాజరుకానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, సభాస్థలి సహ అన్ని ఏర్పాట్లను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం టూర్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్, జేసీ పూజాజ్ఞలతో కలిసి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అరకులో నిర్వహించనున్న క్యాడర్ మీటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను కూడా పరిశీలించిన కిడారి శ్రావణ్ కుమార్, పార్టీ కార్యకర్తలు, నాయకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే అరకు ఉత్సవాలకు వచ్చే అతిథులు, పర్యాటకులకు వసతి కల్పించే హోమ్‌స్టేలను సందర్శించి, అక్కడి సౌకర్యాలు, భద్రత, పరిశుభ్రతపై సమీక్ష నిర్వహించారు. హోమ్‌స్టేల మరింత మెరుగ్గా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అరకు ఉత్సవాలు ప్రజలకు మరింత ఆకర్షణీయంగా, భద్రతతో పాటు సౌకర్యాల పరంగా ఎలాంటి లోటు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని కిడారి శ్రావణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు కొర్రా సాయిరాం వెంకటరమణ, నేరెళ్ల సర్పంచ్ పాండురంగా స్వామి, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మాజీ సర్పంచ్ వాసుదేవ, మాజీ సర్పంచ్ వెంకటరావు, మాజీ సర్పంచ్ వంతల పూర్ణ, పల్లేష్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జరగనున్న సమ్మెను జయప్రదం చేయండి

పాడేరు,జనవరి28, (ప్రభాతవార్త):



కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఫిబ్రవరి 12న తేదీన జరిగే దేశవ్యాప్త జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తూ గురువారం అల్లూరి జిల్లా సీఐటీయు కమిటీ ఆధ్వర్యంలో పాడేరు జిల్లా కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలకు యూనియన్ నాయకులతో కలిసి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్రావు, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో పరిపాలిస్తున్న ఎన్డీఏ కూటమి బిజెపి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని ఇది ముమ్మాటికి కార్మిక వర్గానికి ఆవేదనను అన్నారు ఈ నిర్ణయం చేశారని ప్రభుత్వాన్ని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 చెల్లించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు పెండింగ్‌లో ఉన్న హామీని తక్షణ అమలు చేయాలని తెలిపారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు ఆసూలుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు జీవో ప్రకారం 18600 చెల్లించాలని కాంట్రాక్ట్ పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేస్తూరు జాతీయ సెలవులు పట్ట ప్రకారం ఇవ్వాలని అన్నారు. డైలీ వేజ్ కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 12న పాడేరు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ జరుగుతుందని కార్యక్రమంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిన్నారి ఆర్టీసీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు,జయరాం, ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రేపు చెట్లతాండ్రలో భీష్మ ఏకాదశి పండగ
### అయ్యవారికి చాలు అరటిగెలలు

సంతబొమ్మాళి, జనవరి 28 (ప్రభాతవార్త):



టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం పరిసర ప్రాంత ప్రజలకు భీష్మ ఏకాదశి అనగానే చెట్లతాండ్ర అరటి గెలల పండగ అందరికి గుర్తొస్తోంది. భీష్మ ఏకాదశి పర్వదినాన గురువారం నుండి చెట్లతాండ్ర గ్రామంలో పరవస్తు అయ్యవారు (లక్ష్మీనరసింహ స్వామి) ఆలయ ప్రాంగణంలో అరటి గెలలు పండగ వైభవంగా నిర్వహిస్తారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేశారు. సుమారు 150 ఏళ్ల క్రితం పరవస్తు చిన్నయ్య సూరి వంశానికి చెందిన పరవస్తు అయ్యవారు చెట్లతాండ్ర గ్రామానికి చేరుకున్నారు. అందరితో కలివిడిగా ఉండి అందరి సమస్య తీర్చేవారు. ఆయన ఇక్కడ ఆశ్రమాన్ని స్థాపించి లక్ష్మీ నరసింహస్వామిని పూజించే వారు. స్వామి వారికి ప్రీతిపాత్రమైన పానకానికి వినియోగించే అరటి పళ్ల గెలలను సమర్పించేవారు. గ్రామంలో అయ్య వారు సమాధి అయిన తరువాత ఆ ప్రదేశంలో భారీ వృక్షం ఏర్పడింది. భీష్మ ఏకాదశి నాడు పరవస్తు అయ్యవారిని దర్శించుకుంటే అంతా శుభమే జరుగుతుందని ఇక్కడ భక్తుల విశ్వాసం. లక్ష్మీ నరసింహస్వామికి అరటి గెలలను సమర్పిస్తుంటారు. వేల సంఖ్యలో అరటి గెలలను ఆలయ ప్రాంగణంలో కట్టి భక్తులు మొక్కులు సమర్పించుకుంటారు. ఈ ఆలయ ప్రాంగణం అరటి గెలలు పందిరిలా కనిపించి ఆకట్టుకుంటుంది. మొదటి రోజున గురువారం స్వామి వారి



పతాకావిష్కరణ అనంతరం నగర సంకీర్తన, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజు కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం మహా అన్న సమారాధన పెద్ద ఎత్తున జరగనుంది. రెండవ రోజు ఉదయం స్వామి వారికి కుడుమ పూజ, అభిషేకాలు, హోమం నిర్వహిస్తారు. అలాగే రెండు రోజులు భజన కాలక్షేపం, రాత్రి వేళల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

## వాహన చోదకులు నియమ నిబంధనలు పాటించాలి

కంచిలి, జనవరి 28 ప్రభాతవార్త:



వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరూ ప్రభుత్వం తెలిపిన ప్రకారం రహదారి భద్రత నియమ నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరాజులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యాడ్ ప్రాంగణంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆటో యూనియన్ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా డ్రైవర్ వాహనాన్ని నడిపేటప్పుడు ప్రయాణికులకు ఎటువంటి నష్టం కలగకుండా గమ్యస్థానాలకి చేర్చాలని, వాహనాన్ని నడిపేటప్పుడు నియమ నిబంధనలు ముందుగా తెలుసుకోవాలని చెప్పారు. వాహనాన్ని అజాగ్రత్తగా నడపకుండా ఎల్లప్పుడూ ప్రయాణికుల రక్షణ కోరే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమములో కంచిలి ఎస్సై పి.పారినాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు, ట్రాక్టర్, ఆటో యూనియన్ నాయకులు బొడ్డేపు కామేష్ రెడ్డి, పాండవ చంద్రశేఖరం, రహదారి భద్రత అధికారి తదితరులు పాల్గొన్నారు.

## బద్రి రామారావు కుటుంబానికి పరామర్శ

కంచిలి, జనవరి 28 ప్రభాతవార్త



కంచిలి మండలం బూరగాం గ్రామంలో బద్రి రామారావు కుమార్తె బద్రి చంద్రావతి ఇటీవల అనారోగ్యంతో చనిపోగా, బుధవారం నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికి వైసీపీ ఇన్‌చార్జి సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, నర్తు నరేంద్ర యాదవ్ హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మద్దు సర్వేశ్వరరావు, గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్, బద్రి నాగేష్, కప్ప మీనారావు, సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు, మద్దు వెంకటేశ్వరరావు, బద్రి డిల్లీరావు, వజ్జల తారకేశ్వరరావు, చల్ల శాంతరావు, లోకనాథం, సుబ్బారావు, అజయ్ పాల్గొని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు.

## ఆరోగ్య సేవలు మరింత విస్తృతం చేయాలి .. జెసిఐని కోరిన ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

కవిటి, జనవరి 28 (ప్రభాతవార్త)



ఆరోగ్య సేవలు మరింత విస్తృతం చేయాలంటూ జేసిఐ సంస్థను ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ కోరారు. ఈ మేరకు బుధవారం ఉషోదయ యువజన సంఘం కవిటి వారి ఆధ్వర్యంలో జెసిఐ ఇచ్ఛాపురం సౌజన్యంతో అగ్నికుల క్షత్రియ సామాజిక భవనం నందు గ్యాస్ట్రాలజీ ఎండ్ లివర్ వ్యాధులకు సంబంధించి ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ప్రారంభోత్సవం చేస్తూ ఈ కార్యక్రమానికి డాక్టర్‌గా వచ్చిన ప్రదీప్‌ను అభినందించారు. మారుమూల ప్రాంతాల్లో సైతం సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో ఇటువంటి సంస్థల తరపున యువజన సంఘాలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మరిన్ని ఆరోగ్య సేవలు అందించాలంటూ కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 120 మంది రోగులు పాల్గొనగా వాళ్లకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు బాసుదేవ్ ప్రధాన్, ఉషోదయ అధ్యక్షులు ఆరంగి కృష్ణారావు, ఉపాధ్యక్షులు బెందాళం చక్రి, కార్యదర్శి పొల్లాయి రుద్రయ్య, గ్రామ పెద్దలు బెందాళం సురేష్, ఎస్ఎంసి చైర్మన్ తెప్పల మోహనరావు, పొల్లాయి సింహాచలం, వజ్జా రంగారావు, అరంగి, మొర్రి ఆది నారాయణ, పుల్లాయి లోకనాథం, పుల్లాయి ఉమాపతిలతోపాటు జెసిఐ ప్రతినిధులు, అధ్యక్షులు బోయిన శ్రావణ్, కార్యదర్శి సంతోష్ కుమార్ సాహూ, ప్రతినిధులు కాళ్ల జయదేవ్, అభిలాష్, మోహన్, వెంకట్‌లతోపాటు పలువురు గ్రామ పెద్దలు ఉషోదయ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు బాసటగా నిలిచిన శ్రీ చింతామణి ట్రస్ట్

కవిటి, జనవరి 28 (ప్రభాతవార్త)



హైదరాబాద్‌కు చెందిన శ్రీచింతామణి ట్రస్ట్ పేద విద్యార్థులకు అండగా నిలుస్తోంది. బుధవారం కవిటి పంచాయతీ పరిధిలో గల తొమ్మిది మంది పేద విద్యార్థులకు హైదరాబాద్ శ్రీ చింతామణి ట్రస్ట్ అందజేసిన సుమారు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ జెడ్పిటిసి బెందాళం రమేష్, మాజీ సర్పంచులు బెందాళం వెంకటేశ్వరరావు ఆరంగి మధు, పాండవ చంద్రశేఖర్, పొల్లాయి లక్ష్మణమూర్తి, బెందాళం సురేష్, మొగిలిపూరి నాగేశ్వరరావు, తమరాల జయరాం చేతుల మీదుగా ఆర్థిక సహకారాన్ని 9 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు అందించే కార్యక్రమం కవిటి చింతామణి దేవాలయం ప్రాంగణంలో జరిగింది. శ్రీ చింతామణి ట్రస్ట్ హైదరాబాద్ వారు గత నాలుగేళ్ల కాలంగా ఎందరో ఉన్నత చదువులు చదివిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న విషయం పాఠకులకు విధితమే. అందులో భాగంగా బుధవారం ఈ ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందించారు. హెచ్ఎం ఎన్.విశ్వనాథం, ఉపాధ్యాయులు వాసుదేవరావు, ఉషోదయ అధ్యక్షులు ఆరంగి కృష్ణారావు, ఉపాధ్యక్షులు బెందాళం చక్రి, మాజీ అధ్యక్షులు ఆరంగి త్రివిక్రమరావు, వజ్జ రంగారావు, పిన్నింటి జయరాంలతోపాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీదిలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

పాతపట్నం, జనవరి 28 ప్రభాతవార్త:



మండలంలోని సీది గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 57 పశువులకు సాధారణ చికిత్సలు మరియు గర్భకోస వ్యాధి చికిత్సలు, 54 పశువులకు నట్టల నివారణకు మందులు, 200 కోళ్లకు ఫౌల్ పాక్స్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి బోను గిరి, పాడిరైతులు, పశు వైద్య సిబ్బంది గుణాలు రామ్మోహనరావు, యశ్వంత్, జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మందరాడ వెళ్లే రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త

సంతకవిటి, జనవరి 28 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో సంతకవిటి నుండి మందరాడ వెళ్లే రోడ్డు ప్రక్కన పేరుకుపోయిన చెత్త బాగా కుళ్ళి వెళ్లే వాహనదారులకు వాసన వెదజల్లుతుంది. ఊర్లో నుండి తెచ్చిన పొడి చెత్త తడి చెత్త మొత్తం కలిపి రోడ్డు పక్కనే పడేయడం వల్ల దాన్ని కుక్కలు కోళ్లు దువ్వడంతో రోడ్డు పైకి వచ్చేస్తోంది. వాహనదారులు దాన్ని కుమ్ముకొని వెళ్తున్నారు. చెత్త బాగా కుళ్ళి భరించలేని కంపు కొడుతుంది. ఎన్ని సార్లు చెప్పినా సచివాలయం సిబ్బంది పట్టించుకోలే దని గ్రామస్తులు వాపోతున్నారు. దీనిని ఎవరైనా పట్టించుకుని పరిశుభ్రం చేస్తారని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## పాడిరైతులకు ఉచితంగా మందులు పంపిణీ

కోటబొమ్మాళి, జనవరి 28 (ప్రభాతవార్త):



ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్యశిబిరాల్లో పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు అందించటంతో పాటు మందులు పంపిణీ చేయటం జరుగుతుందని స్థానిక పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మందా లోకనాధం అన్నారు. బుధవారం మండలంలో గల నారాయణవలస, రామేశ్వరం, పెద్ద బమ్మిడి గ్రామాల్లో పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, ఎం.ప్రజ్ఞచైతన్యలు నిర్వహించిన పశువైద్యశిబిరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ఆవులకు, గొర్రెలకు, మేకలకు ఉచితంగా మందులు వేసి పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయంకులు శ్రీనివాసరావు, భాస్కరరావు, రామక్రిష్ణ, దేశం నేతలు శిమ్మ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## రణస్థలంలో 'పొలం పిలుస్తోంది'

రణస్థలం, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని రణస్థలం పంచాయతీలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి డి.విజయ్ భాస్కర్ మాట్లాడుతూ రైతులకు సాగు విధానంలో ఆధునిక సాంకేతికతను, సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే విషయ పరిజ్ఞానాన్ని అందించడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశమన్నారు. అలాగే రబీ సీజన్‌లో రైతులు పండించే పంటల వివరాలను రైతుసేవా కేంద్రం సిబ్బందికి తెలియజేసి ఈపంటలో నమోదు చేసుకోవాలని సూచించారు .ప్రస్తుతం ఉన్న వాతావరణం దృష్ట్యా మొక్కజొన్నలో తెగులు మరియు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని అందువలన వ్యవసాయ అధికారుల సూచనలు మేరకు పురుగు మందులు వినియోగించుకోవాలన్నారు. యూరియా వినియోగం తగిన మొతదులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌తో అన్వేష్ భేటీ



ఇచ్ఛాపురం, జనవరి 28 ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్ర వైస్సార్సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి డాక్టర్ ప్రత్తి అన్వేష్ కలిసారు. తాడేపల్లిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో భేటీ అయ్యారు. నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యూ విన్ చర్చ్ బిషప్ అర్ పెద్దమధు, కాండవల్లి వాసు, వాసంశెట్టి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తులసమ్మ ఆలయంలో వైస్సార్సీపీ నాయకులు పూజలు

ఇచ్ఛాపురం, జనవరి 28 ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, ఆవు కొవ్వు, చేపనూనె కలిపి ప్రసాదాలు తయారు చేసి పంపిణీ చేసారని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆరోపణలు చేసారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు సిబిఐ నేతృత్వంలో ఏర్పాటు చేయబడిన సిట్ న్యాయస్థానంలో సమర్పించిన చార్జ్ షీట్‌లో జంతువుల కొవ్వు, చేప నూనెలు కలిపి ప్రసాదాలు జగన్మోహన్ రెడ్డి తయారు చేసారని, భక్తుల విశ్వాసాన్ని, మనోభావాలను దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన పాపపు ఆరోపణలు అబద్ధమని, 2019-2024 మధ్య కాలంలో టీటీడీ చైర్మన్‌లు భూమన కరుణాకర్ రెడ్డి, వై.వి సుబ్బారెడ్డిపై చేసిన ఆరోపణలు కుట్రపూరిత అభియోగాలని సిట్ తన నివేదిక ద్వారా వ్యక్తమైందని వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ నేతృత్వంలో దనరాజ తులసమ్మకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి సి విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, శ్రీకాకుళం జిల్ల వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఉలాల భారతీ దివ్య, కంచిలి మండల పరిషత్ అధ్యక్షుడు పైల దేవదాసు రెడ్డి పాల్గొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ గుడి వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో మొక్కు చెల్లించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్.సి విభాగం కార్యదర్శి చల్ల దేవరాజు, ఇచ్ఛాపురం ఎంపీపీ బోర పుష్ప, ఇచ్ఛాపురం జడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, సోంపేట జడ్పీటిసి తడక యశోదమ్మ జోగారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ యవజన అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ఇచ్ఛాపురం పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, మాజీ జడ్.పి.టి.సి దక్కత నూకయ్యరెడ్డి, మాజీ ఎంపిపి కారంగి మోహన్ రావు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, నాలుగు మండలాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు జిల్లా పార్టీ అనుబంధ విభాగాల కార్యనిర్వాహక సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన విక్రమపురం సర్పంచ్ మహేష్
### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్



వీరఘట్టం, జనవరి 28 ప్రభాతవార్త

సీనియర్ నాయకులు వీరఘట్టం మండలంలోని విక్రమపురం గ్రామ సర్పంచ్ మాచర్ల మహేష్ బుధవారం బిజెపి పార్టీలో చేరారు. పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయనకు విశాఖపట్నంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మీలాంటి సీనియర్ నాయకులు పార్టీలోకి రావడం ఎంతో శుభ పరిణామమని ఆయన చెబుతూ, పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని, పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువయ్యేలా తన వంతు కృషి చేయాలని ఆయన అన్నారు. సీనియర్ నాయకులను బిజెపి పార్టీ ఎప్పుడు గౌరవిస్తుందని, ఆ దిశలోనే మీకు భవిష్యత్తులో సరైన న్యాయం జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మహేష్ మాట్లాడుతూ రాజకీయ నాయకులలో ప్రధానమంత్రి మోడీ అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనకు ఆకర్షితులై తాను పార్టీలో చేరినట్లు ఆయన అన్నారు. బిజెపి పార్టీని మరింత అభివృద్ధి చేయడంతో పాటు, బిజెపి పెద్దల ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అంతకుముందు విశాఖపట్నంలోనే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ని కూడా సర్పంచ్ మహేష్ స్వయంగా కలిసి ఆయన ఆశీర్వాదాలను తీసుకున్నారు.

## ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక

కోటబొమ్మాళి, జనవరి 28 (ప్రభాతవార్త):



ఇటీవల ఏపీపీఎస్ విడుదల చేసిన జాబితాలో మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన కూన అప్పన్న ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక కాబడ్డాడు. తండ్రి మురళి, తల్లి చిన్నమ్మిలు వ్యవసాయం చేస్తూ కుమారుడుని డిగ్రీ వరకు ప్రభుత్వ కళాశాలలో చదివించారు. గతంలో ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఎంపికై అనంతపురంలో శిక్షణ పొందుతున్నాడు. తాజాగా విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా అప్పన్న ఎంపిక కావడంతో తల్లిదండ్రులు, గ్రామస్థులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండలంలోని కురుడు, యలమంచిలి పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తున్న దొండపాటి జగదీష్, కెల్ల రాంబాబులు గ్రూప్ 2లో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా ఎంపికయ్యారు. కెల్ల రాంబాబుది పొందూరు మండలం క్రిష్ణాపురం కాగా, దొండపాటి జగదీష్ లావేరు మండలంకు చెందిన వారు. వీరు ఎంపిక పట్ల ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, ఏవో నారాయణరావు, పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన మాజీ ఎంపీపీ ప్రమీల



ఆమదాలవలస, జనవరి 28 (ప్రభాతవార్త)

శ్రీకాకుళం నగరం పి ఎన్ కాలనీకి చెందిన కూర్మాపు రవి శంకర్ ఇటీవల అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై అత్యవసర వైద్య సేవల కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. ఖరీదైన వైద్యంతో పాటు ఆరోగ్యశ్రీ వర్తించక పోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం స్థానిక ఎమ్మెల్యే పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్‌కు కుటుంబ సభ్యులు విన్నవించుకున్నారు. వారి వినతిపై స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు కోసం కృషి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం సీఎం సహాయనిధి 2,45,000 లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే రవికుమార్ సతీమణి కూన ప్రమీల చేతులు మీదుగా శ్రీకాకుళంలో రవిశంకర్ కుటుంబానికి చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు, మధ్యతరగతికి, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో ఉన్నవారికి ఆదుకున్న ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే తరపున ప్రమీల కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో సీఎం సహాయనిధి అందజేసి ఆదుకున్నందుకు ఎమ్మెల్యే రవికుమార్‌ను బాధిత కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## ఏజీపీగా లోతుగెడ్డ శ్రీరామ దూతం నియామకం

కొత్తూరు, జనవరి 28 (ప్రభాతవార్త):



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం జూనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా కొత్తూరుకి చెందిన లోతుగెడ్డ శ్రీరామ దూతం నియమితులయ్యారు. పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ నియామకం చేపట్టింది. బుధవారం శ్రీరామ దూతం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుని మర్యాదపూర్వకంగా కలిసి, తనకు ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసేవలో న్యాయవ్యవస్థ అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నప్పుడు సామాన్యులకు న్యాయం చేకూరేలా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. న్యాయ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు పడాల వెంకటకృష్ణ, బిల్లింగి సంజీవరావు, ప్రశాంత్, కమలహాసన్ పాల్గొన్నారు.

## గ్రూప్2 కి గొదలాం యువతి ఎంపిక

సంతబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర పంచాయతీ గొదలాం గ్రామానికి చెందిన బర్ల శారదారాణి గ్రూప్2కి ఎంపికై ఏఎస్ఓగా పోస్ట్ సాధించారు. శారదా రాణి ఒకటి నుండి పదవ తరగతి వరకు బోరుభద్ర వివేకానంద పబ్లిక్ స్కూల్లో చదివారు. ఇంటర్మీడియట్ గాజువాకలో నారాయణ స్కూల్, డిగ్రీ శ్రీకాకుళం మహిళా కళాశాలలో విద్యను అభ్యసించారు. కోచింగ్ తీసుకుని మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించారు. శారదా రాణి తల్లిదండ్రులు బర్ల వెంకటరమణ, సరస్వతి. తండ్రి చిన్నకారు రైతు, తల్లి గృహిణి. శారదా రాణి ఎంపిక పట్ల గ్రామస్తులు అభినందించారు.

## జెఆర్ పురం కానిస్టేబుల్ ఎక్సైజ్ శాఖ ఎస్ఐగా ఎంపిక



రణస్థలం, జనవరి 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల ఎంపిక జాబితా (ఫైనల్ సెలెక్షన్ లిస్ట్)ను విడుదల చేసింది. మొత్తం 905 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయగా, ప్రస్తుతం 891 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెల్లడించింది. అందులో భాగంగా జె.ఆర్. పురం పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తోన్న విజయనగరం జిల్లా, రాజాం మండలం, అంతకాపల్లి గ్రామానికి చెందిన అబోతుల రమేష్ ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. ఆయన ఎంపిక పట్ల జె.ఆర్.పురం సిఐ ఎం.అవతారం, ఎస్ఐ ఎస్.చిరంజీవి, సహచర సిబ్బంది అభినందించారు.

## డి.వి సుబ్బారావు కళాకారుల సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

పాతపట్నం, జనవరి 28 ప్రభాతవార్త:



పాతపట్నంలో రంగస్థల కళాకారులందరూ ఏకమై తమ సంక్షేమం కోసం స్వర్గీయ డి.వి సుబ్బారావు పేరున కళాకారుల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు సంఘం నిర్వాహకులు మెట్ట ఆంజనేయులు నూతన కార్యవర్గాన్ని బుధవారం ప్రకటించారు. సంఘ గౌరవ అధ్యక్షులుగా డి.వి సుబ్బారావు, కిలారి లక్ష్మి, సిహెచ్ మోహిని వ్యవహరించారు. అధ్యక్షులుగా అటకట్ల హరిబాబు, ఉపాధ్యక్షులుగా ఆర్.కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శిగా పెద్దింటి మోహన్ దాస్, సహాయ కార్యదర్శిగా బాడాన షణ్ముఖరావు, కోశాధికారిగా దుర్గాప్రసాద్ మహాపాత్రో, ప్రధాన సలహాదారుగా కోన వెంకటరమణ, సహాయ సలహాదారులుగా కాత హరిబాబు, వండాన మహేష్, కిమ్మి సంతోష్, కార్యనిర్వాక అధ్యక్షులుగా కణితి సూర్యనారాయణ, బొడ్డేపల్లి శ్యామలరావు, పెద్దింటి జీవనరావు, ఇతర కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మెట్ట ఆంజనేయులు మాట్లాడుతూ కళాకారుల సమస్యల కోసం రంగస్థల కళా వైభవాన్ని చాటిచెప్పేందుకు ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. స్వర్గీయ డి.వి.సుబ్బారావు మనవడు జూనియర్ డి.వి సుబ్బారావు సంస్థ భవిష్యత్ కార్యక్రమాల కోసం ఒక లక్ష రూపాయలు విరాళం ప్రకటించారని అధ్యక్షులు అరటి కట్ల హరిబాబు తెలియజేశారు. వారికి సంఘం సభ్యులు అందరూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, స్థానిక కళాకారులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో రెండు బార్‌లకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, జనవరి 28 ప్రభాతవార్త:



ఇచ్ఛాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు మద్యం బార్‌ల నిర్వహణకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఇచ్ఛాపురం ఎక్సైజ్ స్టేషన్ సిఐ పి.డి. ప్రసాద్ కోరారు. తమ సర్కిల్ అయిన ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో రెండు బార్లు మూడు సంవత్సరాల కాలం వ్యాపారం చేయుటకు గాను గవర్నమెంట్ నోటిఫికేషన్ జారీ చేసిందని సదరు బార్‌లకు అప్లికేషన్ వేయుటకు ఆసక్తి వున్నవారు అప్లికేషన్‌తో పాటు 5 లక్షల డిడి (నాన్ రిఫండబుల్)తో దాఖలు చేయవలసినదిగా కోరారు. అప్లికేషన్ దాఖలు చేయుటకు ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 4 సాయంత్రం 6 గంటల వరకు అవకాశం కలదని సదరు బార్ల లాటరీ ఫిబ్రవరి 5న కలెక్టర్ సమక్షంలో శ్రీకాకుళం నందు ఉదయం 8 గంటలకు తీయబడునని, ఆసక్తి కలవారు ఆన్లైన్‌లో అప్లికేషన్ దాఖలు చేసుకొనవలెను. లాటరీలో నెగ్గిన వ్యక్తికి మూడు సంవత్సరాలు వ్యాపారం చేసుకొను విధంగా లైసెన్స్ జారీ చేయబడునని మరిన్ని వివరముల కొరకు ఇచ్ఛాపురం ఎక్సైజ్ సిఐని సంప్రదించాలని కోరారు.

## తెంబూరులో పొలం పిలుస్తోంది

పాతపట్నం, జనవరి 28 ప్రభాతవార్త:



మండలంలోని తెంబూరు గ్రామంలో సాగు చేస్తున్న వరి పొలాలను రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి కె.సింహాచలం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు వరి పంటలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. ప్రతి రెండు మీటర్ల దూరానికి 20 సెంటీమీటర్లు చొప్పున కాలిబాటలు తీసుకోవడం వలన మొదటి దశ నుంచి కోత కోసే వరకు కూడా చేయవలసిన అన్ని సస్యరక్షణ చర్యలుకు సులువుగా ఉంటుందని, అదేవిధంగా యూరియా, డీఏపీతో పాటుగా పొటాష్ కూడా ఎకరాకు 15 కేజీలు అందించడం వలన పంటను ప్రతికూల పరిస్థితుల నుంచి కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు ఆరుతడి పంటల సాగుపై శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎన్ని ఇంద్రసేనారావు, అమ్మోజి చంద్రావు, మరియు తెంబూరు గ్రామ వ్యవసాయ సహాయకుడు ప్రకాష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దౌర్జనంగా వరిచేసు నూర్పిడి



కోటబొమ్మాళి, జనవరి 28 (ప్రభాతవార్త):

మండలం కోటబొమ్మాళి పంచాయతీ మంచాలపేట గ్రామానికి చెందిన మంచాల క్రిష్ణమూర్తికి చెందిన సుమారు రెండు ఎకరాల వరిచేనును తన చిన్న కోడలు సునీత దౌర్జన్యంగా నాకు తెలియకుండా పంటను కోసి నూర్పిడి చేశారని బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని సీనియర్ సహాయకులు హరికి పిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే తనకు ముగ్గురు కుమారులని, మూడవ కూమారుడు రమణమూర్తి భార్య సునీత ఈ మధ్య కాలంలో భూములను ముగ్గురు కుమారులకు వాటాలు వేసి పంచమని చెప్పిందని ఆ పిర్యాదులో పేర్కొన్నారు. మా బ్రతికున్నంతకాలం ఆస్తులు పంపకాలు జరపనని దీనిపై వచ్చే ఫలసాయం తిని జీవిస్తామని అమెకు మామ క్రిష్ణమూర్తి తెలిపారు. దీనిపై కోడలు సునీత కొంతమంది గ్రామస్తుల సహకారంతో వృద్ధులైన తమ చేసి దౌర్జనం చేసి పలు సార్లు దాడిచేసిందని, అలాగే మాకు తెలియకుండా నేను సాగు చేసిన పొలంలో వరి పంటను కోసి దానికి సంబంధించిన ధాన్యం విక్రయించుకుందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఈ విషయంపై టెక్కలి ఆర్‌డీవోకు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు ఇస్తానని అయన తెలిపారు.

## ఈ నెల 30న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

పాతపట్నం, జనవరి 28 ప్రభాతవార్త:



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానం నందు గల ధర్మ హుండీలను దేవాదాయశాఖ అధికారులు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ మరియు సభ్యులు, ఆలయ అర్చకులు, భక్తులు సమక్షంలో జనవరి 30 తేదీన (శుక్రవారం) ఉదయం 10 గంటలకు తెరిచి లెక్కింపుట జరుగుతుందని ఆలయ ఈఓ టి.వాసుదేవరావు పేర్కొన్నారు. ఆసక్తిగల భక్తులు డ్రెస్ కోడ్ పాటించి లెక్కింపునకు హాజరు కాగలరని సూచించారు.

## ఎన్సీపీ నేత అజిత్ పవర్ మృతి పట్ల చిన్న శ్రీను సంతాపం

విజయనగరం, జనవరి 27 (ప్రభాతవార్త ప్రతినిధి )



ఎన్నికల ప్రచారం కోసం ముంబై నుంచి బారామతి వెళుతూ విమాన ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవర్ మృతి పట్ల విజయనగరం జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్, వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు(చిన్న శ్రీను) తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రక టనలో అజిత్ పవార్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నట్టు పేర్కొన్నారు. అజిత్ పవార్ మహారాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిం చారని, ఆయన ఆకస్మిక మరణం ఆ రాష్ట్రానికే కాకుండా దేశ రాజకీయా లకూ తీరని లోటని తెలిపారు. అజిత్ పవార్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు.

## గ్రూప్ 2 ఉద్యోగానికి ఎంపికైన గౌరీ శంకర్

నెల్లిమర్ల, జనవరి 28, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపు పేట (లక్ష్మీదేవిపేట)కు చెందిన విసినిగిరి గౌరీ శంకరరావు గ్రూప్ 2 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం రాత్రి గ్రూప్ 2 ఫలితాలను విడుదల చేసింది. ఇందులో గౌరీ శంకర్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏ.ఎస్. ఓ)గా ఎంపిక అయ్యాడు. ప్రాథమిక విద్య ఉన్నత పాఠశాల విద్య జరజాపుపేటలో పూర్తి చేసిన గౌరీ శంకర్ ఏలూరులో ఇంటర్ విద్య పూర్తి చేశాడు. అనంతరం 2003లో ఎయిర్ ఫోర్సు ఉద్యోగానికి ఎంపికై 2023లో ఉద్యోగ విరమణ చేశాడు. తాజాగా గ్రూప్ 2 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. గౌరీ శంకర్ తండ్రి విసినిగిరి అప్పలనాయుడు నెల్లిమర్ల జూట్ కార్మికుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. తల్లి లక్ష్మి గృహిణి. ఆయన అన్నయ్య విసినిగిరి మోహనరావు తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. అక్క సుజాత 2020 లో గ్రూప్ 2 ఉద్యోగం సాధించి అమరావతిలోని వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. గౌరీ శంకర్ గ్రూప్ 2 ఉద్యోగం సాధించడం పట్ల జర జాపుపేటలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు గౌరీ శంకర్ను అభినందించారు. ఒక్క కుటుంబం నుంచి ముగ్గురూ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడటం గ్రామ యువతకు స్ఫూర్తి దాయకమని చెప్పాలి.

## కొరటాం, లోచర్లలలో ఉచిత పశు వైద్య శిబిరాలు

తెర్లాం జనవరి 28 (ప్రభాతవార్త)



మండలంలో కొరటాం,లోచర్ల గ్రామాలలోబుధవారం మండల పశువైద్యాధికారి జె నరేంద్ర కుమార్ , డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 172 సాధారణ చికిత్సలు, 58 పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సలు 17 పశువులకు కృత్రిమ గర్భధారణ, 29 పశువులకు చూడి తనిఖీలు పెద్ద పశువులకు మరియు దూడలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది . కోళ్లకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 144 మంది పాడి రైతులకు లబ్ధి చేకూరినది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు చీకటి శ్రీకాంత్, గర్భాపు దాలమ్మ, గ్రామ పెద్దలు,పాడి రైతులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమూల గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యం

### రూ. 23.44 కోట్లతో 11 డోలీ గ్రామాల రోడ్లకు శంకుస్థాపన -అత్యవసర సమయాల్లో త్వరితగతిన అందనున్న వైద్య సేవలు :జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

కొమరాడ,జనవరి 28(ప్రభాతవార్త



మారుమూల గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి,కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జగదీశ్వరిలు పేర్కొన్నారు. కురుపాం నియోజక వర్గంలోని కొమరాడ మండలంలో గల పలు రహదారి పనులను కురుపాం ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.23.44 కోట్లతో 11 డోలీ గ్రామాల్లోని 60 బీటీ రోడ్లకు శంకుస్థాపన కాగా, దీంతో ఎన్నో దశాబ్దాలుగా రవాణాలేని డోలీ గ్రామాలకు మార్గం సుగమం కానున్నట్లు చెప్పారు. ముందుగా కొమరాడ మండలం తీగలపాడు గ్రామం నుండి జొప్పంగి గ్రామానికి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ స్వయంగా ప్రొక్లయినర్ నడిపి పనులకు శ్రీకారం చుట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం భారీ నిధులు మంజూరు చేసిందన్నారు. ఎన్నో ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న తమ గ్రామాలకు రోడ్లు మంజూరు చేసినందుకు కురుపాం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. కాగా స్థానిక ప్రజలు, నాయకులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ కు సంప్రదాయ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు స్థానిక ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరంలో 204 పశువులకు చికిత్సలు..పశువైద్యాధికారిణి గాయత్రి

వేపాడ, జనవరి 28, ప్రభాతవార్త:



మండలంలోని నీలకంటరాజపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో 204 పశువులకు చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు పశు వైద్యాధికారిణి డా.కోరాడ గాయత్రి తెలిపారు. నీలకంటరాజపురం, పెదగుడిపాల గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 23 పశువులకు చూడి తనిఖీలు, గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు, కృత్రిమ గర్భ ధారణ ,25 పశువులకు సాధారణ చికిత్సలు,156 పెయ్యలు, పడ్డలు, పాడి పశువులకు నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.వేపాడ పశు వైద్య సిబ్బంది , నీలకంటరాజపురం గోపాలమిత్ర, పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దారుగా దేవర పాదిలంవాసి..

చీపురుపల్లి జనవరి 28 ప్రభాత వార్త..



చీపురుపల్లి మండలం దేవర పాదిలం గ్రామానికి చెందిన గుణిదపు సురేష్ డిప్యూటీ తాసిల్దారుగా ఉద్యోగాన్ని సాధించారు. మంగళవారం రాత్రి విడుదలైన గ్రూప్-2 ఫలితాలలో సురేష్ విజయాన్ని అందుకున్నారు. తండ్రి సింహాచలం తల్లి వెంకటలక్ష్మి వ్యవసాయ రైతులైనప్పటికీ పేదరికం పక్కన పెట్టి చదివించడంతో ప్రభుత్వం నిర్వహించిన ఫలితాల్లో సురేష్ విజయాన్ని సాధించారు. వ్యవసాయ కుటుంబం నుండి ఉద్యోగాన్ని సాధించిన సురేష్ను గ్రామస్తులతో పాటు పలు అభినందించారు. వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రైమరీ విద్యను అభ్యసించిన అనంతరం డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ విజయవాడలో చదువుకొని బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ విస్యా గుంటూరు కళాశాలలో అభ్యసించారు. సురేష్కు ఇద్దరు అన్నదమ్ములు ఉండగా ఒకరు ప్రైవేట్ ఫార్మసీ కం పెనీలో పనిచేస్తుండగా రెండో అన్నయ్య గరుడ మండలం శివరాం సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్గా ఉద్యోగం నిర్వహిస్తున్నారు. వ్యవసాయ కుటుంబం నుండి కష్టపడి పిల్లలకు తల్లిదండ్రులు చదివించడంతో పాటు వారి ఉన్నత స్థితిని అభినందిస్తూ పలువురు గ్రామస్తులు వారి తల్లిదండ్రులను అభినందించారు.

## ఊరి బడిని కాపాడుకుందాం.. యుటి ఎఫ్ నినాదం..

చీపురుపల్లి జనవరి 28 ప్రభాతవార్త



ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించి మన ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో చీపురుపల్లి ప్రభుత్వ పాఠశాల లోని బుధవారం యూటీఎఫ్ చీపురుపల్లి మండల కార్యవర్గ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ ప్రచార పత్రాలను మండల సర్వసభ్య సమావేశంలో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు చింత రామకృష్ణ, గౌరవాధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దువ్వాడ కృష్ణమూర్తి, జిల్లా కౌన్సిలర్ నడిపేన బలరాం, కోశాధికారి బొగ్గా తవిటిరాజు, సహాధ్యక్షులు మన్నెపురి అప్పలనాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.వి.రమణ, గౌరవ సలహాదారు మీసాల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు డి.భూపతి, యు వినోద్, ఎస్.శంకరరావు,ఎమ్.భాస్కరరావు పాల్గొన్నారు.

## సూర్య సదనం లో ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతాలు నేడు

గరివిడి జనవరి,28 ప్రభాత వార్త

స్థానిక సూర్య సదనం, విద్యా శక్తి పీఠం లో గురువారం ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు జ్యోతిష్యాచార్య బ్రహ్మశ్రీ వేమకోటి కృష్ణమూర్తి శర్మ తెలిపారు. 12 ఏళ్ళ పాటు నిర్వహిస్తున్న బృహత్తర యాగం లో భాగంగా,సద్గురు కృష్ణ యాజి దివ్యాశీస్సులతో సూర్య సదనం లో సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భక్తులు పాల్గొని సత్యనారాయణ వ్రతాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

## పోస్టల్ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి బి పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర...

గజపతినగరం: జనవరి 28 (ప్రభాతవార్త)..

పోస్టల్ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఆ దిశగా సిబ్బంది కృషి చేయాలని గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర అన్నారు.బుధవారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో డివిజనల్ స్థాయి పోస్టల్ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చేయాల్సిన పథకాలను క్షుణ్ణంగా వివరించారు.ప్రతి ఒక్కరు ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

### కొమరాడ ప్రత్యేక పీజీఆర్ఎస్ లో అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం

కొమరాడ, జనవరి 28 ప్రభాతవార్త



ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం పనికిరాదని, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో మార్పు కనిపించేలా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. బుధవారం కొమరాడ ఎంపీడీఓ కార్యాలయం లో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ టి.జగదీశ్వరి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి పాల్గొని జిల్లా కలెక్టర్ తో కలిసి అర్జీలను స్వీకరించారు.

## పలుకుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు

మెరకముడిదాం, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలో బైరిపురం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి పప్పుల కృష్ణ (మిల్లు యజమాని) సతీమణి రవణమ్మ ఇటీవల కన్నుమూశారు. బుధవారం బైరిపురంలో ఆమె పెద్ద కర్మ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పాల్గొని రవణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఆయన, అనంతరం కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఇటీవల కొత్త కర్ర గ్రామానికి చెందిన బూర్లె రాము నాయుడు సతీమణి విజయలక్ష్మి ఇటీవల కన్నుమూశారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, మండల సీనియర్ నాయకులు కోట్ల మోతి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కె. ధనంజయ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2లో మెరిసిన శాతం వలస యువకుడు

మెరకముడిదాం, జనవరి 28 ప్రభాతవార్త



మంగళవారం రాత్రి ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో మెరకముడిదాం మండలం శాతం వలస గ్రామానికి చెందిన సువ్వాడ రాము నాయుడు రెవెన్యూ శాఖలో ఎ. ఎస్. ఒ.( అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్) ఉద్యోగం సాధించారు. రామనాయుడు బాసర ట్రిపుల్ ఐటీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తమ తల్లిదండ్రులు బుచ్చం నాయుడు పైడమ్మ కష్టపడి తనను చదివించారని, తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని వారి ప్రోత్సాహం, తన కృషి ఫలితంగానే ఈ ఉద్యోగం సాధించానని రాము నాయుడు తెలిపారు. కుమారుడు ఉన్నత ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పెద్దలు, యువత ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగులకు సత్కరించిన ఏపీటీఎఫ్

కురుపాం జనవరి 28 ప్రభాతవార్త



రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగుల అవార్డు లు పొందిన పలువురికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు సత్కరించారు. బుధవా రం లంచ్ అవర్ లో ఉత్తమ ఎస్టీఓ గా అవార్డు పొందిన కురుపాం ఎస్టీఓ శంకర రావు, ఉత్తమ మండల విద్యా శాఖాధికారిగా అవార్డు పొందిన ఎంఇఓ సత్యనారాయణ, ఉత్తమ సీఆర్పీగా అవార్డు పొందిన ఆకుల మాధవి, ఉత్తమ ఐ ఈ ఆర్టీ ఉపాధ్యాయురాలు ఎం. గౌరి లను సత్కరించారు. ఎపిటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆకుల జగదీశ్వర రావు, కురుపాం మండల శాఖ అధ్యక్షులు మజ్జి ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి భమిడిపాటి వెంకట రమణ మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవి ప్రసాద్,అల్లు మహేష్, గణేష్, బాబురావులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా...! వైకాపా నేతల సవాల్.....

గజపతినగరం, జనవరి 28 ప్రభాతవార్త

టిడిపి నాయకులు ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, గంట్యాడ శ్రీదేవి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని, దమ్ముంటే అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని వైకాపా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధులు కరణం ఆదినారాయణ ,సుమల గోవింద సవాల్ విసిరారు. స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే బొత్సఅప్పల నరసయ్య కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే ,టిడిపి నాయకులు ఉలిక్కి పడుతున్నారని అన్నారు. బొత్స అప్పల నరసయ్యను విమర్శించే నైతిక హక్కు గోపాల రాజుకి లేదని అన్నారు. స్థాయి మరిచి మాట్లాడడం తగదన్నారు.గత వైకాపా ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గశీ సంపూర్ణ అభివృద్ధి సాధించిందని,ఈ 20 నెలల కాలంలో మీరు ఏమి సాధించారో చెప్పగలరా? అంటూ ప్రశ్నించారు. గ్రామాల్లో సచివాలయాలు ,వెల్నెస్ సెంటర్లు ,రైతు భరోసా కేంద్రాలు,నాడు.. నేడుతో స్కూలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత నాటి తమ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని, ఇప్పుడు టిడిపి కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారని విమర్శించారు. యూరియా దొరకక రైతులు అల్లాడుతున్నారని, టిడిపి నాయకులు యూరియా బ్యాక్ డోర్లో తమకు కావలసినంత తీసుకువెళ్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపై తమతో టిడిపి నాయకులు బహిరంగ చర్చకు రావా లని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ విభాగం సహాయ కార్యదర్శి సుమల శ్రీనివాస రావు, సర్పంచులు బెల్లాన త్రినాధరావు, వంగపండు లక్ష్మనాయుడు, ఉపసర్పంచ్ కర్రి రామునాయుడు, సీర రమణ ,మాజీ ఎంపీటీసీ ఆల్తి రామునాయుడు, బండారు కోటి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తరేగ గ్రామంలో పశువైద్య శిబిరం

రామభద్రపురం, జనవరి 28 ప్రభాతవార్త



కొత్తరేగ గ్రామం రాంభద్రపురం మండలంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినిది. 59రైతులుకు హాజరయ్యారు ఈ శిబిరం లో27 పశువులుకు గర్భకొశవ్యాధి చికిత్సలు మరియు 43పశువులుకు సాధారణ చికిత్సలు,24లేగ దూడలకు నట్టల నివారణ మందులు,13 పశువులుకు చూడి పరీక్షలు చేయడం జరిగింది. స్థానిక సర్పంచ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమశీ నకు జిల్లా సంయుక్త సంచాలకులు డా. కే.మురళి కృష్ణ రైతులు పశు ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకోవాలని, ఇూూ సెక్స్ సార్టెడ్ వీర్యాని చేయించుకోవాలని రైతులుకు సూచించారు. జిల్లాలో ఇద్దరు పిండ బదిలీ నిపుణులు ఉన్నారు.డా. సురేష్, డా అప్పలనాయుడు ఉన్నారు. అత్యుత్తమ దేశ వాలి పశు జాతులు అయిన గిర్, సహివాల్ జాతులు ఉత్పత్తికి ఉపయోగము ఈ రోజు ఒక సంకర జాతి ఆవుకు పిండ బదిలీ ప్రక్రియ చేయడం జరిగింది.

## లోకేష్ని కలసిన వెంపడాపు

గరివిడి జనవరి,28 ప్రభాతవార్త




రాష్ట్ర ఐటి, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ని విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షుడు, కోనూరు సీనియర్ టిడిపి నాయకుడు వెంపడాపు రమణ మూర్తి అమరావతిలో కలి శారు. అమరావతిలో జరిగిన టీడీపీ నాయకులు సమావేశానంతరం రమణ మూర్తి, మంత్రి లోకేష్ని కలి శారు. పార్టీ బలోపేతానికి ప్రయత్నించాలని మంత్రి సూచించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని లోకేష్ పేర్కొన్నట్లు రమణ మూర్తి తెలిపారు.

## మా భూమి - మా హక్కు! మా మట్టిని తాకవద్దు!

### భోగాపురం గ్రామ రైతుల గర్జన -మా భూమిపై మీ వ్యాపారాలు వద్దు.. మా నాగలిని ఆపవద్దు.-

### జెసి సేతు మాధవ్ నీ నిలదీసిన రైతులు

భోగాపురం (ప్రభాత వార్త)



మేము రైతులం... ఈ దేశానికి వెన్నెముక వంటి వారం. మేము బురదలో కాలు పెడితేనే మీరు బువ్వ తింటున్నారు. మా పొలాలు కేవలం మట్టి కావు, అవి మా ప్రాణాలు, మా జీవనాధారం అంటూ భోగాపురం రైతులు జెసి సేతు మాధవ్ నీ అడిగారు.అభివృద్ధి పేరుతో భూములు సేకరించి, వాటిని పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టి ఖాళీగా వదిలేస్తున్నారు.అభివృద్ధి ఎక్కడ లేకుండా బీడు భూములుగా మారుస్తున్నారు అని నిలదీశారు.కంపెనీలు లేవు కట్టడాలు లేవు పార్కుల పేరుతో వందలాది ఎకరాలు సేకరిస్తున్నారు గాని అక్కడ ఒక్క కంపెనీ కూడా ప్రారంభం కాలేదు అని అన్నారు.మా భూములను పారిశ్రామికవేత్తల లాభాల కోసం ఎందుకు బలి ఇస్తున్నారు.మేము ఎవరికి భూములు ఇచ్చేది లేదని రైతులు అన్నారు.భూములు కోల్పోయిన గ్రామాల ప్రజలు నేడు పనుల్లేక, ఉపాధి లేక విలవిలలాడుతుంటే ఎవరు బాధ్యత లేకుండా ఉన్నారని అన్నారు.

## గరుగుబిల్లిలో ప్రత్యేక పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

గరుగుబిల్లి, జనవరి 28 : ప్రభాతవార్త



ప్రజల సమస్యలను వీలైనంత వరకు వారి చెంతనే పరిష్కారం అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. గరుగుబిల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించారు. కొన్ని ఫిర్యాదులపై కలెక్టర్ తక్షణమే స్పందిం చి, సంబంధిత అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలు ప్రతి ఒక్కరికీ సకాలంలో అందాలని, గ్రీవెన్స్ లో మొత్తం 83 అర్జీదారుల సమస్యలను గడువులోగా పరిష్కరించని పక్షంలో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మరియు పరిష్కార ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, తహసీల్దార్, ఎంపీడీఓ,అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25
వార్త

## గ్రూప్ 2 ఉద్యోగాలకు ఇద్దరు ఎంపిక

దత్తిరాజేరు జనవరి 28 ప్రభాత వార్త



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెలువడిన పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలో గల చింతలవలస గ్రామానికి చెందిన ఆల్తి వాసు మరియు కోమటిపల్లి గ్రామానికి చెందిన సుంకరి సురేష్ గ్రూప్ టు ఉద్యోగాలకు ఎంపికయ్యారు ఆల్తి వాసు డిప్యూటీ తాసిల్దార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు ఈయన ప్రాథమిక విద్య ఒకటి నుంచి ఐదు తరగతి వరకుదత్తిపాఠశాలలో చదివి ఐదు నుంచి పదో తరగతి వరకు దత్తి హై స్కూల్ ఇంటర్ సత్య సాయి జూనియర్ కాలేజ్ బొబ్బిలి డిగ్రీ శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ బొబ్బిలి విద్య పూర్తి చేసి 2019 కానిస్టేబుల్ పోస్ట్ కి ఎంపికయ్యారు 2022 రైల్వే గ్రూప్ డి ఉద్యోగానికి సెలెక్ట్ 2023లో గ్రూప్ 2నోటిఫికేషన్ వెలువడి పరీక్షలు రాసి 2026 జనవరి 27 వెలువడిన గ్రూప్ టు ఫలితాలు డిప్యూటీ తాసిల్దారుగా ఉద్యోగానికి ఎంపిక అయ్యానన్నారు సాధించిన మూడు ఉద్యోగాల్లో తొలి ప్రయత్నం లోనే ఉద్యోగం సాధించానన్నారు 2019 లో ఆర్సి రెడ్డి కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుని తర్వాత 2022 వీఎన్ఎమ్ ఎడ్యుకేషనల్ అకాడమీలో పూర్తి పరీక్షల్లో మరియు నెంబర్ షిప్ తో పూర్తిస్థాయిలో అన్ని విధాలుగా నాకు కృషి చేసిన విన్నం సంస్థకి నా పూర్తి కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు నా చిన్నతనం నుండి 15 సంవత్సరాల కాలం పాటు అన్ని విధాలుగా పెంచి పెద్ద చేసిన అమ్మమ్మ తాతయ్యలకి నా జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు మా అమ్మ నాన్న ప్రోత్సాహంతో నన్ను అన్ని చదివించారన్నారు కొండపల్లి గ్రామానికి చెందిన సుంకర సురేష్ ప్రస్తుతం ఆయన ఏపీ ఎస్సీ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ గ్రూప్ టు పరీక్షలు పాసై అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఏ ఎస్ ఓఉద్యోగానికి ఎంపికయ్యా నన్నారు కొడుకులు ఉద్యోగానికి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు గ్రామ పెద్దలు ప్రజలు వీరందరికీ అభినందనలు తెలిపారు

## కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్..

శృంగవరపుకోట,జనవరి28,ప్రభాతవార్త..

ఎస్.కోటలోని మోహంతీస్ కౌముది గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి మోహంతికు గౌరవప్రదమైన అవార్డు దక్కింది.స్కూల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య,శాస్త్రీయ బోధనాలు,విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఆమె చేస్తున్న కృషికి ఉత్తమ ప్రిన్సిపాల్ గా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి చేతుల మీదగా శాంతి మోహంతి ఎస్ హెచ్ వీఆర్ అవార్డును అందుకున్నారు.జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ,ప్రైవేటు స్కూల్లను ఎంపిక చేయగా ఇందులో ప్రైవేటు స్కూల్ అయిన కౌముది స్కూల్ కు అవార్డు లభించింది.రిపబ్లిక్ డే రోజున ప్రిన్సిపాల్ శాంతి మోహంతి అవార్డు అందుకున్నారు.ప్రిన్సిపాల్ శాంతి మోహంతికు అవార్డు దక్కడం పట్ల స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.

## మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్. 7 మద్యం సీసాలు స్వాధీనం.

కురుపాం జనవరి 28 ప్రభాత వార్త.



అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న ఏడు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం కురు పాం ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో గల జియమ్మవలస మండలం బొమ్మిక జగన్నాథ పురం గ్రామంలో ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, అక్రమ మద్యం అమ్మకాలపై దాడులు నిర్వహించారు . ఈ దాడులలో టెంకి గౌరీ శంకర్ ను అదుపులోకి తీసుకొని అతడి వద్ద నుండి 7 మద్యం సీసాలు సీజ్ చేసి అతడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా జీలుగు కళ్ళు అమ్మకాలపై జియ్యమ్మవలస మండలం లో గల చినదోడిజి, పెదదోడిజి, నిడగల్లు గూడ, అప్పన్న దొరవలస వలస గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారి వద్ద నుండి 20 లీటర్ల జీలుగు కళు ్ళ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వారికి జీలుగు కళ్ళు పై అవగాహన కల్పించి దానిని ధ్వంసం చేశారు. జీలుగు కల్లు లో ఆరోగ్యానికి హాని కలిగించే ఈథైల్ ఆల్కహాల్ ఉందని రసాయనిక పరీక్షలలో వెల్లడయ్యిందిన్నారు .అలాగే ఈథైల్ ఆల్కహాల్ ఎక్కువగా సేవించడం వలన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు కలిగే అవకాశం ఎక్కువగా ఉందని పలు అధ్యయనాలు ద్వారా నిరూపితమైందిన్నారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పి. సత్యనారాయణ, కానిస్టేబుల్ జగదీష్, కొండలరావు సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న ఇద్దరు మృతి.....

గజపతినగరం,జనవరి 28 (ప్రభాతవార్త )

రెండు వేరువేరు ప్రమాద సంఘటనలో చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు ఎస్సై కే. కిరణ్ కుమార్ నాయుడు బుధవారం తెలిపారు. మండలంలోని బూడిపేట గ్రామానికి చెందిన మజ్జి పెంటయ్య పురుగుల మందు తాగి విజయనగరం హాస్పిటల్ లో పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందగా, సాలిపేట గ్రామానికి చెందిన కొడిసి ఆదినారాయణ చింత చెట్టు ఎక్కి చింత బొట్టలు రాలుపుతూ ప్రమాదవశాత్తు చింత చెట్టు నుంచి జారిపడి తీవ్ర గాయాలకు గురై విశాఖపట్నం కేజీహెచ్లో చేరాడు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ రెండు సంఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే. కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు.

## కె.పాలవలస టీచర్ కు గ్రూపు--2 ఉద్యోగం

గరివిడి జనవరి,28 ప్రభాత వార్త



గరివిడి మండలం కె.పాలవలస కి చెందిన గదుల సాయమ్మ అనే టీచర్ కు గ్రూప్ --2 పరీక్షలో ఉద్యోగం పొందారు. నెల్లిమర్ల మండలం పారసాం ప్రాథమిక పాఠశాల లో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తున్న సాయమ్మ కు గ్రూప్ 2 లో అమరావతి లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం లభించింది. తమ గ్రామానికి చెందిన టీచర్ సాయమ్మకు గ్రూపు 2 లో ఉద్యోగం లభించడం పట్ల ఎంపిపి మీసాల విజయలక్ష్మి, ఏ పి టి ఎఫ్ పూర్వ జిల్లా నాయకులు ఎం.వి రమణ,మీసాల విశ్వేశ్వర రావు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఏ సత్య శ్రీనివాస్ , గొర్లె పద్మావతి, ఎపిటీఎఫ్ రాష్ట్ర నాయకులు వై సత్యం, విశ్రాంతి ఉపాధ్యాయులు వి వి ఎస్ ఎస్ ఎన్ గుప్తా తదితరులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.కాగా ఆమె భర్త రామునాయుడు కూడా ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారు.సోదరుడు కూడా టీచర్ గా విధులు నిర్వహిస్తుండటం విశేషం.

## ఆధ్యాత్మిక జ్ఞానంపై పాచిపెంట మాతుమూరు గ్రామాల్లో ప్రచారం

పాచిపెంట జనవరి,28 ప్రభాత వార్త



త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బొద్దాం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పాచిపెంట మండలంలోని కర్రి వలస, పాచిపెంట, పాంచాలి, పేట, మాతుమూరు గ్రామాల్లో బుధవారం వేమన పద్య వివరణ కలిగిన "నిగూఢ తత్వార్థ బోధిని " గ్రంథం", ఢ త్రైత సిద్ధాంత భగవద్గీత" అనుబంధ గ్రంథముల ప్రచారం చేశారు. వేమన పద్యం వేయి విధములు అర్థాలు అమరి ఉండవచ్చు కానీ శోధించి చూస్తే అంతా ఆత్మ జ్ఞానమే ఉంటుంది అని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తెలిపారన్నారు. సృష్టి లో అందరికీ వర్తించే లా వేమన తన పద్యాల లో దైవ జ్ఞానం ను ఉంచడమే కాక అప్పటి పరిస్థితికి తగినట్లు రెడ్డి కులం లో పుట్టిన వారందరికీ యోగి వేమన తన పద్యాలను ప్రాచుర్యం చేసే బాధ్యతను రెడ్ల కు . ఇిఇక పై వేమన యొక్క జ్ఞానం అందరిలో గొప్పగా తీసుకు వెళ్లాలని సదుద్దేశం తో , పరమ భక్తి భావం తో ఈ ప్రచార కార్యక్రమం లో ప్రబోధ సేవాసమితి బోద్దం కమిటీ అధ్యక్షుడు రామినాయుడు గారు, సురేష్ , పారం నాయుడు, సూరపనాయుడు, మజ్జిరాజు, శ్యామ్, గోపాల కృష్ణ, అప్పన్న, రమణమ్మ, కొండమ్మ, లక్ష్మీ లు పాల్గొన్నారు.



# చెలి

## ఆత్మ విశ్వాసమే కిరీటంగా..



స్కూల్ వెళ్తే తోటి పిల్లలంతా తనని చూసి భయపడే వారు. కాలేజీకి వెళ్లడానికి తనతో తను పెద్ద యుద్ధమే చేశా రామె. ఎంతో ధైర్యాన్ని తెచ్చుకుని... అందాల పోటీకి వెళితే అంతటా హేళనలే. అ రికార్డు అధిగ'మించి... ఆత్మ విశ్వాసాన్నే కిరీటంగా ధరించారు మిథాలీ సోనవణే. అందగత్తెలకే శిక్షణనిస్తూ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్నారు. మిథాలీ. ఓ జ్యువెలరీ షూట్ ఉంది! మీ డేట్స్ కావాలి. మీకిప్పుడు ఫ్రీగా ఉంటే అప్పుడే పెట్టుకుందాం. 'మా రియాలిటీ షోకు జడ్జ్ మీరే వ్యవహరించాలి'. మిస్ ముంబయి పోటీల్లోపాల్గొనాలి అనుకుంటున్నా శిక్షణ కోసం మీ దగ్గరకు వచ్చా... ఇదీ ఇప్పుడు మిథాలీకి ఫ్యాషన్ రంగంలో ఉన్న క్రేజ్. కానీ ఒకప్పుడు అవకాశాల కోసం ఆమె చేయని పోరాటం లేదు. వెళ్లిన ప్రతిచోటా ఛీత్కారాలే 'కాలినగాయాలతో అందాల పోటీల్లో పాల్గొంటావా? వికృత రూపం, విచిత్ర ఆలోచన అంటూ అన్నీ హేళనలే. 'రంగు, రూపం బాహ్య సౌందర్యానికి సంబంధించినవి. వీటన్నింటికన్నా ఆత్మ సౌందర్యం చాలా గొప్పది. అదే నన్ను వెనకడుగు వేయనివ్వకుండా అద్భుతంచ' అంటారు మిథాలీ.

**ఐదేళ్లప్పుడు ప్రమాదం...** మిథాలీ పుట్టి పెరిగిందంతా ముంబయి. నాన్న విలాస్, అమ్మ వందన, మధ్యతరగతి కుటుంబం. ఈమెకు ఐదేళ్లు ఉన్నప్పుడు, నిప్పెన నుంచి విడుదల వేడినీళ్ల పాత్రలో పడిపోయారు. దాంతో కుడివైపున శరీరభాగం కాలిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించి, వైద్యం చేయడంతో బతికి బయట పడ్డారు కానీ, వారం రోజుల తర్వాత ఒంటినిండా మచ్చలు, మంట మొదలయ్యాయట. వైద్యులకు చూపిస్తే ఇన్ఫెక్షన్ సోకి ఉంది. వైద్యం చేసినా బతికే అవకాశాలు తక్కువ అన్నారు. '

**దగ్గరికి రానిచ్చేవారు కాదు...** 'నాకింకా గుర్తే... అద్దంలో చూసుకుంటా అంటే వద్దనేది అమ్మ. పాఠశాలకు వెళ్లడం మొదలు పెట్టాక... పిల్లలంతా నన్ను చూసి భయపడేవారు. ఇంటికి వచ్చి ఏడ్చేదాన్ని. అప్పుడు అమ్మే నాకు ధైర్యం చెప్పేది. అలా పది పూర్తిచేశా' అనే మిథాలీ అక్కడితో చదువు ఆపేసి ఇంటికే పరిమితం కావాలను కున్నారట. కాలేజీకి వెళితే ఇంకెన్ని హేళనలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని. 'నువ్వు బతకాలని నేను ఇంటా బయటా ఓ యుద్ధమే చేశాను. నీ జీవితం కోసం నువ్వు పోరాడలేవా అంది అమ్మ' ఆ మాటలతో మొదలైన నా ప్రయాణ మోడల్, నటి, శిక్షకురాలిగా అందాల ప్రపంచంలో ఎదిగేలా చేసింది. ఫైనాన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేశా అని గుర్తుచేసుకుంటారు మిథాలీ.

**వ్యాయామంగా మొదలుపెట్టి...** మానసిక, శారీరక సమస్యలను అధిగమించడానికి నృత్యాన్ని ఆసరాగా మలుచుకున్నారు వైద్యులు దాంతో వచ్చేప్పుడే కథ ఆమె జీవితంలో భాగమైంది. "అదే నా జీవితాన్ని మలుపు తిప్పుతుందని" ఊహించలేదు. డిగ్రీ చదువుతున్న రోజుల్లో ఓ డ్యాన్స్ రియాలిటీ షోలో పాల్గొన్నారు. అక్కడ అందిన ప్రశంసలే నాలాంటి వాళ్లలో స్ఫూర్తి నింపాలన్న ఆలోచనను కలిగించాయి. బ్యూటీ పేజెంట్లలో పాల్గొనాలన్న నిర్ణయం కూడా అప్పుడే. పేజెంట్లలో ఫైనల్స్ వరకూ వెళ్లి ఓడిపోయేదాన్ని. అలా రెండు మూడు పోటీల తర్వాత మిస్ టీజీపీసీ (ద గ్రేట్ పేజంట్ కమ్యూనిటీ వెస్ట్ జోన్)తో మంచి గుర్తింపు లభించింది. తర్వాత మిస్ సుకన్య, మిస్ దివా. మిస్ ఇండియా వంటి పోటీల్లోనూ పాల్గొ న్నారు. నా గొంతులో వినిపించగలిగాను, నేషనల్ యూత్ ఐకాన్‌గా ప్రశంసలూ పొందా. మోడలింగ్ ఏజెన్సీ ప్రారంభించి డైరెక్టర్గానూ వ్యవహరిస్తున్నా' అనే మిథాలీ టెలి విజన్, ఫ్యాషన్ రంగంలో చేస్తున్న కృషికిగానూ గత ఏడాది దాదా సాహెబ్ ఫాల్కే అవార్డునూ అందుకున్నారు. కాలిన, యాసిడ్ దాడి బాధితు ల్లో స్ఫూర్తి నింపడానికి అనేక సేవా కార్యక్రమాలూ చేస్తున్నారు. □

## వ్యథ

## వేధించే భర్తతో విడిపోతే తప్పు కాదు !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న**: నా వయస్సు 35 ఏళ్లు. ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. నేను ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాను. నా భర్తకు 37 సంవత్సరాలు. ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తు న్నాడు. ఆయన పెళ్లయి పిల్లలున్న మరొక మహిళతో సంబంధం పెట్టుకున్నాడు. అడిగినా, బ్రతిమిలాడినా మారడం లేదు. గట్టిగా నిలదీస్తే విడాకులు ఇచ్చేస్తానంటున్నాడు. ఇంటికి వచ్చినా నేను వండిన అన్నం తినడు. తానే వండుకుంటాడు లేదా హోటల్లో తిని వస్తాడు. ఖర్చులకి పైసా ఇవ్వడు. ఈ నేపధ్యంలో ఆయనకు మార్చుకోవడం వీలవుతుందా లేక విడాకులు ఇచ్చేసి నా జీవితం నేను అనుభ వించడం మంచిదా తెపండి. -ఒక సోదరి, శ్రీకాళం



**జవాబు** – అమ్మా, మీ పరిస్థితి చాలా బాధాకరమైనది. ఇది సాధారణ కుటుంబ గొడవ కాదు. భావోద్వేగ నిరక్ష్యం, ద్రోహం, బాధ్యతల నుంచి తప్పించుకోవడం లాంటి అన్నీ కలిసి ఉన్న తీవ్రమైన సమస్య.ఇందులో మీ తప్పు ఏమీ లేదు.మీ భర్త పెళ్లయిన, పిల్లలున్న మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారు. అడిగినా, బ్రతిమిలాడినా మారలేదు. విడాకులు ఇస్తామంటూ బెదిరిస్తున్నారు. మీరు వండిన భోజనం కూడా తినడం లేదు. కుటుంబ ఖర్చులకు డబ్బు ఇవ్వడంలేదు. ఇద్దరు చిన్న పిల్లల పట్ల నిరక్ష్యం వహిస్తున్నారు. ఇవి అన్నీ కలిపి చూస్తే ఇది తాత్కాలిక తప్పు కాదు. భావోద్వేగ గందరగోళంకాదు.. చిన్న మోహం కూడా కాదుపూర్తి స్థాయి విఫలం దిశగా వెళ్లిన వివాహ సంబంధం. నిజాయితీగా చెప్పాలి అంటే, ఇలాంటి పురుషులు సాధారణంగా మారరు. మారాలంటే తన తప్పు అని ఒప్పుకోవాలి. సంబంధాన్ని పూర్తిగా ముగించాలి. కుటుంబ బాధ్యత తీసుకోవాలి. మిమ్మల్ని గౌరవించాలి, ప్రేమగా చూసు కోవాలి.పిల్లల భవిష్యత్తును ముందుగా చూడాలి.ఇవేవీ లేక పోగా మిమ్మల్ని మానసిక హింసకు గురిచేస్తున్నారు. ఈ నేపద్యంలో ఆయనతో కలసి ఉండటం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కాబట్టి వేధించే భర్తతో విడాకులు తీసుకోవడమే తప్పు కాదు. ఆయన మారుతాడనే ఆశతో మిగిలిన జీవితాన్ని నాశనం చేసుకోకండి. పిల్లల భవిష్యత్తును ఫణంగా పెట్టకండి.మీరు చదువుకున్నారు, ప్రభుత్వ ఉద్యోగం ఉంది. ఇద్దరు పిల్లలను సంరక్షించి, పెంచి ప్రయోజకు లను చేయండి. ఆయనే విడాకులు ఇస్తానంటున్నారు కాబట్టి మధ్యవర్తుల ద్వారా పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకోండి. లేదా ఆధారాలు చూపు కోర్టులో కేసు వేసి విడాకులు పొందండి. చిన్న పిల్లల బాధ్యత కూడా కోర్టు మీకే ఇస్తుంది. అవసరం అయితే ఒక న్యాయవాది సలహా తీసుకోండి. □

## భీష్మ ఏకాదశి

ఉత్తరాయణ పుణ్యకాలం ఏకాదశి రోజున తనువు చాలించాలి అనుకున్న ధీరోదాత్తుడు,కృష్ణుడి భక్తిలో ఎటువంటి కల్మషం లేని వాడు, తన మరణ తిధిని పర్వదినంగా అనుగ్రహించమని కోరుకున్న భీష్ముడు గురించి ఎంత చెప్పినా తక్కువే.మహాభారత వీరుల్లో మణిపూస భీష్ముడు. ఎదురైన ప్రతి కష్టాన్ని ఓ మెట్టుగా మలచుకున్న ధీరో దాత్తుడు. ఉత్తరాయణ పుణ్యకాలంలో తనువు చాలిస్తూ, తన మరణ తేదీని పర్వదినంగా అనుగ్రహించమని శ్రీకృష్ణుని కోరాడు. రాజ్యాధి కారాన్ని స్వచ్ఛందంగా వదులుకున్న వాడు భీష్ముడు. ఇచ్ఛా మరణాన్ని వరంగా పొందాడు. జగతికి విష్ణు సహస్రనామ స్తోత్రం అందించాడు. మాఘ శుక్ల ఏకాదశినే భీష్మ ఏకాదశి అంటారు. భారత సంగ్రామం పూర్తి అయిన తర్వాత భీష్మ పితామహుడు అంపశయ్యపై ఉండిపోయాడు. ఎక్కడి వాళ్ళు అక్కడికి వెళ్లి పోయారు .భీష్ముడు సుమారు నెలన్నార రోజులు బాణాల పైన పడి ఉన్నాడు. దేహం నిండా బాణాలు శక్తి పూర్తిగా క్షీ ణించిపోయింది. అసలే మాఘమాసం .ఎండకు ఎండుతూ, మంచుకు తడుస్తూ, నీరు లేదు,ఆహారం లేదు. స్వచ్ఛంద మరణం తెచ్చుకో గలడు. కానీ ఆయన ఇన్ని బాధలు భరిస్తూ ఉండిపోయాడు. ఉత్తరాయణం వరకు ఉండాలి అని అనుకున్నాడు .ఒక ఏకాదశి నాడు దేహం నుండి నిష్క్రమించాలని భగవంతుడిని తలుచుకుంటున్నాడు. మనసులో శ్రీకృష్ణుడిని సాక్షాత్కరించి కోగలిగే వాడు ఆయన .తన హృదయ మందిరంలో శ్రీకృష్ణుడితో మాట్లాడగలిగే వాడు భీష్ముడు. భీష్ముడుకి సర్వం శ్రీకృష్ణుడే అని విశ్వసించేవాడు. భీష్ముని సత్యనిష్ఠ అమోఘమైనది ఎన్ని కష్టాలు ఎదురైనా ఆయన సత్యనిష్ఠ కు దూరం కాలేదు .సత్యం కంటే ఏది గొప్పది కాదని భీష్ముడు భావించాడు .అదే విషయాన్ని ధర్మరాజుకు బోధించాడు. సత్యానికి ధర్మానికి అవినాభావ సంబంధం ఉంది .అందువల్లా సత్యం లేకుండా ధర్మం లేదు. ఏది ధర్మం ఏది అధర్మం అని నిర్ణయించడంలో భీష్ముని మించినవారు లేరు అయినా రెండు సందర్భాల్లో మాత్రం భీష్ముడు అధర్మానికి తలవంచి మిన్నకుండి పోయాడు. మొదటి సందర్భం ద్రౌపదిని నిండు సభలోకి వచ్చి వస్త్రాపహరణం చేసూనత ఉంటే వారిని నిరోధించలేదు. ఇక రెండో సందర్భం యుద్ధాన్ని ఆపేందుకు చివరి ప్రయత్నంగా శ్రీ కృష్ణుడు రాయబారానికి వచ్చినప్పుడు ఆయనను దుర్యోధనాదులు బంధించి చంపడానికి ప్రయత్నిస్తే ఆపలేదు. భీష్మ పితామహుడు ధర్మరాజునకు తలెత్తిన సందేహాలను తీరుస్తూ ఉంటే పక్కనే ఉన్న ద్రౌపతి నవ్వుతూ తాత ఆనాడు నాకు అవమానం జరుగుతుంటే ఏమయ్యాయి ఈ ధర్మాలు అని అడిగిందట .అందుకు భీష్ముడు అవును ద్రౌపతి నా దేహం దుర్యోధనుడి ఉప్పు తిన్నది నా ఆధీనంలో లేదు. నాకు తెలుసు నీకు అవమానం జరుగుతుందని. కానీ నా దేహం నా మాట వినలేదు. కనుక ఆ పాప ప్రక్షాళన కోసం ఇన్నాళ్లు ఉన్నాను అని చెప్పాడు. హే ద్రౌపతి కృష్ణ భక్తిలో ఎటువంటి కల్మషం లేదు. కానీ శరీరం దుష్ట మైపోయింది దాన్ని పరిశుద్ధం చేసుకోవాలని అంపసయ్యపై పడి ఉన్నాను .అందుకు ఈనాడు నేను ధర్మాలను చెప్పవచ్చును.అని పాండవులకు ఎన్నో నీతులు బోధించాడు. శ్రీకృష్ణుడు భీష్మపితామహుడు కి దేహ బాధలు కలుగకుండా వరం ఇచ్చి మేప్పించాడు. భగవంతుడు సముద్రం లాంటి వాడు నీరు ఉంటుంది కానీ పాన యోగ్యం కాదు .అదే నీటిని మేఘం వర్శిస్తే పాన యోగం.అందుకే భగవత్ జ్ఞానం నేరుగా కాకుండా భగవత్ తత్వం తెలిసిన భీష్ముడి ద్వారా శ్రీకృష్ణుడు చెప్పించాడు.మాఘమాస ఏకాదశి రోజున భీష్ముడు తన దేహాన్ని వదిలి స్వర్గానికి చేరుకున్నాడు.అందుకే దీనిని భీష్మ ఏకాదశి,జయ ఏకాదశి అని కూడా అంటరు. ఈరోజు మొదలు పెట్టిన ఏ కార్యమైన విజయవంతం అవుతుందని నమ్మకము.భీష్మిని తమ పూర్వజునుగా భావిస్తూ ఎవరైతే ఆయనకు తర్పణం విడుస్తారో వారి పాపాలన్నీ దహించుకుపోతాయట.ఈ రోజున బ్రాహ్మణులకు గొడుగులు, చెప్పులు,మంచినీళ్ల,వస్త్రదానం చేస్తే శుభం కలుగుతుంది అని పెద్దలు చెప్తారు.మాఘ శుద్ధ ఏకాదశి నాడు విష్ణువును తులసీదళాలతో పూజిస్తారు.

**- పాలపర్తి సంధ్యారాణి**

## పోషకాల నిమ్మ



వంటింట్లో అందుబాటులో ఉండే నిమ్మ కాయంటే చాలామందికి చిన్న చూపే. కానీ, ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా దీనిలోని విటమిన్ సి వ్యాది నిరోధకశక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు వంటి వాటిని రాకుండా అడ్డుకుంటుంది. ఇందులోని పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు కణాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. నరాల ఆరోగ్యానికి అవసరమైన పొటాషియం పుష్కలంగా వీటి నుంచి లభిస్తుంది. శరీరం ఇనుముని గ్రహించుకోవడానికి సాయపడు తుంది. □

## మౌత్‌వాష్ ఆరోగ్యకరంగా..

మన నోట్లో మంచి చూపనే కాదు.. చెడు చూపు కూడా ఉంటుంది. ఈ చెడు చూపును తొలగించ డానికి చాలామంది మోత్వాష్లు ఉపయోగిస్తుం టారు. అయితే మార్కెట్లో లభించే మోత్వాష్లలో రసాయనాలు నిండి ఉంటాయి. కాబట్టి, వీలైతే ఇంట్లోనే దీన్ని సహజసిద్ధంగా తయారు చేసుకోవడం మేలంటున్నారు నిపుణులు.



**కావాల్సిన పదార్థాలు:** మరిగించిన నీళ్ల రెండు కప్పులు పెద్ద దాల్చిన చెక్క ముక్క ఒకటి .. లవంగాలు ఒక టేబుల్ స్పూన్ అనాస పువ్వులు మూడు. తయారీ: మరిగించిన నీటిలో దాల్చిన చెక్క, లవంగాలు, అనాస పువ్వులు వేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని గాలి చొరబడని సీసాలో నింపి.. రెండు రోజుల పాటు గది ఉష్ణోగ్రత వద్ద ఉంచాలి. ఆ తర్వాత వడకట్టుకుని మరో గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకోవాలి. ఇలా తయారుచేసుకున్న మోత్వాష్ రోజుకోసారి 30 నుంచి 40 సెకన్ల పాటు పుక్కిలిస్తే ప్రయోజనం ఉంటుందం టున్నారు నిపుణులు, సహజసిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన ఈ మోత్వాష్ పంటి నొప్పిని, నోటి దుర్వాసనను దూరం చేసి.. నోటిని శుభ్రపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇతర దంత, చిగుళ్ల సమస్యలతో దీర్ఘకాలం పాటు బాధపడే వారు మాత్రం దంత వైద్యులను సంప్రదించి తగిన చికిత్స

# తెర

## షూటింగ్ పూర్తి చేసుకున్న హ్రీం...



షూటింగ్ పూర్తి చేసుకున్న హ్రీం...
తెలుగు భీజాక్షరాల్లో 'హ్రీం' అనే అక్షరానికి ఎంతో ఉన్నతమైన విలువలతో కూడిన అర్థం ఉంది.'హ్రీం అనే ఒక్క భీజాక్షరంలో 'హ', 'ర', 'ఈ' 'మ' అనే అక్షరాలున్నాయి. హ అంటే ధర్మం, ర అంటే అర్థం, ఈ అంటే కామం, మ అంటే మోక్షం..'హ్రీం' అంటే దర్మార్థ కామ మోక్షాలు కలగలిసిన భీజాక్షరం. ఇప్పటివరకు ఎక్కడా చెప్పని ఒక యదార్థ గాధను ఆధారంగా తీసుకుని ఈ చిత్రానిన తెరకెక్కించారు. శివమ్‌మీడియా పతాకంపై 'హ్రీం' అనే భీజాక్షరంతో తయారైన ఈ సినిమాలో నూతన నటీనటులు పవన్ తాత, డాక్టర్ చమిందా వర్మ జంటగా నటించారు. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం వరంగల్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకుంది.' హ్రీం చిత్రానికి రాజేష్ రావూరి దర్శకుడు. శ్రీమతి సుజాత మల్లాల సమర్పిస్తున్న ఈ చిత్రానికి శివమల్లాల నిర్మాత. వరంగల్ దగ్గరలోని పెద్ద పెండ్యాల గ్రామంలో తొలి షెడ్యూల్, హైదరాబాద్ హెచ్‌యంటీ కాలనీలోని ఫారెస్ట్ లొకేషన్స్‌లో సెకండ్ షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది చిత్రం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన నిర్మాణానంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. కీలక పాత్రల్లో ప్రముఖ నటులు తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, బెనర్జీ, భద్రం, అనింగి రాజశేఖర్ (శుబోదయం సుబ్బా రావు), త్రిపురనేని శ్రీవాణి, పూజారెడ్డి, వనితా రెడ్డి తదితరులు నటించారు.

## సుడిగాలి సుధీర్ (గోట్) సాంగ్ విడుదల



ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం G.O.A.T (గోట్) Greatest Of AllTimes అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తం గా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపు కుంటోన్న ఈ చిత్రం ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన టీజర్‌కు, సాంగ్స్‌కు అనూహ్య రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం నుంచి రైజ్ ఆఫ్ గణ అనే లిరికల్ వీడియోను సోమవారం విడుదల చేసింది చిత్రయూనిట్. ఇటీవల సీఎమ్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఈ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. లియోన్ జేమ్స్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ సంగీతం అందించారు. చిత్రంలో హీరో క్యారెక్టరైజేషన్‌ను తెలిపే విధంగా ఎంతో పవర్‌ఫుల్ మాస్‌గా ఈ సాంగ్‌గా ఉండబోతుంది. పాటలో ఉన్న విజువల్స్, సాహిత్యం కూడా అందర్ని ఆకట్టుకుంటుంది. నిర్మాత మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది. ఈరోజు విడుదల చేసిన ఈ పాట కూడా ఎంతో రిచ్‌గా ఉంటుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది.


## 'కపుల్ ఫ్రెండ్లీ' ' లిరికల్ సాంగ్ రిలీజ్,




సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా 'కపుల్ ఫ్రెండ్లీ'. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తు న్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా తెరకెక్కిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ రోజు 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా నుంచి 'గాబరా గాబరా' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ పాటకు రాకేందు మోళి లిరిక్స్ రాయగా, ఆదిత్య రవీంద్రన్ కంపోజ్ చేశారు. సంతోష్ నారాయణన్ పాడారు. 'గాబరా గాబరా' పాట ఎలా ఉందో చూస్తే 'గాబరా గాబరా' సోదరా లైఫ్ మొత్తం, కాలమే తన్నెరా లక్ ని ఆమడ దూరం, బంతి భోజనంలో బంతిని వడ్డిస్తారా, చేపను వేపాక చెరువులో వేస్తారా, సంబంధం లేని పనులనే, చేస్తున్నాం సిగ్గే పడకనే, చెత్త చేరింది లోనే, 'గాబరా గాబరా' సోదరా లైఫ్ మొత్తం, కాలమే తన్నెరా లక్ ని ఆమడ దూరం, జానెడుగా పైనకి ఎక్కుదమంటే, బారెడుగా జీవితం కిందకు జారిపోతుందే... అంటూ కలిసి రాని లైఫ్ కు ఫేట్ ఇచ్చే ట్విస్ట్ లు, ఎంత ప్రయత్నించినా ఎదురయ్యే రెడ్ లక్ లు ఎలా ఉంటాయో చూపిస్తూ ఈ పాట సాగుతుంది.

## 'మర్దానీ 3'తో రాణీ ముఖర్జీ' 30 ఏళ్ల ఐకాగినిక్ :

### -రణ్‌భీర్ కపూర్



బాలీవుడ్ సూపర్‌స్టార్ రణ్‌భీర్ కపూర్ తన ఇష్టమైన నటి రాణీముఖర్జీ 30 వసంతాల సినిమాతో సెలబ్రేట్ చేయటానికి భారతీయ సినీ పరిశ్రమ కలిసి ముందుకు రావటం చూసి చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.రణ్‌భీర్ కపూర్ డెబ్యూ మూవీ సావరియాలో రాణీ ముఖర్జీతో కలిసి నటించారు. ఈ సినీ ప్రయాణంలో క్లిష్ట సమయాల్లో ఆమె అతనికి తోడుగా నిలిచింది. అందుకనే రాణి ప్రయాణంలో, ప్రతి సినిమా సక్సెస్ కావాలని రణ్‌భీర్ కోరుకుంటుంటాడు. ఈ సందర్భంగా రణ్‌భీర్ కపూర్ మాట్లాడుతూ 'రాణీ ముఖర్జీ సావరియా చిత్రంలో నాతో కలిసి నటించారు. నేనెంతో కష్టపడి నటించానని నాకు చెప్పి ప్రోత్సహించిన మొదటి వ్యక్తి తనే. నాకు, ఆమె జరిగిన సంభాషణను నేను మరచిపోలేను. నాకు అవసరమైన సమయంలో ఆమె మాటలు నాలో ఆత్మ విశ్వాసాన్ని నింపాయి. నేను ఆమెను దగ్గరగా గమనించాను. నేను ఆమె వర్క్‌ను చాలా దగ్గరగా గమనించాను. .రాణీ ముఖర్జీ మర్దానీ 3 ఇప్పుడు సోషల్ మీడియాలో, నెట్టింట తెగ వైరల్ అవుతోన్న సినిమా, అందరి నోట ఆ సినిమా గురించే. మర్దానీ ఫ్రాంఛైజీ విషయానికి వీటిలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను చూపించారు.



## 'హే భగవాన్' టీజర్ విడుదల



ఫిబ్రవరి 20న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానున్న 'హే భగవాన్' ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే భగవాన్' అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరానున్నారు. ఫిబ్రవరి 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. వైవిధ్యమైన చిత్రాల కథానాయకుడు సుహాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో 'లిటిల్‌హార్ట్స్' ఫేమ్ శివానీ నగరం నాయిక. సీనియర్ నటుడు నరేష్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో యాంకర్ స్రవంతి చొక్కారపు ఓ ప్రముఖ పాత్రలో కనిపించనుంది. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా బుధవారం ఈచిత్రం టీజర్‌ను విడుదల చేయడంతో పాటు ఫిబ్రవరి 20న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా జరిగిన ఈ చిత్ర వేడుకలో చిత్ర నిర్మాత బి.నరేంద్ర రెడ్డి. దర్శకుడు గోపీ అచ్చర, ప్రొడక్షన్ డిజైనర్ రామ్‌కుమార్, ఎడిటర్ విప్లవ్, డీవోపీ మహిరెడ్డి, వంశీ నందిపాటి, స్రవంతి చొక్కారపు, హీరో అఖిల్‌రాజ్, హీరోయిన్ తేజస్వీరావు, హీరో సుహాస్, హీరోయిన్ శివానీ నగరం, దర్శ కుడు సాయి మార్తండ్, నటుడు సుదర్శన్, నిర్మాత రమణా రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సుహాస్ మాట్లాడుతూ టీజర్ లాంచ్ అనగానే నాకు మేసేజ్‌లు వచ్చాయి. ఈ సినిమాలో నాది గత సినిమాలతో పోలీస్తే చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఈ సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ పాత్రను చేశాను. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైన్‌మెంట్ విత్ కంటెంట్. ఇక నుంచి నా సినిమాలు అందర్ని అలరిస్తాయి.

## 'ఓం శాంతి శాంతి శాంతిః' ప్రీరిలీజ్ ఈవెంట్



'ఓం శాంతి శాంతి శాంతిః' ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసే సినిమా. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో తరుణ్ భాస్కర్ మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్‌లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్ టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః' ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తు న్నారు. AR సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.హీరో తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ. అందరికీ నమస్కారం. అందరికంటే చివర్లో హీరోనే మాట్లాడాలి. ఇందులో మా హీరో ఈషా. తనే చివర్లో మాట్లాడుతుంది (నవ్వుతూ) డైరెక్టర్ సజీవ్ చాలా మంచి మనిషి. తనకు కావాల్సింది వచ్చేంతవరకు హార్డ్ వర్క్ చేస్తూనే ఉంటాడు. డైరెక్టర్ సజీవ్ మాట్లాడుతూ.. అందరికీ థాంక్యూ సో మచ్. సృజన్ గారు కథలు ఎంపిక చాలా జాయితీగా ఉంటుంది. నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చిన ఆయనకి థాంక్యూ. హీరో విశ్వక్సేన్ మాట్లాడుతూ.. అందరికీ గుడ్ ఈవెనింగ్. గత ఏడాదిగా పబ్లిక్ అపీరియన్స్ డిటాక్స్ అని అండర్ గ్రౌండ్‌లో తిరుగుతుండా(నవ్వుతూ) కానీ ఇది ఫ్యామిలీ ఫంక్షన్. డిటాక్స్ కుదరదు. ఫలక్ నామదాస్‌లో సైదులు క్యారెక్టర్‌ని తరుణ్ తో చేయించడానికి చాలా కష్టపడ్డాను. ఏదో రకంగా ఒప్పించి చేయించాను. అయితే తర్వాత చాలా బాధపడ్డాను. ఎందుకంటే తన యాక్టర్‌గా చాలా బిజీ అయిపోయాడు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. తరుణ్‌ని యాక్టర్‌గా చూస్తుంటే చాలా ముచ్చటగా ఉంది. తన ఒక నదిలా ఫ్లోలో ఉంటాడు.

29-1pg10.qxdo/p:29-1pg10.qxd 1/1/02 6:08 AM Page 1



# టి 20లో దక్షిణాఫ్రికా విజయం

## 9 వికెట్ల తేడాతో వెస్టిండీస్ చిత్తు



**న్యూఢిల్లీ:** టీ20లో దక్షిణాఫ్రికా వెస్టిండీస్‌పై ఘన విజయం సాధించింది. వచ్చే నెలలో జరిగే టీ20 ప్రపంచ కప్‌కు ఇరు జట్లు సిద్ధమవుతుండగా, దక్షిణాఫ్రికా విండీస్ సాధించిన 173 -7 స్కోరును ఛేదించింది. ఇంకా 13 బంతులు మిగిలి ఉండగానే సునాయాస విజయాన్ని సాధించింది. బోలాండ్ పార్క్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి టీ20లో వెస్టిండీస్‌పై దక్షిణాఫ్రికా కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ అజేయంగా 86 పరుగులు చేసి తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించడంలో సహాయపడ్డాడు. మార్క్రామ్ 47 బంతుల్లో పరుగులు సాధించగా, అతనికి ర్యాన్ రికెల్టన్ సహాయపడ్డాడు. అతను 40 పరుగులు చేసి రెండవ వికెట్‌కు 93 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పాడు. విండీస్ తరఫున టాప్ స్కోరర్‌గా షిమ్రాన్ హెట్మెయర్ నిలిచాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు దిగి 32 బంతుల్లో 48 పరుగులు చేశాడు. రోవ్‌మన్ పావెల్‌తో కలిసి 74 పరుగుల భాగస్వామ్యంలో నిలిచాడు. కాగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండవ మ్యాచ్ ఈ నెల 29వ తేదీన ప్రిటోరియాలో జరుగుతుంది. ఆ తర్వాత 31వ తేదీన జోహన్నెస్‌బర్గ్‌లోని వాండరర్స్‌లో చివరి మ్యాచ్ జరుగుతుంది. తదుపరి రెండు దేశాలు ప్రపంచ కప్‌కు వెళ్తాయి. అక్కడ వెస్టిండీస్ ఫిబ్రవరి 7న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో స్కాట్లాండ్‌తో తలపడనుండగా, దక్షిణాఫ్రికా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 9న అహ్మదాబాద్‌లో కెనడాతో జరుగుతుంది.



# టాటా స్టీల్ చెస్‌లో ప్రజ్ఞానంద తొలి విజయం



**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ విజ్క్ ఆన్ జీ-2026లో ప్రజ్ఞానంద తన మొదటి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. నెదర్లాండ్స్‌లో జరిగిన 9వ రౌండ్ విజయంతో భరత్ గ్రాండ్ మాస్టర్ రమేష్‌బాబు ప్రజ్ఞానంద విజయం కోసం తన దీర్ఘకాల నిరీక్షణకు ముగింపు పలికాడు. వరుసగా ఆరు డ్రాల తర్వాత, ప్రాగ్ అద్భుతమైన ఆట ఆడి, ఆల్ ఇండియా మ్యాచ్‌లో అరవింద్ చిదంబరంపై 84-మూవ్‌ల పోరాట విజయాన్ని సాధించాడు. ఈ విజయంతో, అతను 9 ఆటల్లో కేవలం 4 పాయింట్లతో 9వ స్థానంలో తన స్వదేశీయులైన ఎరిగైసి అర్జున్, దొమ్మరాజు గుకేష్‌తో కలిసి నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్ (ఉజ్బెకిస్తాన్) కంటే 2 పాయింట్ల వెనుకబడి ఉన్నాడు. ఈ ఓటమితో, అరవింద్ తన 9 ఆటలలో కేవలం 2.5 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచాడు. దీంతో ఇప్పుడు అధికారికంగా అరవింద్ టైటిల్ రేసు నుండి నిష్క్రమించాడు. మరోవైపు ప్రపంచ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ తన అప్రతిహత ప్రదర్శనను కొనసాగించాడు, అతను 9వ రౌండ్‌లో జర్మనీకి చెందిన మథియాస్ బ్లూబామ్‌తో జరిగిన మ్యాచ్‌లో మరో ఓటమిని ఎదుర్కొన్నాడు. గత 5 ఆటల్లో ఇది అతని మూడవ ఓటమి. మిగిలిన రెండింటిలో వరుసగా 5, 8 రౌండ్లలో చెక్ రిపబ్లిక్‌కు చెందిన థాయ్ డై వాన్ న్గుయెన్, స్లోవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెడోసెవ్‌లపై విజయం సాధించాడు. గ్రాండ్ మాస్టర్ అర్జున్ తెల్లటి పావులతో అమెరికన్ గ్రాండ్ మాస్టర్ హాన్స్ నీమాన్ పై చాలా తక్కువ 22మూవ్ ల డ్రా ఆడాడు.

# ప్రో రెజ్లింగ్ లీగ్: ఓటమితో సీజన్ ముగించిన ముంబై

## ఢిల్లీ 6-3తో కీలక విజయం

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్-2026 మ్యాచ్‌లో ఢిల్లీ దంగల్ వారియర్స్ జట్టు ముంబై దంగల్స్‌పై 6-3 తేడాతో కీలక విజయం సాధించి, సెమీఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. దీంతో ఢిల్లీ స్టాండింగ్స్‌లో ఐదవ స్థానంలో నిలవగా, టైగర్స్ ఆఫ్ ముంబై దంగల్స్ ఒక్క విజయం లేకుండా ముగించింది. పురుషుల 74 కిలోల తొలి టైలో ఢిల్లీ సత్తా చాటింది. దీపక్‌తో తురాన్ బయ్‌రామోవ్ గట్టి పోటీని ఎదుర్కొన్నాడు. పీరియడ్ 1 లో యాక్టివిటీ పాయింట్ ఇచ్చిన తర్వాత, బేరామోవ్ రెండవ పీరియడ్‌లో పుష్‌అవుట్‌తో టైను ముగించాడు. మహిళల పోటీలో (62కిలోలు) అంజ్లి దూకుడు ప్రదర్శించి పవర్ మినిట్‌లో ఓల్గా పడోషిక్‌ను 19-10తో ఓడించి ఢిల్లీ తొలి ఆధిక్యాన్ని పెంచింది. మహిళల విభాగంలో (76) అనస్తాసియా



అల్పివా జ్యోతి బెర్వాల్‌పై విజయం సాధించి ఆధిక్యం పెంచింది. బెర్వాల్ పాయింట్‌ను సాధించిన తర్వాత అల్పివా ప్రతిస్పందించడంతో ఢిల్లీ 3-0తో ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత కార్లా గొడినెజ్ గొంజాలెజ్ (57) మహిళల పోటీలో ప్రత్యర్థి పుష్పపై నాలుగు పాయింట్ల టేక్‌డౌన్‌తో 9-1 విజయాన్ని సాధించింది. పురుషుల బౌట్‌లో (65) ఢిల్లీ కెప్టెన్ సుజీత్ కల్కల్ అలీ రహీమ్‌జాదేపై 9-2 తేడాతో గెలుపొందాడు. కల్కల్ రెండవ వ్యవధిలో మరిన్ని పాయింట్లను జోడించి వారియర్స్‌కు 2 పాయింట్లు సాధించి 5-0 ఆధిక్యాన్ని సంపాదించాడు. మహిళల బౌట్‌లో (53) జ్యోతి సిహాగ్ సారికపై 12-9తో గెలిచింది.




## టి20 ప్రపంచ కప్‌కు ముందు..

# భారత్ వార్మప్ మ్యాచ్

## ఆటగాళ్ల ఫిట్‌నెస్‌కు టెస్ట్

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్‌కు ముందు భారత జట్టు ఫిబ్రవరి 4న ముంబైలో వార్మప్ మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 7న ప్రారంభమయ్యే టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టు ఎటువంటి అధికారిక ప్రాక్టీస్ మ్యాచ్‌లు లేకుండానే మైదానంలోకి దిగాల్సి ఉంది. కానీ ఇప్పుడు, ఫిబ్రవరి 4న ముంబైలోని బ్రబోర్న్ స్టేడియంలో వార్మప్ మ్యాచ్ నిర్వహించాలని బిసిసిఐ సెలక్టర్లు పరిశీలిస్తున్నారు. ఈ మ్యాచ్ దక్షిణాఫ్రికాతో లేదా ఇండియా ఎ ఆటగాళ్లతో ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్ కావచ్చు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు జట్టు పూర్తిగా సిద్ధంగా ఉండాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. ఈ మ్యాచ్ జట్టు యాజమాన్యానికి ఒక అగ్ని పరీక్షగా ఉపయోగపడుతుంది. ఇది గాయపడిన ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను అంచనా వేయడమే కాకుండా, రియాన్ పరాగ్ వంటి ఆటగాళ్లకు వారి సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి అవకాశాన్ని కూడా అందిస్తుంది. పాకిస్తాన్‌తో జరిగే బిగ్ మ్యాచ్‌కు ముందు కోచ్ మరియు కెప్టెన్ తమ అత్యుత్తమ ప్లేయింగ్ ఎలెవెన్‌ను ఖరారు చేయడానికి ఈ మ్యాచ్‌ను ఉపయోగించుకుంటారు.

ఇక టీమిండియాలో ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్, బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ ఫిట్‌నెస్ జట్టుకు అతిపెద్ద ఆందోళనగా తయారైంది. సుందర్‌కు సైడ్ స్ట్రెయిన్ (పక్కటెముకలు మరియు వీపు దగ్గర కండరం) నుండి నెమ్మదిగా కోలుకుంటున్నాడు. దీని వలన అతను ప్రపంచ కప్ ప్రారంభ మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశం ఉంది. అలాగే తిలక్ త్వరిత గతిన కోలుకుంటున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 12న జరిగే రెండవ మ్యాచ్‌కు అతను ఫిట్‌గా ఉంటాడని భావిస్తున్నారు. అయితే, ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో జరిగే బిగ్ మ్యాచ్ నాటికి జట్టు పూర్తిగా స్థిరపడాలని సెలెక్టర్లు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే రియాన్ పరాగ్‌ను సిద్ధంగా ఉండమని ఆదేశించారు. ఇక వాషింగ్టన్ సుందర్ స్థానంలో రియాన్ పరాగ్ ఒక ప్రముఖ పేరు. పరాగ్ భుజం గాయం నుండి కోలుకుంటున్నాడు. అతన్ని సిద్ధం చేయమని బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని కోరారు. పరాగ్ ఈ నెల 28, 30 తేదీలలో రెండు సిమ్యులేషన్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అతను ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణుడైతే, ఫిబ్రవరి 2న ముంబైలో జట్టులో చేరమని అడగవచ్చు. ?ప్పటికే అతడు యోయో పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. ఇటీవలే న్యూజిలాండ్ సిరీస్ కోసం సుందర్ స్థానంలో రవి బిష్ణోయ్, తిలక్ స్థానంలో శ్రేయాస్ అయ్యర్‌లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. ఈ నెల 30 నాటికి జట్టులో అధికారిక మార్పులు చేసే అవకాశం ఉంది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో స్వియాటెక్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఐదవ సీడ్ ఎలెనా రైబాకినా తన ప్రత్యర్థి ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ ఇగా స్వియాటెక్‌ను ఓడించింది. దీంతో సెమీఫైనల్లో పెగులాతో రైబాకినా తలపడనుంది. మెల్‌బోర్న్ పార్క్‌లో బుధ వారం జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీఫైనల్లో రైబాకినా తన స్థానాన్ని రెండో సెట్‌లో ఆధిపత్య ప్రదర్శనతో బుక్ చేసుకుంది. స్వియా టెక్‌ను 7-5, 6-1 తేడాతో ఓడించింది. స్వియాటెక్ త్వరగా ఆరంభించి తొలి గేమ్‌లో రైబాకినాను బ్రేక్ చేసింది. ఆమె కజకిస్తాన్ రెండవ సర్వ్‌ను అధికమించి కానీ నంబర్ టూ సీడ్ ఏకీకృ తం చేయడంలో విఫల మై తన ఆధిక్యాన్ని



వదులుకుంది. చివరి గేమ్ వరకు ఇద్దరు ఆటగాళ్లు సర్వీస్‌ను నిల బెట్టుకున్నారు. దాదాపు గంటసేపు ఆట తర్వాత చివరకు స్వియాటెక్ రైబాకినాకు తొలి సెట్‌ను అందించింది. ఆ తర్వాత రైబాకినా తన సర్వీస్‌తో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వియాటెక్‌ను దెబ్బతీసి ఆధిక్యాన్ని సంపాదించింది. అంతేకాకుండా పోల్ స్థానంలో పాతుకు పోయిన ఫోర్‌హ్యాండ్‌ను కార్నర్‌లోకి క్రాష్ చేయడం ద్వారా రెండవ సెట్‌లోని రెండవ గేమ్‌ను కైవసం చేసుకుంది.

# ఇండో ఇయు ట్రేడ్ డీల్ మద్దతు

## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ





**ముంబయి, జనవరి 28:** ఇండోయూరోప్ ట్రేడ్‌డీల్ ఖరారు కావడం ద్వైపాక్షిక వాణిజ్యం పెరగడం, ఎగుమతుల్లో భారీ ప్రయోజనాలు కనిపిస్తుండటంతో ఈక్విటీ మార్కెట్లు బుధవారం లాభాల్లోనే ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 487.20 పాయింట్లు లాభపడి 82,344.68 పాయింట్లవద్ద ట్రేడింగ్‌ముగిస్తే నిఫ్టీ 50సూచీ 167.35 పాయింట్లు లాభపడి 25,342.75 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. గడచిన రెండు సెషన్లలో సెన్సెక్స్ 0.99శాతం, నిఫ్టీ 1.17శాతం లాభపడ్డాయి. భెల్ 9.21శాతం, బజాజ్‌ఫైనాన్స్ 2.33శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.30శాతం చొప్పున నిఫ్టీలో వృద్ధినినమోదుచేసాయి. మిడ్‌క్యాప్ బిఎస్‌ఇ సూచీ 1.69శాతం, స్మాల్ క్యాప్‌సూచీ 1.81శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్‌ఇలో 2920 కంపెనీలు ర్యాలీతీసాయి. 1315 కంపెనీలు క్షీణత నమోదుచేస్తే 145 షేర్లు స్థిరంగా కొనసాగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 91.78గా కొనసాగాయి. అంతకు ముందు 91.68తో పోలిస్తే కొంత దిగువన ముగిసింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి ఐదునాటి సెటిల్‌మెంట్లు 4.09 శాతం పెరిగి రూ.1,64,150గా ఉంది. అమెరికా డాలర్ ఆరు కరెన్సీలతోపోలిస్తే 0.43శాతం పెరిగింది. పదేళ్ల అమెరికా బాండ్లు 0.62శాతం పెరిగి 4.249గా ఉన్నాయి. కమోడిటీ మార్కెట్‌లోబ్రెంట్ ముడిచమురు మార్చినెల సెటిల్‌మెంట్లు 41సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు రూ.67.16 డాలర్లుగా కొనసాగింది. టివిఎస్ మోటార్స్ 4.72శాతంపెరిగింది. వొడాఫోన్ ఐడియా కూడా 1.02శాతం ర్యాలీ తీసింది. భెల్ 8.90శాతం పెరిగితే మారుతిసుజుకి మాత్రం 2.39శాతం క్షీణించింది. సన్‌టెక్ రియాల్టీ 1.62శాతం పెరిగితే విశాల్‌మెగా మార్ట్ 4.12 శాతం క్షీణించింది. మహీంద్ర లాజిస్టిక్స్ మాత్రం 15.82శాతం పెరిగింది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 7.69 శాతం పెరిగింది. బొండాడ ఇంజినీరింగ్ 3.58శాతం క్షీణించింది.

# మారుతిసుజుకి నికరలాభం రూ.3879.1 కోట్లు




**ముంబయి, జనవరి 28:** మారుతిసుజుకి ఇండియా బుధవారం తన త్రైమాసిక ఫలితాలుప్రకటించింది. డిసెంబరుత్రైమాసికంలో రూ.3879.1 కోట్ల నికరలాభం ఆర్జించామని, గత ఏడాది ఇదే కాలంలో ఆర్జించిన 3,726.9 కోట్లకంటే 4.1శాతం వృద్ధినమోదుచేసినట్లు తెలిపింది. క్రమానుగతంగా వచ్చినపద్ధతిలో అయితే నికర లాభం 15.8శాతం పెరిగి 3349 కోట్లుగా ఉందని కంపెనీ తెలిపింది. కంపెనీ కొత్త లేబర్‌కోడ్‌లు అమలు చేయడంవల్ల వన్‌టైమ్ వ్యయం రూ.593.9 కోట్లు అదనపు వ్యయం చేయాల్సి వచ్చిందని తెలిపింది. సేల్స్ రాబడులు 29.2శాతం పెరిగి 47,537.2కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది ఇదేకాలంలో 36,805.1 కోట్లు మాత్రమే ఉన్నాయి. భారత కార్లమార్కెట్‌లో స్థిరమైన వృద్ధి రికవరీకారణంగాను, జీఎస్టీ హేతుబద్ధీకరణ ద్వారాను అమ్మకాలు పెరిగాయని వివరించింది. దేశీయ విక్రయాలు ఈ త్రైమాసికంలో 5,64,669 వరకూ ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. చిన్న కార్లు 18శాతం ఉన్నాయి. 68,328విక్రయించామని మొత్తం అమ్మకాలు 6,67,769 యూనిట్లుగా ఉందని 18శాతం వార్షికవృద్ధిని సాధించినట్లు కంపెనీ చెపుతూ ఎగుమతులు కూడా 3.9శాతంపెరిగి 1,03,100కు చేరినట్లు తెలిపింది. మారుతి షేర్లు 2.3శాతం దిగువన అంటే 14,886.5 రూపాయలుగా బిఎస్‌ఇలో ట్రేడ్ అయ్యాయి.

# ఎల్ అండ్ టి నికరలాభం రూ.3215కోట్లు




**ముంబయి,జనవరి 28:** ఇంజినీరింగ్ నిర్మాణరంగ దిగ్గజం లార్సెన్ అండ్ టూబ్రో మూడో త్రైమాసికంలో 3215 కోట్లు నికరలాభం అర్జించినట్లు ప్రకటించింది. అంతకుముందు ఏడాది 3358.84 కోట్లతోపోలిస్తే 4.3శాతం తగ్గింది. కొత్త లేబర్‌కోడ్‌లు అమలుచేయడంవల్ల వన్‌టైమ్ ఆర్థికభారం పెరిగింది. రూ.1191 కోట్లు కేటాయింపు జరపడంతో ఈ ప్రభావం నికరలాభంపై చూపించినట్లు కంపెనీ వెల్లడించింది. బిఎస్‌ఇలో ఎల్‌అండ్‌టి షేర్లు 3793.65 గాను, ఎన్‌ఎస్‌ఇలో 3794 రూపాయలుగాను ట్రేడ్ అయ్యాయి. కొత్త ఆర్డర్లు రూ.61,876 కోట్లమేర సాధించినట్లుకంపెనీ తెలిపింది. కస్టమర్ రెవెన్యూ కూడా రూ.33,700 కోట్లుగా ఉంది. ఐదుశాతంపెరిగింది. ఇంధన ప్రాజెక్టుల విభాగంలోరూ.46,049 కోట్లు ఆర్డర్లువచ్చాయి. కస్టమర్ రాబడులు ఈవిభాగంలో 12,726 కోట్లుగా ఉంది. 15శాతంపెరిగాయి. హైటెక్ ఉత్పత్తి విభాగంలో ఆర్డర్లు 2168 కోట్లవరకూ ఉన్నాయి. కానీ 74శాతం క్షీణించాయి. కస్టమర్ రాబడులు కేవలం రూ.3267 కోట్లుగా ఉన్నాయి. ఐటి టెక్నాలజీ సేవల్లో ఐటి అండ్ టిఎస్ విభాగం రూ.13,526 కోట్లు రాబడులుసాధించి 12శాతం వృద్ధిని నమోదుచేసింది. ఎబిడిటా 19.7శాతంగా ఉంది. ఆర్థికసేవల విభాగంలో రూప.4477 కోట్లుగా ఉన్నాయి. 15శాతంపెరిగినట్లు కంపెనీ తెలిపింది. ఏడాది మొత్తంగా ఎల్‌అండ్‌టికి రూ.7.33 లక్షలకోట్ల ఆర్డర్లు వచ్చాయి. 2024 డిసెంబరుతో పోలిస్తే ఏడాదిలో 30శాతం వృద్ధి కనిపించింది. అంతర్జాతీయ ఆర్డర్లే మొత్తం ఆర్డర్లలో 49శాతం వాటా తో ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది.

# పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 7.8%



**న్యూఢిల్లీ,జనవరి 28:** భారత పారిశ్రామిక ఉత్పత్తి సూచీ డిసెంబరు నెలకు గాను 7.8శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. అంతకు ముందు నెల నవంబరులో 7.2శాతం నుంచి కొంతమేర పెరిగిందని కేంద్ర అర్థగణాంక, పథక అమలు శాఖ వివరించింది. గత ఏడాది డిసెంబరులు కీలకంగా ఉన్న మూడు రంగాలు సానుకూల వృద్ధిని సాధించాయి. మైనింగ్ ఉత్పత్తి 6.8 శాతంగా ఉంది. ఉత్పత్తిరంగంలో 8.1శాతం, విద్యుత్ ఉత్పత్తిలో 6.3శాతంగా ఉన్నట్లు మంత్రిత్వశాఖప్రకటించింది. ఉత్పత్తిరంగం వృద్ధి జిడిపికి అత్యంత కీలకంగా ఉంటుంది. మొత్తం 23 పారిశ్రామిక గ్రూపుల్లో 16 గ్రూపుల్లో సానుకూల వృద్ధి కనిపించిందని గత ఏడాది డిసెంబరులో ఈ వృద్ధి స్థిరంగా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. అమెరికా ప్రభుత్వం భారీ సుంకాలు విధించినప్పటికీ భారత్ ఆర్థికవృద్ధి కొంత మందగమనంతోకనిపించినా తయారీ రంగం మాత్రం స్థిరంగానే ఉంది. అయితే ఇంధనరంగం మాత్రం అత్యంత ఖరీదైనదిగానిలిచింది. రష్యాచమురు ఉత్పత్తిదారులు, పంపిణీదారులపై అమెరికా సుంకాలు విధించడంతోనే ఇలా ప్రతికూలత ఎదురయింది. బేసిక్ మెటల్స్ 12.7 శాతం, మోటార్ వాహనాలు, ట్రైలర్లు, సెమి ట్రైలర్లు 33.5శాతం, ఫార్మారంగం 10.2 శాతం వృద్ధిని నమోదు చేసాయి. స్టీల్‌పైపులు, ట్యూబులు, ఎంఎస్‌శ్లాబులు, అల్లాయ్‌స్టీల్ రేకులు వంటి వాటి ఉత్పత్తి భారీగాపెరిగింది. ఆటో మొబైల్‌రంగంలో యాక్సిల్జ్, ఆటో విడిభా గాలు, స్పేరుపార్టులు వాణిజ్యవాహనాల విడి భాగాలు వంటివి ఎక్కువ ఉత్పత్తిని నమోదు చేసాయి. ఫార్మారంగంలో పటిష్టమైన వృద్ధికని పించింది. జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఎంజైమ్ లు, యాంటసిడ్‌లు, విటమిన్ యాక్టివ్ ఫార్మా మూల ఉత్పత్తులు ఫార్ములేషన్లు ఎక్కువ వృద్ధి కనిపించింది. ఇన్‌ఫ్రా, వినియోగరంగ డిమాండ్ వృద్ధికారకంగా ఉంది. ఇన్‌ఫ్రాలో నిర్మాణరంగ ఉత్పత్తులు 12.1శాతం పెరిగితే కన్స్యూమర్ ఉత్పత్తులు 12.3శాతం, భారీ యంత్ర సామగ్రి తయారీ 8.1శాతంఅంతర్ ఉత్పత్తుల తయారీ 7.5శాతం, కన్స్యూమర్ నాన్‌డ్యూరబుల్స్ 8.3శాతం, ప్రాథమిక ఉత్పత్తులు 4.4శాతం చొప్పున పెరిగాయి. డిసెంబరు ఐఐపికి ఇన్‌ఫ్రా, నిర్మాణ రంగం, ప్రైమరీగూడ్స్, అంతర్ ఉత్పత్తులే అత్యధిక వృద్ధితో ఐఐపిని పైపైకి తీసుకెళ్లాయి.

# అమెజాన్‌లో 16వేలమంది కార్పొరేట్ ఉద్యోగులపై వేటు




**న్యూఢిల్లీ,జనవరి 28:** అమెజాన్‌లో 16 వేలమంది కార్పొరేట్ ఉద్యోగులపై వేటు పడుతోంది. మేనేజ్‌మెంట్ లేయర్లను తగ్గించడంతోపాటు వనరులను రీడైరెక్ట్‌చేసుకుని ఎఐ వ్యవస్థను మరింత పటిష్టంచేసుకునేందుకు కోత పడుతుందని చెపుతున్నారు. అమెరికా కేంద్రంగా ఉన్న ఉద్యోగులకే ఎక్కువ వేటు పడుతుందని, నిర్ణయం తీసుకోడానికి 90రోజులు వ్యవధి ఇచ్చింది. అంతర్గతంగానే ప్రత్యామ్నాయ కొలువుల్లోకి వెళ్లాలంటే తమ నిర్ణయం చెప్పాలని కంపెనీ తెలిపింది. కంపెనీ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ బెత్ గాలెట్టి ఈ వివరాలుప్రకటించారు. అధికారతత్వాన్ని తగ్గించి వనరులను మరింత పటిష్టం చేసుకోవడంతోపాటు యాజమాన్య లేయర్లను తగ్గించేపనిలో ఈ లేఆఫ్‌లు తప్పవని అన్నారు. కొన్ని నెలల క్రితం అమెజాన్ 14 వేలమందిని తగ్గిస్తామని ప్రకటించింది. 2022, 2023 సంవత్సరాల్లో ఈ తగ్గింపులు కొన్ని జరిగాయి. మొత్తం 27వేలమందికిపైగా కంపెనీ ఉద్వాసన పలికింది. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీ జస్సీ మాట్లాడుతూ గతంలో అనేక సందర్భాల్లోకూడా మేనేజ్‌మెంట్‌వ్యవస్థను సరళీకృతంచేసిందని, మహమ్మారికాలంలో భారీ వృద్ధి కనిపించడంతో ఆన్‌లైన్ వ్యవస్థలకు డిమాండ్‌కు అనుగుణంగా కొలువులు పెరిగాయని, తదనంతరం గత ఏడాదినుంచి ఎఐ రాక పెరదడంతో కార్పొరేట్ వర్క్‌ఫోర్స్‌ను తగ్గించక తప్పదని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమెజాన్ 15.70 లక్షలమందిని నియమించుకుంది. వేర్‌హౌస్, లాజిస్టిక్స్ రంగంలోనే ఎక్కువమంది ఉన్నారు. కార్పొరేట్ వర్క్‌ఫోర్స్ 3.50 లక్షలమందివరకూ ఉన్నారు. ఈపుడు కోతలతో సుమారుగా 4.6 శాతం తగ్గుతుందని అంచనావేసింది. కంపెనీ రాబడులు కూడా డిసెంబరు త్రైమాసికంలో రూ.211 బిలియన్ డాలర్లకు పెరగవచ్చని అంచనాలున్నాయి. ఇప్పటికే త్రైమాసికం వారీగా 21 బిలియన్ డాలర్లు పెరుగుతూ వస్తోందని కొన్ని బిజినెస్ అనలిటిక్స్ అంచనావేసాయి.

## హెరిటేజ్, ఎంఅండ్ఎం ఫైనాన్షియల్స్ ఆర్థిక ఫలితాలు

### క్షీణించిన హెరిటేజ్, ఎం అండ్ ఎం లాభాలు

**ముంబయి,జనవరి 28:** హెరిటేజ్ ఫుడ్స్ మూడోత్రైమాసికంలో నికరలాభం 20శాతం తగ్గింది. 43 కోట్లనుంచి 34.6 కోట్లకు క్షీణించింది. ఈ మేరకు కంపెనీ ఫలితాలు విడుదల చేసింది. కంపెనీరాబడులుమాత్రం 8శాతం పెరిగి రూ.1119 కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది ఇదేకాలంలో రూ.1034 కోట్లనుంచి కొంతమేర వృద్ధిని నమోదుచేసాయి. ఎబిడిటా కూడా 43శాతం తగ్గి 110 కోట్ల నుంచి రూ.62.9 కోట్లకు చేరింది. మార్జిన్‌కూడా 10.6శాతంనుంచి 5.6శాతానికి చేరుకోగా నికరలాభాలు క్షీణతపై కంపెనీ ఫలితాలను విశ్లేషిస్తోంది. మరోకంపెనీ ఎంఅండ్ఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ కూడా ఫలితాలు ప్రకటించింది. నికరలాభం 10శాతం క్షీణించి రూ. 824కోట్లుగా ఉందని తెలిపింది. రూ.918 కోట్లునుంచి పదిశాతం క్షీణించింది. రాబడులు మాత్రం 14శాతంపెరిగి రూ.5464 కోట్లుగా ఉన్నాయి. అదేవిధంగా థైరోకేర్ టెక్ నికరలాభం 52శాతంపెరిగి 19.1కోట్లనుంచి రూ.29 కోట్లకు పెరిగాయి. రాబడులు 18శాతం పెరిగి 166 కోట్లనుంచి రూ.196 కోట్లకు చేరాయి. ఎబిడిటా కూడా 41.7 కోట్లనుంచి 39శాతంపెరిగి 57.8శాతానికి చేరినట్లు కంపెనీ ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.